
# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-08-2024 సంపుటి -2 వినాయక చవితి (సెప్టెంబర్ ) సంచిక-7 రూ.25/-


## వినాయకచవితి శుభాకాంక్షలు





# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

**తెలుగు సాహితీ జగత్తులో**

**అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు**

**ధన్యవాదాలు తెలుపుతూ**

- ఎడిటోరియల్ బోర్డ్

## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.

ఇప్పుడు సుమతి పత్రికను ఆన్లైన్లో కూడా చదవ వచ్చు



# సుమతి పరివారం




## సుమతి

మాసపత్రిక

సంపుటి :2 సంచిక:

సెప్టెంబర్ 2024

### సంపాదకురాలు

అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు

జి .జ్ఞానిక

### ముఖచిత్రం

గ్రాఫిక్స్

జ్ఞానిక

### చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

### ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు

ఆంధ్రప్రదేశ్


# సంపాదకీయం

ఈ మధ్య సరిపోదా శనివారం అని ఒక సినిమా చూడటం జరిగింది . ఇందులో కోపం వల్ల ఎన్ని అనర్ధాలు జరుగు తాయో చక్కగా చూపించారు . 'తన కోపమే తన శత్రువు, తన శాంతమే తనకు రక్ష' అంటారు పెద్దలు. ఎందుకంటే కోపంలో తీసుకునే నిర్ణయాలు జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తాయి. అర్ధంపర్ధం లేని కోపాన్ని అవతలి వ్యక్తిపై ప్రదర్శించడం వల్ల సంబంధాలు తెగిపోతాయి. ఇంకా ఈ కోపం వల్ల ఎన్నో.. ఎన్నెన్నో రకాల సమస్యలు వస్తుంటాయి. కోపం రావడానికి అనేక కారణాలు ఉంటాయి. మనం కోరుకున్నది దొరక్కపోవడం, ఇష్టమైనది జరగకపోవడం, ఇష్టం లేనిది జరగటం, మాటకు మాట అందివ్వడం, చెప్పిన మాటలను ధిక్కరించడం.. అంచనాలు తప్పిపోవడం.. ఇలా ఒకటేమిటి.. కోప కారణాలు సవాలక్ష అయితే కోపం రావడానికి గల కారణాలను అన్వేషించకుంటే, మనకు కోపం తెప్పించిన పరిస్థితులను గురించి కూడా కాస్త ఆలోచిస్తే మనం చిరాకు పరాకులను, మాట దూకుడుతనాన్ని కాస్తంతయినా అదుపులో ఉంచుకోవచ్చు. అయితే మన హక్కులు ఎవరైనా కాజేస్తునపుడు, అణిచివేయాలని చూస్తునపుడు, మనల్ని, మన తిండిని, మన బట్టను అవహేళన చూస్తునపుడు కూడా మనకు కోపం వస్తుంది. ఇలాంటి కోపానికి ఓ అర్ధం ఉంది. దీన్ని దాచుకోవాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. అలాంటి వారిని ప్రశ్నించాల్సిందే, నిలదీయాల్సిందే.ఆ సినిమా లో కుడా హీరో అదే చ్ఛేస్తాడు .

సుమతి

## సుమతి – సుభాషితాలు

కంచం లో ఉన్న మెతుకుల మీదే మన పేరు రాసి ఉంటుంది
ఇనప్పెట్టలలో దాచిన నోట్ల కట్టల మీద ఎవరి పేర్లు రాసి
ఉంటాయో ఎవరికీ తెలియదు

# లోపలి పేజీలలో....



# ఈ నెల సాహితి సుమాలు...

## ఫీచర్స్ అందరి కోసం


5 ముఖచిత్ర కథ
8 ఈ నెల కవిత
9 నడుస్తున్న చరిత్ర
14 అంతర్నేత్రం
16 ఈ శీర్షిక మీదే
26 మేర భారత్ మహాన్
59 జీవన చిత్రాలు
64 వైరల్
65 నాలుగో కోతి
70 సెటైర్
74 కార్టూన్స్ పేజి
75 యాత్ర
78 విహారి
83 కార్టూన్స్ పేజి
98 నమ్మకాలూ –నిజాలు
100 కరెంట్ అఫైర్స్
104 వైరల్
105 ఫోటోగ్రఫి పాఠాలు
109 యువతా తెలుసుకో
111 భేతాళ భారతం
114 మన కథానాయకులు
116 కార్టూన్స్ పేజి
117 వార్తల్లో వ్యక్తి
131 చదవాల్సిన పుస్తకం
134 చూడాల్సిన సినిమా
137 వినాల్సిన పాట
139 క్రాస్ రోడ్స్ కబుర్లు
170 సాహితి సుమాలు
171 మన పురాణాలు
175 సప్తపది
190 ధర్మసందేహాలు
191 సృజన
192 పిల్లలు పిడుగులు
193 రాశి ఫలాలు


## సీరియల్స్


17 పంచవటి( కామెడి సీరియల్ )
34 మమతల తరంగాలు (ఫ్యామిలీ సీరియల్ )
42 యమపాశం (క్రైం సీరియల్ )
52 రాణ ప్రతాప్ (చరిత్రాత్మక సీరియల్ )
61 గర్భ శోకం (క్రైం సీరియల్)
119 డెత్ మెసేజ్ (క్రైం సీరియల్ )
177 నయన ( సీరియల్ )


## కథలు


22 ఆశామోహాలు
27 ఆకాశానికి నిచ్చన
31 కాశికి వెళ్ళాను రామ హరి
84 డిటెక్టర్
88 డాడీస్ గిఫ్ట్
93 సక్సెస్ మంత్ర
142 పువ్వు పూయగానే పరిమళిస్తుంది
146 నీవు నాకు నచ్చావు
154 జీవితం ఒక ప్రయోగం
161 అమ్మో ఆదివారం
165 ఆడపిల్ల
185 అఖిల


## కవితలు


21 మరణం కుడాగెలుపే
58 రణ భేరి ..
69 రుదిరపు చారలు
82 ఆన ముసురు
153 శిల కాదు శిరసు వంచు


★★★





# వినాయక చవితి



మనస్సు పెట్టి కోరుకోవాలేగానీ.. కోరినవన్నీ ఇస్తాడు వినాయకుడు.. సమస్తం వినాయకుడి ఆధీనంలోనే ఉంటాయి కాబట్టి ఆయన ఇవ్వలేనిది లేనేలేదు_ _ _ఆయన ప్రభ కోటి సూర్యలకు సమమైంది.. అసలు ఈ చరాచర సృష్టిలో వినాయకుడికి సాధ్యం కానిదంటూ ఏదీ లేదు.. సంస్కృత భాషలో ఏనుగుని 'గజం' అంటారు. అందుకే గణపతికి గజాననుడు, గజముఖుడు (ఏనుగు ముఖం కలవాడు) అని పేర్లు. అయితే "గజ" అనే పదానికి విశేషమైన అర్థం ఉంది. "గ" అంటే గతి. తెలిసో తెలియకో సమస్త సృష్టి చేరుకునే అంతిమ లక్ష్యం. "జ" అంటే జన్మ, పుట్టుక. గజ అంటే _ _ _ ఏ ఈశ్వరుడి నుండి లోకాలన్నీ ఆవిర్భవించి, చివరికి ఎవరిలో లీనమవుతాయో ఆ పరమాత్మ అని అర్థం.

ఆ ఏకదంతుడు ఎన్నో రూపాలలో ఆయన పూజలందుకుంటున్నాడు.. ఒక్కో రూపంలో ఒక్కో మహిమను చూపుతాడా విఘ్నేశ్వరుడు.. ఆయనకు ముప్పెరెండు రూపాలున్నాయని శాస్త్రాలు చెపుతున్నాయి. ఆ ముప్పెరెండింటిలో కూడా పదహారు రూపాలలో ఉండే వినాయకులను ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఒక్కొక్క రూపంలో ఉండే వినాయకుడిని పూజిస్తే ఒక్కో కోరిక తీరుతుందని, ఒక్కోరకం శుభం కలుగుతుందని పెద్దలు చెబుతుంటారు. వినాయకుడిణి  మొత్తం 32 రకాల పేర్లతో పిలుస్తుంటారు. సుముఖ, కపిల, గజకర్ణ, లంబోదర, వికాత్, బాల గణపతి, భక్తి గణపతి, ధుంధి గణపతి, దుర్గా గణపతి, ద్విజ గణపతి, ద్విముఖ గణపతి, ఏకదంత గణపతి, ఏకాక్షర గణపతి, హరిద్ర గణపతి, హీరాంబ గణపతి, క్షిప్ర గణపతి, క్షిప్ర ప్రసాద గణపతి, లక్ష్మీ గణపతి, మహా గణపతి, నృత్య గణపతి ఇలాంటి ఎన్నో పేర్లతో కొలుస్తుంటారు.  ముద్గల పురాణంలో వినాయకుడికి సంబంధించిన పదహారు రూపాలను గురించి ప్రత్యేకంగా వివరణ కనిపిస్తుంది. బాలవిఘ్నేశుడు, తరుణ విఘ్నేశుడు, భక్త, వీర, శక్తి, ద్విజ, పింగలం, ఉచ్చిష్ట, విఘ్నరాజం, క్షిప్ర, హేరంబం, లక్ష్మీవిఘ్నేశ, మహావిఘ్నం, భువనేశం, నృత్త, ఊర్ధ్వ గణపతి అనే పదహారు రకాల గణపతుల రూపాలను గురించి ముద్గల పురాణం వివరిస్తోంది.

దేవాలయాలలోనూ, పురావస్తుశాఖ భవనాలలోనూ అనేక విధాలైన గణపతి ప్రతిమలు చూస్తాం.

బాలగణపతిని పూజిస్తే బుద్ధివికాసంతోపాటు ప్రతి విషయాన్ని శ్రద్ధతో పరిశీలించే శక్తి అబ్బుతుంది. తరుణగణపతిని పూజిస్తే చేపట్టిన కార్యాన్ని ఎట్టిపరిస్థితుల్లోను సాధించి తీరాలనే పట్టుదల కలుగుతుంది.



# ముఖచిత్ర కథ

భక్తవిఘ్నేశుడిని పూజిస్తే భక్తిభావం పెరుగుతుంది. వీర విఘ్నేశుడ్ని పూజించినవారికి మంచి ధైర్యం వస్తుంది. శక్తి విఘ్నేశ్వరుడిని పూజిస్తే ఆత్మస్థైర్యం కలుగుతుంది. ద్విజ లేక ధ్వజగణపతిని పూజిస్తే సొంతంగా ఆలోచించగల శక్తి పెరుగుతుంది. సిద్ధివినాయకుడిని పూజిస్తే అన్నిటా విజయమే లభిస్తుంది. సిద్ధి, బుద్ధి అనే భార్యలను కలిగివుండి తన తొండంతో నువ్వులద్దిన ఉండ్రాళ్ళను తింటున్నట్లుగా ఈ సిద్ధివినాయకుడు ఉంటాడు. ఉచ్ఛిష్ట గణపతిని పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయి. అయితే ఈ గణపతి దగ్గర కొంచెం జాగ్రత్తగా వ్యవహరించాలి. ఈయనకు చేసే పూజలో ఏమాత్రం శ్రద్ధలేకపోయినా కోరికలు తీరడం అటుంచి ఇబ్బందులు తలెత్తుతాయని పెద్దలు హెచ్చరిస్తున్నారు. విఘ్నవినాయకుడికి పది చేతులుంటాయి. విఘ్నాలు తొలగేందుకు ఈయన పూజకు మించింది మరొకటి లేదంటారు. క్షిప్రగణపతిని పూజిస్తే కోరికలు తీరుతాయి. హేరంబ గణపతిని పూజిస్తే ప్రయాణాలలో ప్రమాదాలు కలగవు.

లక్ష్మీగణపతి పూజ వల్ల ధనప్రాప్తి కలుగుతుంది. మహా విఘ్నవినాయకుడిని



పూజిస్తే ఏలినాటిశని లాంటివి ఉన్న సమయాల్లో కూడా తలపెట్టిన పనులు నిర్విఘ్నంగా సాగుతాయి. భువనేశ వినాయకుడిని పూజిస్తే శాశ్వత జయం కలుగుతుంది. అందుకే ఈయనను విజయవినాయకుడు అనికూడా అంటారు. నృత్త వినాయకుడిని పూజిస్తే తృప్తి, మనశ్శాంతి కలుగుతాయి. ఈయన తాండవం చేస్తుంటాడు కనుక తాండవ గణపతి అని కూడా అంటారు. ఊర్ధ్వ గణపతిని పూజిస్తే తెలిసి చేసిన పాపాలు కూడా పోతాయి. అలాగే ఆకుపచ్చని శరీరఛాయతో మెరిసిపోతున్న లక్ష్మీదేవిని తన ఎడమతొడమీద కూర్చోపెట్టుకొని ఆమె వెనుకగా తన చెయ్యిని పోనిచ్చి ఆమెను పొదివిపట్టుకున్నట్లుగా ఉంటాడు పూర్ధ్వగణపతి.

ఈ పదహారురకాల గణపతులను ప్రధానంగా పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయని ముద్గల పురాణం చెపుతోంది.

★★★



# సాహితి భోజులకు ఆహ్వానం



## సాహితి భోజులకు... మహారాజ పోషకులకు ఇదే మా ఆహ్వానం . మీరు తెలుగు భాషా ప్రేమికులా..?సాహితీ ప్రియులా ..? తెలుగు సాహిత్యాన్ని బతికించుకోవాలని మీలో బలమైన కోరిక ఉందా ..?ఐతే సుమతికి అండగా నిలవండి

మహామహులు సాహితీ పత్రికలు నడపడం మావల్ల కాదు అని చేతులెత్తేసిన నేపథ్యంలో పురుడు పోసుకున్న సుమతి సకుటుంబ మాస పత్రికకు మీరు అందించే తోడ్పాటు కొండంత బలాన్ని ఇస్తుంది. మానసిక ఉల్లాసంతో పాటు, ఆలోచన రేకెత్తించే కథలు, కవితలు సీరియల్స్ అదే విధంగా నాలుగో కోతి , సెటైర్ ,కబుర్లు , భేతాళ భారతం,కార్టూన్లు ,అంతర్నేత్రం వంటి ఎన్నో ఫీచర్స్ తో పాఠక లోకాన్ని అలరిస్తున్న విషయం మీకు విదితమే. కేవలం చందాల తో పత్రిక నడపడం అంటే సాధ్యమయ్యే పని కాదు .తెలుగు భాషను బ్రతికిన్చుకోవాలి అనే ఒకే ఒక్క మహా సంకల్పంతో సుమతి పత్రికను సుమతి ఫౌండేషన్ ద్వారా ప్రారంబించటం జరిగింది .

ఈ సంకల్పానికి మీ సహకారం తోడైతే నిర్విఘ్నంగా ఈ మహా ప్రస్థానం సాగుతుంది. ఇందుకు గాను సుమతి అకౌంట్ కు గానీ మేము ఇచ్చే ఫోన్ పే / గూగుల్ పే నంబరు 10/- రూ నుండి మీ అవకాశాన్ని. బట్టి ఎంతైనా డోనేషన్ ఇవ్వవచ్చు. మీ చందా / డొనేషన్ ఆన అయిన అదే రోజు వాట్సాప్ లేదా పోస్ట్ ద్వారా రసీదు అందుతుంది. మన తెలుగు భాష పరివ్యాప్తి చెందడానికి సాహిత్య సంపద సృష్టించడం తప్ప మరొక మార్గం లేదు. ఇప్పటికే వివిధ పోటిల ద్వారా రచయతలను ప్రోత్సహిస్తూ వస్తున్నాము . ప్రతి నెల రచయతలకు ఎంతో కొంత బహుమతి రూపం లో సహాయం చేస్తూ వస్తున్నాము . ఈ ఏడాది ఉగాది రోజున 50 మంది కరచయతల్ను సన్మానించాము . సుమతి ఫౌండేషన్ ఇప్పటికే అనేక సేవ కార్యక్రామాలలో సమాజానికి ఇతోధిక సేవలందిస్తోంది .మనవ సేవే మాధవ సేవ అని నమ్మి ఎన్నో అనాధ , వృద్ధ ఆశ్రమాలకు సహాయం చేస్తూ వస్తోంది .భవిష్యత్తులో ఫౌండేషన్ ద్వారా దిగువ కార్యక్రమాలు చెయ్యాలనే సంకల్పం తో ఉన్నాము

1. ప్రతి పాఠశాలలో తెలుగ భాష పై పోటీలు నిర్వహించి చిన్నారులలో సాహిత్యం పట్ల అభిమానం పెంపొందించేటట్లు చూడటం
2.సాహిత్య రంగంలో కృషి చేసే వారికి ఆరోగ్య భీమా /అవసరమయ్యే మందులకైన ఇతోధిక సహాయం
3.ఔత్సాహిక పేద రచయితల పుస్తకాలు ముద్రించటం
4. పేద వృద్ధ రచయతలకు ఎంతోకొంత ఆర్ధిక సహాయం

దీనికి మీ తోడ్పాటు అనివార్యం.
ఎంత చిన్న సహాయం చేసినా , మీ పేర్లు ఫోటో తో సహా సుమతి పత్రికలో ప్రచురింప బడును . పోషకులకు పత్రిక ఉచితంగా పంపబడును. సుమతి నిర్వహించే అన్ని కార్యక్రమాలలో మీకు ఉచిత ప్రవేశం కల్పించబడును
వివరాలకు సంప్రదించాల్సిన నంబర్: 7893111985
సుమతి అకౌంట్ నంబర్ :150810100022726
IFS CODE :UBIN0815080
Phone Pay No;7893111985



## ఈ నెల కవిత

### దేవరకొండ బాల గంగాధర తిలక్ అమృతం కురిసిన రాత్రి నుండి

# అభినవ ఋగ్వేదం

తాజా సరుకు తరుణం పోనివ్వకు –
బాదం జీడిపప్పు– కవిత్వం అణా ఒక కప్పు
ఆడదాని అందంలాంటి అబద్ధాన్ని అలభ్యమైన ఆనందంలోని రహస్యాన్ని
రెండూ కలిపి
రెండు గుక్కల్లో తాగు
రెండవ కంటివాడికి తెలియకుండా గుండ్రంగా చచ్చిపోతావు
ఎండా వానాలేని ఉన్మాద స్వర్గంలో పునర్జన్మిస్తావు.
(అప్పులవాళ్ళూ ఆఫీసర్లూ అనాకారి భార్యలూ యింక బాధించకుండా)
సుబ్బారావు పెళ్ళాం సూర్యంతో లేచిపోయిన రోజున
కురిసిందిట కదూ కుంభవృష్టిగా వాన
ధార్మికులు దాన్ని దేవతల కన్నీటిసోన అన్నారు
నాస్తికులు రొమాంటిక్ తోటలో పూలతేనె అన్నారు
అసలు సుబ్బారావు నీతిశతకం రాసి అంతకుముందు రోజునే
అర్ధాంగికి అంకితమివ్వకపోతే ఇంతపని జరిగుండద
ని గుడిపాటి వెంకటచలేయుడు గుండెబాదుకు చెప్పాడుట.

అన్నాడు ప్రియురాలితో అన్నమాచారి
జూనియర్ యమ్.యస్.సి. ఫిజిక్స్
ఇదివరకు నీవైపు న్యూటన్ థియరీ ప్రకారం ఆకర్షింపబడ్డాను
అయిన్స్టీన్ వచ్చాక థియరీ ఆఫ్ కర్వేచర్
ఆధారంగా నిన్ను ప్రేమించాను
ఇప్పుడెలాగు చెప్పు
హోయల్ నర్లేకర్లు వచ్చి అంతా ఉల్టాసీదా చేశారు
ఇంక నిన్ను అన్ సైంటిఫిక్గా దేశవాళీగా ఆహ్వానిస్తాను
అపుత్రస్యగతిర్నాస్తి – అతివా నాకొక కుమారుణ్ణి ప్రసాదించు
నవలలు నవలలు రాసేస్తున్నారు
కవలల్ని క్వాడ్రు ప్లెట్సుని సృష్టిస్తున్నారు (నవలల్లో)
వచనమైనా రచనమైనా పై చెయ్యి వాళ్ళదే
వచనం వదలి మగవాళ్ళు ని
ర్వచనంలేని కవితా కంటక వనాంతరాల
పడి ప్రవాసులై నిర్వాసులై పోతున్నారు
వర్ణనీయవస్తువే తిరగబడి వర్ణిస్తూంటే
కంచెయే చేను మేస్తూంటే
హతవిధీ! ఇది కలికాలం, కలికికాలం!





## నడుస్తున్న చరిత్ర

# మళయాళ చిత్ర పరిశ్రమలో మీ టూ మంటలు

మలయాళ సినిమా ఇండస్ట్రీలో జస్టిస్ హేమ రిపోర్ట్ తీవ్ర దుమారమే రేపింది. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో లైంగిక వేధింపులకి గురవుతున్న మహిళలు ధైర్యంగా ముందుకొచ్చి గళం విప్పడంతో మాలీవుడ్‌లోన హేమాహేమీలే తలలు పట్టుంకుంటున్నారు. మాలీవుడ్ ఇండస్ట్రీలో చెలరేగిన మీటూ, క్యాస్టింగ్ కౌచ్ మంటలు యావత్ సినీ ఇండస్ట్రీనే కలవరపరస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా షూటింగ్ సెట్‌లో ఎదుర్కొన్న వేధింపులపై ధైర్యంగా గళం విప్పిన నటీమణులను అందరూ ప్రశంసిస్తున్నారు. అలానే ఇలాంటి దయనీయ పరిస్థితుల్లో మనం ఉన్నామా అంటూ మరికొంతమంది కలవరపడుతున్నారు. మాలీవుడ్ ఇండస్ట్రీలో లైంగిక వేధింపులపై రాష్ట్ర సర్కార్ వేసిన జస్టిస్ హేమ కమిటీ ఇటీవల ఓ సుదీర్ఘ రిపోర్ట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ రిపోర్ట్ దెబ్బకి ఇప్పటికే అక్కడి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌కి సంబంధించిన పెద్ద తలకాయలన్నీ వరుసగా రిజైన్ చేస్తున్నాయి.



# నడుస్తున్న చరిత్ర



అంతులేని ఆ వినీలాకాశం నిండా మిల మిలా మెరిసే నక్షత్రాలు.. అందమైన చందమామ.. వెన్నెల రాత్రుల్లో కంటికి ఇంపుగా కనిపించే దృశ్యాలివి. కానీ అత్యంత మనోహరంగా కనిపించే ఆ ఆకాశం నిండా ఎన్నో అంతు చిక్కని రహస్యాలుంటాయి. అయితే నిజంగా ఆ నక్షత్రాలు మెరిసేవీ కావు.. చంద్రుడు భూమిపై నుంచి కనిపించే అంత అందగాడు కూడా కాదు.. ఇది సైన్స్ చెప్పే నిజం. కంటికి కనిపించేదంతా అన్నిసార్లు నిజం కాదు.. ఒక్కోసారి ఉప్పు కూడా పంచదారలానే కనిపిస్తుంది. వన్నీ తాజాగా మలయాళ సినీ పరిశ్రమలో సంచలనం సృష్టిస్తున్న హేమ కమిటీ రిపోర్ట్ తన నివేదిక ప్రారంభంలో ప్రస్తావించిన వాక్యాలు. నిజానికి ఈ 2-3 వాక్యాలతోనే తన 295 పేజీల రిపోర్ట్‌లో ఏమందన్న విషయాన్ని స్పష్టంగా తేల్చేసింది. సరే అందులో 63 పేజీలు ఎందుకు తొలగించారన్నది వేరే విషయం. రిపోర్ట్ రిలీజైన మొదట్లో కేవలం మాలివుడ్‌కి మాత్రమే పరిమితం అనుకున్న ఈ దుమారం. రోజులు గడిచే కొద్దీ విస్తరించడం మొదలైంది.

నిజానికి ఈ నివేదికను 2019లోనే కమిటీ ప్రభుత్వానికి అందించింది. అయితే అనేక చట్టపరమైన కారణాలు, ఇతర కారణాల వల్ల ఇప్పటి వరకు దాన్ని బయట పెట్టలేదు కేరళ ప్రభుత్వం. ఆ నివేదికను విడుదల చెయ్యవద్దంటూ గతంలో ఓ మలయాళ చిత్ర నిర్మాత వేసిన పిటిషన్‌ను కేరళ హైకోర్టు డిస్మిస్ చెయ్యడంతో ప్రభుత్వం దానిని బాహ్య ప్రపంచంలోకి తీసుకొని



రాక తప్పలేదు. అయితే ఇందులో వ్యక్తిగత గోప్యతను దృష్టిలో పెట్టుకొని బాధితులు, అలాగే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి పేర్లను మాత్రం ప్రస్తావించలేదు.

మలయాళ సినీ పరిశ్రమలో పరిస్థితులపై అధ్యయనం చేయాలని కోరుతూ విమెన్ ఇన్ సినిమా కలెక్టివ్(డబ్ల్యూసీసీ) 2017లో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు మెమోరాండం సమర్పించింది.

దీని తర్వాత ఆ రాష్ట్ర ప్రభుత్వం అదే ఏడాది జస్టిస్ హేమ కమిటీని ఏర్పాటు చేసింది.

ప్రముఖ హీరోయిన్ మీద కారులోనే కొందరు పురుషులు అత్యాచారం చేయడంతో సినీ పరిశ్రమలో పరిస్థితులపై అధ్యయనం చేయాలంటూ ఈ మెమోరాండం సమర్పించారు.

ఈ కమిటీలో ప్రముఖ నటి టి.శారద, కేరళ మాజీ ప్రధాన కార్యదర్శి కేబీ వల్సల కుమారి ఉన్నారు.

2017లో ఏర్పడిన విమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ సినీ పరిశ్రమలో లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతోంది. స్త్రీలకు సమాన హక్కులు కల్పించేలా విధానపరమైన మార్పుల కోసం కృషి చేస్తోంది. మలయాళ సినీ పరిశ్రమలో పని చేస్తున్న మహిళలతో విమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ ఏర్పడింది.

"సినీ పరిశ్రమలో వ్యవస్థాగతమైన సమస్యలు ఉన్నాయని మేం కొన్నేళ్లుగా చెబుతున్నాం. ఈ నివేదిక మా ఆరోపణలు నిజమని తేల్చింది. పరిశ్రమలో ఉన్న సమస్యల్లో లైంగిక వేధింపులు



ఒక సమస్య మాత్రమే. సమస్యల గురించి ప్రస్తావిస్తున్నందుకు మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు. మేం ఆశించిన దాని కంటే నీచమైన పరిస్థితులు ఉన్నట్లు ఈ నివేదిక రుజువు చేసింది" అని మలయాళం సినీ ఎడిటర్ బీనా పాల్ బీబీసీతో అన్నారు. బీనా పాల్ విమెన్ ఇన్ సినిమా కలెక్టివ్‌లో సభ్యురాలిగా ఉన్నారు.

కేరళ రిటైర్డ్ హైకోర్టు జడ్జి నేతృత్వంలో ఏర్పడిన కమిటీ మలయాళ సినీ పరిశ్రమలో "కాస్టింగ్ కౌచ్" బాగా వేళ్లూనుకుపోయిందని పేర్కొంది. ఆ కమిటీ రిపోర్టును ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది.

సినీ పరిశ్రమలో వివిధ దశల్లో నియామకాల కోసం 'కాంప్రమైజ్', 'అడ్జస్ట్‌మెంట్స్' అనే పదాలను పాస్‌వర్డులుగా వాడుతున్నట్లు కమిటీ నివేదిక పేర్కొంది.

సినిమాల్లో అవకాశాలు కావాల్సిన మహిళలు అవసరమైనప్పుడు ఎవరితోనైనా సెక్స్‌లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలనేది ఈ రెండు పదాలకు అర్థం.

కొత్తగా సినిమాల్లోకి వచ్చే వాళ్లకు ప్రొడక్షన్ స్థాయిలో ఉన్న వాళ్లు ఇచ్చే సంకేతం ఇది. సినీ పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్‌ను ఇది తెలియజేస్తుంది.



దీన్ని అమలు చేసేందుకు "కోడ్ నెంబర్లు" కూడా ఇస్తున్నారు.

జస్టిస్ కె. హేమ నేతృత్వంలోని కమిటీ తన నివేదికను సమర్పించిన నాలుగున్నరేళ్ల తర్వాత కేరళ ప్రభుత్వం ఆ రిపోర్టును విడుదల చేసింది.

ఈ రిపోర్టు విడుదలైన తర్వాత హీరోయిన్లు తమపై జరిగిన లైంగిక వేధింపులను బయట పెడుతున్నారు.



నివేదికలోని 290 పేజీల్లో 44 పేజీలు కనిపించలేదు. ఈ పేజీల్లో సినీ పరిశ్రమలో తమని వేధించిన వ్యక్తుల పేర్లను మహిళలు పేర్కొన్నారు.

నివేదిక నుంచి తొలగించిన మరో పేజీలో మహిళల్ని ఎలా వేధించారో, వారి పట్ల ఎంత క్రూరంగా ప్రవర్తించారో రాసి ఉంది.

ఒక ప్రాంతానికి చెందిన సినీ ఇండస్ట్రీలో మహిళల పరిస్థితులపై కమిటీ నివేదిక ఇవ్వడం మొత్తం భారతీయ సినీ పరిశ్రమలోనే ఇది తొలిసారి.

"కమిటీకి అందించిన ఆధారాల ప్రకారం ఇండస్ట్రీలో లైంగిక వేధింపులు నిర్ఘాంత పరిచేలా ఉన్నాయి. వాటి గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు, నియంత్రించడం లేదు" అంటూ నివేదికలో పేర్కొన్నారు.

జూనియర్ ఆర్టిస్టులు, హెయిర్‌స్టైలిస్టుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని నివేదిక వెల్లడించింది.''జూనియర్ ఆర్టిస్టులను ''బానిసల్లా చూస్తున్నారు''. సెట్‌లో వాళ్లకి టాయిలెట్ సౌకర్యం కూడా కల్పించడం లేదు. ఉదయం 9 గంటల నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకూ పనిచేయిస్తున్నారు. ఏవో చిన్నచిన్న ఏర్పాట్లు ఉన్నప్పటికీ, భోజనం కూడా సరిగ్గా పెట్టడం లేదు.

హెయిర్ స్టైలిస్ట్‌లు, మేకప్ ఆర్టిస్టుల పరిస్థితి మరింత దిగజారింది. ఎందుకంటే, పని ప్రదేశాల్లో సౌకర్యాలు, వేతన నియంత్రణ వంటి చట్టాలను వారి యూనియన్లు ఉల్లంఘిస్తున్నాయి.' అని నివేదిక పేర్కొంది.మలయాళం ఇండస్ట్రీలో ఒకటే ఒకటి నడుస్తుందని, 'ఎస్' చెప్పని వారిని మాఫియా ఈ ఇండస్ట్రీ నుంచి నిషేధించగలదన్నారు.



# నడుస్తున్న చరిత్ర

సినీ పరిశ్రమను నియంత్రించేందుకు ఒక చట్టాన్ని, మహిళల భద్రత కోసం మహిళా న్యాయమూర్తి నేతృత్వంలో ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని కమిటీ ప్రతిపాదించింది.

"పురుషుల లైంగిక వేధింపుల గురించి చాలామంది మహిళలు ఆడియో, వీడియో క్లిప్పులు, వాట్సాప్ సందేశాల స్క్రీన్‌షాట్లు అందించారు"

"మలయాళ సినీ పరిశ్రమలో పవర్‌ఫుల్ లాబీ ఉందని ఒక ప్రముఖ నటుడు కమిటీకి చెప్పారు. అది దాదాపు 'మాఫియా' స్థాయిలో



పనిచేస్తోందన్నారు. ఇండస్ట్రీలో అది ఏమైనా చెయ్యగలదు. ప్రముఖ డైరెక్టర్ల సినిమాలను ఆపేయగలదు. నిర్మాతలు, నటీ నటులు, ఎవరినైనా సరే నిషేధించగలదు. ఆ నిషేధం చట్టబద్ధం కాకున్నా సరే, ఆ పవర్‌ఫుల్ లాబీ ఆ పని చేయించగలదు" అని నివేదికలో తెలిపారు.

"దేశంలోని అనేక ప్రాంతీయ చిత్ర పరిశ్రమలతో పోలిస్తే మలయాళ సినీ పరిశ్రమ చాలా చిన్నది. అది క్రూరమైనది కూడా. మహిళలు, ప్రజలకు వ్యతిరేకంగా నడుస్తున్న పెద్ద మాఫియా సామ్రాజ్యం

ఈ రిపోర్ట్ బయటకు వెల్లడి కావడంతోనే మలయాళ చిత్ర పరిశ్రమలో ఓ కుదుపు మొదలయ్యింది. ఆలోచనాత్మక చిత్రాలకు, ప్రయోగాలకు పెద్ద పీట వేస్తూ దేశం మొత్తానికే ఆదర్శంగా నిలిచే మాలీవుడ్ తెర వెనుక ఇన్ని చీకటి కోణాలున్నాయా అన్న విషయం హేమ కమిటీ నివేదిక బయటపడిన తర్వాతే బాహ్య ప్రపంచానికి వెల్లడయ్యింది. దీంతో ఇన్నాళ్లూ వేధింపుల్ని భరిస్తూ చీకట్లోనే ఉండిపోయిన బాధితులు ఒక్కొక్కరూ బయటకొస్తున్నారు. తాము ఎదుర్కొన్న అనుభవాలను వెల్లడిస్తున్నారు. మరి కొందరు పోలీస్ స్టేషన్ మెట్లెక్కారు కూడా

హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ముందు టీవీ యాంకర్, నటి శ్రీరెడ్డి ఏప్రిల్ 07, 2018న అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో ఉన్న కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులకు నిరసనగా అలా చేసినట్లు నాడు ఆమె తెలిపారు.

అప్పట్లో ఆ ఘటన సంచలనంగా మారింది. సినిమా రంగంలో మహిళల పరిస్థితి, వేధింపుల మీద విచారణ జరపాలనే డిమాండ్లు వచ్చాయి. తెలంగాణ సమాచార, ప్రసారశాఖకు జాతీయ మానవహక్కుల కమిషన్ నోటీసులు కూడా జారీ చేసింది.

తెలుగు సినిమా పరిశ్రమలో మహిళలు, ట్రాన్స్ జెండర్ ఆర్టిస్టుల భద్రత, రక్షణ, సంక్షేమం కోసం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలంటూ నాటి తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్‌ను విమెన్ అండ్ ట్రాన్స్ జెండర్ ఆర్గనైజేషన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది.

మరోవైపు వి.సంధ్యారాణితోపాటు మరికొందరు మహిళా హక్కుల కార్యకర్తలు 2018 సెప్టెంబరులో తెలంగాణ హైకోర్టులో పిల్ వేశారు.

తెలుగు సినిమా రంగంలో పని చేసే మహిళలపై జరిగే లైంగిక వేధింపులకు సంబంధించి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని వారు కోరారు.

దీనిపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు, ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలంటూ తెలంగాణ



# నడుస్తున్న చరిత్ర

ప్రభుత్వానికి సూచించింది.
హోంశాఖ, మహిళా–శిశు సంక్షేమ శాఖ, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళా న్యాయవాదులు, మహిళా నటులు ఆ కమిటీలో భాగంగా ఉండాలని చెప్పింది.

దీంతో 2019 ఏప్రిల్‌లో తెలంగాణ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.

నాటి తెలంగాణ స్టేట్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రామ్మోహన్ రావును చైర్మన్‌గా నియమించింది. ఈ ఉన్నత స్థాయి కమిటీ తమకు నివేదిక, సూచనలు సమర్పించేందుకు మరొక సబ్ కమిటీని నియమించింది. సబ్ కమిటీ రూపొందించిన సెక్సువల్ హరాస్‌మెంట్ అండ్ జెండర్ డిస్క్రిమినేషన్ ఇన్ తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ ఇండస్ట్రీస్ అనే నివేదికను 2022 జూన్ 1న అప్పటి తెలంగాణ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్‌కు సమర్పించాం. కానీ, ఆ నివేదిక ఇప్పటి వరకు విడుదల కాలేదు

. ఇప్పటి వరకు మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపుల గురించి 17 కేసులు నమోదయ్యాయి. తాజాగా ప్రముఖ నటి సోనియా మల్హార్ 2013లో ఓ సినిమా షూటింగ్లో భాగంగా సెట్లో తనను లైంగికంగా వేధించారని సిట్‌కి ఫిర్యాదు చేశారు. మరో నటి మిను మునీర్ కూడా నటులు ముఖేష్, జయసూర్య, మనియన్పిళ్ల రాజు, ఇద్వేల బాబు తనను షూటింగ్ సమయాల్లో వేధించారని ఆరోపించారు. తాజాగా వాళ్లు తనను బెదిరిస్తూ మేసెజ్‌లు పెడుతున్నారంటూ ఓ స్క్రీన్ షాట్‌ను కూడా సోషల్ మీడియాలో షేర్ చేశారు.

ఓ షూటింగ్ సమయంలో వాష్ రూమ్‌కి వెళ్లి బయటకు వచ్చిన తనను నటుడు జయసూర్య కౌగిలించుకోవడమే కాకుండా, తన ప్రమేయం లేకుండానే ముద్దు పెట్టారని.. ఊహించని ఆ ఘటనతో తాను షాక్‌గురై అక్కడ నుంచీ పారిపోయానంటూ తాజాగా ఓ జాతీయ మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. ఆయనతో ఉన్నట్టయితే తనకు మరిన్ని అవకాశాలిస్తానని కూడా జయసూర్య ఆఫర్ చేశారని కూడా ఆరోపించారు. అలాగే AMMA సెక్రటరీ బాబు కూడా తనకు AMMAలో సభ్యత్వం ఇప్పిస్తానని చెప్పి ఫ్లాట్‌కి రమ్మని పిలిచి శారీరకంగా వేధించారని కూడా మునీర్ ఆరోపణలు చేశారు. ఇలాంటి అనుభవాలు చాలా మందితో తనకెదురయ్యాయన్నది మునీర్ ఆరోపణ. మరోవైపు తనపై వచ్చిన ఆరోపణల విషయంలో ముఖేష్ రియాక్టయ్యారు. గతంలో తనను మునీర్ ఆర్థికంగా సాయం అడిగారని, కాదన్నందుకే తనపై ఆరోపణలు చేస్తున్నారన్నది ఆయన వాదన. ఈ విషయంలో పూర్తి స్థాయి విచారణ జరగాలని ఆయన కూడా డిమాండ్ చేశారు. మరోవైపు బెంగాలీ నటి శ్రీలేఖ మిత్ర కూడా దర్శకుడు రంజిత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. సినీ ఇండస్ట్రీలో మహిళలపై వేధింపులు సర్వ సాధారణం అన్నది ఆమె వాదన. ఆ విషయం అందరికీ తెలుసని, ఓ రకంగా చెప్పాలంటే ఇది ఇండస్ట్రీలో సాధారణ విషయంగా మారిపోయిందని శ్రీలేఖ చెబుతున్నారు.

ఈ క్రమంలో మలయాళ నటీనటుల సంఘం అమ్మ అధ్యక్ష పదవికి సీనియర్ నటుడు మోహన్ లాల్ రాజీనామా చేశారు. ఆయనతో పాటు అమ్మ కార్యవర్గ సభ్యులు కూడా రాజీనామాలు సమర్పించారు. ఇండస్ట్రీలో మీటూ వివాదానికి నైతిక బాధ్యత వహిస్తూ తమ కమిటీని స్వచ్ఛందంగా రద్దు చేసి రాజీనామాలు చేస్తున్నట్లు ఓ ప్రకటన వెలువడింది.
హేమ కమిటీ రిపోర్ట్ ప్రకంపనల నేపథ్యంలో ఈ ఆరోపణలపై విచారణ కోసం ఏడుగురు సభ్యుల సిట్ బృందాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు.

మలయాళ చిత్ర పరిశ్రమ కేరళ సమాజానికి సూక్ష్మరూపం. ఇది విపరీతమైన ప్రగతిశీల, విపరీతమైన పితృస్వామ్య సహజీవనం. ఇదే ధోరణి ఇండస్ట్రీలోనూ కనిపిస్తుంది. పితృస్వామ్యాన్ని పరిశీలించే కొన్ని ఉత్తమ చలన చిత్రాలు మలయాళంలో నిర్మించారు. కానీ, ఇదే ఇండస్ట్రీ చాలా వెనుకబడిన చిత్రాలను రూపొందించింది. సినిమా వంటి సృజనాత్మక రంగంలో స్త్రీలను ద్వేషించేవారు మహిళలను లైంగికంగా వేధించడంలో ఆశ్చర్యం లేదు.







# అంతర్నేత్రం



## నిజమైన ఆనందం ఏదో తెలుసుకో

బండరాయి ఎవరి దృష్టినీ ఆకర్షించదు. దానివైపు ఎవరూ కన్నెత్తి చూడరు. కళాఖండంగా చెక్కితే, శిల్పం సహజంగానే అందరి దృష్టి తన వైపు తిప్పుకుంటుంది. ఇంతటి ప్రభావం చూపే శిల్పం, శిలకు అతీతంగా లేదు. అది శిల లోపలే దాగి ఉంది. శిలలోని వ్యర్థమైన భాగాన్ని తొలగిస్తే బయటపడేది శిల్పమే. శిల దొరికినప్పుడు, చక్కగా చెక్కితే శిల్పం రూపొందుతుంది. అదేవిధంగా జీవితంలో దుఃఖాన్ని వదలగలిగితే ఆనందం మిగులుతుంది. ఎప్పుడూ ప్రాపంచిక మెరుపులు, పేరు ప్రతిష్ఠల కోసం, ఆరాటపడే మనిషి ఒక చోట నిలకడగా వుండలేదు. వర్తమానంలో నిలకడ లేకుండా, దాని నుండి విడిపోయి గతంలోకి జారుకుంటాడు. అది దుఃఖాన్ని కలిగిస్తుంది.



# పరిణితి



మనిషి స్వభావం చిరునామా – చిరునవ్వు. ఎవరి పని వారు శ్రద్ధగా చేసుకుపోవడమే స్వధర్మం. మన పని మనం చేసుకోవాలన్నా అందుకు పరిసరాలు, సమాజం సహకరించాలి. అందుకే అవతలి వ్యక్తికి చేతనైనంత సాయం అందించాలి. అందరి ఆనందంలోనే మన ఆనందం వుంటుంది.

మనలో చాలామందికి ఆనందం అంటే ఏమిటో తెలియదు. డబ్బు సంపాదించడం, ఆరోగ్యంగా వుండటం నలుగురిచేత పొగడబడటం ఇవే ఆనందం అనుకుంటూ వుంటాం. కాని ఇవేవి ఆనందాన్ని కలిగించలేవు. అలాంటి అవగాహన, స్పృహ కలిగి వుంటే స్వార్థం మనసును ఆవరించదు. నీది నాది అని పరిధులు గీసుకోం. ఉన్నన్నాళ్ళు ఆహ్లాదంగా జీవిస్తాం. ప్రకృతిలో మమేకమై, మనదైన కాలం గడిపి ఈ లోకం నుండి అత్యంత సహజంగా నిష్క్రమిస్తాము.

ఆనందమంటే సుఖమనే అపోహతో ఉంటారు చాలామంది. ఆనందం సుఖంగా ఉంటుంది కానీ, సుఖమంటే ఆనందం కాదు. ఏది స్థిరమో, ఏది శాశ్వతమో అదే ఆనందమని గ్రహించాలి. సుఖం సంతోషాన్నిస్తుంది. ఆనందాన్ని ఇవ్వలేదు. కష్ట సుఖాలకు అతీతమైనదే ఆనందం. సదా ప్రసన్న వదనంతో కనిపిస్తూ, ధర్మబద్ధమైన జీవితం గడిపేవారు ఆనందంతో హృదయాన్ని ధ్యానమందిరంగా తీర్చిదిద్దుకుంటారు. ఆనందం కలిగిన మరుక్షణంలోనే, విరుద్ధ భావాలన్ని సమసిపోతాయి. పొరుగువారిని ఆత్మీయులుగా చూడగలిగే గుణం అలవడుతుంది. క్రమంగా ఆ ఆనందానుభవం అన్నివైపులా విస్తరిస్తుంది. ఇతరుల 'హృదయాల్ని



ముంచెత్తుతుంది. తన స్వభావానికి, స్వధర్మానికి కట్టుబడి ఉన్నప్పుడే మనిషి జీవితం ఆనంద నందనంగా మారుతుంది.

మనిషి స్వభావం చిరునామా – చిరునవ్వు. ఎవరి పని వారు శ్రద్ధగా చేసుకుపోవడమే స్వధర్మం. మన పని మనం చేసుకోవాలన్నా అందుకు పరిసరాలు, సమాజం సహకరించాలి. అందుకే అవతలి వ్యక్తికి చేతనైనంత సాయం అందించాలి. అందరి ఆనందంలోనే మన ఆనందం వుంటుంది. సదా ఆనందాన్నే వెతుకుతుంటే జీవితంలోని విలువలు గుర్తించలేం. విలువల మూలాల మీద ఆధారపడిన వ్యక్తిత్వ బలమే మనిషిని సదా ఆనందంగా పెడుతుంది.

ఒక దేవాలయంలోని విగ్రహం ముందు కొబ్బరి కాయలు కొట్టడానికి ఒక రాయి పడివుంది. ప్రతి ఒక్కరు ఆ రాయిపై కొబ్బరి కాయను పగులకొట్టి, పగిలిన చిప్పలను దేవుడి ముందుంచుతారు. ఆ రాయి దేవుడి విగ్రహాన్ని ఇలా అడిగింది. "దేవాలయానికి వచ్చే భక్తులందరూ నిన్ను పూజిస్తున్నారు, నన్ను కొడుతున్నారు మన మిద్దరం రాళ్ళమే కదా మరి ఈ తేడా ఏమిటి?"
నిజమే ఇద్దరం రాళ్ళమే, మనిద్దరిని ఒకే శిల్పి చెక్కబోయాడు. నీవు అతనికి సహకరించలేదు.
నేను అతనికి సహకరించాను.
నాలోని అనవసరమైన భాగాలను తొలగించాడు. అప్పుడు నా స్వరూపం బయట పడింది.
అందుకనే నేను గర్భగుడిలో, నీవు గుడి ముంగిట అని ముగించింది.
బాధలు కష్టాలు, దుఃఖాలు మన జీవితంలో తటస్థించేవే. వాటిని ఓర్చుకొని, మనకు అక్కర్లేని వాటిని తొలగించుకుంటూ పోతే ఆనందమే మిగులుతుంది.

★★★



## ఈ శీర్షిక మీదే

# కొంటె ప్రశ్న –చిలిపి జవాబు

కిందటి నెల ప్రశ్న
తడిగుడ్డలతో గొంతులు తెగకోస్తారు.మరి పొడి గుడ్డలతో ..?
మనుషులకు ఉరివేస్తారు
116/–రూ.బహుమతి పొందిన జవాబు: పి .అమ్మిరెడ్డి

ఈ నెల ప్రశ్న
జవాబులు సెప్టెంబర్ 25 లోపు పంపండి
ఊళ్ళో పెళ్ళికి కుక్కల హడావుడి. మరి ఇంట్లో పెళ్ళికి ..?
sumathi.potilu@gmail.com

### సాధారణ ప్రచురణకు ఎన్నికైన జవాబులు

తడిగుడ్డలతో గొంతులు తెగకోస్తారు.మరి పొడి గుడ్డలతో ..?
"ప్రవచనాలు బోధిస్తారు" శింగరాజు శ్రీనివాసరావు, ఒంగోలు

తడి గుడ్డల తో గొంతులు కొస్తారు.
పొడి గుడ్డల తో ..?
"ఆ గొంతు కోసిన శవాన్ని కప్పుతారు!
మోదుగ బాలసుబ్రహ్మణ్యం

తడి గుడ్డల తో గొంతులు కొస్తారు.
పొడి గుడ్డల తో ..?
పొగ పెడతారు!
మూలా వీరేస్వరరావు

తడిగుడ్డలతో గొంతులు తెగకోస్తారు.మరి పొడి గుడ్డలతో ..?
ముఖానికి ముసుగువేసి ముంచేస్తారు
పారుపల్లి అజయ్ కుమార్

తడిగుడ్డలతో గొంతులు తెగకోస్తారు.మరి పొడి గుడ్డలతో ..?
కట్టు కడతారు!
కోనే నాగ వెంకట ఆంజనేయులు
అగనంపూడి, విశాఖపట్టణం






## కామెడి సీరియల్

# పంచవటి

### ఓ పదిళ్ళ లోగిలి



అలేఖ్య

"నమస్తే  మేడం..సి ఐ ..ఉన్నారా ?" నల్ల కోటు కప్పుకున్న ఓ గున్న ఏనుగు  పోలీస్ స్టేషన్ లోకి వస్తూ అడిగింది ఉమని
"ఇప్పుడే బయటకు వెళ్లారు..ఇంతకీమీరు .."ఎదురు ప్రశ్నించాడు హెడ్ కానిస్టేబుల్  రంగనాథం
" మీరు నిన్న  అరెస్టు చేసిన వాళ్లకు జామీను ఇవ్వటానికి వచ్చాను .."గున్న ఏనుగు సమాధానం
" అనుకుంటూనే ఉన్నా ..మేడం సి ఐ  గారు చెప్పింది ఈయన గురించే " ఉమ వంక చూస్తూ అన్నాడు రంగనాథం
 ఒక చిన్న నవ్వు నవ్వుతూ ," మనం అనుకున్నదేగా ..వాళ్ళను వదిలి పెట్టండి ..మీరు కోర్చోండి..ఏవి బెయులు పేపర్లు





# కామెడి సీరియల్

**జరిగిన కథ**
ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఊళ్ళోని పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . వర్లుగారి స్నేహితుడు తాతారావు వంటపని ఇంటిపని చేస్తూ భార్య చాటు భర్తగా గడుపుతుంటాడు . కాలనీ చుట్టూ అపార్ట్మెంట్లు రావటం తో నీటి ఎద్దడి రావటంతో మినిష్టర్ని కలవల్నుకుంటారు వర్లు గారు . మునిసిపల్ కమిషనర్ ణి కలిసిన ఫలితం ఉండదు .హెడ్ కానిస్టేబులు రంగనాథం శంకరం దగ్గరకు చిన్న చిన్న కేసులు తీసుకువస్తుంటాడు .తాతారావు కొడుకు పద్మనాభం అందరిని పార్టీకి పిలుస్తాడు.పార్టీలో రియల్ ఎస్టేట్ కింగ్ హరీష్ ని అందరికి పరిచయం చేస్తా డు పద్మనాభం . కొంత మంది రౌడీలు తమ ఇల్లు ఆక్రమించారని శంకరాన్ని సంప్రదిస్తాడు ఆ ఉరి పోస్టు మాస్టర్ .ఉమ శంకరం కలిసి వాళ్ళ ఆట కట్టిస్తారు
**ఇక చదవండి**

?" అంటూ ఉమా గున్న ఏనుగు లాయర్ దగ్గర నుండి బెయిల్ కాగితాలు తీసుకుని చూడ సాగింది ఇంతలో రంగనాథం సెల్ తలుపులు తెరిచి ," బయటకు రండిరా ..మీ లాయర్ వచ్చాడు .." అంటూ పెద్దగ అరిచాడు

ఆ అరుపుకి సెల్ లో ఉన్న రౌడిలే కాకుండా గున్న ఏనుగు కుడా ఒకింత భయపడ్డాడు

" బెయిల్ కాగితాల మీద వాళ్ళ సంతకాలు తీసుకోండి రంగనాథం గారు .." అంటూ పిలిచింది

" ఓకే మేడం .." కాగితాలు తీసుకుని సెల్ లోకి నడిచాడు రంగనాథం

ఒక రెండు నిమిషాల తరువాత ,తిరిగి వస్తూ " మేడం ,వాళ్ళకు బెయిలు వద్దట , సంతకాలు చెయ్యరట , ఇక్కడే ఉంటారట " అంటూ జవాబిచ్చాడు రంగనాథం

" అదేమిటండి , వాళ్ళ కోసం ఇంత పెద్ద లాయరు గారు వస్తే బెయిలు వద్దంటారు , చాల అమాయకుల్లా ఉన్నారే . సరే మనం మాత్రం ఏమి చేస్తాం , అదండీ లాయరు గారు "అంటూ లాయర్ వంక చూస్తూ ముసి నవ్వులు నవ్వుతూ జవాబిచ్చింది ఉమ

గున్న ఏనుగుకి ఏమి చెయ్యాలో అర్ధం కాక ,"ఒకసారి వాళ్ళతో మాట్లాడనిస్తారా ."అ నటు అడిగాడు
"భేషుగ్గా , వెళ్ళండి .."అంది ఉమ సెల్ వంక చూపిస్తూ

గున్న ఏనుగు లేచి సెల్ వైపు నాలుగు అడుగులు వేసి ఏదో ఆలోచన వచ్చిన వాడిలా ..అక్కడే ఆగిపోయి ,రంగనాథం వంక చూస్తూ ," వాళ్ళను కాస్త బయటకు తీసుకు వస్తారా " అంటూ అడిగాడు

" వాళ్ళు బయటకు రావటానికి ఇష్ట పడటం లేదు సార్ , మీరే లోపలి రండి " అన్నాడు రంగనాథం గున్న ఏనుగు ఏమనుకున్నాడో ఏమో కాని " సరే మేడం వాళ్ళకు ఇష్టం లేనప్పుడు నేను మాత్రం ఏమి చేస్తాను , వస్తాను "అంటూ

గుమ్మం వైపు నడిచాడు గున్న ఏనుగు వెళుతున్న వంక చూస్తూ స్టేషన్ లో ఉన్న వాళ్ళందరూ పెద్దగ నవ్వుకోసాగారు

"ఇలాంటి వాళ్లకు ఇలాగే చెయ్యాలి మేడం .."

" అవును రంగనాథం గారు ఒకోసారి మంచివాళ్ళకు సహాయం చెయ్యాలంటే చాల కష్టపడాల్సి వస్తోంది ..ఏది ఏమైనా ఇసారికి మనం గెలిచాము " అంటూ నవ్వేసింది ఉమ
ఉమ నవ్వుతో శ్రుతి కలిపాడు





## సాహితి సామ్రాట్ కథలు

రంగనాథం

# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి కడుపుబ్బా నవ్వించే కామెడి సీరియల్

★★★

"మొత్తానికి ఆ రౌడి వెధవలకి మంచి గుణ పాఠమే నేర్పావు .." డ్యూటీ ముగించుకుని ఇంట్లోకి వస్తున్న ఉమ ని చూస్తూ అన్నాడు శంకరం

" మీరు , పద్మనాభం అన్నయ్య అందరు తలా ఒక చెయ్యి వేసారు కాబట్టి సాధ్యం అయ్యింది .

"ఇంతకీ మీ సి ఐ ఏమంటున్నాడు .."

"ఏమంటాడు , వాళ్లకు బెయిలు ఇవ్వాలట ."
"ఇచ్చారా .."

"ఇష్టే వాళ్ళు ఊరుకుంటారా ? మళ్ళి అక్కడికే వెళ్లి గొడవ చెయ్యారా ?"
" మరి ఏమి చేసావు ?" కొంత ఆశ్చర్య పోతు అడిగాడు శంకరం


"చెయ్యల్సింది చేసాం " నవ్వుతూ అంది

" మరి మీ సి ఐ "

" ఆయనకు చెప్పి చేస్తామా ఏమిటి "

"మొత్తానికి మీ సి ఐ కె కాజాలు తినిపిస్తున్నావన్న మాట "

" లేకపోతే ఏమిటండి , సి ఐ డబ్బుకి అమ్ముడుపోతూ అమాయకుల్ని



ఏడిపిస్తున్నాడు ..అలంటి వాడికి అంతే జరగాలి " సోఫాలో కుర్చుని బూట్లు విప్పుతూ అన్నది ఉమ

" ఏది ఏమైనా నువ్వు కాస్త జాగ్రత్తగా ఉండాలమ్మ .. మీ సి ఐ లాంటి వాళ్ళ వెనకాల పెద్ద పెద్ద వాళ్ళు ఉంటారు " వాళ్ళ సంభాషణ విన్న వర్లు గారు ఉమ వంక చూస్తూ అన్నారు

" నిజమే నాన్న వాళ్ళ వెనకాల ఎదో పెద్ద ల్యాండ్ మాఫియా ఉన్నట్టు నాకు అనిపిస్తోంది . లేకపోతే పోస్టు మాస్టారు గారి ఇల్లుని వాళ్ళు ఎందుకు లాక్కోవాలని చూస్తారు "

"అవును శంకర్ , మీరు అంటుంటే నాకు గుర్తుకు వస్తోంది , పోస్టు మాస్టర్ ఇంటి వెనకాల పెద్ద గేటెడ్ కమ్యూనిటి వస్తోంది , దాని ఎంట్రన్స్ లో ఉంది పోస్టు మాస్టర్ ఇల్లు . ఆ ఇల్లు కనుక కులగొడితే తప్ప , ఆ అపార్టుమెంటు కి మెయిన్ రోడ్డు మీదనుండి దారి ఉండదు "చెప్పుకొచ్చారు వర్లు గారు

" అదన్న మాట సంగతి .. అయితే మనం అనుకున్నట్టే దీని వెనకాల బడా కాంట్రాక్టర్లే ఉన్నారు అన్న నా అనుమానం నిజమే అయ్యింది "బదులిచ్చాడు శంకరం

" అసలు ఇలాంటి వాటికి పర్మిషను ఎలా ఇస్తారు " ఉమ అనుమానం వెలి బుచ్చింది
?" మీ డిపార్టుమెంటు లో సి ఐ ఉన్నట్టే మునిసిపాల్ కార్పొరేషన్ లో కూడా ఉంటారు గడ్డి తిని పనులు చేసి పెట్టె వాళ్ళు "

" అవునమ్మా , ఈవేళ డబ్బుకు అమ్ముడు పోనీ వాళ్ళంటూ లేరు .ఆ కాంట్రాక్టర్లకు తెలుసు ఒకడు పదికి అమ్ముడు పోతే మరొకడు వందకు అమ్ముడుపోతాడు . అమ్ముడు పోవటం మాత్రం తధ్యం , కాకపోతే రేట్లే మారతాయి .ఏమి చేద్దాం దేశం లో అవినీతి ఒక భాగం అయి పోయింది . నాలిక మీద పడ్డ తేనె చుక్క రుచి చూడకుండా వదలటం ఎంత సహజమో ప్రభుత్వ నిధులను స్వాహా చేయకుండా ఉద్యోగం చేయటం కూడా ప్రభుత్వ అధికారులకు అంతే సహజం అని తన అర్ధశాస్త్రంలో ముందే ఊహించి రాశాడు చాణిక్యుడు' అంటూ చెప్పుకొచ్చారు వర్లు గారు


" దీనిని మనం మార్చలేమా మామయ్య గారు .."

"గడిచిన 2500 సంవత్సరాల కాలంలో ఎందరో రాజులు ,రాజవంశాలు, సుల్తానులు ,పరాయి ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాలు,మన



# కామెడి సీరియల్

దేశాన్ని పరిపాలించాయి. వీరిలో ఎంతోమంది దయగల చక్రవర్తులు,ప్రజలు మెచ్చిన నాయకులు, వీరాధివీరులు ,ఆధ్యాత్మిక వాదులు ఉన్నారు. వీరిలో ఎంతోమంది తమ శత్రువులను తుదముట్టించి గలిగారు గాని అవినీతిని మాత్రం తన శక్తితో లేదా యుక్తితో అంత ముందు ఇంత లేకపోయారు. దీనికి కారణం అవినీతి పరులకు సరైన శిక్షలు విధించ లేకపోవడమేనా? శతాబ్దాలుగా అవినీతిని అరికట్టడానికి సామాజిక బహిష్కరణ, జైలు శిక్షలు ,ఆస్తుల జప్తు వంటి అనేక శిక్షలు విధిస్తున్నా కూడా మనుషుల్లో మార్పు మాత్రం రావట్లేదు. అవినీతిని అరికట్టడం ఏ ఒక్క ప్రభుత్వమో లేదా ఒక చట్టం వల్లో అది సాధ్యపడదు. మనలో ప్రతి ఒక్కరూ నిజాయితీగా నిలబడాలని గట్టిగా అనుకున్నప్పుడు మాత్రమే అది సాధ్యపడుతుంది. కానీ దురదృష్టవశాత్తు మన అవసరాలకు అనుగుణంగా అవినీతిని జీవితాంతం వాడుకోవటం అలవాటుగా మార్చుకున్నాను. ఒకప్పుడు అవినీతి పరుడు అని సమాజం చేత అనిపించుకోవడానికి చాలా అవమానంగా భావించే వాళ్లు, కానీ నేడు అదో పెద్ద బిరుదులాగ ఏమాత్రం సిగ్గు లేకుండా సమాజంలో తల ఎత్తుకొని తిరుగుతున్నారు. సమాజం కూడా ఇటువంటి వారి పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం అలవాటు చేసుకుంది, ఎందుకంటే అందరూ అదే పడవలో ప్రయాణం చేస్తున్నారు కాబట్టి. అవినీతి అనేది మన నరనరాల్లో ఇంకి



పోవడం వల్ల అది పెద్ద నేరంగా మనం ఎవరం భావించడం లేదు. అవినీతి అనేది ఒక సామాజిక రుగ్మత అని పేర్కొనే కన్నా ప్రజలు ఆమోదించిన వ్యక్తిత్వం అని నేడు ఒక కొత్త నిర్వచనం ఇవ్వవచ్చు. ఇన్నాళ్లు మారని ఈ సమాజం ఇకముందు కూడా మారుతుంది అని అనుకోవడం కూడా ఉత్త భ్రమే అవుతుంది." నిర్లిప్తంగా అన్నారు వర్మ గారు

" అదేమిటి నాన్న మమ్మల్ని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దిన మీరేనా ఇలా మాట్లాడుతోంది '

"వాస్తవం చెబుతున్నా , వాస్తవం ఎప్పుడు చేదుగా , బాధగా ఉంటుంది . ప్రజలు వాళ్లంతటవాళ్లే మారాలి అనుకున్న రోజు తప్పకుండా ఆ మార్పు వస్తుంది. ప్రతి ఒక్కరూ ఎవరికి వాళ్ళు అవినీతి ని దూరం చేయాలి అని కంకణం కట్టుకున్న అప్పుడు మాత్రమే అది సాధ్యం అవుతుంది. బహుశా ఇలా ఆలోచించడం కూడా అత్యాశే నేమో."

" సరే సరే , ఇక మీ ఉపన్యాసాలు కట్టి పెట్టి లేగిస్తే అందరం భిజనం చేద్దాము , అసలే కోడలు పిల్ల ఎప్పుడు అనగా ఎంగిలి పడిందో ఏమో " అంటూ వాళ్ళ మాటలకు అడ్డుపడింది వర్మ గారి సగ భాగం

★★★

" మాకు చిన్న చిన్న పనులు కుడా చేసి పెట్టక పోతే ,మీ పోలీసులు , లాయర్లను మేము నెల నెల పోషించటం దేనికి " కోపం తో ఉగి పోతు అన్నాడు హరీష్

" ఈ ఒక్కసారికి క్షమించండి సార , =ఎక్కడో నాకు తెలియకుండా తప్పు జరిగి పోయింది . నేను సరి చేస్తాను "

" మీరు సరే , ఈ లాయరుకు ఏమయ్యింది జామీను మీద బయటకు తీసుకు రావటానికి ..' అంటూ ఉండగా ఎక్కడి నుంచో ఫోన్ రావటం , వాళ్ళను వెళ్ళమని సైగ చేసాడు హరీష్

"చెప్పండి సార్ .." అంటూ ఫోనులో మాట్లాడుతూ లోపలి వెళ్ళాడు హరీష్

చేసేది ఏమి లేక ఉసురు మంటూ అక్కడ నుంచి బయటపడ్డారు ఇద్దరు

" ఇలా ఎంతకాలమని చిన్న చితక అపార్ట్మెంట్లు కడుతూ బండి నడిపిస్తావ్ అసలే ఎలక్షన్లు దగ్గిర పడుతున్నాయి .."అవతలి నుంచి

"వీటి మీద కుడా బాగానే మిగుల్తోంది గా సార్"

" ఏమి మిగుల్తోంది , ఎన్నికలకు ఎంత కావాలో తెలుసా వేల కోట్లు "
" వేల కోట్ల ఎలా సార్ .."
" అది ఫోన్లో చెప్పేది కాదు , నా దగ్గరకు రా " అవతల్ వ్యక్తి ఫోన్ పెట్టేసాడు
(ఇంకా ఉంది )





# మరణం కూడా గెలుపే

ఈదర శ్రీనివాస రెడ్డి

ఎక్కడ నక్కిందో తెలియదు కాని
ఒక రాత్రి పూట కళ్ళు మూతపడగానే
నా చుట్టూ మృత్యువు రెక్కి నిర్వహిస్తూ
చికట్లో తచ్చాడుతున్నట్టు అనిపిస్తోంది

పాప పుణ్యాల లెక్కలు తేలటం లేదు
కర్మ ఫలాలను తూచటానికి సమయం
సరిపోలేదేమో ఎగిసిపడిన సముద్రపు అలలా
వెనుతిరిగి పోతోంది ప్రతి ఉదయం

తెల్లవారాక అద్దం లో నన్ను నేను చూస్తే
గర్వంగా ఉంటోంది నిశిరాత్రిలో
నిశ్శబ్దయుద్ధాన్ని జయించినట్టు కనపడని
శత్రువును కలల సైన్యం తో తరిమికొట్టినట్టు

ఒక్క రోజుకే పరిమితమైన గెలుపు గెలుపేనా
అని వెక్కిరిస్తూ నవ్వుతోంది మృత్యువు
మరణం కుడా మెలుకువలేని దీర్ఘ నిద్ర కదా అని
నవ్వుతూ కళ్ళు మూసాను తనకి బుద్ధి చెప్పాలని

చడి చప్పుడు లేకుండా ఎప్పుడు వచ్చి చేరిందో
తెలియదు
ఓడి గెలిచానని తను ,గెలిచి ఓడానని నేను
ఇద్దరిలో ఎవరు గెలిచామో ఎవ్వరికి అర్థం కాలేదు
మరణం కూడా గెలుపేనని ఎవరో సర్ది చెపుతున్నారు





ఈ నెల కథ

మొదటి బహుమతి పొందిన కథ

# ఆశామోహాలు

వాడపల్లి పూర్ణ కామేశ్వరి

కళావిహీనంగా ఉన్న ఇల్లు. మాసినగోడలు. అక్కడక్కడా చమరుస్తూ, ఒక్కోచోట బాగా కారుతున్న పైకప్పు. గాలీ వెలుతురూ లేక పాడుబడ్డట్టుగా ఉంది. వీధి గుమ్మం నుండి గేటు వరకూ తుప్పలుగా పెరిగిన కలుపు మొక్కల వైనం అసలు మనుషులు కాపురముంటున్న ఇల్లేనా అనిపించేంత రోతగా అగుపిస్తోంది.

'ఇన్నేళ్ళూ నేను కాపురమున్న ఇల్లేనా ఇదీ?' వెన్నుతట్టి అడిగింది సత్యవతి ఆత్మ.

'ఇల్లు శుభ్రంగా చిమ్మాలంటూ పిన్ని చిన్నప్పుడు చెపుతుంటే అద్దంలా చేసేదాన్ని, అలాంటిది నా ఇంటిని నేను ఇంత రోతగా ఎందుకు పెట్టుకున్నాను? ఏమో! ఈ ప్రశ్నకు నాదగ్గరెలాంటి సమాధానమూ లేదు! పట్టుమని పది మంది కూడా ఏడుస్తూ సాగనంపలేని అనాధగా తన శరీరం చేస్తున్న తుది ప్రయాణం ఇది' నిన్నటి వరకూ అక్కడే ప్రాణమున్న మనిషిగా తిరిగి ఇంకా ఆ చూరునే పట్టుకుని అనుకుంటోంది.





## సాహితి సామ్రాట్ కథలు

'నిట్టూరుస్తూ వరండా వరకూ వెళ్ళి చూస్తే, నిర్జీవంగా పడున్న నా శరీరం!! దానిచుట్టూ బోలెడు చీమలమందు, ఖరీదెక్కువ కాబట్టి దాని కంటే తక్కువగా కాసిని కర్పూరపు బిళ్ళలు. నాకు చేరువుగా  ఉండడానికి భయపడని జీవంలేని వస్తువులు అవే మరి!!' తర్కిస్తున్న మాటలు వెక్కిరించాయి.

కోరికలూ, ఆశలూ చావలేదు కనుక ఆ దేహం మొహంలో ఆశా



కిరణం తొణికిసలాడుతూనే ఉంది. ఇల్లైతే కళావిహీనమైంది కానీ ఆ మోము కళగానే అనిపిస్తోంది సుమా!  ఐనా చస్తే చచ్చాను కానీ, అదృష్టం వరించింది. చూడాలనుకున్న ప్రపంచాన్ని బ్రతికుండగా చూడలేకపోయాను కానీ, సుదూరతీరాలకు సాగిపోయేందుకు ఇప్పుడు సిద్ధమైయ్యాను.

ఇప్పుడు చూద్దాం .... ఎవ్వరూ లేని నాకోసం ఎవరెవరొస్తారో?? నా పిచ్చి కానీ, ఎవరొస్తారూ? పుట్టగానే అమ్మను మింగేసానన్న అపవాదుతోనే పొట్టపోసుకున్నాను. ఆలనాపాలనా చూసి పెంచే అమ్మ లేదు. వచ్చిన చిన్నమ్మ 'అమ్మా' అని కూడా పిలవకూడదని శాసించింది. చెల్లాయి అమ్మా పిలుస్తున్నా నేను మాత్రం పిన్నీ అనే పిలిచేదాన్ని. నాకు పాల పిచ్చి ఎక్కువని పిన్ని అంటుండేది. నీళ్ళల్లో పాలు కలిపి పడితే పాలకుతి తీరేది కాదు. ఇంట్లో పనంతా చేస్తే కానీ బడికెళ్ళనివ్వదాయే. బడికి ఆలస్యంగా వెళితే రెండు గంటలు బయటే నిలబెట్టేసేవారు.  అంచేత వారానికి రెండు రోజులు నేనే నాగా పెట్టేసేదాన్ని. చిన్నతనం, చిలిపిఅల్లర్లు చేసిన జ్ఞాపకాలు లేవు. అక్కయ్య మాత్రం ఎంచక్కా మావయ్యగారింట్లో ఉండేది కనుక దాని లాలనాపాలనా అత్తయ్యచూసింది.

చంటిపిల్లనైనపాపానికి నాకా అవకాశం వచ్చేసరికి ఉమ్మడి కుటుంబం విడిపోయి వేరుకాపురాల్లోకెళ్ళిపోయారు. అదృష్టం నా వైపు ఒక్కడుగు



# సాహితి సామ్రాట్ కథలు

వేసేలోపు దురదృష్టం వెయ్యదుగులతో దూసుకొచ్చేసేది. ముక్కుతూ మూలుగుతూ పదో తరగతి అయ్యిందనిపించాను. ఇంక చదవను నాన్నా అని చెప్పేసాను. మారోజుల్లో ఆడపిల్లలు ఆ పదో తరగతైనా చదివేది పెళ్లి కోసమే. అంచేత పదితో చదువుకి స్వస్తి చెప్పి తరువాయి అదృష్టాన్ని అందుకుందుకు పెళ్ళికోసం కలలు కన్నాను.

సరే, ఇప్పుడు వాస్తవానికొద్దాము. నేను లేనుగా, అక్కడ, అదే నా ఇంట్లో ఏమైనా మారిందేమో చూద్దాం?ఇంటి పరిస్థితిమారే ఉంటుంది! నేను లేనుగా, వెలవెలపోతుంది. ఎన్ని పనులు చేసేదాన్నీ!!

చూసారా?మనిషి ఆశ ఎలాంటిదో? ప్రాణం పోయినా నాది కాని నా అన్న ఆ ఇంటి మీద ఆశ చావలేదు.

అలా నేను లేని ఇల్లూ వాకిలీ ఎంత బాధలో ఉన్నాయో చూస్తునా,అన్నీ షరా మామూలే!! ఆయన, అదే శ్రీవారుఎప్పటిలాగానే పాల లెక్కలూ, కూరగాయల లెక్కలూ, పనిమనిషి ఎక్కువెందుకు అడుగుతోంది, సరుకులు ఎన్ని కొన్నామో అంటూ లెక్కలు కడుతున్నారు.

ఇంకా లెక్కలు కట్టి రొక్కాన్ని ఎక్కడికి పట్టుకుపోదామనో?ఆశ! అవే మోహాలంటే!ఊపిరున్నంతవరకూ మనల్ని వీడనివి.

★★★★★★

పడక్కుర్చీలో కూర్చుని లెక్కలు కట్టడం పూర్తి చేసిని రాఘవరావుని చూసింది సత్యవతి ఆత్మ, అమెతో సహచర్యాన్ని నెమరేసుకుటున్నాడేమోనన్న ఆశతో.అరవైయేళ్ళు అయనతో జీవించి ఇలా చెప్పాపెట్టకుండా వదలి వెళ్ళిపోతే ఏమైపోతాడో?

సరిగ్గా అరవైయేళ్ళ నాటి మాట అది.

“నాన్నా, నాకీ పెళ్ళొద్దు నాన్నా. నా కంటే పదిహేనేళ్ళ పెద్దవాణ్ణి నేనెలా చేసుకోగలను?” అని వాళ్ళ అక్కయ్య అడిగినట్టు సత్యవతి అడగలేకపోయింది. పిన్నంటే భయం. చచ్చేంత భయం.

మరి కాదూ! ఆరు నెలల పసికందుని బాలింత జబ్బుచేసి వదిలి వెళ్ళింది వాళ్ళమ్మ. ఎక్కువ వయసున్న వాడికిచ్చి రెండో భార్యగా కట్టపెట్టినందుకు, కడుపులోని అక్కసునంతా ఆ పసికందు మీదే వెళ్ళ గక్కింది ఆ సవతి తల్లి. ఆమె వరకూ ఆమెకది న్యాయమేగా!

పెళ్ళి కలలు కంటున్న సత్యవతికి పెళ్ళైంది. పాణిగ్రహణంతో ఆమెను ఆ పంజరం నుండి విడుదల చేసాడు రాఘవరావు. కొత్తగా రెక్కలొచ్చాయి సత్యవతికి. స్వేచ్ఛలోకెళుతున్న ఆనందంతో అతడి వయసుని మరచింది. తనువు, మనసుని అర్పించింది. తనకంటూ ఏర్పడిన సంసారాన్ని చూసుకుని మురిసింది. కానీ ఆమె దురదృష్టం ఆమె కంటే ముందే అక్కడికీ చేరింది. ఆమెకే తల్లెయ్యే యోగంలేదో, ఆమెను తల్లిని చేసే యోగ్యత అతడికి లేదో, మొత్తానికి కడుపు పండలేదు.

ఆరేళ్ళు ఇట్టే గడచిపోయాయి. అక్కయ్యకు నాలుగో సంతానం కూడా కలిగింది. పోనీ, ఎవరినైనా పెంచుకుందామంటే, తన సంపాదనలో చిల్లిగవ్వనైనా ఎవరికీ పెట్టలేని గట్టితనం రాఘవరావుది. ఎవరినైనా ఉద్ధరించే ఔన్నత్యం కానీ, తమను తాము ఉద్ధరించుకునే సానుకూల ఆలోచన వారిలో కరువైయ్యింది. భయంతో పెరిగి భయంలో ఊరిపోయిన సత్యకూ తల్లిని కావాలన్న బలీయమైన కోరికను భర్తతో చెప్పుకుని, ఏ అనాధనో పెంచుకుందామని నచ్చచెప్ప గలిగే సామర్థ్యం లేకపోయింది.

ముప్పైయేళ్ళ వైవాహిక జీవితం గడిచిపోయిందే కానీ, వారి జీవితాల్లో ఏదో వెలితి కొట్టొచ్చినట్టు కనబడుతూనే ఉంది. గమ్యంలేని వారి పయనం సాగిపోతూనే ఉంది. ఎవ్వరినీ కలుపుకోలేకపోవడం, ఎవ్వరితోనూ కలవలేకపోవడం వారిరువురికీ అలవాటైపోయింది.

సత్యవతికి యాభైయ్యేళ్ళు వచ్చేసరికి రాఘవరావు



డబ్బైలకు దగ్గరవ్వసాగాడు. చంటిపిల్లాడైపోసాగాడు. రేపటిరోజున ఒంటరైతే జీవితాన్ని ఎలా కొనసాగించాలో సత్యవతికి నీతులు బోధించారుఅక్కచెల్లెళ్ళు. అగమ్యగోచరంగానే సాగుతోంది జీవనయానం. నిరాశ, నిర్లిప్తతలు చుట్టుముట్టాయి.  అసంతృప్తితో గడచిన బాల్యం, ఆశలతో ఆరంభించి నిరాశగానే గడిపేసిన యవ్వనం, మాతృత్వపు మాధుర్యాన్ని చవిచూడని మధ్యవయసు.  సంతృప్తికరమైన జీవితానికి కావలసినవి సమకూర్చుకోలేని మనిషి సాంగత్యంలో సాగిపోతున్న అర్థరహిత పయనం ముగిసింది.

పాణిగ్రహణంతో చేయి పట్టుకుని, కొంగులు ముడి పడినది మొదలు, అతడి అడుగులో అడుగువేస్తూ నడచింది జీవితమంతా.

‘ఏవండీ’ అంటున్న తన మాట రాఘవచెవిన పడలేదు.

వింటున్నారో లేక తన వెంటే వచ్చారో ఆత్మగా మారిన ఆమెకు తెలియలేదు. జంటగా సాగిన ఆ పయనం మాత్రం ముగిసిందని తెలిసింది. అక్కడితో ఆశామోహాలను విడిచి ఆ ఇంటిని వదలి వెళ్ళిపోయింది.

★★★★★





## మేరా భరత్ మహాన్

### ఇది మన దేశం లోనే సాధ్యమౌతుంది

చదువు లేని వాళ్ళు రాజుల్లా దేశాన్ని ఏలితే ,చదువుకున్న వాళ్ళు బికారుల్లా రోడ్ల మీద తిరుగుతుంటారు

ఇద్దరు భార్యలు ఉన్న దేవుళ్ళకు మొక్కుతారు కాని భర్త రెండో పెళ్లి చేసుకుంటే ఓర్చుకోరు

ఆకాశం లో సగం అని ఆర్తనాదాలు చేస్తారు , ఇంట్లో మాత్రం పెత్తనం మొత్తం తమదే అని బయటకు చెప్పారు

దేశం లో ధనవంతుల కన్నా పేదవాళ్ళు ఎక్కువ అయినా రైళ్ళలో ఆర్డినరీ భోగిలకన్నా ఏ సి భోగిలే ఎక్కువ

ప్రభుత్వ ఉద్యోగం కావలి , ప్రభుత్వ వైద్యం కావలి కాని పిల్లల్ని మాతరం ప్రైవేటు బడుల్లో చేరుస్తాము

అల్లూరి , ఆజాద్ , భగత్ సింగు లను ఆరాధిస్తాము , కాని వాళ్ళు పక్కింట్లో పుట్టాలని కోరుకుంటాము

మీరు కుడా మీ అనుభవంలోకి వచ్చిన ఇటువంటి వాస్తవాలను రాసి పంపండి ,ఉత్తమమైన వాటిని ప్రచురిస్తాము

e-mail :sumathi.potilu@gmail.com





ఈ నెల కథ

# ఆకాశానికి నిచ్చెన"

**మొదటి బహుమతి పొందిన కథ**

ఎం బిందుమాధవి

"ప్రవీణ్.. మూడో సంవత్సరం అయిపోవస్తోంది. మీ దగ్గర క్యాంపస్ సెలెక్షన్స్ అవుతున్నాయా" అని అడిగాడు మేన మామ వెంకట్.

"ఇంకా లేదు మామయ్యా. ఈ సంవత్సరం క్యాంపస్ సెలెక్షన్స్ లేవనుకుంటా" అన్నాడు ప్రవీణ్ అన్యమనస్కంగా.

'ఆవులిస్తే పేగులు లెక్కపెట్టే' వెంకట్ కి అతనేదో దాస్తున్నాడనిపించింది.

ప్రవీణ్ కి మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన రెండింటిలో ఒక పేపర్ క్లియర్ చెయ్యగా రెండోది ఇంకా అలాగే ఉంది. ఇక రెండో సంవత్సరంలో ఒక పేపర్ ఉంది. ఇలాంటి అత్తెసరు మార్కులతో తనకి క్యాంపస్ సెలెక్షన్ లో ఉద్యోగం రావటం కష్టమే! అయినా అది పైకి తెలియనివ్వకుండా..సెలెక్షన్స్ లేవని ఆ సమయానికి తెలివిగా తప్పించుకుని బయట పడ్డాడు.

@@@@





# సాహితి సామ్రాట్ కథలు

చిన్నప్పటి నించి మ్యాత్స్, సైన్సుల్లో అంతంత మాత్రం మార్కులే వచ్చేవి.

ఈ మార్కులతో మంచి కాలేజిలో.. అతని కోరిక మేరకు సీటు రాదని తెలిసిన తండ్రి మాధవరావు ... "నిన్ను పెద్ద ఫీజులతో చదివించలేను. నా జీతంతో ఇల్లు నడపగలను. కానీ ఎక్కువ ఫీజులు, డొనేషన్స్ కట్టి నీ ఫ్రెండ్స్ తో పోటీ పడి కార్పొరేట్ కాలేజిలో చేర్చలేను. అది నాకు తలకి మించిన భారం. వొకేషనల్ ట్రైనింగ్ కి వెళ్ళు" అన్నాడు.

"మా ఫ్రెండ్స్ అందరూ ఇంజనీరింగ్ లో చేరుతుంటే నన్ను మాత్రం వేరే కోర్సులో చేరమంటున్నారమ్మా నాన్న. నా ఇజ్జత్ ఏం కావాలి? ఏదో కొంచెం తక్కువ మార్కులు వచ్చాయని..నాకు భవిష్యత్తే లేకుండా చేస్తే..నలుగురిలో ఎలా తలెత్తుకు తిరగాలి? అందరూ ఇంజనీరింగ్ చదివే రోజుల్లో మామూలు డిగ్రీ గాళ్ళకి ఉద్యోగాలేం వస్తాయ్?" అని తల్లి దగ్గర గారాలు పోయాడు.

"ఇప్పటి వరకు అంటే... వాడికి ఇంకా చిన్నతనం. బాధ్యత తెలియని వయసు. ఇప్పుడు చదువుకుంటానంటున్నాడు కదా. నిజమే..మన వాళ్ళందరి పిల్లలూ ఇంజనీరింగుల్లో చేరారు. వాడి ఫ్రెండ్స్ కూడా ఇంజనీరింగులోనే చేరుతున్నారు. వాడన్నట్టు..వాడికీ, మనకీ కూడా తల కొట్టేసినట్టు ఉంటుంది. ఆలోచించండి. మనకున్నది వాడొక్కడే. మనం ఇవ్వ గలిగే ఆస్తులేమి లేవు. చదువు కూడా సరైనది చెప్పించకపోతే.. రేపు వాడు ఎలా బతుకుతాడు?" అని సన్నాయి నొక్కులు నొక్కిన భార్య కరుణ మాటలతో అయిష్టంగానే..అప్పు చేసి ఫీజు కట్టి కొడుకుని ఇంజనీరింగ్ కాలేజిలో చేర్చాడు మాధవ రావు.

@@@@

తండ్రితో అంత శరించి ఇంజనీరింగులో చేరిన ప్రవీణ్.. శ్రద్ధగా చదవటం అనే మాట లేకుండా.. ఫస్ట్ ఇయర్ పరీక్షల టైం లో..పగలంతా ఎక్కడెక్కడో తిరిగి.. రాత్రికి అలిసిపోయి ఇంటికి వచ్చేవాడు.

"పరీక్షల్లో ఇంటి పట్టున ఉండి చదువుకోక ఈ తిరుగుళ్ళేమిటి? నాన్న..'ఇంజనీరింగ్ లో చేర్చను' అంటే..పంతంగా చేరావు. మరి ఆ పంతం చదువులో చూపించాలి" అన్నది కరుణ.

"మా ఫ్రెండ్ సోను తెలుసు కదమ్మా. వాడి కజిన్ సినిమా రంగంలో పెద్ద పేరున్న దర్శకుడు. మొన్న అతని దగ్గరకి వెళుతూ.. వాడు నన్ను కూడా తీసుకెళ్ళాడు. అక్కడ అందరూ నా లాంటి వాళ్ళే! సినిమాల్లో 24 క్రాఫ్ట్స్ అని నువ్వు వినే ఉంటావు కదమ్మా..అలా అక్కడ ఏదో ఒక దానిలో స్థిరపడితే... బోలెడు డబ్బు సంపాదించి..నా చదువు కోసం నాన్న చేసిన అప్పు చిటికెలో తీర్చెయ్యచ్చు" అన్నాడు నిర్లక్ష్యంగా!

"నీ ఫ్రెండ్ కజిన్ ఉన్నాడు కాబట్టి వాళ్ళు కనీసం గేట్ లో నించి లోపలికి రానిచ్చారు. లేకపోతే గేట్ దగ్గరే వెనక్కి పంపే వారు. డబ్బు సంపాదించటం..అందు లోను వెనక తెలిసిన వాళ్ళు ఎవరూ లేనప్పుడు..ఎవరి సపోర్టు లేకుండా..సినిమా రంగంలో నెగ్గుకు రావటం అంత తేలిక అయితే..ఆ రంగంలో ఇన్ని సమస్యలు, ఇన్ని ఆత్మహత్యలు ఎందుకు ఉంటాయ్? పిచ్చి ఆలోచనలతో పగటి కలలు కనటం మానేసి..ఆ మిగిలిపోయిన పేపర్స్ పాస్ అయి డిగ్రీ చేతికి తెచ్చుకో" అంది కరుణ.

"కరుణా..మీ అబ్బాయి ఈ మధ్య యూ ట్యూబ్ రీల్స్ లో ఎక్కువగా వస్తున్నాడు. చదువు అయిపోయిందా? ఏ ఉద్యోగంలో చేరాడు? సినిమా రంగానికి కానీ వెళుతున్నాడా?" అని ఒక నేస్తం అడిగే సరికి..

"వీడికి ఈ సినిమాల పిచ్చి వదల్లేదు. అది ఒక ఊబి.. తాగుడు, తిరుగుడు, డ్రగ్స్ అలవాటు అవటం తప్ప..అందులో పడి వెనక్కొచ్చి బాగుపడిన వాళ్ళు లేరు. ఇవ్వాళ్ళ రీళ్ళు అంటారు..రేపు ఎక్స్ట్రా ఆర్టిస్ట్ అంటారు. వీడికి ఎలా చెప్పాలో అర్థం అవటం లేదు" అని తల పట్టుక్కూర్చుంది కరుణ.





## సాహితి సామ్రాట్ కధలు



@@@@

"నా ఫ్రెండ్..విశాల్ అంకుల్.. ఫ్యాన్సీ స్టోర్ నడుపుతున్నాడు, నీకు తెలుసు కదా! అతనికి బేగం బజార్ నించి, మొండా మార్కెట్ నించి సరుకులు తెచ్చి పెట్టాలిట. వారానికి రెండు సార్లు అక్కడికి, రెండు సార్లు ఇక్కడికి వెళ్ళాలిట. నెలకి పది వేలు ఇస్తానన్నాడు. నీ పనితనం చూసి నెమ్మదిగా నీ చేత ఒక బ్రాంచ్ తెరిపిస్తానని కూడా అన్నాడు."

"సరుకు నాణ్యం చూడటం లాంటివి నువ్వేం చెయ్యక్కరలేదుట. అతను అలవాటుగా తెచ్చుకునే షాపులోనే.. అతను ఇచ్చిన లిస్ట్ ప్రకారం లెక్క చూసుకుని తెస్తే చాలుట. జాగ్రత్తగా వాళ్ళ ట్రక్కులో వేసుకుని తెస్తే చాలుట."

"ఖాళీగా ఉన్నావు..ఏదైనా పని ఇప్పించమని అడిగితే..అతను ఈ పని చెప్పాడు. ముందు పని నేర్చుకుని, పది రూపాయలు సంపాదించటం నేర్చుకో" అన్నాడు మాధవరావు.. ఖాళీ టైమును టీవీ చూడటంలో గడిపేస్తున్న కొడుకుతో.

"ఇంజనీరింగ్ చదువుతున్న (అప్పటికి ఆరేళ్ళుగా డింకీలు కొడుతూ) కొడుకుకి ఎలాంటి పని ఇప్పించాలోకూడా మీకు తెలియదు. పొట్ట పొడిస్తే అక్షరం ముక్క రాని వాడి లాగా ఇదేం పని అమ్మా. నాన్న మరీ నా పరువు తీసేస్తున్నారు" అన్నాడు అసహనంగా.

"ఆరేళ్ళుగా ఇంజనీరింగ్ చదవటాన్ని ఇంజనీరింగ్ చదువు అనరు. నువ్వు అటు ఇంటర్ బ్యాచ్ కిందికి రావు. ఇటు డిగ్రీ వాళ్ళల్లోకి రావు. నీకేం ఉద్యోగాలొస్తాయి? నీ మీద ఇంకా డబ్బు ఖర్చు పెట్టలేక.. మా ఫ్రెండ్ ని అడిగితే ఈ ఉద్యోగం అయినా ఇస్తానన్నాడు. నీకు నామోషి అయితే..ఇక నించి నన్ను డబ్బు అడక్కుండా..నీ ఖర్చులకి నువ్వే సంపాదించుకో" అన్నాడు మాధవ రావు చికాకుగా..ఇంకేమి అనలేక.

"కన్న కొడుక్కి తిండి పెట్టటం మెహర్బానీ అనుకుంటున్నారు నాన్న. నేను ఇంజనీరింగ్ కి సంబంధించిన ఉద్యోగం తప్ప వేరే ఏ పని చెయ్యను. ఇంకెప్పుడూ ఇలాంటి ప్రయత్నాలు చెయ్యద్దు" అని కాళ్ళు నేలకేసి బాదుకుంటూ బయటికి వెళ్ళిపోయాడు.

" 'ఉట్టికెగర లేని వాడు స్వర్గానికి ఎగిరాడుట'...అలా వీడు "ఆకాశానికి నిచ్చెనేసి" కాళ్ళు విరిగేట్టు పడటం తప్ప.. జీవితంలో పైకి వచ్చే లక్షణాలు కనపడటం లేదు" అన్నాడు నిస్పృహగా మాధవ రావు.

@@@@

"సార్ మీ అబ్బాయి ఇంట్లో ఉన్నాడా? జుబిలీ హిల్స్ లో పెద్ద డ్రగ్స్ రాకెట్ ని పట్టుకున్నాం. అందులో మీ అబ్బాయి ఫ్రెండ్ పేరు ఉన్నది. అతన్ని స్టేషన్ కి తీసుకొస్తే మీ అబ్బాయి పేరు చెప్పాడు" అని డ్రగ్స్ కంట్రోల్ స్క్వాడ్ వాళ్ళు ఇంటికొచ్చి విచారిస్తే..తల తీసేసినట్టయింది మాధవ రావుకి.



అప్పుడే ఇంట్లోకి రాబోతున్న ప్రవీణ్ అక్కడే వారగా నక్కి నిల్చుని.. వీళ్ళ సంభాషణ విని..తన మిగిలిన నేస్తాలకి కబురు చేరెయ్యటానికి బయటి నించి బయటే వెళ్ళిపోయాడు..

నిజానిజాలు తెలియక కరుణ తల బాదుకుంది.

ఈ సందర్భంలో..పోలీసు శాఖలో పై స్థాయిలో పని చేసే మేనమామ యొక్క మామగారి పుణ్యమా అని పోలీసు ఠాణా దాకా వెళ్ళకుండా బయట పడిన ప్రవీణ్..ఈ దెబ్బతో బయటికి వెళ్ళటం మానేశాడు. ఫ్రెండ్స్ ని కలవట్లేదు.

ప్రవీణ్ కి అప్పటివరకు తను ఎంత టైం వృధా చేశాడో తలచుకుంటే సిగ్గేసింది. అమ్మా..నాన్నా తన భవిష్యత్తు గురించి ఎంత బాధ పడ్డారో ఆలోచిస్తే తన పట్ల తనకే అసహ్యం వేసింది.

ఏ కళనున్నాడో..ఇంట్లో తోచక.. పుస్తకాలు దులిపి..మిగిలిపోయిన సబ్జక్ట్స్ చదివి.. పరీక్షలు పాస్ అయి డిగ్రీ పూర్తి చేశాడు.

తన బ్యాచ్ వాళ్ళంతా అప్పటికే ఉద్యోగాల్లో స్థిరపడటంతో..ఇప్పటి వరకు తను గడిపిన జీవితం వల్ల హైదరాబాద్ లో బంధువులు ఫ్రెండ్స్ మధ్య మొహం చెల్లక.. దుబాయ్ లో పని చేసే ఫ్రెండ్ దగ్గరకి వెళ్ళి అక్కడ ఒక చిరుద్యోగంలో సెటిల్ అయ్యాడు..ప్రవీణ్.

[తమ శక్తి, తెలివి తేటల పరిమితుల గురించి సరైన అంచనా వెయ్యలేని వాళ్ళ గురించి చెప్పటానికి 'ఆకాశానికి నిచ్చెన వెయ్యటం'..'నేల విడిచి సాము చెయ్యటం'..ఇలాంటి సామెతలు వాడతారు.

★★★★





ఈ నెల కథ

## కాశికి వెళ్ళాను రామ హరి

రెండవ బహుమతి పొందిన కథ

**పెనుమాక వసంత**

భారతికి కాశి వెళ్లాలని ఎప్పటి నుండో ఆశ. పిల్లల్ని పెంచడం, వాళ్ళకు పెళ్లిళ్లు చేయటం వీటితో సగ జీవితం గడిచి పోయింది. మామగారి ఆబ్ధికం కాశిలో పెట్టటం కోసం కాశి వెళ్ళటానికి కుదిరింది.టికెట్స్ బుక్ చేసాడు మౌళి. మనసులో మామగారికి నమస్కరించింది భారతి.

అన్ని సర్దుకుంది భారతి. ప్రయాణంలో డ్రెస్సులు వేసుకుంటే హాయిని వాటిని బయటకు తీసి సర్దుకుంది.ఒక కెటిల్ కూడా సర్దింది. “ఈ లగేజ్ అంతా మీ బాబు మోస్తాడా? తక్కువ సర్దు. నన్ను మోయమని అడగకు”అన్నాడు మౌళి తన బ్రాండ్ విసుగుతో.

“అలాగే నా బాగ్ ఒకటి, చేతికి తగిలించుకునే హ్యాండ్బ్యాగ్ ఒకటి. మీవి చూడండి, మూడు బాగులు, మీరు నాకివ్వంకండి, మీ లగేజ్. నా కసలే భుజం నొప్పి తెలుసుగా?” అంది భారతి.వెంటవెంటనే కౌంటర్ లు ఇచ్చే భారతితో “సరేలే..! వాదించకు బయలుదేరు టైం అవుతుందనీ” ఆటో కోసం బయటకు వెళ్ళాడు మౌళి.



# సాహితి సామ్రాట్ కథలు

వెళ్తూ దణ్ణం పెట్టుకునీ “దేవుడా నా యీ యాత్రను సాఫీగా జరిగేలా చూడు. యనకు ఎక్కడా విసుగు రాకుండా చూడు అని వేడుకుంది భారతి.

కొంతమంది తమ కోపాన్ని వస్తువుల
మీద ప్రదర్శిస్తారు. కానీ పాపం బారతి వాళాయన తన కోపాన్ని



భారతి మీదప్రదర్శిస్తాడు. అందుకే ఎప్పటికప్పుడు మౌళికి అన్నీ టైంకుఅమరుస్తుంది. అయినా ఏదో ఒక టైంలో తిట్లు తప్పవు భారతికి.

అందరూ మా భర్త, పిల్లలు బావుండాలని కోరుకుంటారు. కానీ భారతి ఇలా వింతగా కోరుకుంటుంది దేవుణ్ణి. డబ్బుకు ఏమి లోటు లేదు. ఆయన పోలికే పిల్లలకు వచ్చింది. విసుగు పుట్టి



వాళ్ళు పుట్టారు. అందుకే, భర్తా,పిల్లల బుద్ధులు బావుండాలని, కోరే ఏకైక వింత ప్రాణి ఈ భారతి.

ముందు ప్రయాగ చేరారు. అక్కడ త్రివేణి సంగమంకు వెళ్దామని బయలుదేరారు. హోటల్ రూం నుండి బయటకు రాగానే, తెలుగువాళ్లు ఇంకొకళ్ళువీళ్ళు ఎక్కే వాన్ లో వున్నారు. అమ్మయ్య కంపెనీకి తెలుగు వాళ్ళు దొరికారనుకుని ఆవిడతోమాటల్లోకి దిగింది భారతి. ఆవిడ పేరు సునంద. వాళ్లాయన పేరు భానుమూర్తి. ఆవిడను “నదీ స్నానానికి టవల్ పెట్టావా?” అని అడిగితే “పెట్టాను..!” అంది ఆవిడ. ఇంకేదో మర్చిపోతే తిట్టిన తిట్లు తిట్టకుండా ఆమెను భానుమూర్తి తిడుతుంటే, మౌళి ఆనందముగా చూస్తున్నాడు వాళ్ళను.

“ఆమె నీలాంటిదేనని..!” భారతి చెవిలో చిన్నగా అంటూ నవ్వాడు మౌళి.“ఏం? ఆయన సర్దుకోవచ్చుగా? ఆయనకు కాలసినవి. ఇతరుల ముందు పెళ్లామును తిట్టేవాళ్ళు నా దృష్టిలో భర్త కాదు” మౌళిని దృష్టిలో పెట్టుకుని చిన్నగా అంది భారతి కోపంగా.

అప్పటివరకు మేమే కాదు మాలాంటివాళ్లు వున్నారని ఆనందపడ్డ మౌళి భారతి మాటల్లోని గూఢార్థం కనుక్కొని మొహం మాడ్చుకున్నాడు. తర్వాత సునంద ఫ్యామిలీతో కాశి, గయల వరకు కలిసి ప్రయాణించారు భారతి, మౌళి.అన్నిటినీ షేర్ చేసుకోవటానికి భలే దొరికారులే..! అనుకుని ఒకరికొకరు తృప్తి పడ్డారు.

ఈ రెండు జంటలు కాశీ



చేరారు. రెండు తెలుగు రాష్ట్రాల జనాలు అక్కడే సందుల్లోనే ఉన్నారనుకుంది భారతి. షాపింగ్ చేస్తున్నప్పుడు, తన హిందీ భాష నైపుణ్యం ప్రదర్శించాలనుకుని, భారతి "ఏ కితనా.."అంటుంటే వాళ్ళు తెలుగులో "ఇది కావాలా? మేడం"అన్నారు.

"వాళ్ళు నీకన్నా బాగా తెలుగు మాట్లాడుతున్నారు తెలుగులో మాట్లాడు" విసుగ్గా అన్నాడు మౌళి కాశీ విశ్వేశ్వరుడు, విశాలాక్షి, కాలభైరవ టెంపుల్,అన్నపూర్ణ టెంపుల్ చూసారు. మధ్యలో సునంద వాళ్ళాయన చాదస్తం గురించి భారతికి చెప్తూనే వుంది. కానీ గంగా హారతి మిస్సయ్యారు.

అది కొద్దిగా బాధ అనిపించింది భారతికి.

భారతి 'నేను అనుకున్నట్లుగానే ఉంది కాశీ..!' అనుకుని గంగా మాతకు దణ్ణం పెట్టుకుంది. బోట్లో ఘాట్లో తిరుగుతుంటే బావుంది.

అక్కడ నుండి గయ చేరుకున్నారు. అక్కడ భారతి మామగారి ఆబ్ధికము పెట్టారు. అక్కడి పురోహితుడు మీ కిష్టమైన పండు,కూరగాయ వదలండి, లేదా మీలోని కామ,క్రోధ మద,మాత్సర్యాలను వదలండన్నారు.

"లేదండీ..! పండు,కూరగాయను వదులుతామని" అవే వదిలారు రెండు జంటలు.

అపుడు భారతి 'ఈ పండ్లు, కాయగూరలు కాకుండా..! కోపాలు, గర్వాలను వదిలితే ఈ కొట్లాటలు

ఎందుకు? వస్తాయి. ముఖ్యంగా మా ఆయన ఈ

భానుమూర్తులాంటి వాళ్ళు కోపాల్ను వదిలితే ఎంత

బాగుందు'అనుకుంది మనసులో భారతి ఆ తర్వాత బుద్ధ గయ వెళ్ళి బుద్ధుడుకు జ్ఞానోదయం అయిన చోట కాసేపు తిరిగాం. చాలా ప్రశాంతంగా వుంది.ఎంతో మంది బౌద్ధులు మెడిటేషన్ చేసుకుంటున్నారు.

అపుడు నేను మనసులో అనుకున్నా మా అందరిలోని వెర్రి తిక్క పిచ్చిలను పోగొట్టి మాకు కూడా జ్ఞానాన్ని ప్రసాదించు తండ్రి అని ధ్యానం చేసాను.


అపుడే నామీద రాలిన ఒక ఆకు, మీకున్న పిచ్చి, వెర్రి, పుట్టుకతో వచ్చినవి పుడకలతోనే పోయేది అనిచెప్పినట్లుగా అనిపించింది.

అక్కడనుండి, గౌరీదేవి శక్తి పీఠానికి వెళ్ళిచూసి ఇక ఇంటికి బయలు దేరాం.

రైల్ ఎక్కి ఊపిరి తీసుకున్నాము. రైల్లో మా ఎదురు బెర్త్ పై పడుకున్న అతని గురక భరించ లేక అతన్ని తిట్టినందుకు ఆయన మళ్ళీ మమ్మలి తిట్టటం తో కాశీకి వెళ్లాం రామా హరి కానీ మా ఈగోలు మారలేదు

రామా హరీ..! ఆ దేవుడ్ని మనసులో తలచుకున్నా.

★★★





సీరియల్


# మమతల తరంగాలు





పాంగ్రడంకిసుబ్రమణి

మరునాడు ఉదయం యింటి ముంగిట ఆగిన కారులోనుంచి ప్రీతీ రాఘవ్ కలసి దిగడం చూసి శారద ముఖం విక సించింది. నమ్మలేనట్టు కళ్ళు పెద్దవి చేసుకుని చూస్తూ రాఘవ్ కి యెదురెళ్ళి అన్నయ్య వదినల గురించి విచారించింది.అప్పు డు ప్రీతి అడ్డు వచ్చి అంది–"తొందరేమీ లేదమ్మా!మీ మేనల్లుడితో సావకాశంగా మాట్లాడుకుందువు గాని,బావ రెండ్రోజులు మనింట్లోనే మనతోనే ఉంటాడు.నేనిప్పుడు స్నానం చేసి ఆఫీసుకి వెళ్ళాలి.త్వరగా వచ్చి బావను ఊరు తిప్పుతానులే——ఆ మాట విన్నంతనే భద్రమ్మ ముఖం మారింది.ఇంటిని వెతుక్కుంటూ అంతెత్తు పెళ్ళి సంబంధాలు వస్తున్నప్పుడు మధ్య పానకంలో పుడకలా వీడి రాకెందుకూ!చదువుకున్నాడన్నమాటే గాని ఉద్యోగమూ లేదు సద్యోగమూ లేదు.ఇంటి పరిస్థితులు ఇంతగా పుంజుకున్న తరవాత కూడా కోడలు యింకా అన్నయ్య సంబంధం కోసం యెందుకు వెంపర్లాడుతుందో!అత్తగారిలో కానవచ్చిన ముఖ భావాలను గమనించిన శారద మనసే లోతున నవ్వుకుంది.





# ఫ్యామిలీ సీరియల్

**జరిగిన కథ**

శారద ,పూర్ణ చందర్ దంపతులు. శారదకు నాలుగు కాన్పుల్లో కుడా ఆడపిల్లలే పుట్టటం తో అత్త బద్రమ్మ సూటిపోటి మాటలతో ఇబ్బంది పెడుతూ ఉంటుంది . శారద తల్లి చంద్రావతి మనుమరాళ్ళను చూడటానికి వస్తే ఆమెను కూడా నానా రకాల మాటలతో ఇబ్బంది పెడుతుంది . శారద సహనం కలది కాబట్టి ఏ గొడవలు లేకుండా కాపురం నెట్టుకొస్తోంది .చాల రోజుల తరువాత శారద అన్నయ్య ఫోన్ చెయ్యటం తో శారద ఆనందానికి అవధులేకుండా పోతాయి .పూర్ణ చందర్ ఫాక్టరీలో స్ట్రైక్ చేయించాదని ఉద్యోగంలో నుండి తీసివేస్తారు .శారద అన్న వివేక్ ,శారద ఇద్దరు కూతుళ్ళను తన దగ్గర చదివించటానికి తీసుకువేళతాడు .వివేక్ స్నేహితుడు గణేష్ అతని భార్య చనిపోవటం తో అతని కూతురు ప్రశాంతిని ఇంటికి తీసుకువస్తాడు


**ఇక చదవండి**

కొందరి మనస్తత్వం అంతే!అందుకున్న సహాయాన్ని గాలి కోడి వాటంలా త్వరగా మరచిపోతారు!ఈరోజు ప్రీతి ఇంత యెత్తు హోదాకు రాగలిగిందంటే,కారణం అన్నయ్య సమయానకి ఆదుకోవడం వల్లనేగా!ఇద్దరు పెద్ద కూతుళ్ళనూ అన్నయ్య వాళ్ళింటికి తీసుకుని పోవడం వల్లనే కదా—— చిన్న క్లాసుల్లో చదువుకుంటూన్న ఇద్దరు చిన్నకూతుళ్ళనూ ఆమెకు అప్పగించి తను తమింటికి మూడవ వీధిలో ఉన్న మినీ సూపర్ మార్కెట్టులో జూనియర్ అకౌంటెంటుగా చేరి కుటుంబాన్ని వేణ్ణీళ్ళకు చన్నీళ్ళుగా ఆదుకోగలుగుతూంది! అది అంత త్వరగా మరచిపోదగ్గ విషయమా! ఆ మాటకు వస్తే సస్పెన్షన్ నుండి బయటపడిన పూర్ణచందర్ సీనియారిటీ ప్రకారం తనకందని ప్రమోషన్ కోసం యింకా మేనేజ్మెంటుతో పోరాడుతూనే ఉన్నాడుగా! వాళ్ళకెదురుగా లేబర్ కోర్టులో కేసు వేసి అలుపెరుగని బాటసారిలా ఫీజులు పైన ఫీజులు కడ్తూ ఇంకా తిరుగుతూనే ఉన్నాడుగా!అతడీనాడు వాటన్నిటికీయెదురొడ్డి నిలవగలుగుతున్నాడంటే సమయానికి ఆనాడు అన్నయ్య అందించిన సహకారం వల్లనే కదా!తీరా చూస్తే అవన్నీ తీరిగ్గా మరచి అతను కూడా తల్లి బాటలోనే పయనిస్తున్నాడేమో——చెమ్మగిల్లిన కళ్ళతో శారద బరువుగా నిట్టూర్చింది.

అన్నమాట ప్రకారం ఆరోజు మధ్యహ్నానికి ఇంటికి వచ్చేసింది ప్రీతి. ఇల్లు చేరీ చేరిన వెంటనే ఆ రోజు రాఘవ్ యేమేమి చేసాడో——యేమేమి తిన్నాడో విచారించనారంభించింది. కూతురు చూపించనారంభించి యావకు శారద అడ్డుకట్ట వేసింది– "చూడు యంగ్ లేడీ!నువ్వు పుట్టక ముందే నాకు నా మేనల్లుడి గురించి తెలుసు,నన్ను పెద్ద చేసి చదివించి ఓ యింటి దానిని చేసింది మరెవ్వరో కాదు–వాడి నాన్న శ్రీమాన్ సూర్యవివేక్ గారే!ఇంకొకసారి నాముందు ఇంతటి యెగ్జాయిట్మెంట్ చూపించకు"

"అదికాదమ్మా!వాళ్ళందరూ నన్ను బాగా చూసుకున్నారమ్మా——ఇంటి పట్ల దిగులే కలగనీయకుండా–– "

"ఇప్పుడు నీకు మరొకటి చెప్పాలి యంగ్ ఆఫీసర్!దాదాపు ప్రతిరోజూ అత్తయ్యా అత్తయ్యా అని ముమ్మార్లు పలకరిస్తుంటావే–ఆమెవరనుకున్నావు?మా యింటికి కోడలు పిల్లగా రాకమునుపు నాకు క్లోజ్ ఫ్రెండ్.పావని యెందుకు చూడదూ!అటువేపు నీకూ మీ చెల్లికీ అత్తయ్య ఔతుంది. ఇటువేపు నుంచి చూస్తే నాకు ప్రాణస్నేహితురాలు,నిన్ను ఆత్మీయురాలిగా యెందుకు చూడదూ––ఇక నువ్వు





# ఫ్యామిలీ సీరియల్

సంభాషణ చాలించి స్నానం చేసి మీ బావను అమ్మవారి గుడికి తీసుకువెళ్లు“అప్పుడు చిన్న కూతు ళ్ళు హరిప్రియ,మానస– ఇద్దరూ పొలోమని సీనులోకి ప్రవేశించారు “మేమూ బావతో గుడికి వెళతామమ్మా!”అని. వాళ్ళ కోరికను శారద వెంటనే తుంచేసింది–“వద్దు.ఇప్పుడు పెద్దక్కా పెదబావా వెళతారు.ఆ తరవాత మిమ్మల్ని నేను తీసుకెల్తాను“ ఆ మాట విని ఇద్దరూ బుంగమూతి పెట్టారు.రాఘవ్ పెద్దక్కయ్యకే బావవుతాడా!!తమకు మాత్రం బావకాడా!వెళ్ళాలని తమకు ఉండదా!

ప్రీతి స్నానం చేసిన తరవాత రాఘవ్ మలి స్నానం చేసివచ్చి దుస్తులు వేసుకుని కారు స్టీరింగ్ ముందు కూర్చున్నా డు.ప్రీతి కూడా లక్నో సుడిదార్ వేసుకుని పైన దుపట్టా కప్పుకుని వచ్చి అతడి ప్రక్కన కూర్చుంది.అతడు కారుని స్టార్ట్ చేస్తుండగా ఆమె అడిగింది– “డ్రైవింగ్ యెప్పుడు నేర్చుకున్నావు బావా?” అతడు చురుగ్గా చూసాడు– “ఇప్పుడిది తెలుసుకోవడం చాలా ముఖ్యమా!గుడికి దారి చెప్పు” “ఏంవిటి బావా!నేనేమన్నానని– అంతలా విసుక్కుంటున్నావు?అక్కడ మీయింట్లో నువ్విలా ఉండవే!చాలా ఫీల్ తో ఉంటావు”

“ఔను.నిన్నలా ఈరోజు లేను. రేపు ఈరోజులా ఉండకపోవచ్చు. మూడ్స్ మారుతుండటం మానవ స్వభావమేగా!” ప్రీతి గుడికి



దారి చూపించి ఊరకుండిపోయింది.కాని కారు గుడి వేపు మలుపు తిరక్క ముందే కారుని ఆపమంది.అతడాపి తలెత్తి చూసాడు.ఎదురుగా షాపింగ్ కాంప్లెక్సు కనిపించింది.కారు దిగి– “రా బావా!”–అంటూ షాపు వేపు దారితీసింది.గుడికి తీసుకువెళ్తానని షాపింగుకి వెళ్ళడం యేమిటి? చోద్యంగా ఫీలవుతూ ఆమె వెనుక నడిచాడు రాఘవ్.ఆమె చీరల సెక్షన్ వేపు వెళ్లలేదు.పంజాబీ డ్రెస్ సెక్షన్ వేపూ వెళ్ళలేదు.తిన్నగా మేల్ డ్రెస్ సెక్షన్ లోకి నడిచింది. అతడు ఒకింత విస్తుపోతూ—— సంగతేమిటన్నట్టు చూసాడు.“నాకు ఉద్యోగం దొరికిందిగా––ప్రియంగా నా సంతోషం కోసం నీకు గిఫ్టుగా ఇస్తున్నాను బావా!”

“నేనడగలేదుగా! ఐనా గిఫ్టన్నది అందరికీ యివ్వాలి.నాకు మాత్రమే యిస్తానంటే యెలా?బైదిబై–– ఇప్పుడు మనం వచ్చిందేమిటి—— నువ్వు చేస్తున్నదేమిటి–– “ ఆమె వెంటనే బదులివ్వలేదు,కాసేపు ఊరకుండి నిదానంగా అంది– “అవన్నీ తరవాత–నేను నీకు మనసార యిస్తే తీసుకోవా బావా!”అప్పుడతను ఆమెకు దగ్గరగా వచ్చాడు–“నాకు అక్కరలేనిది నాపైన రుద్ద కూడదు. ఇది తెలుసుకో!” ఆ ఒక్క మాటతో ఆమె కళ్ళలో కన్నారు చిప్పిల్లింది.“నాకు తెలుసు బావా——నువ్వు నాకు యెడంగా జరుగుతున్నావని——ఇన్నాళ్లూ నువ్వు నా మనసుకి దగ్గరగా ఉన్నావనుకున్నాను,గత కొన్ని రోజులుగా చూస్తున్నాను—— నువ్విలాగే మూవ్ చేస్తున్నావు చిటపటలాడుతూ–– ”అతడు మెల్లగా జేబునుండి రుమాలు తీసి అందించాడు–“ముందు కళ్ళు తుడుచుకో!నువ్విప్పుడు మామూలు మరదలు పిల్లవు కావు.హోదాగల ఉద్యోగంలో ఉన్నదానవు.ఇంకా ఉన్నత దశకు చేరుకోబోతున్నావు. అందుకేగా ఐ ఏ యస్–ఐ పీ యస్ సంబంధాలు నిన్ను వెతుక్కుంటూ వస్తున్నాయి.నువ్విలా చిన్న చిన్న విషయాలకు యెమోషనల్ ఐపోవడం బాగుంటుందా చెప్పు?”ఆమె యేమీ అనలేదు, తేరిపార చూస్తూ కుడిచేయి చాచింది.అతడు యేమిటిది– అన్నట్టు చూసాడు.“చేతిలో చెయ్యిపెట్టి చెప్పు నేను నిన్ను కాదని ఆ రెండు సంబంధాలకూ ఔనంటానని నువ్వు నిజంగానే నమ్ముతున్నావా!” రాఘవ్ నిశ్శబ్దంగా ఉండిపోయాడు.

మిన్న కుండిపోయావేం? చెప్పుబావా!నేను నిన్ను కాదని మా అత్తా మామయ్యలను కాదని పరులింటిని మెట్టింటిగా చేసుకుంటా నా!ముఖ్యంగా మీ మేనత్త నన్ను పరులింటి ఆడపడుచుగా వెళ్ళనిస్తుందా!“ఉన్నపళంగా అతడి గుండె కదలినట్లయింది. కళ్ళు చెమర్చాయి.ప్రీతి చేతిని రెండు చేతుల్లోకి తీసుకుని మృదువుగా ముద్దు పెట్టుకున్నాడు.“సారీ ప్రీతీ!ఏదో మూడ్ లో ఉండి అలా మూవ్ చేసుంటాను.నువ్వు నాకు అందలేనంత దూరానికి

# ఫ్యామిలీ సీరియల్



వెళ్ళిపోయావన్న ఫీలింగ్ కెలుకుతుంటేను.సారీ!"

"థేంక్స్ బావా! మనమిప్పుడు నార్మల్ గా మాట్లాడుకుందాం. సరేనా-- నేనిప్పుడు నీకు మూడు డిఫరెంట్ కలర్సులో మూడు షర్టులు-రెండు ప్యాంటులూ-వాటితో బాటు చలికాలానికి పనికి వచ్చే జర్కిన్ కూడా సెలెక్ట్ చేసి యిస్తాను.నీకింకేదైనా కావలస్తే నీకు నువ్వుగ సెలెక్ట్ చేసుకో——"అంటూ రాఘవ్ చేతిని అందిపుచ్చుకుని షాప్ ఫ్లోర్ మేనేజర్ వద్దకు తీసుకు వెళ్ళింది. దూరాన నిల్చుని అంతవరకూ వాళ్ళనే గమనిస్తూన్న యిద్దరు సేల్స్ గార్ల్స్ కిసుక్కున నవ్వుతూ వెళ్ళి ఇద్దరికీ చెరొక గులాబీ పువ్వునీ అందించారు.పొంగిన మనసుతో ప్రీతి "మెనీ థేంక్స్!" అంది. మరి కాసేపట్లో షాపింగ్ పనులు పూర్తయిన తరవాత ఇద్దరూ కారులో అమ్మవారి గుడి చేరుకున్నారు.వాళ్ళు గుడిలోపలకు ప్రవేశించేటప్పటికి గుడి గంటలు మ్రోగడం విన్న ప్రీతి తన్మయత్వంతో కళ్ళు మూసుకుంది.ఎంతటి శుభ తరుణం!వాతావరణం ఎంతటి మంగళకరం! అమ్మవారికి కుంకుమార్చన చేసిన పిదప ప్రీతి అంది-"ఇక్కడి అమ్మవారికి గొప్ప మహత్యం ఉందని ఊరి జనం నమ్ముతారు.అదేమిటో తెలుసా?"రాఘవ్ నవ్వాడు."మీ ఊరి గుడి.నువ్వు చెప్తేనే కదా తెలుస్తుంది!" ఆమె తలూపుతూ "చెప్తాను"అంటూ రాఘవ్ నుదుట కుంకుమ బొట్టు పెట్టింది-"అదేమిటి——నేను ముందే పెట్టుకున్నానుగా!"


"ఔను పెట్టుకున్నావు-విబూధి రేఖలు,నేనిప్పుడు పెట్టింది అమ్మవారికి అర్పించిన కుంకుమం.ఐనా నా చేతులతో పెట్టనిదే బొట్టెలా అవుతుంది!"అర్థమైనట్టు భావగర్భితంగా నవ్వి-"ఇప్పుడు చెప్పు అమ్మవారి మహత్యం గురించి——"
"ఊఁ వస్తున్నా!ఒకరినొకరు యిష్టపడ్డ వాళ్ళు ఇక్కడకు వచ్చి కోరుకుంటే ఫలిస్తుందట. ఇప్పుడు నా ముఖం చూసి నిజం చెప్పు బావా!నేనంటే నీ కిష్టమే కదా!"

"ఇది మరీ బాగుంది!నాకు నువ్వంటే మొదట్నించీ యిష్టమే!నాకంటే,నువ్వంటి మీ అత్తయ్యా మామయ్యలకు మరీ యిష్టం"

"ఈ డొంక తిరుగుడు జవాబు వద్దు.అత్తయ్యా మామయ్యా అడుగుతున్నారనే కదూ--నా వేపు మొగ్గు చూపిస్తున్నావు?" రాఘవ్ బదులివ్వకుండా ఊరకుండిపోయాడు. నిదానంగా నడుస్తూ వెళ్ళి గర్భ గుడి ముందున్న స్థలంలో కూర్చున్నాడు.ప్రీతి కూడా తదేకంగా చూస్తూ అతడి ప్రక్కన కూర్చుంది.కళ్ళల్లో కళ్ళు పెట్టి పెదవి విప్పాడు రాఘవ్-"నిజం చెప్తున్నాను——యు ఆర్ ఎ బ్రిలియంట్ వుమెన్. చదువులో సంస్కారంలో——దాదాపు అన్నింట్లోనూ--ఇన్ని గుణాంశాలు ఉండబట్టే నువ్వు అంతెత్తుకి యెదిగావు.ఇంకా మరింత యెదగబోతున్నావు. మరొక విషయం చెప్తే నువ్వు నమ్మలేకపోవచ్చు.

చెప్పేదా!"చెప్పమన్నట్టు తలూపిందామె."ఇప్పుడు నా కోసం మీ యింటికి వచ్చి పిల్లనడగడానికి మా యింట్లో వాళ్ళు జంకుతున్నారు.నువ్వీపాటికి మారిపోయుంటావని——మారిన పరిస్థితుల ప్రభావం వల్ల నన్ను కాదంటావని.ఇందులో మీ బామ్మగారి అడ్వర్స్ ముఖ భావం కూడా ఒక కారణం కావచ్చు.

ఈలోపల నిన్ను వెతుక్కుంటూ పెద్దింటి పెళ్ళి సంబంధాలు కూడా వస్తున్నాయిగా!" ఆ మాట విన్నంతనే ప్రీతి పట్టున ప్రదిస్పందించింది."నువ్వు నన్ను అర్థం చేసుకున్నది ఇంతేనా!ఒక వేపు నన్ను సంస్కారం గల అమ్మాయినంటున్నావు.మరొక వేపు పరిస్థితుల ప్రభావం వల్ల మారిపోతానంటున్నావు. ఇదెక్కడి వ్యాఖ్యానం?"రాఘవ్ అనునయంగా చూస్తూ ఆమె చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు."నిన్ను కించపర్చాలనో బాధ పెట్టాలనో నేనిలా అనడం లేదు.నాదృష్టికి వచ్చిన వాస్తవాలను పరిగణించి ప్రస్తావిస్తున్నాను.నాకు తోచింది నీ ముందుంచుతున్నాను. అప్పుడప్పుడు ఉన్నదున్నట్లు చెప్పడం అందరికీ మంచిది



# ఫ్యామిలీ సీరియల్



కదా!అత్త కూతురువి కదానని లిబర్టీ తీసుకోలేను కదా!"ఆమె యేమీ అనలేదు. రాఘవ్ కుడి చేతిని తన రెండు చేతుల్లోకి తీసుకుని ప్రేమగా నిమిరుతూ అంది– "చివరిగా నేనొకటి అడిగేదా!" తలూపాడతను. "నేను గ్రాడ్యేషన్ పూర్తి చేసి ఉద్యోగంలో చేరిన తరవాత నాలో యేదైనా మార్పు చూసావా బావా?"

"లేదు,నువ్వు పెర్ఫెక్ట్–మా అమ్మలా––" మనసున అమృత వర్షం కురిసినట్టు ప్రీతి కళ్ళు తడిసాయి,నిదానంగా చూస్తూ అడిగింది–"ఇంకేమయినా చెప్తావా బావా!వినాలని ఉంది" అతడు రవంత సేపు ఆగి అన్నాడు–"ఇక్కడ చెప్పాలో చెప్పకూడదో తెలియదు. అంచేత తరవాత చెప్తాను" ప్రీతి ఊరుకోలేదు. "పరవాలేదు.ఇప్పుడే చెప్పు.వింటాను.ఎంతైనా నేను పెరడు చెట్టుకి పూసిన పువ్వుని మాత్రం కాదని గుర్తు పెట్టుకో–––" "ఓకే ఓకే––నీగురించి అప్పుడు హైస్కూలులోనో కాలేజీలోనో చెప్పి ఉంటారేమో నాకు తెలియదు. ఇప్పుడు మీ ఆఫీసులో యెవరైనా చెప్పి ఉంటారేమోనని కూడా తెలియదు.నాకు తోచింది చెప్తాను. నీది కళైన మోము.ఎరుపుదనంతో మేళవించిన నిండైన అంగసౌష్ఠవం. పసిడి రంగులో సోయగం" ఆ ఒక్క మాటతో ప్రీతి కనురెప్పలు బరువెక్కాయి.అధరాలు వణికాయి.

మరునాడు ప్రీతి ఆఫీసుకి సెలవు పెట్టింది. శారద అడక్కముందే ప్రీతి చెప్పింది,ముఖ్యంగా బామ్మకు వినిపించేలా– స్కూలు ఫ్రెండు వందన తననూ రాఘవ్ నూ మధ్యాహ్న భోజనానికి పిలిచిందని.అప్పుడు పూర్ణచందర్ కలుగచేసుకుని అడిగాడు– "ఎవరమ్మా ఆ అమ్మాయి?ఆ పిల్లనెప్పుడూ చూసినట్టు గుర్తులేదే!" "మనింటికి రెండు మూడుసార్లు వచ్చింది నాన్నా!మనతో కలసి భోంచేసింది కూడా——ఇప్పుడది ఒక ఆడపిల్లకి తల్లి. వాళ్ళాయన స్టేట్ గవర్నమెంటు ఉద్యోగి.నేను మామయ్యింట్లో ఉండిపోవడం వల్ల దాని పెళ్ళికి వెళ్ళలేక పోయాను"

"నిజమే——నువ్వప్పుడు స్టడీస్ లో పడి వెళ్ళలేక పోయావు. నేను నీ తరపున పెళ్ళికి వెళ్ళి వచ్చానే!ఇప్పుడు యెలాగూ వెళ్తు న్నావుగా——ఏదైనా మంగళకరమైన గిఫ్ట్ యిచ్చేసిరా!" శారద పెరడులోనుంచి వస్తూ పూర్తి భోగట్టా అందించింది."అలాగే——ఇప్పుడు తీసుకెళ్తున్నానమ్మా!ఒక చీర ఒక వెండి పళ్ళెం తీసుకు వెళ్తున్నాను" అంతవరకూ అదను కోసం యెదురు చూస్తూ నిల్చున్నహరిప్రియ మానస ఇద్దరూ ముందుకి వచ్చారు."అక్కాయ్!మేమూ వస్తామే——వందనక్కయ్య మాకు బాగా తెలుసు"


"ఓకే ఓకే!అలాగే మీరూ రండి. మీరిద్దరూ వందనకు క్లోజ్ అని నాకు తెలుసు.మరి దానికి మీరేమి తేబోతున్నారు?" ఆ క్వరీకి హరి ప్రియ బదులిచ్చింది– "వందనక్కయ్యకు పూలంటే ఇష్టం కదా——గంటలోపల నేనూ మానసా కలసి పెరడులోని కనకాంబ రాలతో సన్నజాజులతో పూలమాలలు గుచ్చి సిద్ధంగా ఉంచుతాం"

"గుడ్ ఐడియా!పూలమాలలు బాగా అమరేలా గుచ్చాలి.ఆ తరవాత వెంటనే డ్రస్సేప్ కావాలి.అక్కడ భోజనాలు ముగించి బావ తో తిన్నగా సినిమాకి వెళ్తున్నాం ఓకేనా?"

"ఓకే ఓకే!డబల్ ఓకే–––" అంటూ ఇద్దరు చెల్లెళ్ళూ లోపలకు తుర్రుమన్నారు.

వందన స్నేహితురాలిని యింటికి పిలిచింది, విందు భోజనాలకు మాత్రమే కాదు;చూపులో చూపుగా రాఘవేంద్ర రావు ని కూడా చూడాలని. అది ప్రితికి తెలుసు.కొన్ని బంధాలు కేవలం బంధుత్వాలపైన ఆధారపడి కొనసాగవు.అవి బంధుత్వాలకు అతీతమైనవి.అవి విడదీయలేనివి.చెరగిపోనివి,మనసు కోవెలలో గూడు కట్టుకున్నవి.

మొదట వందన దంపతులు బావా మరదళ్ళను మెట్ట వీధిలోని శివాలయానికి తీసుకువెళ్ళి రుద్రాభిషేకం చేయించి పిమ్మట గోపాలస్వామి ఆలయ బృందావనం చూపించి యింటికి తీసుకువచ్చారు.భోజనాలు అయిన తరవాత వందన ప్రీతి చెల్లె ళ్ళిద్దరూ ప్రేమతో అందించిన పూలమాలలు అందుకుని ప్రీతి స్వయంగా అందించిన చీరనూ వెండి పళ్ళేన్నీ తీసుకుని, తాను అంతకు ముందే తెచ్చి ఉంచుకున్న కానుకల్ని బీరువాలోనుంచి తీసి అందరికీ అందించింది.రాఘవ్






# ఫ్యామిలీ సీరియల్

ఇబ్బంది పడుతూనే తనకిచ్చిన కానుకల్ని అందుకుని పుష్కలంగా కృతజ్ఞతలు తెలిపాడు.అందరూ వీడ్కోలు పుచ్చుకుని వెళ్తున్నప్పుడు వందన రాఘవ్ చెవికి మాత్రమే వినిపించేలా అంది "ప్రీతి నాకు ప్రియనేస్తమే కాదు,నాకు సోదరి వంటింది.చాలమంచిది. చూసారుగా——ఇంతటి హోదాగల ఉద్యోగంలో చేరిన తరవాత కూడా యెంత మార్దవంగా సింపుల్ గా ఉందో!" ఆ మాటలకు రాఘవ్ గట్టిగా నవ్వేసాడు. నవ్వుతూనే అన్నాడు-"నా తరపున కూడా మీ స్నేహితురాలికి ఒకమాట చెప్పండి——నన్ను కాస్తంత జాగ్రత్తగా చూసుకోమని. నాకు దూరంగా యెడంగా ఉండకని——" ఆ మాట విని వందన పక్కున నవ్వింది.

అనుకున్న ప్రకారం అక్కణ్ణించి అక్కా చెల్లెళ్ళందరూ రాఘవ్ ని తీసుకుని సినిమా హాలువేపు సాగిపోయారు.ఆ రోజు వాళ్ళందరకూ ఆనంద విలాసాల హేల——

మరునాడు ఉదయం ప్రీతి పెందలకడే లేచి స్నానం ముగించి రాఘవ్ ని యింటి వద్ద దిగబెట్టి ఆఫీసు చేరుకుంది, ఇల్లు చేరుకున్న వెంటనే ప్రయాణ బడలికను ప్రక్కన పెట్టి రాఘవ్ ఆదరా బాదరాగా పేపర్లు సర్దుకుని బైక్ వేసుకుని బయటకు వెళ్ళిపోయాడు.పావని కొడుకు కోసం తీసుకువచ్చిన కాఫీ కప్పుతో అలా నిల్చుండగానే అతడు మరుచూపుకి తావివ్వకుండా కనుమరుగయాడు.ఆమె కొన్ని క్షణాలు గుమ్మం వద్ద నిశ్శబ్దంగా నిల్చుండిపోయింది. ఒక విధంగా చూస్తే జీవితమంటే కాళ్ళకు చక్రాలు కట్టుకున్న పరుగే కదా! ఇంకా సూటిగా నిర్వచించాలంటే; బ్రతుకంటే ఆగని ఆటగదరా——వెంపర్లాటే కదరా--

అలా ప్రొద్దుటే బైటకు వెళ్ళిన రాఘవ్ మధ్యాహ్నం భోజనానికి కూడా రాలేదు. ఎట్టకేలకు అతడు దీపాలు పెట్టే వేళకు ఇల్లు చేరాడు,ముఖ మండలాన అలసట నింపుకుని--నిటారుగా నిల్చుని కొన్ని క్షణాల పాటు తేరిపార చూస్తూ ఉండిపోయిన కొడుకుని సూర్యవివేక్ పిలిచాడు."పిలిచారా నాన్నా!"అంటూ దగ్గరకు వచ్చాడు రాఘవ్.తండ్రీ కొడుకుల మధ్య యేదో జరగబో తుందని ఊహించిన పావని వాళ్ళ మధ్యకు వచ్చి నిల్చుంది. అప్పుడక్కడకు చంద్రవతమ్మ కూడా చేరుకుంది.మనవడికి అసహనం కలగడం ఆమె సహించలేదు.తల్లికీ భార్యకీ కూర్చోమని సైగ చేస్తూ అతడు కూర్చుని చెప్పనారంభించాడు."నీకింత వరకూ కావసినంత లాంగ్ రోప్ యిచ్చానోయ్ నీకు నువ్వుగా యేదో ఒక చోట స్థిరపడగలవని.మరెందుకో నీకేదీ కలసిరాన ట్లుంది. ఓపెన్ కంపెటీషన్ పరీక్షల్లో యెక్కడా తేరుకునేటట్లు లేవు. దీనికి నిన్ను నిందించడం లేదు.మానవీయ మనస్తత్వాలు అటువంటివి మరి. అప్పటికప్పుడు కొందరు కొన్నిటిలో ప్రత్యక్షంగా షైన్ కాలేరు.మరి కొన్ని దాంట్లో ఫ్లయింగ్ కలర్సులో తేరుకుంటారు. త్వరలో మీ తమ్ముడు యేదో సాఫ్ట్ వేర్ కంపెనీలో చేరడానికి ప్రయత్నాలు ఆరంభించాడని మీ అమ్మ చెప్పింది. అదే విధంగా మాన్విత ట్రైనీగానో ఇంటర్న్ గానో చేరబోతూంది. .ప్రశాంతి యేదో ప్రైవేటు స్కూలులో చేరబోతుంది టీచరుగా-- అదీను యింటికి దగ్గరగా ఉండాలని మనకందరకూ అందుబాటులో ఉండాలని,కంకణ బద్ధురాలై ఉందది.ఆ పిల్లకు సెంటిమెంట్సు యెక్కువ-యెమోషనల్ సెంటిమెంట్సుఅంతకన్నా యెక్కువ..ప్రీతి ఇప్పటికే ఉన్నత హోదాగల సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగంలో కుదిరింది. ఇక——దాదాపు మిగిలింది నువ్వొక్కడివే--జీవితం గురించి పెద్దలు ఒక మంచి మాట అన్నారు-"బ్రతుకు మరీ సాఫీగా మరీ తేలిగ్గా నల్లేరు పైన నడకలా సాగిపోకూడదంటారు.అలా సాగిపోతుంటే——ఒకరోజు అటువంటి సౌకర్య జీవితం కూడా మనిషికి విసుగనిపిస్తుందట——నిస్సార నిస్సహాయ ఆగ్రహావేదన దాపురించినా దాపురిస్తుంద ట. అందుకని నేనిప్పుడు చివర దశగా నీకోసం నేను భరద్వాజ్ తో మాట్లాడాను" అప్పుడు రాఘవ్ చప్పున అడ్డు వచ్చాడు-తల అడ్డంగా ఆడిస్తూ-"ఇప్పుడా అవసరం ఉండబోదు నాన్నగారూ!నా స్వప్రయత్నంతోనే






నేను ఉద్యోగానికి అవకాశం కల్పించుకున్నాను. అమ్మకూడా నాకోసం సంకష్టహర చతుర్థి వ్రతం పూర్తి చేసింది కదా!దాని ఫలితం నా విషయంలో కొంతలో కొంత లేకుండా పోదు కదా! మీ అభిమతం కూడా ఇదేకదానాన్నా!"అంటే——అన్నట్టు వివేక్ కొడుకు వేపు ప్రశ్నార్థకంగా చూసాడు.దానికి రాఘవ్ నిదానంగా బదులిచ్చాడు– "స్వప్రయత్నంతోనే ఉద్యోగం సాధించాలని " సూర్యవివేక్ కళ్ళు పెద్దవి చేసుకుని తలూపుతూ అడిగాడు;ఎక్కడని."యూని వర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ గైడన్స్ బ్యూరో పర్యవేక్షణలో జాబ్ మేళా జరిగింది నాన్నాగారూ!నాకు అకౌంట్సు మేనేజ్మెంట్ ట్రైనీగా మంచి పేరున్న కంపెనీలో ప్లేస్మెంటు దొరికే అవకాశం వచ్చింది.దాదాపు ఫార్మాలిటీస్ పూర్తయినట్లే––" అప్పుడు పావని కలుగచేసుకుంది– "మంచి కంపెనీ అంటే——ఊరు పేరూ లేదా!" రాఘువ చిర్నవ్వుతో బదులిచ్చాడు– "నేను చెప్పడం యింకా ముగించందే––కంపెనీ పేరు చదుర్వేది వేల్యూయర్స్– హెడ్ క్వార్టర్సు ముంబాయి.నా సెలక్షన్ వెనుక రెండు కారణాలు ఉన్నాయి నాన్నగారూ!ఒకటి నా డిగ్రీతో బాటు నాకున్న స్పోర్ట్స్ బ్యాక్ గ్రౌండ్.ఈ కంపెనీకి ఫుట్ బాల్ టీముంది.అందులో నన్ను చేర్చుకోబోతున్నారు.రెండ కారణం మీరు.మీ ఉనికి నా సెలక్షన్ కి దోహదం చేసింది నాన్నగారూ!"

"నేనా!అదెలాగోయ్?నువ్వు చెప్పిన ఆ ఎంప్లాయ్మెంట్ బ్యూరో గురించి నాకు తెలియనే తెలియదు.మరి నీ సెలక్షన్ కి నేనెలా దోహదపడగలను?" రాఘవ్ నవ్వుతూ బదులిచ్చాడు–"దోహదం చేసారు నాన్నగారూ!ఈనాటి జాబ్ మేళాకి సమన్వయకర్త రఘుపతిగారు ఒకప్పటి మీ కాలేజీ మేట్ –మీకు జూనియర్.అప్పట్లో మీరు చాలామంది జూనియర్లకి గైడ్ చేసేవారట,అలా మీరు గైడ్ చేసిన వారిలో రఘుపతిగారు కూడా ఉన్నారు.నేనిచ్చిన బయోడెటాలో మీ గురించి తెలుసుకుని కాస్తంత యెమోషనల్ కూడా అయారు. ఈరోజు ఆయనతోనే కలసి భోజనం చేసాను" అప్పుడు చంద్రవతమ్మ ఊపందుకుంది– "ఆశించి చేసినా యేదీ ఆశించ కుండా చేసినా మంచి పనుల వల్ల ఫలితాలు ఊరకేపోవు. సాహిబు అత్తరు చుక్కల్లా చాలా కాలం గుబాళిస్తూనే ఉంటుంది. చూసావా! ఎప్పుడో నువ్వు చేసిన మంచి పని ఇప్పుడు నీ పెద్దకొడుకుని గొడుగులా యెలా ఆదుకుంటుందో!"అంతవరకూ హాలు మూల నిల్చున్న మాన్విత ప్రశాంతీ ఒక్క ఉదటున వచ్చి యేక కంఠంతో అన్నారు– "కంగ్రాట్స్ బావా!ఇదిగాని వింటే పెద్దక్కయ్య యెగిరి గంతేసినంత పని చేస్తుంది"అప్పుడు రాఘవ్ చురుగ్గా చూస్తూ అన్నాడు– "ఏం?ప్రీతికేనా–– మీకు సంతోషంగా లేదా!"దానికి మాన్విత చురుగ్గా స్పందించింది– "ఉంది బావా!మాకందరకీ సంతోషంగానే ఉంది. ఎందుకుండదూ?మరి మా అక్కయ్యకు ఇంకా ఆనందంగా ఉంటుంది.ఐనా——అదేమీ యెరగనట్టు మరీ అమాయకంగా ముఖం చూపించి అడక్కు బావా!"

అప్పుడక్కడకు సాయికృష్ణ వచ్చి రాఘవ్ ని కౌగలించుకుని అన్నాడు– "శుభా కాంక్షలురా అన్నయ్యా!"అని.సూర్యవివేక్ అక్కడ లేత వెన్నెల వెలుగులా విల్లి విరిసిన ఆహ్లాదకర వాతావరణానికి పరవశిస్తూ రాఘవ్ ని అడిగి బ్యూరో కన్వీనర్ రఘుపతి ఫోన్ నెంబురు తీసుకున్నాడు, మరచి పోకుండా థేంక్స్ చెప్పడానికి. అదే అదనుగా చంద్రవతమ్మ తనకున్న జిహ్వారుచిని తెలియపర్చుకుంది"అమ్మా పావనీ!ఈ రోజు జీడిపప్పు దోరగా వేసి క్రిస్మిస్ కూడా వేసి అందరికీ పాయసం చేసి పెట్టమ్మా! వీలుంటే రెండు ఉల్లి గారెలు కూడాను–– "ఆమె కోరిక విన్న అందరూ పక్కున నవ్వేసారు. అప్పుడు అక్కణ్ణించి కదలి వెళ్ళబోతూన్న తండ్రిని పిలిచి రాఘవ్ అన్నాడు–"సెలెక్షన్ ప్రోసెస్ పూర్తయిన తరవాత రఘుపతి గారు ఒక మాట చెప్పారు నాన్నగారూ!ఆ మాట నాకు చాలా నచ్చింది" అదేమిటన్నట్టు కొడుకు వేపు చూపు సారించి చూసాడు వివేక్."చిన్నవీ పెద్దవీ అన్న వ్యత్యాసం లేకుండా ఆశలు అందరికీ ఉంటాయి. ఆశలు ఆవేశపూరిత ఆకాంక్షలు నిరుద్యోగులకు మాత్రమే కాదు. ఉద్యోగాలు చేస్తూన్నవారికీ అట్టడుగున ఆశలు ఉంటాయి. అలా ఆశల అరాటాల మధ్య





# ఫ్యామిలీ సీరియల్


నలిగిపోకుండా యెదురొచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని దానిని సద్వినియోగ పరచుకోవడంలోనే బుద్ధిశాలితనం ఉంది. ఆయన చెప్పినట్టు నాకిప్పుడు రాబోయే ఉద్యోగంలో ట్రైనీగా చేరి పూర్తి అనుభవాన్ని యిముడ్చుకుంటాను నాన్నా–ఐ ప్రోమి స్!“సూర్యవివేక్ కొడుకు భుజం తట్టి భార్యవేపు సాభిప్రాయంగా చూసి నవ్వుతూ అన్నాడు–“ప్రాక్టికల్ గా ముందుకు సాగవలసిన  మంచి మాట.ఆ రోజు మీ అమ్మ సూర్యనమస్కారం చేయడంలోని ప్రశస్తత్వం గురించి చెప్పింది..ఇక నా వంతు నేను కూడా యేదైనా చెప్పాలిగా!విను—— సంపన్నుడు కావాలంటే ఆరు దుర్గుణాలకు దూరంగా ఉండాలంటాడు విదురుడు.అతి నిద్ర–అకారణ భయం–అలసత్వం–కోపం–విసుగు–నిర్లక్ష్యం.వీటిని తొలగించుకోలేని వాడెవడూ జేవితంలో యెదగలేడంటాడు. వీటిని నువ్వూ మీ తమ్ముడూ డైరీలో వ్రాసుకోండి.మననం చేసుకోండి––సరేనా!“అంటూ లోపలకు నడిచాడు.పావని భర్త చూపులోని భావార్థాన్ని అర్థం చేసుకున్నట్టు తలాడిస్తూ,అత్తయ్య వేపు చూసి నవ్వుతూ వంటగది వేపు సాగింది. అమ్మాయిలిద్దరూ వాళ్ళను అనుసరించారు.

ఆరోజు రాత్రి రాఘవ్ కి ప్రీతి ఫోను చేసి కంగ్రాట్సు చెప్తూ–“నాకు నిజంగా–నిజంగా సంతోషంగా ఉంది బావా!”అంది.

“థేంక్స్!మరి నా పట్ల అంతలోతుగా ఫీలవడానకి కారణం తెలుసుకోవచ్చా నాప్రియమైన భామామణీ!”

“రెండు కారణాలు–మొదటిది నేను చెప్పను–అది నీకే తెలుసు. రెండవది చెప్తాను.నిన్ను నీవు యెట్టి పరిస్థితిలోనూ కించ పర్చుకోకుండా–అడ్డదారులు వెతుక్కోకుండా,నీ లిమిటేషన్స్ గురించి నువ్వు తెలుసుకుంటూ నీ స్వప్రయత్నంతో ముందుకు సాగుతూ కొలువు సంపాదించుకోబోతున్నావు. ముఖ్యంగా స్పోర్ట్స్ మేన్ గా అదనపు క్వాలిఫికేషన్సుతో––నాకు గర్వకారణంగా ఉంది బావా!” అతడు గలగల నవ్వి స్పందించాడు–“నా జీవితంలో నేను చాలా రోజులపాటు పదిలపర్చుకోదగ్గ కాంప్లిమెంట్–మరొకసారి–థేంక్స్!”అన్నాడతను ఆర్ద్రతతో—— ఒక మాట–ప్రియురాలి నోట ఒకే ఒకమాట–పులకింతనిచ్చే పూదోటగా మారుతుందంటారు—— ఇందుకేగా!

(ఇంకా ఉంది )





## క్రైం సీరియల్

సీరియల్



# యమపాశం



జి .నరసింహ మూర్తి;

"లాయర్ భరద్వాజ్..." అన్న బోర్డు గేటుకి కనిపిస్తోంది... దాని లోపల ఇంటి గోడకి  కళ్ళకు గంతలు కట్టుకొని చేతితో త్రాసు పట్టుకునే న్యాయదేవత ఫోటో  ఠీవిగా కనిపిస్తోంది;

జిల్లాలో పేదవాళ్ళ తరపున కేసులు వాదించే ప్రముఖ లాయరుగా భరద్వాజకి పేరుంది.

వాళ్ళ దగ్గర రూపాయి కూడా ఫీజుగా తీసుకోడు. దానికి కారణం అతని తండ్రి...

భరద్వాజ తండ్రి వెంకటరమణ కౌసల్యాపురం గ్రామానికి కరణంగా పనిచేసేవాడు... ఆ ఊళ్ళో అప్పట్లో హరిజన పేట ఉండేది. వాళ్ళంతా పొలాలు లేని నిరుపేదలు... ఆ ఊళ్ళో పదిమంది దాకా మోతుబరి రైతులుండేవారు. నిరుపేద హరిజన రైతుకూలీలు మోతుబర్ల పొలాల్లో పనిచేసేవారు;




# క్రైం సీరియల్

వాళ్ళని రోజుకి పదిగంటలు పనిచేయించి ఆరోజు తినడానికి ఎర్ర బియ్యం ఇచ్చేవారు... వాళ్ళలో ఎవరైనా ఎదురు తిరిగితే ఇంక వాడికి పని దొరకదు. ఊళ్ళోని మోతుబరులంతా ఈ విషయంలో ఐకమత్యంగా ఉండేవారు...
ఒకసారి ప్రభుత్వం డీపట్టా భూములను హరిజనులకు ఉచితంగా ఇచ్చేలా ఒక పథకం ప్రవేశపెట్టింది.
వెంటనే వెంకటరమణ ఆ ఊళ్ళో డీ–పట్టా భూములెన్ని ఉన్నాయో, ఎవరి ఆధీనంలో ఉన్నాయో లెక్క తీసాడు. సుమారు రెండు వందల ఎకరాల పొలం ఉంది. ఆ పొలాలన్నీ పదిమంది మోతుబరుల చేతుల్లో ఉన్నాయి. ఆ పొలాల్లో రైతు కూలీలుగా పేద హరిజనులు పనిచేస్తున్నారు.

వెంటనే తహసీల్దార్ గారితో మాట్లాడి ఆ పొలాలను హరిజనులకు కేటాయింపచేసాడు రమణ...

దాంతో మోతుబరి రైతులు కోపోద్రిక్తులయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో అతను కరణంగా ఉండటానికి వీల్లేదనీ తీర్మానించుకున్నారు. వెంటనే వాళ్ళంతా వెళ్ళి అధికార పార్టీ ఎమ్మెల్యేకి ఈ విషయాన్ని చెప్పారు. వాళ్ళు అతనికి ఎలక్షన్లో ఖర్చుల కోసం బోలెడు డబ్బు ఇచ్చి ఉన్నారు. అందువల్ల అతని సహాయం కోరారు.

ఎమ్మెల్యేకి ఒప్పుకోక తప్పిందికాదు. లేకపోతే వచ్చే ఎన్నికల ఖర్చుకి వాళ్ళు డబ్బులివ్వరు.



అతను కలెక్టర్ తో చెప్పి వెంకటరమణని ఉద్యోగంలోంచి తొలగించమనీ చెప్పాడు.

కలెక్టర్ తహసీల్దార్ కి చెప్పి ఎంక్వైరీ చేయించాడు. ఊళ్ళో కొంతమంది చేత అతనికి వ్యతిరేకంగా జాయింట్ అపీల్ తీసుకొని “రైతులు పొలాలను అక్రమంగా హరిజనులకు కేటాయించినట్లు కలెక్టర్ కి రిపోర్టిచ్చి అతన్ని సస్పెండ్ చేయించాడు.

కానీ వారంరోజుల తరువాత ఊరంతా వెంకటరమణ వైపు నిలబడింది. వెంకటరమణ తరపున కోర్టులో కేసు వేసారు...

రెండు నెలలు కేసులో వాదనలు జరిగాయి. చివరకు కోర్టు వెంకటరమణకి ఆ ఉద్యోగాన్ని తిరిగి ఇచ్చి సస్పెన్షన్ కాలానికి జీతం ఇవ్వమనీ తీర్పు నిచ్చింది...

“తాను ఎవ్వరి వైపు కొమ్ము కాయలేదు. కేవలం నిజంవైపు మాత్రమే నిలబడ్డాను. ప్రభుత్వ భూమిని ఆ మోతుబరి రైతులు ఆక్రమించి వ్యవసాయం చేసుకుంటునారు. ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం ఆ పొలాలను నేను పేదవారికి కేటాయించాను... అందుకే న్యాయం గెలిచింది... నువ్వు కూడా ఎట్టి పరిస్థితుల్లో న్యాయంవైపు నిలబడు... అప్పుడే ఈ దేశంలో పేదలు బతక గలుగుతారు” అనీ కొడుకు భరద్వాజతో చెప్పాడు.

ఆ మాటలు భరద్వాజకి భగవద్గీత అయ్యాయి.అందుకే అతను న్యాయవాది వృత్తిని అభ్యసించాడు. చదువు తరువాత ఆ పట్నంలోని ఓ ప్రముఖ లాయర్ గౌతమ్ వద్ద కొన్నాళ్ళు సహాయకుడిగా పనిచేసాడు భరద్వాజ.
గౌతమ్ కూడా పేదల వైపు నిలబడి వాదించే న్యాయవాది;”న్యాయం విషయంలో స్వంతమనుషులు, బంధుప్రీతి లకు దూరంగా ఉండాలనీ చెప్పేవాడు గౌతమ్;

ఒకసారి గౌతమ్ తమ్ముడు రామకృష్ణ ఒక హత్య కేసులో ఇరుక్కున్నాడు. గౌతమ్ అతనికి వ్యతిరేకంగా కోర్టులో వాదించేందుకు నిర్ణయం తీసుకున్నాడు.


వాదించే ముందు తన స్వంత ఊరికి వెళ్ళి రామకృష్ణ గురించి వాకబు చేసాడు. రామకృష్ణ ఓ పేదరైతు సోమన్న కూతురు సుశీలను నమ్మించి గర్భవతిని చేసాడు. ఆ తరువాత పెళ్ళి చేసుకోకుండా పారిపోయాడు. దాంతో సుశీల అతనికి అడ్డుపడటంతో ఆమెను ఆవేశంలో హత్య చేసినట్లు తెలుసుకున్నాడు...
వెంటనే తన తమ్ముడైనా అతనికి వ్యతిరేకంగా వాదించడానికి సిద్ధపడ్డాడు. ఊళ్ళో వాళ్ళంతా గౌతమ్ ని విమర్శించడం మొదలు పెట్టారు.
ఆ విషయాన్ని భరద్వాజ తన



గురువైన గౌతమ్ చెప్పాడు.

"భరద్వాజా! ఊళ్ళోవాళ్ళు ఏదో అంటారనీ, సమాజంలో చెడ్డ పేరొస్తుందనీ ఎప్పుడూ ఆలోచించకు; న్యాయానికి పేద, ధనిక, స్వజనం, శత్రుపక్షం అన్న తేడాలుండవు. తప్పు చేసిన వాళ్ళెవరైనా శిక్షించబడాలి... మనం కూడా కళ్ళకు గంతలు కట్టుకొనీ న్యాయం కోసం పోరాడాలి. ఈ దేశంలో న్యాయం పేద వాడికి అందని ద్రాక్ష... డబ్బున్న వాడికి చుట్టం... దాన్ని మనం రూపుమాపాలి. పేదవాళ్ళకి అండగా నిలబడాలి. చాలామంది నిర్దోషులు డబ్బులేక కోర్టుల్లో పోరాడలేక పోవడంతో ఏళ్ళ తరబడి జైళ్ళలో మగ్గుతునారు. కాబట్టి నువ్వు ఎట్టి పరిస్థితుల్లో న్యాయం వైపు, పేదల వైపు నిలబడు. న్యాయవాద వృత్తి డబ్బు సంపాదన కోసం చేపట్టకూడదు... ఈ విషయాలను నువ్వు గుర్తుపెట్టుకొనీ న్యాయవాద వృత్తిని కొనసాగించు" అనీ గౌతమ్ తన దగ్గర శిక్షణ పూర్తిచేసుకొనీ స్వంతంగా లాయర్ వృత్తిని చేబడదామనీ భరద్వాజ వెళ్ళిపోతున్న సందర్భంగా చెప్పాడు... భరద్వాజ అతని మాటలను "భగవద్గీత" లాగ భావించి న్యాయవాది వృత్తిని మొదలు పెట్టాడు.

భరద్వాజ ముప్పై సంవత్సరాల యువకుడు. అతను ఐదు సంవత్సరాల నుంచీ న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నాడు. అందరికీ న్యాయం సమంగా అందాలన్నది అతని కోరిక.



న్యాయం విషయంలో ధనిక, పేద తేడాలుండ కూడదన్నది అతని సిద్ధాంతం.

"సార్! ఈ రోజు 11 గంటలకు మిమ్మల్ని పారిశ్రామికవేత్త వరుణ్ కలవడానికి మన ఆఫీసుకి వస్తున్నాడు" అన్నాడు ధర్మారావు.

ధర్మారావు అతని దగ్గర ఐదు సంవత్సరాల నుంచీ పనిచేస్తున్నాడు...

"దేనికి వస్తున్నాడు?" ఫైలు చదువుతూ అడిగాడు భరద్వాజ.

"సార్! భార్యని హత్య చేసాడనీ పోలీసులు అతని మీద కేసు పెట్టారు. ఈ మధ్యనే బెయిల్ మీద విడుదలై బయటకొచ్చాడు. తన కేసుని వాదించమనీ మిమ్మల్ని అడగటానికొస్తున్నాడనీ విన్నాను" అన్నాడు ధర్మారావు...

"పారిశ్రామికవేత్తంటున్నావు. అతను తల్చుకుంటే ఢిల్లీ నుంచి ముఖుల్ రోహ్తగీ, కపిల్ సిబాల్ లాంటి పెద్ద పెద్ద న్యాయవాదులు వాదించటానికి క్యూ కడతారు. వాళ్ళతో పోలిస్తే నేను పిపీలికాన్ని... మరి నా దగ్గరకు ఎందుకొస్తున్నాడు?" అనీ అడుగుతున్న సమయంలో ఒక వ్యక్తి లోపలికి వస్తూ కనిపించాడు.. వస్తూనే నమస్కారం పెడుతూ "నా పేరు వరుణ్ ప్రసాద్... పారిశ్రమికవేత్తను..." అంటూ తనని తాను పరిచయం చేసుకున్నాడు వరుణ్.

"కూర్చోండి..." అంటూ కుర్చీ చూపించాడు భరద్వాజ.

వరుణ్ కూర్చుంటూ గదిని ఓమారు పరిశీలించాడు. అదొక చిన్న గది. తనింట్లోనే ప్రాక్టీసు చేస్తున్నాడు భరద్వాజ. బయట చాలామంది కూర్చొని ఉన్నారు. ఎదురుగుండా న్యాయదేవత కళ్ళకు గంతలు కట్టుకున్న ఓ బొమ్మ టేబులు మీద వుంది ;

టేబుల్ మీద ఎన్నో కేసుల ఫైళ్ళు, ఇంకో పక్క కంప్యూటర్ టేబుల్...

"చెప్పండి వరుణ్... ఏ విషయమై మీరొచ్చారు."

"బహుశా మీకు నా కేసు వివరాలు తెలిసే ఉంటాయి. నెలరోజుల క్రితం నా భార్య అనూష హత్యకు గురైంది. పోలీసులు నేనే హత్య చేసాననీ అరెస్ట్ చేసారు. కానీ తరువాత కోర్టు నాకు బెయిలిచ్చింది. ఇప్పుడు నా నిర్దోషిత్వాన్ని నేను కోర్టులో నిరూపించుకోవాలి. అందుకు మీ సహాయం కావాలి" అన్నాడు వరుణ్;

"మీరు నాదగ్గరకు వచ్చే ముందు నా గురించీ తెలుసుకునే ఉంటారు. నా దగ్గరకు వచ్చిన ప్రతీ కేసు పూర్వాపరాలు తెలుసుకొనీ దానికి అర్హత ఉంటేనే ఆ కేసుని టేకప్ చేస్తాను" భరద్వాజ సూటిగా చెప్పాడు.

"ఏమిటా అర్హత?"

"దోషులను నిర్దోషులనీ నేను వాదించను. కేసులో నిజాయితీ ఉండి, న్యాయంగా అనిపిస్తేనే



# క్రైం సీరియల్

నేను వాదిస్తాను... కాబట్టి వచ్చేవాళ్ళు తప్పు చెయ్యలేదనీ నేను భావించాలి" అన్నాడు భరద్వాజ...

"మీకా సందేహం అక్కర్లేదు. నేను ఆ హత్య చెయ్యలేదు. నేను నా భార్యని ఎంతో ఇష్టపడి పెళ్ళి చేసుకున్నాను. దురదృష్టవశాత్తూ ఆమెని ఎవరో హత్య చేసారు. ఆరోజు నేను అక్కడ లేను. నా భార్య నిజానికి నా ప్రేమికురాలు;నేను ఆమె ఆరాధకుణ్ణి; ఆమె ఎడబాటుని తట్టుకోలేకపోతున్నాను..." వరుణ్ చెబుతూ ఆగాడు.

"మరి పోలీసులు మిమ్మల్నెందుకు అనుమానించారు. పోలీసులు మీ మీద కోర్టులో దాఖలు చేసిన ఎఫ్ ఐ ఆర్ ప్రతి ఉంటే ఇవ్వండి. అప్పుడు నాకు ఈ కేసు మీద అవగాహన వస్తుంది" అన్నాడు భరద్వాజ.

వెంటనే వరుణ్ ప్రసాద్ ఫైల్లోంచి ఎఫ్ ఐ ఆర్ కాపీని అతనికిచ్చాడు.

"ఓకే వరుణ్... మీ కేసుని నేను పూర్తిగా ఆకళింపు చేసుకోవడానికి రెండు రోజుల సమయం కావాలి. ఇంకో ముఖ్య విషయం... కేసు విషయంలో అన్నీ నిజాలే నాకు చెప్పాలి. ఒకవేళ మీరు చెప్పినవి అబద్ధాలనీ తేలితే మధ్యలోనే కేసు నుంచి తప్పుకుంటాను."

"అలాగే భరద్వాజ గారూ... మీకంతా నిజమే చెబుతాను... ముందు మీరు సంతృప్తి చెందండి. ఈ కేసు గురించి మీకింకా పూర్తి వివరాలు కావాలంటే ఈ ఫైలుని చదివితే తెలుస్తాయి. ఏ విషయం నాకు రెండు రోజుల తరువాత చెప్పండి" అంటూ నిలబడి ఓ ఫైలిచ్చాడు వరుణ్.

"ఓకే వరుణ్... లెట్ మీ కమ్ టూ ఏ కంక్లూజన్... నా నిర్ణయాన్ని రెండు రోజుల తరువాత చెబుతాను. ఆ తరువాత ఏం చెయ్యాలో ఆలోచిద్దాం" అన్నాడు భరద్వాజ...

వరుణ్ భరద్వాజకి షేక్ హేండిచ్చి వెళ్ళిపోయాడు... అతను వెళ్ళిపోతుంటే అతని వైపే చూస్తూ ఉండిపోయాడు భరద్వాజ.

రెండు రోజుల తరువాత వరుణ్ భరద్వాజ దగ్గరకు వచ్చాడు.

"ఓకే మిస్టర్ వరుణ్... మీ కేసుని నేను స్వీకరిస్తున్నాను... ఈ కేసు కోర్టులో నడిచినంత కాలం మీరు కొంతమంది లైజన్ ఆఫీసర్ లను నా దగ్గరకు పంపండి. నాకే విషయంలోనైనా సందేహాలొస్తే వాళ్ళ ద్వారా నివృత్తి చేసుకుంటాను..." అన్నాడు...

"తప్పకుండా పంపిస్తాను..."


"ఇంకో ముఖ్యమైన విషయం... మీ భార్య హత్య విషయంలో మీకెవరి మీదైనా అనుమానం ఉందా?"

"అలా ఎవరి మీదా లేదు కానీ నా భార్య హత్య జరిగిన కొన్నాళ్ళ క్రితం మా ప్రాంతం లోనే ఇంకొక స్త్రీ మీద కూడా నా భార్యని హత్య చేసిన తరహా లోనే హత్యా ప్రయత్నం జరిగిందనీ ఆ మధ్య పేపర్లో చదివాను. అంటే ఒక నల్లని ముసుగు వేసుకున్న వ్యక్తి రాత్రిపూట వచ్చి ఆమె గొంతు నులిమి ఆ తరువాత ఆమెని తాడుతో ఉరివేయబోయాడనీ, కానీ అదృష్టవశాత్తూ ఆ సమయంలో ఎవరో రావడంతో ఆమె బతికిందనీ విన్నాను. నా భార్య అనూష హత్య కూడా అలాగే జరిగింది." వరుణ్ చెబుతుంటే భరద్వాజ శ్రద్ధగా విన్నాడు...

"అంటే ఆ రెండింటినీ ఒకరే చేసారనీ మీ అనుమానమా?"
"అవును... ఎందుకంటే రెండూ ఒకేలా జరిగాయి... కానీ ఈ విషయాన్ని పోలీసులు ఎఫ్ ఐ ఆర్ లో ప్రస్తావించలేదు...

"అంటే అతను సీరియల్ కిల్లర్ అనీ మీ అనుమానమా?"
"అదే తెలియాలి... మీకు నేను నాకు తెలిసిన విషయాలు చెప్పాను. ఇది మీకు కేసులో ఉపయోగపడొచ్చు" అన్నాడు వరుణ్...

"ఆ విషయాలన్నీ నేను తెలుసుకుంటాను. ముందు ఈ వకాలత్ నామా మీద సంతకం చేసి అడ్వాన్స్ ఇచ్చి వెళ్ళండి... కేసు మొదలు కాగానే మీకు తెలియబరుస్తాను" అన్నాడు కొన్ని కాగితాలు అతనికిస్తూ...
వరుణ్ వాటిని చదివి ఆ తరువాత తను చెయ్యవలసిన చోట సంతకాలు చేసి అతనికిచ్చి





# క్రైం సీరియల్

వెళ్ళిపోయాడు.

“ధర్మారావు... వరుణ్ కేసు ఫైలు స్టడీ చేసాను. మళ్ళీ వారమే కేసులో వాదనలు మొదలవుతాయి. నువ్వు కూడా ఓసారి స్టడీ చేసి మనం కోర్టుకి సమర్పించబోయే కాగితాలు, సాక్ష్యాలు... ఇలా అన్నీ ఓసారి చూడు” అన్నాడు.
అనుకున్నట్లుగానే వారం తరువాత కోర్టులో వాదనలు ప్రారంభం అయ్యాయి.

పదిగంటలకి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకి చేరుకున్నాడు భరద్వాజ.

మొదటి రోజు కావడం వల్ల చాలామంది జనం కోర్టు ఆవరణలో కనిపించారు.

పదిన్నర ప్రాంతంలో సర్కిల్ అనంతరావు , డీయస్పీ రఘువీర్, వాళ్ళ బృందం కోర్టు ఆవరణలో జీపు లోంచి దిగారు; అదేసమయంలో వరుణ్ ప్రసాద్ కూడా కోర్టుకి చేరుకున్నాడు. కొద్ది నిముషాల తరువాత ఆ కోర్టు ఆవరణ లోకి భరద్వాజ ప్రవేశించాడు;అతన్ని చూడగానే చాలామంది నమస్కారాలు పెడుతుండడం వరుణ్ గమనించాడు; వరుణ్ వచ్చి అతనికి నమస్కారం పెట్టాడు; ఆ తరువాత అందరు కోర్టు హాల్లోకి ప్రవేశించారు;

ఆ కోర్టు భవనం చాలా పురాతనమైనది. దాని ముందర గోడ మీద 1917 అన్న సంవత్సరం



వ్రాసి ఉండడాన్ని బట్టి అదెంత పాతదో అర్థమౌతోంది.

11 గంటలకి న్యాయమూర్తి సిద్ధార్థ కోర్టులోకి ప్రవేశించారు... జడ్జిగారు రాగానే అందరూ లేచి నిల్చున్నారు. అప్పుడే పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్ కూడా కోర్టులో ప్రవేశించాడు.

ఐదు నిముషాల తరువాత కోర్టులో వాదనలు ప్రారంభం అయ్యాయి... ముందుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్ తన వాదనలు మొదలు పెట్టాడు...

“యువరానర్... ఈ కేసులో ముద్దాయి వరుణ్ ప్రసాద్ అతి తెలివిగా ప్లాన్ చేసి తన భార్య అనూషని హత్య చేసాడు... దానికి గల కారణం వందల కోట్ల విలువైన ఆస్తి... తన మామగారికి ఐదు పెద్ద పరిశ్రమలున్నాయి. అనూష సిమ్మెంట్స్, అనూష ఫార్మాస్యూటికల్స్, గోపాల్ స్టీల్స్, గోపాల్ పవర్ ప్లాంట్స్ , గోపాల్ ఫెర్రో ఎల్లాయిస్... వీటి విలువ వేల కోట్లు... ఈ ఆస్తి మీద వరుణ్ ప్రసాద్ కి తను కాలేజిలో డిగ్రీ చదువుతున్నపుడే కన్నుపడింది. అనూష తన క్లాస్మేట్ కావడంతోనే ఆమెతో స్నేహం చేసి చివరకు ఆమెని ప్రేమలోకి దించాడు... ఆమె మొదట్లో అతని ప్రేమని తిరస్కరిస్తే రెండుసార్లు ఆత్మహత్యా ప్రయత్నాలు చేసి ఆమెని వశపరచుకున్నాడు. ఈ విషయం తెలిసి గోపాలరావు కూతురు అనుషని మందలించాడు. వరుణ్ ప్రసాద్ ఒక వంచకుడనీ, కేవలం తమ డబ్బు కోసమే ఆమెని ప్రేమిస్తున్నట్లు నటిస్తున్నాడనీ కాబట్టి వెంటనే అతనితో తెగతెంపులు చేసుకొమ్మనీ చెప్పాడు. కానీ వయసు మోజులో అనుష్క తండ్రి మాటను పెడ చెవిన పెట్టి అతన్నే పెళ్ళి చేసుకుంటాననీ మొండిపట్టు పట్టింది. ఇక తప్పక గోపాలరావు తన కూతురు అనుష్కను వరుణ్ కిచ్చి పెళ్ళిచేసాడు...

పిల్లనిచ్చి పెళ్ళైతే చేసాడు కానీ అల్లుడు వరుణ్ ని తన ఫేక్టరీలకు, ఆస్తులకు దూరంగా ఉంచాడు. దాంతో వరుణ్ ప్రసాద్ మామగారి మీద కోపం పెంచుకున్నాడు. తనని కంపెనీలకు డైరెక్టర్ గా చెయ్యమనీ వత్తిడి చేసాడు... అప్పటికే భర్త మోజులో ఉన్న అనుష్క కూడా తండ్రిని ఒప్పించడానికి ప్రయత్నించింది. కూతురు మాట కాదనలేక అతన్ని ఒక కంపెనీకి డైరెక్టర్ గా నియమించాడు గోపాలరావు. ఇక అప్పట్నుంచీ ఫేక్టరీలో ఆర్ధిక అవకతవకలు చోటుచేసుకోవడాన్ని ఆరు నెలల తరువాత గోపాలరావు గమనించాడు... ఫేక్టరీ సొమ్ముని తన స్వంతానికి వాడుకుంటున్నట్లు గోపాలరావుకి ఆర్థిక శాఖ నివేదిక ఇవ్వడంతో అల్లుడిని పిలిచి వార్నింగిచ్చాడు. అప్పట్నుంచీ మామగారి మీద కక్ష పెంచుకున్నాడు వరుణ్.

అటువంటి సమయంలో ఆరు నెలల క్రితం గోపాలరావు ఓ కారు ప్రమాదంలో మరణించాడు. ఆ కారు ప్రమాదం వెనక కూడా వరుణ్ ప్రసాద్ హస్తం ఉంది... అతనే చాలా తెలివిగా మామగారు



# క్రైం సీరియల్

ప్రయాణిస్తున్న కారుని లారీతో గుద్దించి చంపించాడు.
మామగారు చనిపోయిన నెలరోజుల్లో తనని అన్ని కంపెనీల్లో డైరెక్టర్ గా భార్య చేత నియమింప చేసుకున్నాడు.
విజిలెన్స్ శాఖ అనుష్కకి వరుణ్ ప్రసాద్ కపటత్వం, తండ్రి హత్య... ఇవన్ని చెప్పడంతో ఆమె అతన్ని ఆర్థిక లావాదేవీలకు దూరంగా ఉంచింది. అతని చెక్ పవర్ని రద్దు చేసింది... దాంతో వరుణ్ ప్రసాద్ కి మరో మార్గం లేక అనుష్కని తన దారికి అడ్డు తొలగించుకోవాలనుకున్నాడు... అప్పట్నుంచీ ఆమెని చంపే ప్రయత్నాలు మొదలు పెట్టాడు. ఆమెని చంపితే అప్పుడు మొత్తం కంపెనీలకు తానే అధిపతి నౌతానని, ఆ తరువాత తనని అడ్డుకునే వారెవరూ ఉండరనీ వరుణ్ భావించాడు;" ప్రతాప్ చెప్పుకుపోతుంటే

"పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారూ! జరిగినది సరే... హత్య అతనే చేసాడనడానికి ఏవైనా ఆధారాలున్నాయా?" అని న్యాయమూర్తి ప్రశ్నించారు.

కోర్టు హాలంతా కిక్కిరిసి ఉంది... న్యాయమూర్తి ఆ ప్రశ్న అడగగానే జనంలో గుసగుసలు మొదలయ్యాయి.
"ఆర్డర్! ఆర్డర్... నిశ్శబ్దం పాటించాలి" అన్నారు జడ్జి...

మళ్ళీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్ వాదన మొదలు పెట్టాడు...

"మిలార్డ్! అంత పెద్ద కంపెనీలకు అధిపతియైన గోపాలరావుకి అల్లుడయ్యే అర్హత వరుణ్ కి ఏ విధంగానూ లేదు... వరుణ్ ప్రసాద్ తిరుగుబోతు, అతనికెంతో మంది అమ్మాయిలతో అక్రమ సంబంధాలున్నాయి... అతనికి అనుష్క అంటే ప్రేమ ఏమీ లేదు... ఎంతో ఇష్టపడి పెళ్ళి చేసుకున్నాననీ అతను చెప్పే మాటలు అన్నీ అబద్ధం... కేవలం డబ్బు కోసమే ఆమెని పెళ్ళి చేసుకున్నాడనడానికి మా దగ్గర ఒక సాక్ష్యం ఉంది... జడ్జి గారు అనుమతిస్తే ఆ సాక్షిని ప్రవేశపెడతాము" అనీ అన్నాడు ప్రతాప్. "పెర్మిషన్ గ్రాంటెడ్" న్యాయమూర్తి చెప్పారు...

జనంతో మళ్ళీ కలకలం... కొద్ది నిముషాల తరువాత 25 సంవత్సరాల వయసున్న ఒక స్త్రీ నీరసంగా అడుగులేసుకుంటూ వచ్చి బోనులో నిలబడింది; ఆమెని చూస్తే గర్భవతిలా కనిపిస్తోంది.ఆమెను ప్రశ్నించడం మొదలుపెట్టాడు ప్రతాప్;

"మీ పేరు" అని అడిగాడు ప్రతాప్...

"మధుమాలిని" అంది ఆమె...

"మీకు వరుణ్ ప్రసాద్ ఎప్పట్నుంచి తెలుసు?

"నాకు కాలేజీలో చదువుతున్నప్పుడు పరిచయం అయ్యాడు..."

"పరిచయం అంటే"

"ముందు స్నేహితులమయ్యాము ;ఆ తరువాత ఒకరి నొకరు ప్రేమించుకున్నాము;"

"మరి పెళ్ళి చేసుకోలేదా?"

"చదువు పూర్తి కాగానే తన తల్లితండ్రులతో చెప్పి పెళ్ళి చేసుకుంటానని మోసపు మాటలు చెప్పి నన్ను లొంగదీసుకున్నాడు" చెబుతుంటే ఆమె కంట నీరు చెమ్మగిల్లింది...
"మరి పెళ్ళి చేసుకోకుండానే గర్భవతయ్యారా?"
"అతను నన్ను పూర్తిగా నమ్మించడంతో నేను మోసబోయి అతనికి లొంగిపోయాను. ఎలాగూ పెళ్ళి చేసుకుంటాడన్న నమ్మకంతో తొందర పడ్డాను... దానివల్ల గర్భం దాల్చేను... ఆ విషయం అతనికి చెబితే అబార్షన్ చేసుకొమ్మని చెప్పాడు. నన్ను బలవంతంగా డాక్టరు దగ్గరికి తీసికెళ్ళాడు. కానీ అప్పటికే నాకు నాలుగో నెల... డాక్టర్లు అబార్షన్ చేస్తే నా ప్రాణానికి ప్రమాదం అనీ చెప్పి చెయ్యడానికి ఒప్పుకోలేదు.... అప్పట్నుంచీ నా మీద కోపం పెంచుకున్నాడు వరుణ్... ఆ తరువాత అతను ఇంకో డబ్బున్న అనూష అనే స్త్రీని పెళ్ళాడాడన్న వార్త తెలిసీ అతన్ని కలిసాను... రెండు నెలలు ఆగితే తనకు బోలెడు డబ్బు వస్తుందనీ ,అప్పుడు నన్ను పెళ్ళాడతాననీ, అనూషకు





# క్రైం సీరియల్


విడాకులిస్తాననీ చెప్పి మళ్ళీ నన్ను నమ్మించాడు... ఒకరోజు నేను హాస్పిటల్ కి వెళ్తుంటే ఓ కారుతో నన్ను చంపించబోయాడు. కానీ అదృష్టవశాత్తూ బయట పడ్డాను..." అనీ వివరంగా చెప్పింది.

"దట్సాల్ యువరానర్" అనీ ప్రతాప్ చెప్పడంతో ఆమె బోను దిగి వెళ్ళిపోయింది...

"డిఫెన్స్ లాయర్ గారు ఈ విషయంలో ఏమైనా సాక్షిని ప్రశ్నిస్తారా?" అనీ భరద్వాజ వైపు తిరిగి ప్రశ్నించారు జడ్జి.
"ఇలా తనకు ఒక స్త్రీతో పరిచయముందన్న విషయాన్ని వరుణ్ ప్రసాద్ దాచిపెట్టడం భరద్వాజకు ఆశ్చర్యం కలిగించింది. తనకు అన్నీ నిజాలే చెబుతానన్న వాడు ఈ స్త్రీ గురించి చెప్పకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

తనకు కేసు విషయంలో అన్నీ నిజాలే చెప్పాలనీ, మధ్యలో ఎప్పుడైనా కేసు విషయమై అబద్ధాలు చెప్పినట్లు తన దృష్టికి వస్తే వెంటనే కేసు నుంచి తను తప్పుకుంటాననీ భరద్వాజ ముందే చెప్పాడు. ఇప్పుడు పోలీసులు ఒక్కసారిగా కోర్టులో ఒక స్త్రీని ప్రవేశపెట్టడం, ఆమె తనకు వరుణ్ ప్రసాద్ సంబంధం ఉందన్న విషయం కోర్టువారికి చెప్పడం భరద్వాజను అనుమానంలోకి నెట్టింది.

అందుకే తీక్షణంగా వరుణ్ వైపు తన దృష్టిని సారించాడు. వరుణ్



కి ఆ సమయంలో భరద్వాజ ముఖంలోకి చూడటానికి ధైర్యం చాలలేదు. అందుకే తలదించుకున్నాడు...

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్ మళ్ళీ వాదనలు కొనసాగించాడు.

"ఒక స్త్రీతో అక్రమ సంబంధం ఏర్పరచుకొనీ, దాన్ని దాచిపెట్టి మరో ధనవంతుడి కూతుర్ని మోసం చేసి పెళ్ళి చేసుకోవడం డబ్బు కోసం కాక ఇంకేమిటి యువరానర్; పెళ్ళి తరువాత వీలు చూసుకొనీ తన భార్య అనుష్కను చంపేసాడు... కాబట్టి వరుణ్ ప్రసాద్ అనే ఈ ముద్దాయిని నేరస్తుడిగా పరిగణించి ఐపీసీ సెక్షన్ 306 కింద ఇతనికి ఉరిశిక్ష వెయ్యవలసిందిగా కోరుతున్నాను" అనీ చెప్పి కూర్చున్నాడు.

"భరద్వాజా! ఈ విషయంలో మీ వాదనలేమిటి? ఏమైనా చెప్పదల్చుకున్నారా?" అని అడిగారు జడ్జి.
నిజానికి వరుణ్ తనతో అబద్ధం ఆడేడన్న విషయం భరద్వాజకి ఆ కేసుమీద ఉత్సాహాన్ని చంపేసింది. లేకపోతే ఎంతో గొప్పగా వాదిద్దామనుకున్నాడు... ఇందాకటి ఆవేశం ఇప్పుడతనిలో లేదు కానీ మధ్యలో కేసుని వదలి వెళ్ళిపోతే కోర్టు నియమాలు ఒప్పుకోవు... అందుకే లేచి "ఉన్నాయి యువరానర్. ఈ విషయంలో ఒక ముఖ్యమైన సాక్షిని కోర్టువారు అనుమతిస్తే ప్రవేశపెట్టాలనుకుంటున్నాను" అనీ చెప్పాడు భరద్వాజ.

"అనుమతించబడింది" అన్నాడు జడ్జి. ఒక్కసారిగా భరద్వాజ లేచి నిలబడి కోర్టుహాలుని పరిశీలించాడు.
కోర్టు హాలంతా కిక్కిరిసి ఉంది... వరుణ్ ప్రసాద్ పారిశ్రామికవేత్త కావడంతో వాదనలు వినడానికి చాలా మంది వచ్చారు...

"దయచేసి పోలీసువారు మధూలిక అనే స్త్రీని ప్రవేశపెట్టాలనీ కోరుతునాను" అన్నాడు భరద్వాజ. అందరూ ఎవరా స్త్రీ అనీ బోనువైపు చూడటం మొదలు పెట్టారు...

తెల్లటి శరీరం, బాబ్డ్ హెయిర్, ఎర్రటి లిప్టిక్, జీన్స్ పేంట్, టీషర్ట్ లో ఉన్న యువతి బోనులోకి వచ్చి నిలబడింది.భరద్వాజ్ ఆమెని ప్రశ్నించసాగాడు;

"మీ పేరు"
"మధూలిక"
"ఏం చేస్తుంటారు"
"నేను ఓ ప్రైవేట్ బాంక్ లో ఆఫీసర్ని"
"ఆరు నెలల క్రితం మీ మీద ఓ హత్యా ప్రయత్నం జరిగినట్లు పేపరులో వచ్చింది. నిజమేనా?"
"నిజమే"
"ఎవరు చేసారు"
"ఎవరో తెలియదు. నల్లటి ముసుగు వేసుకున్న ఒక వ్యక్తి ఓ రాత్రి నేను వంటరిగా మా ఇంట్లో పడుకున్నపుడు నన్ను కొట్టి, గాయపరచి తాడుతో ఫేనుకి వురి వేయబోతుంటే నేను వాణ్ణి తన్ని తప్పించుకొనీ బయటకు



పారిపోయాను.

"మీకు ఎవరైనా శత్రువులున్నారా?

"లేరు."

"ఎవరి మీదైనా అనుమానం ఉందా?"

"లేదు"

"ఆ రోజు మీరు ఇంట్లో వంటరిగా ఎందుకున్నారు... మీ భర్త లేరా?"

"ఆ రోజు నా భర్త ఏదో ఆఫీసు పనిమీద హైదరాబాద్ వెళ్ళారు."

మీ బ్యాంక్ లో మీకు ఎవరైనా శత్రువులున్నారా?"

"లేరు"

"ఈ మధ్యన ఊళ్ళోని ప్రముఖ పారిశ్రామికవేత్త గోపాలరావు గారి అమ్మాయి హత్యకు గురైంది. విన్నారా?"

"పేపరులోను, టీవీల్లో చూసాను... ఆమె పేరు అనుష్క నీ విన్నాను"

"ఆమె హత్య గురించి విన్న తరువాత మీకేమనిపించిది"

"అనుష్కని చంపినవాడు కూడా నన్ను హత్య చెయ్యబోయినట్లే నల్లటి ముసుగు వేసుకొనీ ఫేనుకి ఉరివేసాడు. దీన్నిబట్టి నన్ను హత్య చెయ్యడానికి ప్రయత్నించిందీ, అనుష్కని హత్య చేసిందీ ఒక్కరేననీ నాకనిపిస్తోంది."

"ఆ హంతకుడు మిమ్మల్ని, ఆమెని ఎందుకు ఒకేలా హత్యా చెయ్యడానికి ప్రయత్నం చేసాడు."

"ఈ విషయాన్ని పోలీసులే తేల్చాలి... ఒకే వయసున్న పెళ్ళైన పిల్లలు లేని స్త్రీలను ఎరదుకు అతను హత్య చెయ్యడానికి ఎంచుకున్నాడో మిస్టరీలాగా ఉంది; దాన్ని పోలీసులే ఛేదించాలి;"

"మీ మీద హత్యా ప్రయత్నం జరిగినట్లు పోలీసులకు తెలిపారా?"

"తెలిపాను."

"అనుష్క భర్త వరుణే ఆమెను హత్య చేసి ఉండొచ్చు కదా?"

"ఒక వేళ ఆయనే హత్య చెయ్యాలంటే ఎన్నో మార్గాలున్నాయి. ఆమెని ఉరివేసి ఫేనుకి తగిలించి హత్య చేయవలసిన అవసరం ఎందుకుంటుంది? అలా చెయ్యడం వలన లాభం ఏమిటి?"

"అంటే మీ ఉద్దేశ్యం"
" ఎవరో ఒక సేడిస్టు , ఆడవాళ్ళంటే కసి,కోపం ఉన్న వ్యక్తి ఇలా పెళ్ళైన స్త్రీలను ఒక పథకం ప్రకారం చంపుతునాడేమోననీ నా అనుమానం. పోలీసులు పరిశోధించి ఆ హంతకుణ్ణి పట్టుకుంటే ఇటువంటి హత్యలు మళ్ళీ జరగవు. ఈ విషయం చెబుదామనే నేను వచ్చాను" అంది మధూలిక.
"దట్సాల్... మీరిక వెళ్ళవచ్చు" అన్నాడు భరద్వాజ.

"పబ్లిక్ ప్రాసిక్యూటర్! ఈ విషయంలో మీరు ఆమెని ఏమైనా ప్రశ్నిస్తారా?" అనీ జడ్జి ప్రతాప్ ని అడిగారు.

"యువరానర్... ఆరు నెలల క్రితం ఈ మధూలిక అనే స్త్రీ తన మీద హత్యా ప్రయత్నం జరిగిందనీ, కానీ అదృష్టవశాత్తూ తప్పించుకున్నాననీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కానీ ఆమె తగిన సాక్ష్యాలు చూపించలేక పోయింది. పోలీసులు పరిశోధన చేసిన తరువాత అది తప్పుడు ఫిర్యాదనీ తేలింది. అందుకే ఆ కేసుని మూసివేసారు. కోర్టువారు అనుమతిస్తే ఆమెను కొన్ని ప్రశ్నలడుగుతాను" అన్నాడు ప్రతాప్...

"అడగవచ్చు; అనుమతి మంజూరు చేస్తున్నాము" అన్నారు జడ్జి. ఆ తరువాత ప్రతాప్ మధూలికను ప్రశ్నించడం మొదలు పెట్టాడు.
"మేడం! మీమీద హత్యాప్రయత్నం జరిగినట్లు ఆరు నెలల క్రితం మీరు పోలీసులకు ఫిర్యాదు చేసారు... నిజమేనా?" ప్రతాప్ ప్రశ్నించాడు.
"నిజమే... ఆ విషయం ఇప్పుడే కదా చెప్పాను;

"చెప్పారు. కానీ ఆరోజు పోలీసులు



మీ ఫిర్యాదు మీద పరిశోధన చేసిన తరువాత మీరు ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దనీ వాళ్ళతో చెప్పారా లేదా?"
"చెప్పాను "

"మరి డిఫెన్స్ లాయర్ భరద్వాజ గారికి మీ మీద హత్యా ప్రయత్నం జరిగినట్లు ఎలా తెలిసింది? మీరు చెప్పారా?"
"నాకు ఈ విషయాన్ని పోలీసులకు చెప్పమనీ చాలామంది ఫోన్లు, మరికొందరు ఉత్తరాలు వ్రాసారు. అందువల్ల నేను భరద్వాజ గారిని కలిసి ఈ విషయాలు చెప్పాను."

"దట్సాల్ యువరానర్ ;మీరు వెళ్ళ వచ్చు" అనీ తన ప్రశ్నలు ముగించాడు ప్రతాప్.

ఆమె బోను నుంచి వెళ్ళిపోయింది...

ప్రతాప్ చెప్పటం మొదలు పెట్టాడు.

"యువరానర్! ఇదంతా ఓ పద్ధతి ప్రకారం జరిగింది. ఇది వరుణ్ చాలా తెలివిగా చేసిన ప్రీప్లాన్డ్ కోల్డ్ బ్లడెడ్ మర్డర్... అనుష్కని చంపాలనీ పెళ్ళైన సంవత్సరం తరువాత నుంచీ వరుణ్ ఒక వ్యూహం పన్నాడు. అందుకనుగుణంగా అదే వీధిలోని మధూలికను ఎంచుకొనీ హత్యా ప్రయత్నం చేసాడు. ఎందుకంటే ఆరు నెలల తరువాత తన భార్య అనుష్కని కూడా అలాగే చంపేసి ఆ తరువాత అది ఎవరో సాడిస్టు హంతకుడు స్త్రీలను ఫేనుకి ఉరివేసి చంపుతున్నట్లు ప్రజలను, పోలీసులను తప్పుదోవ పట్టించడానికి వరుణ్ ఆడిన తెలివైన నాటకం; మధూలిక పోలీసులకు చెప్పిన ప్రకారం ఎవ్వరికీ చెప్పకుండా ఉన్నప్పుడు వరుణ్ ఆమెకు ఫోన్ చేసి లాయర్ భరద్వాజకు తన మీద జరిగిన హత్యా ప్రయత్నం గురించీ చెప్పమనీ తెలివిగా వత్తిడి తెచ్చాడు. అతని మాటలు అమాయకురాలైన మధూలిక నమ్మి లాయర్ భరద్వాజకు తన మీద జరిగిన హత్యాప్రయత్నం సంగతి చెప్పి, ఎవరో హంతకుడు ఒకేలా హత్యలు చేస్తున్నాడనీ చెప్పి, వరుణ్ కి ఈ హత్యకి సంబంధం లేదనీ ఇండైరెక్ట్ గా చెప్పింది... అది నిజమనుకున్న నా ఫ్రెండ్ భరద్వాజ వరుణ్ నిర్దోషి అన్న నిర్ణయానికి వచ్చి ఈ కేసుని వాదించడానికి ఒప్పుకున్నాడు. అలా వరుణ్ వేసిన పాచిక పారి భరద్వాజని నమ్మించగలిగాడు. తద్వారా కోర్టుని కూడా నమ్మించి మోసం చేద్దామనుకున్నాడు." అన్నాడు ప్రతాప్.

ఇంతలో భరద్వాజ చెయ్యెత్తాడు.

జడ్జిగారు అతని వైపు తిరిగి "చెప్పండి" అన్నారు...

"యువరానర్! ఒకవేళ పీపీ గారు చెప్పినట్లు అదంతా ప్లాన్ ప్రకారమే వరుణ్ చేస్తే అతనే హత్య చేసాడనడానికి ఋజువులు ఏవి? కేవలం కట్టు కథలు చెబితే అబద్ధాలు నిజాలు కావు. కోర్టుకి కావలసినవి సరైన సాక్ష్యాలు, ఋజువులు... ఇవేమీ వాళ్ళ దగ్గర లేవు. అందుకే కేవలం కట్టు కథలకు పరిమితమయ్యారు... దీన్ని బట్టి నా క్లయింట్ నిర్దోషనీ తెలుస్తోంది. కోర్టువారు ఈ వాదనలను పరిశీలించి ఈ కేసుని కొట్టి వేయ్యాల్సిందిగా కోరు చున్నాను" అన్నాడు భరద్వాజ.

"పీపీ గారూ! డిఫెన్స్ వాదనకి మీ సమాధానం;"

"పదిహేను రోజులు సమయం ఇస్తే సరైన ఋజువులు, సాక్ష్యాలతో వస్తాము" అన్నాడు ప్రతాప్.
"కోర్టు మళ్ళీ నెల 2వ తారీఖుకి వాయిదా వెయ్యడమైనది" అనీ జడ్జిగారు వెళ్ళిపోయారు... కోర్టు హాలంతా నిశ్శబ్దం అలుముకుంది.

(ఇంకా ఉంది )







సీరియల్

# యూనివర్సిటీ

పాంచజన్య

విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా, సమాజానికి ఉపయోగపడే నాయకులుగా తీర్చిదిద్దాల్సిన విశ్వవిద్యాలయాలు నేడు రాజకీయ బురదలో కురుకుపోయి , కులాల కుంపట్లను అనుక్షణం రాజేస్తూ ,మతాల మంటల్లోవిద్యార్థుల భవిష్యత్తును కాలుస్తూ ,తమ స్వార్థం కోసం విద్యార్థులను రాజకీయ కార్యకర్తలుగామార్చి వారిని అసాంఘిక శక్తులుగా తయారుచేస్తూ దేశ భవిష్యత్తుకే ప్రమాదకరంగా మారాయి అనటం లో ఏ సందేహం లేదు . విశ్వవిద్యాలయాలలో జరిగే అవినీతి పై , అసాంఘిక కార్యకలాపలాపై ,లైంగిక దుశ్చర్యలపై పోరాటానికి పూరించిన పంచాజన్యమే ఈ నవల .

దీనిని నవల అనేకంటే నిజాల ప్రబంధం , వాస్తవాల దృశ్య కావ్యం అని పేర్కొనవచ్చు . ఈ నవలలో జరిగే ప్రతి సంఘటన ఎదో ఒక విశ్వవిద్యాలయం లో జరిగినదే .” పాంచజన్య “ కలం నుండి నెల నెల వెలువడబోతున్న ఈ నవలను చదివి మీ అభిప్రాయాలను , మీకు ఎదురైనా సంఘటనలను రాసి పంపండి ఉత్తమమైన వాటికి బహుమతి ఉంటుంది .

వచ్చే నెల నుండే ....”యూనివర్సిటీ “...





## చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్

సీరియల్





డా. పులిచెర్ల సాంబశివరావు

...వజీర్–ఏ–ఆజమ్ సూచన ప్రకారం భటులు కాలూసింగను ఒక విడిద గృహంలో ఉంచారు.

ఆ రాత్రి ముగ్గురికి కంటిమీద కునుకు లేదు.

కాలూసింగ్కి అంతా అయోమయంగా ఉంది. ఒకవైపు తన స్వామి వ్రాసిన లేఖలోని విషయం తెలిసినప్పటినుండి తన ఎడద దహించుకొనిపోతోంది. ఎప్పుడెప్పుడు ఇక్కడినుండి బయటపడాలా అనే ఆదుర్దా ఎక్కువగా ఉంది.

ఆ రాత్రంతా కాలూ విడిదిగది కిటికిల్లో నుండి బయటకు చూస్తూనే ఉన్నాడు. ఏమాత్రం సందు దొరికినా పడుకున్న పడకకు కూడా చెప్పకుండా తప్పించుకు పోయేవాడే! కానీ, బయట కాలుకాలిన పిల్లుల్లాగా భటులు విచ్చుకత్తుల పహరా ఇస్తున్నారు. అక్బర్ చక్రవర్తికి ఇన్నాళ్ళకు తన కలలు ఫలించాయని, కంటినిండా నిద్రపోవచ్చు నని లేఖ చూచిన క్షణంలో అనిపించింది.





# చరిత్రాత్మక సీరియల్

**జరిగిన కథ** అక్బర్ చక్రవర్తి! అశేష సైన్యసమూహాలతో, విశేషాయుధ సంపత్తితో చిత్తోడ్ను కైవసం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు! ఈ ఆలోచనలతో సతమతమవుతూ, మనశ్శాంతి కోసం ఉదయసింహుడు రాజధానిని విడిచి అరణ్యమార్గాన అనుచరవర్గంతో ఏకలింగనాథస్వామి సన్నిధికి చేరాడు.అక్కడ 'ఓం నమశ్శివాయ!' అంటూ వినపడింది. ఆ శబ్దం వచ్చిన దిశగా వెతుక్కుంటూ వెళితే ఓ సాధువు కనిపించాడు . 'ఉదయా చిత్తోడ్ వదిలి నేను చుపించాచోట కోట నిర్మంచమని చెపుతాడు . దానికి ఉదయసింహుడి మంత్రులు అది పిచ్చి ఆలోచన అంటారు .కాని ఉదయ సింహుడి కొడుకు మాత్రం తండ్రి ఆజ్ఞ పాటించలంటాడు. అక్బర్ అనుమతితో బైరాంఖాన్ తన కరకు కరవాలంతో హేమూ శిరమును ఒక దెబ్బతో తెగనరికాడు .చిత్తోడ్ అక్బర్ వశంఅయ్యింది . అగ్ర కోటకి ఇరు వైపులా జయమల్, పత్తా విగ్రహాలను నిలిపాడు అక్బర్ .చిత్తోడ్ మొత్తం శ్మశానంలా మారిపోయింది.దానితో దిగులుతో మంచం ఎక్కాడు ఉదయ సింహుడు .చిన్నరాణి తనకొడుకు జగమ్మల్లుడికి పట్టాభిషేకం చెయ్యమంటుంది .మాట ఇచ్చి మరణిస్తాడు ఉదయ సింహుడు. కాని అక్కడి సర్దారులు అందుకు ఒప్పుకోరు . రాణాప్రతపుడికే పట్టం కడతారు .దానితో జగమల్లుడు పగ బడతాడు .రాజ మాన్సింగ్ షోలాపూర్ జయిస్తాడు .మాన్సింగ్ను రాణాప్రత్జాప్ అవమానిస్తాడు . తగిన గుణ పాఠం చెప్పాలని అక్బర్ అనుకుంటాడు .మాన్ సింగ్ ను సర్వ సైన్యా ధ్యక్షుడిగా నియమించి రణ ప్రతాప్ మీదకు యుద్ధానికి పంపుతాడు అక్బర్ .రాజా రాం తన కొడుకు శాలివాహన్ తో యూద్ధనికి వస్తాడు .రాజా జగన్నాధ్ వెన్నుపోటుతో దాందాస్ మరణిస్తాడు రాణాప్రతాప్ రామ్ప్రసాద్ అనే ఏనుగు ను మొఘలుల మీదకు పంపిస్తాడు. దాన్ని వాళ్ళు స్వాధీనం చేసుకుంటారు . ప్రతాప్ మాన్సిన్హ తో తల పడతాడు . మొఘలుల సైన్యం ఎక్కువగా ఉండటం వల్ల ప్రతాప్ కు గాయాలవుతాయి.ఝులా ప్రతాప్ సుర్యద్వాజం తీసుకుని పారిపోతాడు .ప్రతాప్ పరిపోతున్నాడని అతని వెంటపడి అతన్ని హతమారుస్తారు మొఘలులు.గాయపడ్డ ప్రతాప్ ణి అతన్ని గుర్రం చేతక్ దూరంగా రహస్య ప్రదేశానికి తీసుకు వెళుతుంది

**ఇక చదవండి**

కానీ, మరుక్షణంలోనే పృథ్వీసింహుడు తన ఆశను అడియాశ గావిస్తూ, అది రాణా వ్రాసింది కాదు పొమ్మన్నాడు! ఆ పృథ్వీ తన అనుచరగణంలో చేరకుండా ఉంటేనే బావుండేది! ప్రతివాణ్ణి కాదనకుండా తన ఆస్థానంలో చేర్చుకోవడమే తాను చేసిన పెద్ద తప్పు! ఏం చేద్దాం? 'ఉదారుడు' అనిపించుకోవాలనే తపన ఒకటి ఏడ్చింది తనకు! అదీగాక, తన రాజకీయంలో వీరులను విభజించి పాలించడం అనేది ముఖ్యమైంది. అందువలన గూడా ఈ పృథ్వీరాజసింహుణ్ణి అనుచరుడుగా అంగీకరించవలసి వచ్చింది.

ఛీ! కృతఘ్నుడు! తన ఉప్పు తింటూనే తనకు ముప్పు తలపెడతాడా? ఏమో... ఆలోచిస్తే అతడు చెప్పేదే ఒప్పులాగా ఒక్కొక్కసారి అనిపిస్తూంది. రాణాప్రతాపుడేమిటి? విశ్రాంతి కావాలని తనను అభ్యర్థించడమేమిటి? అది జరగని పని! ఒకవేళ పృథ్వీ చెప్పింది నిజమేమో... అక్బరు ఆ రాత్రంతా నిద్రపట్టక పొరలాడుతూనే ఉన్నాడు! ఇక మూడోవాడూ, ముఖ్యుడూ... పృథ్వీసింహుడు! ఆ రాత్రంతా అతడికి శివరాత్రే! అక్బర్ సభాస్థలంనుండి అతడు సరాసరి ఇంటికి వెళ్ళాడు.

భార్య జోషీబాయి, ఉత్తమ ఇల్లాలు. భర్త ఆందోళనతో ఉండడం కనిపెట్టింది. ఏమడిగినా ముక్తసరిగా జవాబులిస్తున్నాడు భర్త. పైగా పరధ్యానంలో ఉండి తన –టలు గూడ పట్టించుకోవటం లేదు ఒక్కోసారి.


"రండి! భోజనం వడ్డించాను!" శయ్యమీద మేనువాల్చి, గవాక్షంగుండా బయట చీకట్లోకి చూస్తున్న పృథ్వీ భార్య పుకు స్పందించలేదు. "ఏమండీ! భోజనం!!" జోషీబాయి భర్త భుజాన్ని స్పృశించి మళ్ళీ చెప్పింది.



# చరిత్రాత్మక సీరియల్



"ఊ...?!" పృథ్వీ భార్యవైపు చూశాడు.
"భోజనానికి రండి!"
పృథ్వి మౌనంగా లేచాడు. యాంత్రికంగా పీటమీద కూర్చున్నాడు.
కబళం నోటిదగ్గర పెట్టుకున్నాడేగాని, ముద్ద మింగుడుపడటం లేదు.
"ఏమండీ! పరధ్యానంగా ఉన్నారు? ఆఖరికి అన్నంగూడా తినడంలేదు! కారణం తెలుసుకోగూడదా?"
పృథ్వి మౌనంగా రెండుముద్దలు తిని చేయి కడుక్కొని లేచాడు. జోషీబాయి ఆందోళనతో నాథునివెంట నడిచింది.
భర్త శయ్యపై వాలగా, ఆయన పాదాలను ఒత్తుతూ లాలనగా "చెప్పండి" అన్నది పృథ్వి నిట్టూర్చి పెదవి కదిపాడు. అజా ప్రతాపుల వారి గూర్చి నీ అభిప్రాయమేమిటి?" సూటిగా ప్రశ్నించాడు. భర్త నోటివెంట ఇటువంటి ప్రశ్న వెలువడుతుందని జోషీబాయి ఊహించలేదు..
"ఆయన నూ పెదనాన్నగారు!"
ప్రజాపుని తమ్ముడైన శక్తిసింహుని కుమార్తె జోషీబాయి!
"మీ బంధుత్వం గూర్చి గాడు నేను ప్రశ్నిస్తున్నది!"
'ఆ మహానుభావుని గూర్చి నాలాంటివాళ్ళు ప్రత్యేకంగా అభిప్రాయం చెప్పవలసి ఉందంటారా? లోకంలో అటువంటి ఉదాత్తపురుషుడు ఉన్నాడంటే ముందుతరాల వాళ్ళు నమ్మకపోవచ్చు! ఆయన చరిత్ర భవిష్యత్ భారతీయులకు గొప్ప ఆదర్శ మవుతుంది!"
"నేను అలాగే అనుకున్నాను!"



"ఏం? ఇప్పుడు మాత్రమేమైంది?"
"మనం ఆదర్శ దేశభక్తుడని విశ్వసిస్తున్న మహారాణా ప్రతాపుడు మనలో ఒక డవుతున్నాడు.

"అక్బరు కొలువులో చేరబోతున్నాడు!"
"అది ముమ్మాటికీ అబద్ధం! నేన్నమ్మను!"
"మొదట నేనూ అలాగే అనుకున్నా!"
"ఇప్పుడాయన పవిత్ర చరిత్రకు కళంకం కలిగిందా?"
"అవును! అక్బర్ సంధి కోరుతూ లేఖ పంపాడు!"
"అసంభవం! మా పెదనాన్నగారి బొందిలో ప్రాణం ఉన్నంతవరకు అది జరగని
"లేఖను నేను స్వయంగా చూశాను! అది ప్రతాపుని వ్రాతే!"
ఈ సమాధానంతో జోషీబాయి మాట కట్టువడిపోయింది. ఆమె కన్నుల్లో నీళ్ళు
"జోషీ! దిగులుపడవద్దు! ఎలాగైనా దీన్ని మనం నిరోధించాలి! హిందువులకు రాణాప్రతాప్ ఆఖర్ ఆశాజ్యోతి, రాణాప్రతాపసూర్యుని తేజస్సు ఆరిపోలేదు! మనం ఏదైనా ఉపాయం ఆలోచించాలి!"
ఏడుపు దిగమింగుకొని గద్గదస్వరంతో జోషీబాయి అన్నది...
"మనమేం చేయగలం?
"ఇప్పటికే కొంత చేశాను! ఆ లేఖ రాణాప్రణావునిది కాదన్నాను! అక్బరు అది కొంత ఆగ్రహాన్ని తెప్పించి ఉండవచ్చుగాక! అయినా ఈ విషయంలో కొంత తెగువ చూపక తప్పదు!"
"మంచిపని చేశారు! మరి తదుపరి కర్తవ్యం?"
"అసలెందుకు ఆయన ఈ పని చేశాడు తెలిస్తే దానికి తగిన ప్రతిక్రియ చేయవచ్చు!" జోషీబాయి ఒక్క నిమిషం ఆలోచించి అన్నది.
"మహారాణా ఆ పనిచేయడంలో ఆశ్చర్యం లేదండీ! అది సహజమే!"
ఇందాక అది అసంభవమన్న భార్య ఇంతలోనే అది సహజమంటున్నది! పృథ్వీ ఆశ్చర్యపడ్డాడు! ఆడవాళ్ళు ఎంతకైనా తగుదురుకదా అనుకున్నాడు.
"ఒక ఏడా రెండేళ్ళా? పన్నెండు సంవత్సరాలనుండి ఒకటే యుద్ధం! ఊళ్ళు వదిలేసి, అడవుల్లో ఇడుములు పడుతున్నారు. కడుపునిండా అన్నం ఎరుగరు. ఒంటినిండా బట్ట లేదు. ఉండటానికి ఇల్లు అసలే లేదు! పాపం! ఆ మహాతల్లి పాటేశ్వరీదేవి అడవుల్లో ఎన్ని పాట్లు పడుతోందో? గంపెడు పిల్లలు! పసిపిల్లలు అకలితో అలమటిస్తుంటే తల్లి మనసు నిలుస్తుందా? భార్యనూ, పిల్లలనూ అడవిలో ఎక్కడో వదిలేసి, మరెక్కడో మహారాణా యుద్ధం చేస్తూ ఉంటాడు. ఎన్నాళ్ళని ఈ బాధలు? మాకు ఈ కష్టాలు రాగూడదనే గదా మీరు అక్బరు పంచన చేరింది?"
ఈ చివరి వాక్యం వినగానే పృథ్వీ సిగ్గుతో తలవంచుకున్నాడు..
"ఎంత కఠినహృదయుడైనా భార్యాపుత్రుల కష్టాలను చూచి ఎప్పుడో ఒకప్పుడు మెత్తబడక తప్పదు. మహారాణా పరిస్థితీ ఇప్పుడంతో! ఏదో ఒక



# చరిత్రాత్మక సీరియల్

కష్టసమయంలో భార్యనూ, పిల్లలనూ చూచి ఆయన మనసు కరిగిపోయి ఉంటుంది. తనవలన గదా వారికిన్ని కష్టాలని భావించి అక్బరుకి లేఖ వ్రాసి ఉంటాడు!" "నిజమే! నీవు ఊహించినట్లే జరిగి ఉంటుంది. ఇటువంటి సమయంలో మహారాణా మనస్సు మారకుండా చేయడం నా కర్తవ్యం!" దృఢనిశ్చయంతో పృథ్వీ పలికాడు.

"ఏం చేయాలో మీరే ఆలోచించండి!" "కరణేషు మంత్రీ అన్నారు! జోషీ! ఆ మంత్రాంగమేదో నువ్వే చెప్పు!"

"మహారాజా ప్రతాపుడు ఎన్నటికీ లొంగగూడదని సూచిస్తూ ఉత్తరం వ్రాయండి అధిలించి భర్త పాదాలచెంతే కునుకు తీయసాగింది.

కాసేపు తయ్యమీద అలాగే పడుకుని పృథ్వీ ఆలోచించాడు. ఒక నిశ్చయానికి ఎవచ్చి, శయ్యపై నుండి లేచి వ్రాతనిల్ల దగ్గరకు చేరాడు. అముదపు దీపప్పుపత్తిన పైతికబోశాడు. మషీరసంలో ఈక కలాన్ని ముంచి వ్రాతపటంమీద లిఖించసాగాను ఆయన మస్తిష్కంలోని భావపరంపర కవితారూపంలో కలం వెంట ప్రవహించసాగిం అయన వాలి నుండి తెల్లవారుజామును తెలిపే గంట వినబడింది. పృథ్వీసింహుడు త లేఖను జాగ్రత్తగా చుద్ది, జలతారుదారంతో కట్టి ముడివేశాడు.

జోషీనాయి నిద్రలేచి వచ్చి పతి పాదాలకు నమస్కరించి నిలిచింది. "జోపే ఇదిగో నువ్వు చెప్పినవిధంగా లేఖ వ్రాశాను. దీనిని ఎక్కడకు చేర్చాలో అక్కడకు చేరుస్తాను! ఇది చాలా రహస్యం! పొరపాటున ఎవరితోనైనా అనేవు సుమా!

"నన్నెవరచుకున్నారు? శిశోదియా రక్తం నాలో ప్రవహిస్తున్నదని మరిచారా? జోషి చిరుకోపంతో ప్రశ్నించింది. పృథ్వీ నవ్వుకుంటూ బయటకు వచ్చి, సరాసరి కాలూటింగ్ విడిదిగృహానికి వెళ్ళాడు. కాపలాదారులు మారే సమయంలో లోనికి ప్రవేశించి, లేఖను కాలూ చేతిలో పెట్టి, తప్పించుకునే మార్గాన్ని సూచించి మరు నిమిషంలో అక్కడినుండి మాయమయ్యాను.

కాలకృత్యాలు తీర్చుకునే నెపంతో కాలూసింగ్ కాపలాదారుల కళ్ళుగప్పి శరవేగంలో భటుల బారినుండి తప్పించుకుని బయటపడ్డాడు.

నాటి సభలో భిల్లుని పరారీ విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు పృథ్వీసిం హది లేని పాదుషాతో పలికాడు...

"ఆహాసనా! భిల్లుడు తెచ్చిన ఉత్తరం నిజమైనదేతే అతను తత్తరపడి పారిపోవండిని పనేలేదు. ఇది మోసపూరితం కాబట్టే ఆటవికుడు హడలిపోయి అదృశ్యమయాను నిన్న నేను మనవిచేసింది సత్యమే అని తమకు నేడు తేటతెల్లమయిందిగదా! కా ప్రతాపుడు ప్రాణంపోయినా మరొకరికి లొంగడు!! ఇది తథ్యం."" దీంతో అక్కరు హతాశుడయ్యాడు. దిగులుతో సధ చాలించి శయ్యామంచను చేరాడు.

★★★

సలామ్ చేయదు!

"జహాపనా! ఎవరో శీతల్ ఆట! కవి అట! మీ దర్శనంకోసం వచ్చాడు!"

"ప్రవేశపెట్టు!"

శీతల్ అక్బర్ చక్రవర్తి సభలో ప్రవేశించాడు. అక్బర్ శీతల్ని పరకాయించి చూశాడు. మనిషి స్ఫురద్రూపి. ఎత్తుకు తగ్గ లావు. ఎర్రని దేహచ్ఛాయ, ముఖం కళాకాంతులను వెదజల్లుతోంది. జరీ పనితనంగల ఖరీదైన వస్త్రాలను ధరించాడు. ముత్యాలహారాలు మెడలో వ్రేలాడుతున్నాయి. కానీ, తలపాగా మాత్రం మాసిపోయివుంది.

శీతల్ సింహాసనం ఎదుటికివచ్చి నిలబడ్డాడు. కుడిచేతితో తన శిరస్సుమీద ఉన్న తలపాగాతీసి, భద్రంగా పట్టుకున్నాడు.

ఎడమచేతితో ముమ్మారు చక్రవర్తికి సలాములు చేశాడు!

ఈ ఎడమచేతి సలాము చూచిన సభాసదులు నివ్వెరపోయారు. అక్బర్ అంగరక్షకులు ఖడ్గాలు ఒరలోనుండి తీసి చక్రవర్తి అజ్ఞకోసం ఆయనవైపు చూశారు. అక్బర్ తల అడ్డంగా ఊపి, వారిని నివారించాడు.

"మహోదారులైన అక్బర్ చక్రవర్తులకు నమస్కారములు!" శీతల్ వినయంగా అన్నాడు.



# చరిత్రాత్మక సీరియల్



మాటలు మార్దవాంచితంగా ఉన్నాయి. కానీ... ఎడమచేతి సలాములు!

"ఎవరు మీరు?" అక్బర్ ఆగ్రహాన్ని నిగ్రహించుకుంటూ ప్రశ్నించాడు.

"నన్ను శీతల్భట్ అంటారు అలంపనా! నేను కవిని!"

"ఎందుకు వచ్చారు?"

"చకోరం చంద్రుణ్ణి ఎందుకు ఆశ్రయిస్తుంది? హంస మందాకినీ తరంగం దగ్గరకు ఎందుకు వెళుతుంది? తుమ్మెద పుష్పంమీద ఎందుకు వ్రాలుతుంది? కవులు మనోదారులైన అక్బర్ చక్రవర్తి దగ్గరకు ఎందుకు వస్తారో వేరే చెప్పాలా జహాపనా?"

అక్బర్ కోపం సగం తగ్గింది.

"మరి ఆశ్రయం కోరి వచ్చే వాళ్ళ ప్రవర్తన ఇలానే ఉంటుందా?"

"ఎడమచేతితో సలాము చేయటం నేరం కాదా?"

"ఓహ్! అదా మీ అగ్రహ కారణం! నిష్కారణంగా నేనా పనిచేయలేదు జహాపనా!" హిందుస్థాన చక్రవర్తి ఎట్టెదుట నిలుచుని, ఎడమచేతితో సలాముచేసి పైగా – దానికి కారణముందంటున్నాడు! సభలో అందరూ చెవులు రిక్కించుకుని వింటున్నారు!.

"ఏమిటి ఆ కారణం?"

"ఈ తలపాగా?"

అక్బర్ తలపాగాను చూశాడు. మాసిపోయిన తలపాగా కాసిన గలిగిన జతలు తీర్చిన తలపాగా! ఒకప్పుడు బాగా బ్రతికివా ధరించిన లాగుంది!

"అలంపనా! ఈ పవిత్రమైన తలపాగాను నేను కుడిచేతితో పట్టుకొని ఉన్నాను. అందువలన నేను ఎడమచేతితోనే మీయెడ భక్తిప్రపత్తులను చూపుతూ సలాము చేయువలు వచ్చింది!"

"పవిత్రమైన తలపాగానా? ఏం? అది మీరు పూజించే రాతి విగ్రహరూపంద ఉండే దేవుడిదా?"


"అంతకంటే ఎక్కువైనదే అలంపనా! హైందవ ధర్మవీరులందరికీ ప్రత్యక్ష పరమేశ్వరుడైన మహారాణా ప్రతాపుల వారిది ఈ తలపాగా!

ప్రతాప్ పేరు వినగానే సభ ఒక్కసారిగా అదిరిపడింది. కొందరికి నోట తడి ఆరిపోయింది! మరికొందరు భయంతో బిక్కుబిక్కుమంటూ దిక్కులు చూశారు! అక్బర్ సప్రశ్రయంగా శీతల్ చేతిలోని తలపాగాను చూశాడు.

"అది... మీకెలా వచ్చింది?"

"నా పర్యటనలో, పూర్వజన్మ సుకృతంవలన మహారాణా ప్రతాపసింహుల వారిని దర్శింపగలిగాను! ఆయన దుర్భర దారిద్ర్యంలో ఉన్నారు. నాకు బహుమతిగా ఇవ్వడానికి వారిదగ్గర ఏమీ లేదు! దశలో..." శీతల్ గద్గదస్వరంతో నోట మాట రాక చెంపలపై స్రవించే బాష్పబిందువులను తుడుచుకున్నాడు. అక్బర్ హృదయం ద్రవించిపోయింది.

"మీవంటి కవులను సత్కరించలేని దీనుణ్ణి క్షమించమని కోరుతూ, తన తలపై ఉన్న ఈ పాగాను నాకు సమర్పించి నమస్కరించాడు ఆ మహారాణా! ఆహా! అటువంటి త్యాగీ, దేశభక్తుడూ న భూతో న భవిష్యతి!"





సభాసదులందరూ అతి
పవిత్రభావంతో శీతల్ చేతిలోని
తలపాగావైపు చూశారు!.

"షాహిన్షా! మహారాణా
ప్రతాపులవారు మీకు శత్రువులు!
వారు మీకు సమస్య రింపరు!
వారి తలపాగా ధరించి వచ్చిన
నేను తలవంచి సలాము చేయడం
మహా పురుషుని అవమానించడమే
అవుతుంది! అందువలన
తలపాగా తీశాను. వరము,
పవిత్రమైన ఈ తలపాగాను
ఎడమచేతితో పట్టుకోవడం
పాపం! కాబట్టి కుడిచేతితో
పట్టుకున్నాను. గత్యంతరంలేని
స్థితిలో నేను మీకు ఎడమచేతితో
సలాములు చేశానేగాని, మిమ్మల్ని
అవమానించాలని కాదు! మీరు
మహావీరులు మహోదారులు
పరిస్థితిని

" అర్థం చేసుకొని నన్ను
మన్నిస్తారని ఆశిస్తున్నాను!"

అక్బర్ తల ఊపాడు. ఆయన
పెదవులపై దరహాసం వెల్లివిరిసింది!
కన్నుల్లో రెండు నీటిబిందువులు
మెరిశాయి!

ప్రతాపుడు మాకు పరమశత్రువు!
కానీ ఆయన పట్టుదలా, దేశభక్తీ
అనన్య సామాన్యం. ఆయన
వీరాధివీరుడు! వీరులను మేము
గౌరవిస్తాం. మీరు ఎడమచేతితో
సలాము చేయడం ఈ పరిస్థితిలో
నేరంగా మేము భావించడంలేదు!
మేము కవులకు చేసే సత్కారం
మీకూ చేస్తాం!"



అక్బర్ కనుసైగతో
భటులు శీతల్పటికి
రత్నాలహారాలనూ, బంగారు
నాణేలనూ బహుమతిగా
అందించారు.

(ఇంకా ఉంది )





# రణ భేరి

శింగిరాజు శ్రీనివాసరావు

జవసత్వాలతో ఉరకలు వేసే గుర్రాలకు

మత్తు ఊపిరులు ఎక్కించి నిర్వీర్యం చేస్తున్నారు

చిటికెడు ఆకు చూర్ణానికి నిప్పంటించి

ఆనందపు మబ్బుల లోకాన్ని సృష్టిస్తున్నారు

మనసు పొరలలోని బలహీనతలను

మాయమాటలతో రుద్ది అగ్గి రాజేస్తున్నారు

కట్టులేని జీవితాలు గట్టుదాటి

చీకటిగదులలో మరోలోకంలో జోగుతున్నాయి

వేల వైరసులు కూడ రగిల్చలేని మారణహోమాన్ని

గుప్పెడు ఆకులు గుండెల్లో రగిలిస్తున్నాయి

పసికందుల చుట్టూ లక్ష్మణరేఖ గీయలేని పెద్దరికం

పక్షులను వేటగాళ్ళ వలలోకి విసురుతున్నది

డబ్బుకు కక్కుర్తి పడ్డ రాజకీయం

మీనమేషాలు లెక్కిస్తూ చోద్యం చూస్తున్నది

కన్నబిడ్డలను అశ్వమేథ హయాలుగా వదిలివేయక

అంకుశానికి బందీలుగా ఉండే మదపుటేనుగులుగా మార్చుకోవాలి

క్షణికానందపు కారుమబ్బులలో కాక

సంస్కార పున్నమి వెలుగులలో కదిలేలా చూసుకోవాలి

గంజాయి మత్తు ప్రపంచవ్యాప్తం కాకముందే

మాఫియాను మట్టుబెట్టే రణభేరి మ్రోగించాలి

ఆ యుద్ధం ఇంటినుంచే మొదలు కావాలి

తల్లిదండ్రులే బిడ్డలను సిపాయిలుగా మార్చాలి

మాదకద్రవ్యాలను సమూలంగా నాశనం చేసే

చైతన్యాన్ని యువతరం గుండెల్లో నింపాలి....





# దేవతలను శిక్షించే కోర్టు

మీరు తప్పు చేయకూడదని, అలా చేస్తే దేవుడే మిమ్మల్ని శిక్షిస్తాడని పెద్దలు చెప్పడం మీరు చిన్నప్పటి నుంచి వినే ఉంటారు. అయితే, తప్పు చేస్తే ఆ దేవుళ్లను కూడా శిక్షించటం మీరు ఎప్పుడైనా చూశారా..? అటువంటి ప్రదేశం కూడా ఒకటి ఉందని మీకు తెలుసా? అవును, దేవుళ్లనే శిక్షించే ప్రదేశం కూడా ఉంది. ఇది అక్కడ ఆనాదిగా వస్తున్న సంప్రదాయం. అయితే, ఇలా దేవుళ్లను శిక్షించే ప్రదేశం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఉంది. అక్కడ నివసించే గిరిజనులు దేవతలను శిక్షించే సంప్రదాయం కొనసాగిస్తున్నారు. ఈ సంప్రదాయాన్ని ఛత్తీస్‌గఢ్ భంగారం మాయి మందిర్‌లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. తమ తప్పులకు శపించే దేవతలను కూడా శిక్షించే ఈ వింత సంప్రదాయం గురించి పూర్తిగా తెలుసుకుందాం

ఈ సంప్రదాయం ఎప్పుడు నిర్వహిస్తారు.? ఈ సంప్రదాయాన్ని ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో నిర్వహిస్తారు. ఈ సమయంలో, ప్రతి ఒక్కరికి వారి వారి సంవత్సరాలకు సంబంధించిన తప్పు ఒప్పులను అడుగుతారు. ఏడాది పొడవునా చేసిన మంచి పనిని ప్రశంసిస్తారు. చెడు చేసినట్టయితే అందుకు తగిన శిక్ష పడుతుంది. ఇది దేవదూతలతో జరుగుతుంది. ఈ కోర్టులో దేవుళ్ల మంచి చెడ్డలకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించి, అందుకు తగిన శిక్షను ఖరారు చేస్తారు. ఈ సంప్రదాయం శతాబ్దాలుగా కొనసాగుతోంది. ఒక నిర్దిష్ట గిరిజన సంఘం సంవత్సరాలుగా ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తోంది. ఈసారి ఈ సంప్రదాయం గత శనివారం ఆగస్టు 31 జరిగింది.

ఇది ఎందుకు జరిగింది? నిజానికి ఇది పాత నమ్మకం కారణంగా జరుగుతుంది. ఆదివాసీల కష్టాలు తీర్చలేని దేవుళ్లను భంగారం మాయి గుడికి తీసుకొచ్చి గుడిసెలో ఉంచుతారు. తీవ్రమైన ప్రతివాదం వినిపిస్తుంది. దీని తర్వాత వారికి కూడా శిక్ష పడుతుంది. ఈ స మ యంలో రెండు పార్టీలు క లిసి ప నిచేస్తున్నార ని ఈ స మ యంలో పార్టీలు, ప్ర తిప క్షాల అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. ఈ సమయంలో, దోషులుగా తేలితే, దేవతలు మరియు దేవతలు వెంటనే శిక్షించబడతారు.

అయితే దేవుళ్లకు ఏ శిక్ష విధిస్తారు..? ఈ సమయంలో ఎవరైనా దేవత దోషిగా తేలితే, అందుకు శిక్షగా సమీపంలో ప్రవహించే పెద్ద కాలువలోకి ఆ దేవత విగ్రహాన్ని వదులుతారు. దీనినే జైలు శిక్ష అంటారు. నేటికీ ఒరిస్సా, సిహవా, బస్తర్ సమద్ ప్రజలు ఇలాంటి వింత సంప్రదాయాన్ని అనుసరిస్తున్నారు.




# జీవన చిత్రాలు



సామాజిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత దేశ విదేశాల్లో ఏ మూలన ఆసక్తికర ఘటన జరిగినా ఇట్టే వైరల్ అయిపోతోంది. అలా మట్టిలోని మాణిక్యాలెన్నో వెలుగులోకి వస్తున్నాయి. పాతతరం వాళ్లతో పోలిస్తే.. నేటి తరం చిన్నారులు అన్ని రంగాల్లోనూ చురకత్తుల్లా దూసుకుపోతున్నారు. తాజాగా రుద్ర ప్రతాప్ సింగ్ అనే బుడతడు విల్లు ఎక్కుపెట్టి ఆమడ దూరంలో ఉన్న బెలూన్ను గురి చూసి కొట్టాడు. అందులో వింతేముంది అనుకుంటున్నారా? ఆ బాలుడు బాణాన్ని సంధించింది చేతులతో కాదు.. కాళ్లతో. తన శరీరాన్ని ధనస్సులా వెనక్కి వంచి. అరచేతులపై నిలబడి కాళ్లతోనే బాణాన్ని ఎక్కుపెట్టి ఏమాత్రం గురి తప్పకుండా లక్ష్యాన్ని ఛేదించాడు. ఎక్కడ జరిగిందో తెలియదు కానీ, ప్రస్తుతం ఆ వీడియో వైరల్ గా మారింది.

ఈ వీడియోను చూసిన వారంతా ఆ అబ్బాయి టాలెంట్కు ఫిదా అయిపోతున్నారు. 'బుడతా.. నీ టాలెంట్కు హ్యాట్సాఫ్' అంటూ కామెంట్లు గుప్పిస్తున్నారు. ఈ చిన్నోడు మామూలోడు కాదని... కలియుగ అర్జునుడని ప్రశంసిస్తున్నారు. మహాభారతంలో నీటిలో ప్రతిబింబాన్ని చూసి అర్జునుడు. మత్స్యయంత్రాన్ని ఛేదిస్తే.. ఈ అర్జునుడు కాళ్లతోనే శరాన్ని సంధించి లక్ష్యాన్ని గురి పెట్టాడంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.





క్రైం సీరియల్

సీరియల్




# గర్భ శ్లోకం

ఈదర శ్రీనివాస రెడ్డి

“బిర్యాని అనగానే ఎవరు ఏమిటి అనే మాట లేకుండా ఎగబడి తిన్నారు అంతేనా ..” వివేక్ చిరాకు పడుతూ అన్నాడు


ఏమి జవాబు చెప్పాలో అర్థం కాక తల వంచుకున్నారు అందరు

“అమ్మబజానికి కూడా పెట్టారా ..”అనుమానంగా అడిగాడు వివేక్

అవునన్నట్లు తల ఉపారు

ఎదో అర్థం అయినట్లు ,”మీకు ఎవరు పోలీసుఉద్యోగం ఇచ్చింది ఛ అంతా పాడు చేసారు. తిని హాయిగా పడుకున్నారు ..అంతేనా ?”

“మీకెలా తెలుసు సార్ ..”ఓ లేడి కానిస్టేబులు ఉండ పట్ట లేక అడిగింది



# క్రైం సీరియల్

## జరిగిన కథ

ఓ గుర్తు తెలియని మహిళ , పోలీసులు వెంబడిస్తుంటే తన బిడ్డతో సహా కృష్ణా నదిలోకి దూకుతుంది .ప్రముఖ హీరోయిన్ సుస్మిత హత్యకు గురవుతుంది .డి సి పి శ్రీనివాస రావు కేసు టేక్ అప్ చేస్తాడు .సుస్మితను పెళ్లి చేసుకోమని హీరో నవీన్ బ్లాక్మెయిల్ చేస్తుంటాడు .జూనియర్ ఆర్టిస్ట్ కాంతం తన కూతురు సుస్మితని ఇండస్ట్రిలోపెద్ద స్టార్ని చెయ్యాలని ప్రయత్నిస్తుంది.డి . సి పి మళ్ళీ ఒకసారి హత్యా జరిగిన ఇంట్లో వాళ్ళఅందిరిని ప్రశ్నిస్తాడు . ఊరి శివార్లలో ఎవరిదో శవం ఉన్నాడని తెలిసి అక్కడకు వెళతాడు డి .సి .పి.అక్కడ శవం పక్కన పోలీసులు పెట్టుకునే స్టార్ పడి ఉంటుంది. సుస్మితను పెళ్లి చేసుకోవటానికి నవీన్ ఇష్టపడకపోతే సి .ఐ. అంబుజం ఒప్పిస్తాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క సాక్ష్యం కుడా సేకరించలేక పోవటంతో సుస్మిత నటించిన సినిమాల్లో పనిచేసిన వాళ్ళను ఇంటరాగేట్చెయ్యాలని నిర్ణయించుకుంటారు. తీరా వాహిని స్టూడియో కి వివేక్ వెళ్లేసరికి డైరెక్టర్ అనిల్ కుమార్ తన కారవాన్ లో చచ్చిపడి ఉంటాడు . డి.సి. పి తన బృందం తో అక్కడి కెళ్ళి దర్యాప్తు చేస్తే అనిల్ ని చంపింది కుడా ఒక ఆడదే అని తెలుస్తుంది.ఉష మీద అనుమానం తో ఆమె ఫోటో తో పోల్చి చూస్తాడు వివేక్ .సుస్మిత వేణు అవుట్ డోర్ షూటింగ్ కి వెళతారు .వాళ్ళతో పాటు రౌడి శంకర్ కుడా వాళ్ళను అనుసరిస్తాడు .సుస్మిత వేణు గుడిలో ఎవ్వరికి తెలియకుండ పెళ్లి చేసుకుంటారు . సరగోసి ద్వారా బిడ్డని కనాలని నిర్ణయించుకుంటారు. సుస్మిత వేణు దగ్గరవుతున్నాడని అతనికి వేరే పెళ్లి చెయ్యాలని ఆలోచిస్తాడు అనిల్ . విషయం తెలిసిన వేణు వేరొక అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు . రౌడి షీటర్ శంకర్ కుడా హత్యకు గురౌతాడు .దానితో భయపడిన సి ఐ అంబుజం నిజాన్ని పోలిసులముందు ఒప్పుకుంటూ జరిగింది చెబుతాడు

## ఇక చదవండి

"ఇందులో తెలిసేదేముంది , ఎవరో పరాయి వాళ్ళు మనకు బిర్యానీలు ,పలావులు ఎందుకు పెడతారు .అందులో మత్తు మందు కలిపింది కాబట్టి మీకు తినబెట్టింది "వాళ్ళ తెలివితక్కువ తనానికి విసుక్కున్నాడు వివేక్

"అంటే స్టేషన్ లో ఎవరిదో బర్త్ డే పార్టీ అంటే .." ఇంకో కానిస్టేబులు గొణిగాడు

" మీ మొహం ..అందరికి మత్తు మందు ఇచ్చి అమ్బుజాన్ని తేలికగా తుద ముట్టించి పారిపోయింది .హంతకురాలు"

" వివేక్ మాటలు వినగానే అక్కడ ఉన్న వాళ్ళు అందరు ఆశ్చర్యం తో మొఖాలు తేలవేసారు

"సరే కాని ఆ హంతకురాలిని మీరు చూసారా ? ప్రశ్నించాడు వివేక్

"చూసాం సార్ "అన్నారు అందరు ముక్త కంఠం తో

తన సెల్ ఫోన్ లోని భార్గవి ఫోటో ఓపెన్ చేసి వాళ్ళకు చూపిస్తూ " ఈమేనా .." అని అడిగాడు

"అవును సార్ ఈవిడే "ఒకేసారి అందరు అన్నారు కోరస్ గా

" మస్కా కొడుతుందంటే చాల తెలివిగ్గలది అనుకుంటా సార్ "వాళ్ళలో ఓ కానిస్టేబులు అన్నాడు

"మనం అసమర్ధులం అయితే ఎదుటి వాళ్ళు తెలివిగలవాళ్ళు అవుతారు .. అంబుజం శవాన్ని మర్చ్యురికి పమపండి అంటూ అక్కడి నుంచి కదిలాడు వివే క్

★★★

జరిగింది మొత్తం డిసిపి కి చెప్పాడు వివేక్

మనం ప్రతి సారి ఆ హన్తకురాలి





# క్రైం సీరియల్

చేతిలో ఓడి పోతున్నాము .నాకు చాల సిగ్గుగా ఉంది . నా ఉద్యోగానికి రాజీనామా చేస్తాను” “ అంటూ కుర్చీలో వెనక్కి వాలి ఎదో ఆలోచనలోకి వెళ్లి పోయాడు డిసి పి

ఒక్క నిమిషం మౌనంగా ఉండి ,” సార్ ఇది మీ ఒక్కొల్ల ఓటమి ఎలా అవుతుంది , మా అందరిదిను..”మీరు రాజీనామా చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దోరోకుతుందా “ మెల్లగా అన్నాడు వివేక్

“ఇంకా ఎవరున్నారు ఆ హంతకురాలు చంపటానికి , అందర్నీ చంపి వెళ్లి పోయింది మన కళ్ళ ముందే ..కేసు క్లోజ్ చెయ్యండి “ అన్నాడు కాస్త విసుగ్గా

“ లేదు సార్ కేసు ఇంకా పూర్తి కాలేదు ..”

“పూర్తి కాలేదా , %ఇంకెవరున్నారు చంపటానికి ..” ఆశ్చర్య పోతు అడిగాడు డిసి పి

“ అసలు సూత్రధారి ఉష ఇంకా బతికే ఉంది సార్ ..ఉషను చంపకుండా హంతకురాలు ఊరుకోదు ...మనకి కుడా ఇదే చివరి అవకాశం,మనం అసమర్ధులం కాదు అని నిరుపించుకుందాం “కాస్త రోషంగా అన్నాడు వివేక్

“ఓ ఉష ఇంకా బతికే ఉంది కదా ? కాని ఆవిడా ఎక్కడుందో ఆచూకి కనిపెట్టలేక పోయాం కదా , ఇంకేమి చేస్తాం

చెయ్యగలం సార్ , హంతకురాలు పట్టు బడింది అని అన్ని టి వి చానళ్లలో ప్రకటన లు వేద్దాం ..దానితో కలుగు లో ఉన్న ఎలుక బయటకు వస్తుంది “

“నిజమే ననుకో కాని హంతకురాలు పట్టుబడలేదు కదా ?

“ మన దగ్గర హంతకు రాలి ఫోటో ఉంది కదా సార్ “

ఆలోచనలో పడ్డాడు డి సి పి

ఒక్క క్షణం తరువాత

“ఒకే ఎహెడ్ ..ఇదే చివరి ప్రయత్నం ..అందరం అప్రమత్తంగా ఉండాలి

“ఓకే సార్..”అంటూ సెల్యూట్ చేసి అక్కడ నుంచి కదిలాడు వివేక్ “

★★★

టి వి లో భార్గవి పట్టుబడినట్లు వార్త చూసిన ఉష పోలీసులు అనుకున్నట్లే బయటకు వచ్చి మళ్ళి షూటింగుల్లో పాల్గొనసాగింది

ఉషాకి తెలియకుండా ఆమె చుట్టూ పోలీసులతో పద్మవ్యూహం అల్లాడు ఎస్ ఐ వివేక్

ఆమె ప్రతి కదలికను గమనించ టానికి కంట్రోల్ రూం లో అనుక్షణం పదిమంది పోలీసులను నియమించాడు


దాదాపు వరం రోజుల పాటు అనుమానిన్చాతానికి ఏమి దొరకలేదు వివేక్ బృందానికి

కాని వాళ్లకు తెలియనిది ఏమిటంటే హంతకురాలు భార్గవి కుడా వారం రోజులుగా ఉషను చంపటానికి ప్రయత్నిస్తూనే ఉంది

వారం రోజులుగా జూనియర్ ఆర్టిస్టుల తో పాటను చిత్రీకరిస్తున్నారు అక్కడ ,హీరోయిన్ వెనకాల ఉండే జూనియర్ డాన్సు చేసే ఆడవాళ్ళలో కలిసి పోయింది భార్గవి

అది కనిపెట్ట లేకపోయాడు వివేక్ ,రోజు వివేక్ ఎదురుగానే వస్తు పోతు ఉంది భార్గావి .కాకపోతే కాస్ట్యూమ్స్ ,మాకీ అప్ తో ఉండటం తో వివేక్ కనుక్కో లేక పోయాడు

(ఇంకా ఉంది )





# వైరల్

## పోలిసుల బాధ తట్టుకోలేక .......






ఆదివారం రోజున గాంధీచౌక్ నుంచి మమత సర్కిల్ వరకు ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న పోలీసులతో స్వీట్ హౌం నిర్వాహకులు గొడవపడ్డారని, ఆ తరువాత పోలీసుల వేధింపుల కారణంగా స్వీట్ హౌంను మూసివేస్తున్నామని ఫ్లెక్సీ ఏర్పాటు చేసి న్యూసెన్స్ చేసినట్లు తెలిపారు. ఢిల్లీ వాలా స్వీట్ హౌంపై బీఎన్ఎస్ కింద క్రైం నంబర్ 343/2024, యూ/ఎస్ 221, 224, 285 కింద కేసు నమోదు చేసి చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు నివేదిక పంపించినట్లు ప్రకటనలో తెలిపారు. ఢిల్లీవాలా స్వీట్ హౌం వారు పోలీసులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారి ని శాఖ సిబ్బంది ఎటువంటి ఇబ్బందులకు గురి చేయలేదని పేర్కొన్నారు. నగరంలోని ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఢిల్లీవాలా స్వీట్ హౌంపై కేసు నమోదు చేసినట్లు ఎసెహెచ్వో విజబ్బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వీట్ హౌమ్ వద్ద పార్కింగ్ సదుపా యం లేకపోవడంతో కొనుగోలుదారులు వాహనాలను రోడ్డుపైనే నిలుపుతూ ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నారని పేర్కొన్నారు.





# అంతర్జాలం లో ఆకాశరామన్నలు






డా. మణికంఠ M.D

చిన్నతనంలో పాఠశాలలో తరగతి జరిగేటప్పుడు పక్క వాడితో మాట్లాడితే ఉపాధ్యాయులు విద్యార్థుల భరతం పట్టేవాళ్ళు. కానీ మనసు మాత్రం ఉండబట్టదు కదా?అందుకనే పక్క వాడితో మాట్లాడటానికి చిట్టీల ద్వారా సందేశం పంపే వాళ్ళు. ఆ చిట్టీలు గనుక టీచర్ల కళ్లపడ్డాయో ఇక అంతే, ఆ చీటీ రాసిన వాడి వీపు విమానం మోత మోగేది . అందుకని టీచర్లకు దొరకకుండా ఉండాలని ఊరు పేరు లేకుండా ఆకాశ రామన్నల పేరుతో చీటీలు పంపడం మొదలుపెట్టే వాళ్ళు కుర్రాళ్ళు. టీచర్లు కూడా తామేమీ తక్కువ తినలేదని ఆకాశరామన్న చీటీ దొరికితే క్లాసు మొత్తాన్ని బెంచీల మీద నిలబెట్టేవాళ్ళు. చీటీలో విషయం ఏమిటి అనే దానికన్నా చీటీ ఎవరు రాశారు అన్నది లేకపోవడంతో టీచర్లు అగ్గి మీద గుగ్గిలం అయ్యే వాళ్లు. దీనికి కారణం, ఎవరైనా సరే తప్పైనా ఒప్పైనా తమ అభిప్రాయాలను తెలియజేసినప్పుడు ధైర్యంగా నిజాయితీగా వాటికి కట్టుబడి ఉండే విలువలు విద్యార్థులు విస్మరిస్తున్నారని ఉపాధ్యాయులు భావించడమే.

ఏ వ్యక్తి అయినా తాను ఏం చెప్పదలుచుకున్నాడో, ఎలా చెప్పదలుచుకున్నాడో, స్పష్టమైన

# నాలుగో కోతి







ఆలోచనతో తన అభిప్రాయాలను వ్యక్తపరచాలి, వ్యక్తపరిచిన వాటికి కట్టుబడి ఉండాలి.

మన పెద్దలు చేసిన మంచి చెప్పుకోకూడదంటారు కాబట్టి, ఒకవేళ ఆకాశ రామన్నలు ఏదైనా మంచి కార్యం కోసం ఇటువంటి అనామక ఉత్తరాలు గాని ఊరు పేరు లేని సమాచారాన్ని గాని జనంలోకి పంపితే అప్పుడు పెద్దగా మనం వాళ్ళ గురించి ఆలోచించాల్సిన అవసరం ఏముంది. పూర్వం ఎంతోమంది దాతలు, ధార్మికులు పెద్దపెద్ద దానాలు చేసి కూడా తమ పేరు బయటకు చెప్పుకోవడానికి ఇష్టపడే వాళ్ళు కాదు. అదేవిధంగా ఓ గొప్ప కవిత్వం గాని, శతకం గాని, ప్రజలను ఉత్తేజపరిచే రచన గాని వెలువడినప్పుడు ,వాపి కృతికర్తలు తమ పేర్లు వెలుగు చూడాలని ఏనాడు భావించే వాళ్ళు కాదు. ఇటువంటి దాతలు, ధార్మికులు, కవుల వల్ల సమాజానికి మంచే జరుగుతుంది కాబట్టి వారి పేర్లు తెలియకపోయినా పెద్ద నష్టమేమీ లేదు. కానీ నేడు రాజకీయాల దగ్గర నుండి సామాజిక మాధ్యమాల వరకు అనుక్షణం ఆకాశ రామన్నలు పంపే నకిలీ



సమాచారంతో మన దైనంది జీవితం అతలాకుతలమవుతుంది. నేడు మన చుట్టూ ఓ చీకటి ప్రపంచం నెలకొని ఉన్నదని మరువరాదు దాని పేరే సైబర్ లోకం. ఈ సైబర్ లోకం నిండా నకిలీ పేర్లతో అబద్ధపు చిరునామాలతో చీకటి ముసుగులు తగిలించుకున్న ఆకాశ రామన్నలు ,ఆకాశ సీతమ్మలే మనకు తారస పెడతారు. ఇంకా చెప్పాలంటే కృత్రిమ మీద ఆధారంగా పనిచేసే మరమనుషులు కూడా మానవ ముసుగులు ధరించి మనల్ని మోసం చేయడానికి తయారుగా ఉన్నాయని మనం గ్రహించాలి. ఈ ఆకాశ రామన్నలందరూ కూడా సామాజిక మాధ్యమాలలో ఎదుటి వ్యక్తిని తమ మాటలతో రాతలతో మానసికంగా చిత్రహింసలకు గురి చేస్తూ రాక్షస ఆనందాన్ని పొందే వ్యక్తులు. ఒకరకంగా వీరందరూ కూడా మానసిక రోగులు అని మనం గుర్తించాలి.

ఒకప్పుడు పెద్దల మాట సద్ది మూట అని వారి మాటకు యువత విలువని ఇచ్చే వాళ్ళు. కానీ నేడు పెద్ద వాళ్ళ మాటల కన్నా సామాజిక మాధ్యమాల్లోని అనామకుల మాటలకే విలువ ఎక్కువగా ఉంటోంది.

అబద్ధాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ, వాటిని సమర్థిస్తూ ఓ పదిమంది లైక్ లు కొట్టడం ద్వారా ఆ అబద్ధమే నిజమని నమ్మించే వాళ్లు నేడు ఎక్కువగా మనకు తారసపడుతున్నారు . పరదాల చాటున దాక్కుని, నిర్లక్ష్యంగా, విచ్చలవిడిగా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించే ఈ ఆకాశ రామన్నల వల్ల సామాజిక మాధ్యమాల ప్రతిష్ట మసకబారుతోంది. రాజకీయ నాయకులు తమ ప్రత్యర్థులను అగౌరపరచడానికి ఈ సామాజిక మాధ్యమాలను వాడుకుంటూ ఉంటే, మరి కొంతమంది ఎదుటి వ్యక్తుల సమాచారాన్ని ,ఛాయాచిత్రాలను తమ ఇష్టం వచ్చినట్లు మార్పులు చేసి హింసించడానికి ఉపయోగిస్తున్నారు. ఇటువంటి అసత్య ప్రచారాలు వల్ల అసలు సత్యమేదో తెలుసుకోవాలన్న ఆలోచన మరచి సామాజిక మాధ్యమాలు వినియోగించే వాళ్ళందరూ మానసికంగా బద్ధకస్తులుగా మారుతున్నారు.

ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ఉపయోగించే కంప్యూటర్ ప్రోగ్రాముల మీద ఎటువంటి ఆరిమాయిషి


# నాలుగో కోతి



లేకపోవడంతో ఈ ప్రోగ్రాములు తయారు చేసే వారు ఏదో ఒక రాజకీయ పార్టీకి అమ్ముడుపోయి వారికి కొమ్ము కాస్తూ అసలు నిజాల్ని దాచి అబద్ధాలను ప్రచారం చేయడం మనం ఎక్కువగా చూస్తున్నాం. ఇటీవల కాలంలో తమకు నచ్చని సినిమా హీరోల చలనచిత్రాలను దెబ్బతీయడానికి సైతం వీటిని వినియోగించడం జరుగుతోంది. రాజకీయాలు కానివ్వండి, సినీ పరిశ్రమ కానివ్వండి, వ్యాపార సామ్రాజ్యం కానివ్వండి వీటన్నిటిని కొంతమంది తమ గుప్పెట్లో పెట్టుకుని ఇష్టా రీతిన రాజ్యాలను ఏలుతూ తమ ప్రత్యర్థులను తొక్కి వేయటానికి ఇటువంటి అనైతిక పనులకు పాల్పడటం నేడు కోకొల్లలుగా మనకు సామాజిక మాధ్యమాల్లో తారసపడుతున్నాయి. ఇటీవల కాలంలో లోన్ యాప్ల ద్వారా అప్పు తీసుకుని తీర్చలేని వారిని మానసికంగా చిత్రహింసలు చేసి చివరికి వారి ప్రాణాలు తీసుకునేట్లు చేస్తున్నారు ఈ అనాగరిక ఆకాశరామన్నలు. ఇటువంటి వారి వల్ల సమాజంలో విద్వేషాలు, అలజడులు, అసహనం పెరిగిపోయి సమాజం మొత్తం వర్గాలుగా విడిపోయే ప్రమాదం కూడా లేకపోలేదు. సామాజిక మాధ్యమాలలో ఉపయోగించే కంప్యూటర్ ప్రోగ్రాముల మీద ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో రోజురోజుకు ఇటువంటి అనైతిక కార్యకలాపాలు ఎక్కువవుతున్నాయి. ఒక తుపాకీని గాని, ఒక తుపాకీ గుండును గాని ఎటువంటి అనుమతులు లేకుండా అనవసరంగా ఉపయోగిస్తే వారిని నేరస్తులుగా పరిగణించిచి మన చట్టం శిక్షలు విధిస్తుంది. అదే తుపాకీ గుండు కన్నా ఎంతో శక్తివంతమైన సమాచారాన్ని దుర్వినియోగపరిచే వారి మీద చట్టం ఏమాత్రం తన ప్రభావం చూపలేకపోతోంది. తుపాకీ గుండు కేవలం ఒక మనిషి గుండెను మాత్రమే చీల్చగలదు, అదే సామాజిక మాధ్యమాలో నేడు ఉవ్వెత్తును లెగిచిపడుతున్న అసత్య ప్రచారాలు సమాజం మొత్తాన్ని చీలుస్తోంది అని మనం

గ్రహించలేకపోతున్నాం. అసత్య ప్రచారాలను, నీలి చిత్రాలను , లైంగిక వేధింపులను ఆధారంగా పనిచేసే ఎన్నో అనవర్తనాలు నేడు సామాజిక మాధ్యమాల్లో విషపు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి . ప్రభుత్వాలు వందల సంఖ్యలో వీటిని అడ్డుకుంటూ ఉంటే, వేల సంఖ్యలో చావులేని రావణాసుడి తలకాయల్లా పుట్టుకొస్తున్నాయి. ఈటీవలి కాలంలో ఈ ఆకాశ రామన్నలు పంపే సమాచారాన్ని ఆధారంగా చేసుకుని పత్రికా విలేకరులను రాజకీయ ప్రత్యర్థులను ప్రభుత్వాలను విమర్శించే వారిని అరెస్టులు చేయడం కూడా జరుగుతుండటం అత్యంత దురదృష్టకరం.

సామాజిక మాధ్యమాల్లో ఇటువంటి ఆకాశరామన్నలకు చోటు లేకుండా చేస్తే అంతర్జాలం లోని వనరులను దుర్వినియోగం కాకుండా కాపాడిన వాళ్ళమవుతాము. గత కొంతకాలంగా మన పోలీసులు నల్లటి ఫిల్ములు చీకటి తెరలతో రోడ్లమీద ప్రయాణించే వాహనాలకు అనుమతులు రద్దు చేసినట్లే, సైబర్ పోలీసులు కూడా సైబర్ రోడ్లమీద తిరిగే ఈ ఆకాశ రామన్నల ముసుగులు తొలగించాల్సిన అవసరం ఉంది. కేవలం అంతర్జాలంలోనే ఈ ఆకాశ రామన్నలు మనకు తారసపడతారు అనుకుంటే పొరపాటు. సమాజంలో అనేక రూపాల్లో అనేక సందర్భాల్లో మనకు ఈ ఆకాశ రామన్నలు తారస పడుతూనే ఉంటారు .అనేక రాజకీయ పార్టీలకు పెద్ద ఎత్తున చందాలు ఇచ్చే ఆకాశ రామన్నలు నేడు ఎంతో మంది ఉన్నారు. ఈ ఆకాశరామణులందరూ అవినీతి వ్యాపారాల ద్వారా ,హవాలా ద్వారా , మాదకద్రవ్యాల అక్రమ రవాణాల ద్వారా డబ్బు సంపాదించి రాజకీయ పార్టీలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. వీరిచ్చే చందాలు





# నాలుగో కోతి

వేటికీ కూడా ఎటువంటి
లెక్కలు గాని ఆధారాలు గాని
సమాచారం గాని ఉండదు.
రాజకీయ పార్టీలు చందాల
రూపంలో తాము వసూలు
చేసే ప్రతి పైసాకు లెక్క
చెప్పాలని ఓ అమాయకుడు
కోర్టులో కేసు వేసినా అది
ఇంతవరకూ అతిగతీ లేదు.
ఇటువంటి అనామకుల
చందాల వల్ల సమాజంలో
అవినీతి పెరిగిపోవడమే
కాకుండా చందాలు ఇచ్చే
వారి చేతుల్లో రాజకీయ
నాయకులు కీలుబొమ్మలుగా
మారి తీసుకునే విధానాలన్నీ
కూడా వారికి అనుగుణంగా
మారిపోతాయనటంలో
ఏ సందేహం లేదు .
ఇటీవల ఓటు హక్కు ఉన్న
వారందరినీ ఆధార్ కార్డుతో
అనుసంధానం జరపాలని
ప్రభుత్వం నిర్ణయించుకుంది.
ఇదే గనక జరిగితే ఎన్నికలలో
దొంగ ఓట్లు అనేవి లేకుండా
పోతాయి. ఎన్నికలు
జరిగేటప్పుడు రిగ్గింగుల
ద్వారా మూకుమ్మడిగా
ఆకాశరామన్నలు తమకు
నచ్చిన పార్టీలకు గంప గుత్తగా
ఆర్జించి పెట్టడం మన దేశ
రాజకీయాల్లో పరిపాటిగా
మారింది. ఆధార్ కార్డుతో
అనుసంధానం జరిగితే
ఇకమీదట ఇటువంటి
అనైతిక కార్యక్రమాలకు
అవకాశం ఉండదు. ఏది
ఏమైనా సమాజంలో కానీ
సామాజిక మాధ్యమాల్లో
కానీ ముసుగులు వేసుకుని
చీకటి పనులు చేసే ఆకాశ
రామన్నల కార్యకలాపాలకు
అడ్డుకట్ట వేయగలిగితే
పారదర్శకత, జవాబుదారీతనం
పెరుగుతాయనటంలో
ఎటువంటి సందేహం లేదు.

★★★





మొదటి బహుమతి పొందిన కవిత

# రుధిరపు చారికల

కొత్త ప్రియాంక (భానుప్రియ)

అంతరిక్షంలో అడుగిడిన ఆమె పాదాలు
నేటికీ ఆ మూడు రోజుల ఆంక్షాలతో అచేతనమయ్యే...
సృష్టి ధర్మానికి కారకులైన పాపానికి
సృష్టి కి మూలమయ్యే ప్రతి ఆడజన్మ
అనుభవించే మూఢు రోజుల నరకయాతన...
వేధించే ఉదరపు బాధకు మాటలతుటాలు,
చురకత్తుల చూపుల బాణాలు తోడై
వెంటాడే ప్రతి నెలసరి రుధిరపు చారికల వేదన...
అంటూ,ముట్టు అని ఆరు బయటకు తోసి
శారీరక వేదనకు తోడు మానసిక క్షోభను
అనుభవించే అడుగడుగునా...
సహనశీలి అయ్యి వెలితిప్పే నొప్పులతో
నిర్వర్తించే తన కర్తవ్య బాధ్యతను..
వెక్కిరించే మూర్ఖులకు బోదపడదా
అనుభవించే ఆడదాని అమ్మతనపు ఆవేదన...
ఈసడించిన మనుషులకు చీదరించిన చూపులకు
తెలియదా ఆ రుధిరమే పిండం గా మారి
సృష్టి కి మూలమయ్యే జననపు అనవాళ్ళని...



## సెటైర్

**నెట్టింటి రామాయణం**

# "ప్రీ వెడ్డింగ్ షూట్ - పోస్ట్ వెడ్డింగ్ షూట్ "



**ఈ. సాయి అలేఖ్య**

అప్పుడప్పుడు మా అమ్మమ్మని ఆటపట్టిస్తూ, “అమ్మమ్మ నీది తాతయ్యది లవ్ మ్యారేజా, అరేంజడ్ మ్యారేజ్ అని అడిగితే నా బొంద మాది (ఫోర్స్డ్ మ్యారేజీ) బలవంతపు పెళ్ళి అని కోపం చేసుకునేది

“అదేమిటి పెళ్లికి ముందు నువ్వు తాతయ్యను చూడలేదా? “ అంటె

‘చూడటమా పాడా? ఏకంగా పెళ్ళిలో తాళి కట్టేటప్పుడే మీ తాతయ్యను చూసాను ’ అని సమాధానం ఇచ్చింది. “

“మరి తాతయ్య.. “అంటే

“ ఆయన అంతే, నేనన్నా నయం. తాతయ్యకు వాళ్ళ నాన్న అంటే హడల్. ఆ రోజుల్లో పెద్ద వాళ్ళు, వాళ్ళు వాళ్ళు మాట్లాడుకుని పెళ్లి నిశ్చయం చేసే వాళ్ళు . మారు మాట్లాడకుండా మేము తలవంచుకుని తాళి కట్టించు కోవటమే ” అని చెప్పుకొచ్చింది



## సెటైర్

# నెట్టింటి రామాయణం



నిజమే ఆకాలంలో పెళ్ళి చూపులు గట్ర అనేవి ఏవి వుండేవి కావు . ఎవరి మెళ్ళో తాళి కట్టమంటే వాళ్ళ మెళ్ళో నోరు మూసుకుని తాళి కట్టేవాళ్ళు .అయినా కల కాలం ఆనందంగా సంసారం సాగించేవాళ్ళు .షష్టి పూర్తులు, సహస్ర చంద్ర పుర్నోదయాలు కలసి జరుపుకునేవాళ్ళు .

ఇక మా అమ్మ నాన్న కాలంలో పెళ్ళి చూపుల పేరుతో ఆడపిల్లలను విసిగించటం షరామాములుగా మారింది. అదేమాట మా అమ్మ నడిగితే, "మొదటి సారి పెళ్లి చూపుల్లో చూసినప్పుడే మీనాన్నకు నేను నచ్చేసాను, నన్ను తప్ప ఇంకొకర్నీ చేసుకోను అని వాళ్ల నాన్నకు తెగేసి చెప్పాడు , అంతే మరి , పెళ్ళి చెయ్యక తప్పలేదు ఆయనకు. మీ నాన్నకు మాత్రం అంతకు ముందు ఓ నాలుగు పెళ్ళి చూపులు జరిగినట్లు గుర్తు "అని చెప్పుకొచ్చింది


అసలు ఈ పెళ్లి చూపులు అనే తతంగాన్ని ఎవడు కని పెట్టాడో కాని వాడిని మర్డర్ చెయ్యలి. పెళ్ళి చూపుల పేరుతో ఆడపిల్లలను అంగాంగం పరీక్షించటం చాల ఘోరం . కొన్ని చోట్ల పెళ్లి చూపుల పేరుతో ఆడపిల్లల కన్యత్వాన్ని కూడా పరీక్ష చేస్తున్నారని విన్నాను, ఇది పరమ కిరాతకం.

ఇక మన కాలానికి వస్తే, పెళ్లి చూపులే ఒక దరిద్రం అనుకుంటే ఇప్పుడు కొత్తగా ప్రే వెడ్డింగ్ షూట్ , పోస్ట్ వెడ్డింగ్ షూట్ అని కొత్తగా కనిపెట్టా రెవరో. ఒకప్పుడు పెళ్లికి ముందు ఆడపిల్లను కాలు బయటపెట్టనిచ్చేవాళ్ళు కాదు . కాని ఇప్పుడు తల్లిదండ్రులే ప్రిపెడ్డింగ్ షూట్ పేరుతో ఆడపిల్లను, మగ పిల్లాడితో దూర ప్రదేశాలకు కూడా పంపటానికి ఏమాత్రం వెనుకాడటం లేదు, బహుశా రేపో మాపో మూడు ముళ్ళలో ఒక్కటి కాబోతున్నారని ధైర్యం కాబోలు

ఇంత వరకు కథ బాగానే వున్న ఈ మధ్య ప్రే వెడ్డింగ్, పోస్ట్ వెడ్డింగ్ పేరుతో చిత్ర విచిత్రమైన పనులు చేస్తూ జనాన్ని ఆకర్షించాలని తెగతాపత్రయ పడటటమే ఇప్పుడు వైరల్ గా మారింది.

ఇటీవల ఓ జంట పాముతో కలసి ప్రీ వెడ్డింగ్ షూట్ లో







## సెటైర్

# నెట్టింటి రామాయణం



పాల్గొన్నారు. అదే మంటే మా జంటను ఆపాము కలిపింది , అందుకనే దానితో సూట్ అని సమాధానం ఇస్తున్నారు .కొసమెరుపేమిటంటే పామును హింసించి నందుకు వీరిపై కేసు నమోదయ్యింది .

ఓ ఎస్ ఐ ., ఏ.ఆర్ ఎస్ ఐలు ప్రేమించి పెళ్ళి చేసుకోదలిచారు. వాళ్ళు పనిచేసే పోలీస్టేషన్లో, పోలీసు వాహనాలతో ప్రే వెడ్డింగ్ షూట్ జరుపు కోవటం జరిగింది . కాకపోతే ప్రభుత్వ వాహనాలను దుర్వినియోగం చేసారని వీరిపై కూడా కేసు నమోదముంది.

మరోజంట మురికి కాలవలో తమ ప్రే వెడ్డింగ్ షూట చేసుకోవటం చూసి అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. అయితే ఈ జంట మాత్రం పర్యావరణానికి ఎంత ముప్పు ఎదురౌతుందో చెప్పటానికి అలా చేసాము అంటున్నారు.

పుర్రెకోబుద్ది, జీహ్వాకో రుచి అన్నట్టు ఎవరికి నచ్చినట్లు వాళ్ళ ప్రీవెడ్డింగ్ షూట్లు జరుపుకుంటునారు . అందులో తప్పు కూడా ఏమిలేదు. కాకపోతే కొంత మంది మరీ బరితెగించి ప్రవర్తించటంతో నే కస్త ఇబ్బందులొస్తున్నాయి ప్రీ వెడ్డింగ్ షూట్ చేసేటప్పుడు చుట్టూ ఇద్దరు ముగ్గురు కెమేరామాన్లు వుంటారు. వాళ్ళ ముందు ఇలా ప్రవర్తించటం ఎంత వరకు సబబు అని కొంత మంది అంటున్నారు. పైపెచ్చు వెడ్డింగ్ షూట్ పెద్ద లలోని ఫోటోలను బానర్లు పెట్టి



"నన్ను చూడు. నా అందం చూడు ' అన్నట్లు సినిమా హీరో హీరోయిన్లలా ప్రవర్తిం చటం కాస్త ఎబ్బెట్టుగానే అని పిస్తుంది సామాన్యుల ప్రే వెడ్డింగ్ షూట్లు ఇలా వుంటే, ఇక సెలబ్రటీల షూట్ల గురించి ఎంత చెప్పినా తరగదు. పనిలో పని గా తమ వెడ్డింగ్ షూట్లను, టివి ఛానల్స్ వాళ్లకు కోట్ల రూపాయలకు తమ ప్రీవెడ్డింగ్ షూట్లను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల పెళ్ళి చేసుకున్న ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ ఖత్రినా కైఫ్ తన ప్రీ వెడ్డింగ్ వీడియోను ఒక ప్రముఖ ఓటిటి ఛానల్ కు కోట్ల రూపాయలకు అమ్మి నట్టు భోగట్ట. 30 కోట్లు పెట్టి ఇటలీలో ప్రి వెడ్డింగ్ ఘూటు జరుపు కున్న విరాట్ కోహ్లి అంతకన్నా ఎక్కువకు వీడియోను ఓ ప్రముఖ ఛానలకు అమ్ముకున్నాడు. ఇక ఈమధ్యే జరిగిన అనంత అంబానీ, రాధకా మర్చెంట్ ప్రీవెడ్డింగ్ ప్రపంచంలోనే





# నెట్టింటి రామాయణం

అత్యంత ఖరీదైన వెడ్డింగ్ షూటగా మిగిలి పోయింది.

ఇక హనీమూన్ ప్లేసులో ఇప్పుడు పోస్టు వెడ్డింగ్ షూట్ లు వచ్చికూర్చున్నాయి. నాలుగు గోడల మధ్య జరగాల్సిన శృంగార కార్యకలాపాలు ఇప్పుడు రోడ్డు మీదకోచ్చాయి . పైపెచ్చు వీటిని విడియో తీస్తున్నారు, ఎవరికి చూపించాలనో మరి కొన్ని జంటల పోస్ట్ పెడ్డింగ్ వీడియోలు నెట్టింట్లో చూస్తుంటె చాలా అసహ్యంగా వున్నాయి.


జుట్టున్న అమ్మ, ఏ కొప్పు పెట్టినా అందంగానే వుంటుంది అన్నట్టు, డబ్బున్న వాళ్ళ వెడ్డింగ్ షూట్లు ఎంతో ఘనంగా వుంటాయి. కాని అదే మధ్యతరగతి కుటుంబాలు ఇటు వంటి వెడ్డింగ్ షూట్లు భరించాలంటే తలకు మించిన భారమే అవుతుంది. అసలు పెళ్లిలో ఫొటో షూట్లే తలకు మించిన భారంగా తయారయ్యాయి. ఐదుఆరు లక్షలు పెడితే కాని పెళ్లి ఫోటోలు వీడియో లు రావట్లేదు .ఇప్పుడ అదనంగా ఫోటో షూట్లు అడపిల్లల తలిదండ్రుల సెత్తి మీదే ఈ ఖర్చంతా పడుతుంది అనేది వాస్తవం. ★★★






## గోపాల కృష్ణ కార్టూన్

# నవ్వండి ప్లీజ్ !



















# "నిధివన్"

**మనకు తెలియని మన పుణ్యక్షేత్రాలు**

శ్రీకృష్ణుడి గురించి చిన్నతనం నుంచి మనమంతా ఎన్నో కథలు వినే ఉంటాం. గోపికలను ఏడిపిస్తూ, వెన్నను దొంగిలిస్తూ, పట్టుబడినప్పుడు తన అమాయకమైన చూపులతో అందరి మదిని దోచుకుంటూ ఎంతో అల్లరి పిల్లవాడిగా అనిపిస్తాడు. గ్రామస్తులను, గోపికలను తన వేణు గానంతో ఎంతగా ఆకట్టుకునేవాడో కూడా విని ఉంటారు. అలాగే శ్రీకృష్ణుడి రాస-లీల గురించి కూడా ఆధ్యాత్మిక వేత్తలు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. ఇవన్నీ చాలా మనోహరంగా అనిపిస్తాయి. ఎన్నో శతాబ్దాల కాలం నుంచి శ్రీకృష్ణుడికి సంబంధించి ఈ కథలు ప్రచారంలో ఉన్నాయి. వీటికి నిధివన్ ను ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. వృందావన్ లోని దట్టమైన అడవుల మధ్య ఉన్న ఈ ఆలయ సముదాయం ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను ఆకర్షిస్తుంది. కృష్ణుడు ఇక్కడ గోపికలతో ఆహారాన్ని తయారు చేస్తాడని, అంతేకాకుండా తన అర్ధాంగి రాధతో, గోపికలతో రాస లీల జరుపుతాడని చెబుతారు.

ఈ కారణంగానే ప్రతి రోజు సాయంత్రం 5 గంటల తరువాత నిధివన్ ను మూసి వేస్తారు. అందమైన, ప్రశాంత వదనంతో కనిపించే శ్రీకృష్ణుడు, రాధా దేవతల విగ్రహాలు కలిగిన ఈ ఆలయం ప్రతి రోజూ సాయంత్రం 5 గంటలు అయ్యే సరికి మూసివేయబడుతుంది. ఇది ప్రతి రోజూ క్రమం తప్పకుండా జరిగే ప్రక్రియ. ఎందుకంటే రాత్రి పడే సమయంలో కృష్ణుడు రాసలీల జరిపేందుకు ఈ అడవికి వస్తాడని విశ్వసిస్తారు.

శ్రీకృష్ణుడి రాసలీల గురించి అనేక పుస్తకాల్లో, జానపదాల్లో ప్రముఖంగా వివరించబడింది. వీటి ప్రకారం కన్నా అని పిలువబడే శ్రీకృష్ణుడు రాధ, గోపికలు లేదా సఖిలతో నాట్యం చేసేవాడట. ఆయన వేణుగానం వినిపించినప్పుడల్లా వృందావనం మొత్తం పులకించి ఆనంద తరంగాలు వ్యాపించేవని చెబుతారు. నిధివన్ ఆలయంలోని శ్రీకృష్ణున్ని స్థానికులు 'ఠాకూర్జీ' అని కూడా పిలుస్తారు. రాత్రి సమయాల్లో ఆయన రాధ, గోపికలతో కలిసి ఇక్కడ ఆధ్యాత్మిక కార్యకలాపాలు (రాస లీలలు) నిర్వహిస్తాడని అంటారు. కానీ



మానవులెవరూ దీనిని చూడలేరు. సూర్యాస్తమయం తరువాత నిధివన్ ఆలయ సముదాయ ద్వారాన్ని మూసివేస్తారు. ఈ లోపు అక్కడి నుంచి ప్రతి ఒక్కరూ బయటకు రావాలి. ఎవరైనా చీకటి పడిన తరువాత లోపల ఉండాలని ప్రయత్నిస్తే వారికి దృష్టి లోపం, వినికిడి సమస్యలు, మూగతనం వస్తాయని చెబుతారు. దాదాపు దశాబ్ద కాలం క్రితం ఓ శ్రీకృష్ణ భక్తుడు రాసలీలను చూసేందుకు నిధివన్ లోనే ఉండిపోయాడట. మరుసటి రోజు తలుపులు తెరిచి చూసే సరికి అతడు మానసిక స్థితి తప్పి ఉన్నట్లు స్థానికుల కథనం.

**చూడాల్సిన ప్రదేశాలు :**

నిధివన్ లో వాన్సీ చోర్ రాధా రాణి ఆలయం కూడా ఉంటుంది. ఇక్కడ స్థానికుల కథనం ప్రకారం.. శ్రీకృష్ణుడు తన వేణువును వాయిస్తూ రాధా రాణిపై శ్రద్ధ చూపే వాడు కాదట. అందుకే ఆమె కృష్ణుడి వేణువును దొంగిలించినట్లు చెబుతారు. ఈ ఆలయంలో రాధా మాత విగ్రహంతో పాటు గోపీ లలిత విగ్రహం కూడా ఉంటుంది.

రాసలీల సమయంలో గోపికల్లో ఒకరైన విశాఖకు తీవ్ర దాహం వేస్తే శ్రీకృష్ణుడు తన వేణువుతో ఓ రంధ్రాన్ని తవ్వుతాడు. అది నీటితో నిండుకుని విశాఖ దాహం తీరుస్తుంది. అప్పటి నుంచి ఇక్కడి నీటి కొలనును విశాఖ కుండ్ గా పిలుస్తారు.

నిధివన్ లో రంగ్ మహల్ ఉంటుంది. ఈ ప్రదేశాన్ని ప్రతి రోజూ రాత్రి రాధా, కన్నయ్యలు సందర్శిస్తారని చెబుతారు. రంగ్ మహల్ లోని గంధపు చెక్కతో చేయబడిన పాన్పును ప్రతి రోజూ 7 గంటల లోపు పూలతో అలంకరిస్తారు. తామర నీటితో పాటు ఇతర పదార్ధాలను పాన్పుకు దగ్గర్లో ఉంచుతారు.

నిధివన్ లో ప్రతి తులసి మొక్క ఒక జతగా ఉంటుంది. శ్రీకృష్ణుడు రాసలీలను చేసే సమయంలో ఈ తులసి



మొక్కలు గోపికలుగా మారతాయట. ఆలయ పరిసరాల నుంచి తులసి ఆకులను తుంచడం నిషిద్ధం. ఇలా చేసినవారికి ఊహించని విపత్తులు సంభవిస్తాయని నమ్ముతారు. అందుకే ఎవరూ ఇక్కడి తులసి మొక్కలను తాకే సాహసం చేయరు.

**ఎలా వెళ్ళాలి :**

వృందావన్ కు నేరుగా రైలు మార్గం లేదు. ఇక్కడికి సమీపంలోని మథుర కంటోన్మెంట్, మథుర జంక్షన్ వరకూ ప్రతి రోజూ రైళ్లు నడుస్తుంటాయి. మథుర నుంచి వృందావన్ 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. వృందావన్ లో విమానాశ్రయం లేదు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలో ఉన్న ఖేరియా ఇక్కడికి సమీప విమానాశ్రయం. ఇది వృందావన్ కు 53 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వృందావన్ కు 128 కిలోమీటర్ల దూరం. ప్రైవేటు వాహనాలు, ట్యాక్సీ ద్వారా విమానాశ్రయం నుంచి వృందావన్ కు చేరుకోవచ్చు.★★★





# స్వర్ణగిరి
## శ్రీ వేంకటేశ్వర దేవాలయము

స్వర్ణగిరి – శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయము, అఖిలాండ కోటీ బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి నూతన దేవాలయం తెలంగాణా, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి సమీపంలో నిర్మింపబడినది. సుమారు 22 ఎకరాల ప్రాంగణం లో "స్వర్ణగిరి" అని నామకరణం గావించబడిన కొండ మీద శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం శ్రీ పాంచరాత్ర ఆగమ, తెన్నాచార్య సంప్రదాయమును అనుసరిస్తూ, ప్రాచీన శిల్ప శాస్త్ర రీతులను అవలంబిస్తూ సువిశాలముగా "యాదాద్రి తిరుమల దేవస్థానం" పేరుతో రూపుదిద్దుకున్నది.









# విహారి

యాదాద్రి తిరుమల ఆలయంలో సుమారు 12 అడుగుల ఎత్తైన బృహత్ విగ్రహ రూపంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారు కొలువైన ఉంటారు. శ్రీవారితో పాటుగా శ్రీపద్మావతి దేవి, శ్రీ గోదా దేవి, శ్రీ మదన గోపాల కృష్ణ స్వామి, శ్రీ గరుడాల్వార్, శ్రీ రామానుజాచార్య ఉపాలయాలు నిర్మింపబడ్డాయి. ఈ క్షేత్రమ్ తెలంగాణలోని అతిపెద్ద శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం గా చెప్పుకోవచ్చు.


పల్లవ, చోళ , చాళుక్య హొయసల, విజయ నగర , నాయక శిల్ప రీతులతో నిర్మించిన ఈ ఆలయాన్ని ప్రపంచ ప్రసిద్ధ స్థపతి శ్రీమాన్ DNV ప్రసాద్ స్థపతి తన అసమాన ప్రతిభతో రూపకల్పన చేసారు. అంతే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి అనేక మంది శిల్పులను సమీకరించి ఆలయ నిర్మాణాన్ని ఆద్యంతమూ పర్యవేక్షించారు. శ్రీమాన్ DNV ప్రసాద్ స్థపతి గతం లో సమతామూర్తి శ్రీ రామానుజాచార్య, 108 దివ్యదేశ ఆలయాల రూపశిల్పి.

స్వర్ణగిరి క్షేత్రానికి ప్రధాన ద్వారం గా స్వాగత తోరణం నిర్మాణము కావించబడినది. విజయ నగర , నాయక శిల్ప శైలి లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాలు, ఎత్తైన శంఖు, చక్రాలు మరియు భగవద్ రామానుజాచార్యులు వారు విగ్రహాలతో ఈ ద్వారం నిర్మాణము కావించ బడినది. స్వాగత తోరణం నుండి ముందుకు సాగే మార్గానికి “రామానుజ మార్గం” అని పేరు. ఆ మార్గం లో ముందుకు సాగితే మనకు “బ్రహ్మ రథం” కనిపిస్తుంది. విశిష్టమైన స్వాగతాన్ని వర్ణిచేటప్పుడు “ బ్రహ్మరథం” పట్టారు అని అంటారు. స్వర్ణ గిరీశుని దర్శించడానికై వచ్చే భక్తులకు స్వాగతం పలికుతున్నట్లు గా ఇక్కడ “బ్రహ్మ రథం” ఉంది. ప్రాచీన రథనిర్మాణ లక్షణాలను అనుసరిస్తూ ఈ రథం శిలా మాయం గా నిర్మితమైనది..

తిరుమల మొదటి మెట్టు అలిరిపి లో మనక శ్రీవారి పాదాలు దర్శనమిస్తాయి. భగవద్ రామానుజాచార్యుల వారిగురువుగారైన శ్రీ తిరుమల నంబి గారి వద్ద శ్రీ రామాయణం అభ్యాసం చేసేటప్పుడు తిరుమల నంబి గారి మధ్యాహ్న ఆరాధన పొందేందుకు శ్రీ వెంకటేశ్వర స్వామివారు తన పాదాలను శిలామయం గా అక్కడ అనుగ్రహించారు. అవే పాదాలను అలిపిరిలో ఎప్పటికీ మనం దర్శించుకుంటున్నాము. ఆ విశేషసందర్భానికి గుర్తుగా స్వర్ణగిరి మొదటిమెట్టు వద్ద ఇక్కడ శ్రీవారి పాదాలను ప్రతిష్టించుకున్నాము. ఆ పాదాలకు అటు ఇటు జయ విజయ ద్వారపాలకులు సూచీ హస్త ముద్రతో శ్రీవారి క్షేత్రం లోనికి పవిత్రమైన భక్తీ భావం తో ప్రవేశించమని సూచిస్తూఉన్నారు.

ఆ పక్కనే రోడ్డుమార్గం వద్ద శ్రీ రామానుజాచార్యస్వామి వారి శిలామయ విగ్రహం ఒక శిల్పశోభిత మండపంలో ప్రతిష్టితమై ఉంటుంది. ఆ రోడ్డు మార్గానికి ఆళ్వార్ మార్గము అనిపేరు. ఆ ముందుకు ప్రవేశిస్తే శిలామాయ తోరణాలు గోచరిస్తాయి. వాటిపైనా బ్రహ్మ , శివుడు సతీ సమేతం గా శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శిస్తూ ఉంటారు. ఆముందు మనకుబ్మట్ల దారి కనిపిస్తుంది. దానికి వైకుంఠ మార్గము అనిపేరు. శ్రీవారి భక్తులు, శ్రీహరి దాసులు తమ భక్తి గానాలతో శ్రీవారిని దర్శించేందుకు ఈ మార్గం ద్వారా స్వర్ణగిరికి చేరుతారు. ఈ మార్గం లో మనకు దశావతార విగ్రహాలు వరుసగా దర్శనమిస్తాయి.







## సాహితి సామ్రాట్ కవితలు

# ఆన ముసురు

**తాటి హరీష్**

మొన్నటి దాకా రోకళ్ళు వల్గే
ఎండలతో ఉక్కిరబిక్కిరయ్యే పానాలు....
ఇగ గిప్పుడు మొగులు మొత్తం మూసుకొచ్చింది
మబ్బు కండోలై ఎర్రడాలు వడి మెత్తబడింది
ఒక్కో సినుకు సిటుకు సిటుకు మన్కుంటా
పొక్కిలి నేలను ముద్దాడుకుంటా చిందేస్తుంది

గా సినుకు చిందులకు భూమి మట్టిగంధపు అత్తరు
కొట్టవట్టే!.
ఇగ తప్పెఆన పోటుకు రాలుకుంటా సాన్పి జల్లవట్టే!.
మీదికెళ్ళి కింది దాకా ఎగ్డారి ఆన శేర్లు
దిక్కుంటా సిన్న సిన్నంగా షురువైంది.
నేలతల్లికి బగ్గ దూపైందేమో!.
పడ్డ సినికు పడ్డట్టే ఇట్టే ఇంకిపోతాంది
మూడోద్దుల సంది గింత గూడ గెరువియ్యకుంటా!.

కుండలతోని కుమ్మరించినట్టే ముసురు వాన
కొట్టవట్టే!.

మొదటి ఆన సెల్కలను సాలువానతోనే తడిపి
పోద్దనుకుంటే!.
ఇరువాలు వాన ఇరుగ గొట్టి సాలుపెట్టుకు
సరిపెట్టుకుంటా సిత్తు సిత్తుగా కురువబట్టే!...
ఇగ గిట్ల ఇరాము లేక కురుసుకుంటా
మట్టి మిద్దెలను తడిపి ముద్ద సేసింది.

గూన పెంకుల ఇండ్ల మీద గోళెంలు దెచ్చి
గుమ్మరించిన్నట్టే

పెంకల సూర్ల నుండి కారుకుంటా ఇళ్లంతా
ఊర్వబట్టే!..

ఊర్సిన కాడల్ల ఉన్న బువ్వగిన్నెలు సదురుడే
సరిపాయే

సేతాదు బాయి నుంచి చేతులతో చెంబుల
ముంచి నీళ్ళు మొఖాలను కడగవట్టే

అద్దొద్దన్న సిన్న పోరగండ్లు నెత్తిన
అర్కసంచి కోలాటం తోని కాగిలపు పడవల
ఆటలాడుతుండ్రు

ఉన్న బర్లు,గొడ్లు గీ సినుకులకు కాదు
దప్పుకపోవట్టే సెట్టు సిటారు కొమ్మన కట్టుకున్న
సక్కని గూడు తడిసి బిక్కు బిక్కుమంటూ
వణుక్కుంటా పిట్ట రెక్కల్ని అరబెట్టుకుంటా
సంబరవడి మురవబట్టే

గీ ఆనతో నాల్గు గింజలు దొర్కి
పొట్టతిప్పలుండవని కాలం గావలని గా దేవునికి
మొరవెట్టుకుంటుంది.

ఊర్ల ఒర్రెలు,కుంటలు, ఎగవడి పారుకుంటా
వాగు, వంకలు పొర్లి పొలిమేరను
దాటనిత్తలేవాయే

మట్టిల నాటిన విత్తుకు పానమొచ్చి భూమి
పొరలను పొడుచుకువచ్చి చిట్టి చిట్టి
చిగురులేస్తుంది

చెరువుల నీళ్లు అలుగు వారి మత్తడి దూక్కుంటా

సెల్కలల్ల సేరి సాపలతో ఎదురెక్కుతుండే

పొతం సేసి అల్కిన నారు పోలంల దొయ్యలు
నిండి మొలక నారు మునుగుతుండే

పైకి లేచిన గడ్డి పరక మీద సినుకులు ముత్యాల
కిరీటాన్ని వెట్టే!..

అల్పమైన గీ ఆన కాలం మంచిగై అన్నదాతను
ఆదుకుంటే అంతే సాలు!..



# నవ్వండి ప్లీజ్ !




## నవ్వటం ఒక యోగం ,


నవ్వలేక పోవటం ఒక రోగం , తరువాత మీ ఇష్టం






నాగిశట్టి కార్టూన్లు







కథ

# డిటెక్టర్

**రెండవ బహుమతి పొందిన కథ**

ఎం .కారుణ్యకుమార్

“చంద్రుడు ఎలా పుట్టాడు అనుకున్నావు!.. చంద్రుడు పుట్టింది భూమి నుండే.. చాలా లక్షల సంవత్సరాల క్రితం ఒక పెద్ద గ్రహమంత పరిమాణం లో వున్న వస్తువు వచ్చి భూమిని ఢీ కొట్టింది. కారణంగా భూమి నుండి వేరైన ముక్కలన్నీ ఒక్కదగ్గర చేరి చంద్రుడు గా రూపుదిద్దుకుంది.”అని తన ముందు వున్న చందన్ తో చెప్పాడు దినకర్.

దినకర్ చెప్పింది విని ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేస్తూ చూస్తున్నాడు చందన్.చందన్ దినకర్ పక్కింటిలో ఉండే పిల్లాడు. ఖాళీ సమయాల్లో దినకర్ దగ్గరకు వచ్చి సైన్స్ సంబంధించి విషయాలు తెలుసుకుంటుంటాడు.. దినకర్ ఒక శాస్త్ర వేత్త .చందన్ అడిగే ప్రశ్నల కు అలుపు లేకుండా సమాధానాలు చెప్తుంటాడు. పూర్తిగా విశదీకరించి చెప్పడం తనకు అలవాటు. అన్నీ ఓపికగా విన్న చందన్..

“సరే...మరి దెయ్యాలు ఉన్నాయా లేవా అంకుల్?..”అని అడిగాడు. చందన్ ప్రశ్నకు ఆలోచనలో పడ్డాడు దినకర్.





# సాహితి సామ్రాట్ కథలు

"నాకు తెలిసి లేవు రా. అదంతా మన భ్రమ.."అని చెప్తూ .. "సరే మళ్ళీ మాట్లాడుదాం.." అని అన్నాడు.

ఇంకా ఏదో అడగాలి అనుకున్నాడు చందన్. కానీ దినకర్ అక్కడ నుండి లేచి లోపలకు వెళ్ళడం తో అక్కడ నుండి వెళ్లిపోయాడు.

మెల్లగా తన లాకర్ దగ్గరకు వెళ్ళి అందులో వున్న ఒక వస్తువును తీసాడు.

చూడటానికి అరచెయ్యి పరిమాణం కలిగి ఉంది...

దానికి ఒక చిన్న స్క్రీన్.. ఒక పచ్చ ,ఒక ఎరుపు రంగు బటన్స్. పక్కగా నాలుగు బటన్స్ వున్నాయి... దాన్ని చూస్తూ ..దానిపై వున్న పచ్చ రంగు బటన్ నొక్కడం తో అది ఆన్ అయ్యింది.. 'నో మ్యాటర్ పౌండ్' అని ఆ స్క్రీన్ మీద కనిపిస్తూ వుంది...


"ఇది నాకు వాడు ఇచ్చి చాలా రోజులు గడుస్తున్నాయి" అని అనుకుంటూ ఆ రోజు జరిగిన సంఘటన గుర్తు చేసుకున్నాడు..

"ఏంటి రా నాస్తికుడా ఎలా వున్నావు?.."అని వినిపించడం తో ,ఒక్కసారిగా తన గుమ్మం వైపు చూసాడు దినకర్..

"రేయ్ , అస్తికుడా. నువ్వా ....

ఏంటి సడెన్ సర్ప్రైజ్...

ఎలా వున్నావు .."అంటూ వెళ్ళి కౌగలించుకున్నాడు దినకర్ తన స్నేహితుడు మోహన్ ను..



ఒకరు దైవాన్ని నమ్మే వ్యక్తి. ఇంకొకరు నమ్మని వ్యక్తి ...దాని కారణంగా అస్తికుడు,నాస్తికుడు అని పిలుచుకుంటుంటారు..

"ఈ రోజు స్పెషల్ కదా అందుకే వచ్చాను."అని మోహన్ అనడంతో,

"ఈ రోజా ..ఏమిటా స్పెషల్.."అని అయోమయంగా ముఖం పెట్టి అడిగాడు దినకర్..

"అరే అయోమయం. ఈ రోజు ఫ్రెండ్షిప్ డే. మరిచిపోయావా?.."అని అంటూ తనతో తెచ్చిన ఫ్రెండ్షిప్ బ్యాండ్ తీసి దినకర్ చేతికి కట్టాడు.

సంతోషం తో పొంగిపోతూ.. "చాలా థాంక్స్ రా...నువ్వెనా గుర్తుంచుకొని ప్రతి ఏడాది వస్తావు. సంతోషం...నీ వర్క్ ఎలా సాగుతుంది...మళ్ళీ ఏదైనా కొత్త పరికరం కనిపెట్టావా?.." అని కుతూహలం తో అడిగాడు దినకర్..

"పని అలా సాగుతుంది..

ఇక కనిపెట్టడం మాటకు వస్తె ఒక పరికరం కనిపెట్టాను."

అని అంటూ ఒక డివైస్ తీసి దినకర్ ముందు వుంచాడు.

ఆశ్చర్యంతో చూస్తూ.. "భలేగా వుంది రా!. దేనికి పనికి వస్తుంది ఇది?."అని అడిగాడు దినకర్.

"దయ్యాలను పసిగడుతుంది."అని సమాధానం ఇచ్చాడు మోహన్. ఒక్కసారిగా నవ్వుతూ.. "ఏంటి రా నీకు పిచ్చా. అసలు లేని వాటిని ఇది ఎలా పసిగడుతుంది.."అని అన్నాడు దినకర్. "అలా అనకు రా మనకు మించిన శక్తి ఏదో వుంది. అదే అంతా నడిపిస్తుంది అని నా నమ్మకం. అలాగే ఈ దయ్యాలు అన్నవి నా దృష్టిలో ఒక నెగెటివ్ ఎనర్జీ.."అని అన్నాడు మోహన్. "సరే ఏదో ఆనందం కోసం కనిపెట్టవు ..కానీ ఈ విషయం ఎవరికీ చెప్పకు ..నీకు పిచ్చి పట్టింది అనుకుంటారు."అని అన్నాడు దినకర్... "కనిపెట్టడమే కానీ ఇది ఇప్పటి వరకు దేన్నీ డిటెక్ట్ చేయలేదు...నువ్వు దీన్ని చూసి సరిచేస్తావా?.."అని అడిగాడు మోహన్...

"చూస్తాను లే..."అని దాన్ని తీసుకొని పక్కన పెట్టాడు.

"ఇవిగో దానికి సంబంధించిన ప్రోగ్రాం వివరాలు."అని వాటిని కూడా దినకర్ కు అందించాడు.. "సరే సరే తప్పకుండా చూస్తాను."అని చెప్పి వాటిని కూడా భద్రంగా దాచాడు. ఒక్కసారిగా గతం నుండి బయటకు వచ్చాడు....

"ఇప్పటికి వాడు నన్ను కలిసి రెండు సంవత్సరాలు అవుతుంది. వాడి ఫోన్ కూడా పనిచేయడం లేదు.. ఎన్నో సార్లు నాకు సహాయంగా నిలిచిన మంచి మిత్రుడు.. నాకు వున్న బిజీ కారణంగా వాడిని కలవ లేక పోయాను... వాడి దగ్గరకు ఎలాగైనా వెళ్ళాలి.. బహుశా వాడు వాళ్ల ఊరిలో వుంటాడు.. వాడితో



ఒకసారి వాడి ఇంటికి కూడా వెళ్ళాను.. వాళ్ల అమ్మగారు నా పైన చాలా ప్రేమ కురిపించారు. మరిచిపోలేను ఆ క్షణాలు.. రేపే ప్రయాణం మొదలుపెట్టాలి.. వాడి ఊరు చేరుకోవాలి అంటే చాలా ప్రయాణం చేయాల్సి వుంటుంది..."అని అనుకుంటూ ప్రయాణం కు ఏర్పాట్లు చేసుకున్నాడు...

మరుసటి రోజు బయలుదేరి సాయంత్రం కు ఆ ఊరు వెళ్ళాల్సిన బస్సు కోసం అక్కడ వున్న ఎంక్వైరీ అతన్ని అడిగాడు....

" ఆ ఊరుకు వెళ్ళాల్సిన బస్ ఒక గంట ఆలస్యంగా వస్తుంది." అని అతను చెప్పాడు.

ఇక్కడ వుండడానికి కూడా సరైన సౌకర్యం లేదు. ఎలాగైనా సరే వచ్చిన బస్సు ఎక్కి వాడి దగ్గరకు వెళ్లిపోవాలి అని అనుకున్నాడు దినకర్.

ఒక గంట సమయం తర్వాత ఆ బస్సు వచ్చింది.. బస్సు రద్దీగా వుంది. చూసి కంగారు పడ్డాడు. తప్పదు అనుకుంటూ మెల్లగా ఒక్కొకర్ని తోసుకుంటూ బస్సు ఎక్కాడు..

సరిగ్గా గంట ప్రయాణం తర్వాత తన మిత్రుడు ఊరు దగ్గర దిగాడు...

ఒక్కసారిగా చుట్టూ చూసి కంగారు పడ్డాడు..

అంతా చీకటిగా వుంది. ఏమి కూడా కనిపించడం లేదు..

"కొంపతీసి ఈ బస్సు వాడు నన్ను మధ్యలో దింపేయలేదు కదా."అని అనుమాన పడ్డాడు.బాగా చూసే సరికి అక్కడ కంకర రోడ్డు మార్గం కనిపిస్తుంది..

అయితే వాడు కరెక్ట్ గానే దింపాడు.. ఈ చీకటికి నాకు ఏమి కనిపించలేదు. ఇక్కడ నుండి కొంత దూరం వెళ్తే వాడి ఇల్లు వస్తుంది.. ఎన్ని సంవత్సరాలు అయినా ఈ ఊరు గతి ఇంకా మారలేదు అనిపిస్తుంది. సర్లే అనుకుంటూ ముందుకు సాగుతున్నాడు.. అంతా చీకటిగా వుంది.. ఎవరూ కనిపించడం లేదు ఎవరైనా వస్తె బాగున్న అనుకుంటూ ముందుకు కదులుతున్నాడు. ఇంతలో ఎదురుగా ఎవరో వ్యక్తి వస్తున్నట్టు అనిపిస్తుంది..

ఒక రెండడుగులు దూరం లో ఆ వ్యక్తి వున్నాడు అనగా అతని వేసుకున్న పెర్ఫ్యూమ్ వాసన వస్తుంది.

"ఇది కచ్చితంగా వాడు వాడే పెర్ఫ్యూమ్....

కచ్చితంగా వాడు అయ్యి వుంటాడు."అని అనుకుంటూ

"రేయ్ మోహన్.."అని అన్నాడు దినకర్..

సవరించిన గొంతు తో.."అవును మీరు ఎవరు?.."అని మెల్లగా ఆ స్వరం వినిపించింది. "హమ్మయ్య. మొత్తానికి నువ్వే ఎదురు పడ్డావా. నేను రా దినకర్ ను. నీ దగ్గరికే వచ్చాను.." "హా నువ్వా..."

"అదేంటి రా అలా అంటావు? ఇన్నాళ్లకు నీ దగ్గరకు వస్తె.. దూరంగా వుండి మాట్లాడుతావు ఏమిటి...దగ్గరకు రా.." "లేదు నాకు కొంచం ఆరోగ్యం బాగాలేదు అందుకే దగ్గరకు రాను...పదా వెళ్దాం." "అందుకేనా నీ గొంతు మారింది!.. సరే పదా"అని అంటూ ముందుకు నడుస్తున్నాడు. "అరేయ్ నువ్వు అప్పుడు ఇచ్చావు కదా ఆ పరికరం పనిచేయడం లేదు. నేను చూసాను." "అవును నువ్వు చెప్పేది నిజం అలాంటి పనికి మాలిన దాని కోసం సమయం వెచ్చించకుండా ,ఇంకా వేరే దానికి ఏ యాక్సిడెంట్ అవ్వకుండా వుండే విధంగా పరికరం కనిపెట్టి వుంటే బాగుండేది...ఒక ప్రాణాన్ని నిలబెట్టే అవకాశం దొరికేది." "పోనీలే రా నువ్వు ఎన్ని మంచి ఆవిష్కరణలు చేశావు. ఇదే ఫెయిల్ అయ్యింది. దానికి బాధపడటం ఎందుకు. సరే ఇప్పుడు ఏమి చేస్తున్నావు." "నేను పని మానేసి రెండు సంవత్సరాలు అవుతుంది.." "మరి నా దగ్గరకు కూడా రాలేదు?." "ప్రయత్నం చేశాను కానీ అవ్వలేదు..." "అయితే అమ్మ దగ్గర వున్నావు అన్నమాట..." "అవును ఆవిడ దగ్గరే వున్నాను..."

ఇంతలో ఏవో కుక్కల అరుపులు వినిపించాయి.. చూసే సరికి రెండు కుక్కలు తన వెంట పడి మొరుగుతున్నాయి. వాటిని తరిమేసిన తర్వాత పక్కకు చూసాడు.మోహన్ కనిపించక పోవడం తో,

"వీడు ఎప్పుడూ ఇంతే... మధ్యలో వదిలేసి వెళ్ళిపోతాడు...పోనీలే





# సాహితి సామ్రాట్ కథలు

వీడి ఇంటికి నేనే వెళ్ళలేనా..
ఊరు వచ్చేసాను...వాడి ఇల్లు
ఎక్కడ..''అని అనుకుంటూ
ముందుకు వెళ్తూ, మోహన్ ఇల్లు
ఎక్కడ అని అడిగాడు... ఒకతను
ఆ ఇల్లు చూపించాడు. నేరుగా ఆ
ఇంటి దగ్గరకు వెళ్ళాడు. దిగులుగా
కూర్చున్న ఆమె ను చూసాడు..
"అమ్మ" అని అంటూ ఆమె ను
పిలిచాడు.

ఎవరు అన్నట్టుగా చూసింది ఆవిడ..

"నేను అమ్మ దినకర్..


మోహన్ మిత్రుడు ను..''అని
చెప్పాడు. ఆమె దినకర్ ను గుర్తు
పట్టింది. ఒక్కసారిగా పైకి లేచి
కౌగలించుకొని ఏడ్చేసింది...

మళ్ళీ కళ్ళు తుడుచుకుంటూ..
"రా నాయనా లోపలికి..''అని
తీసుకెళ్లింది.. లోపలికి అడుగు
పెట్టిన దినకర్ ఒక్కసారిగా ఉలిక్కి
పడ్డాడు ఎదురుగా వున్న మోహన్
పటానికి దండ వేసి వుండటం
చూసి..

"అమ్మ! ...మోహన్??.."

"మోహన్ మనల్ని విడిచి
వెళ్లిపోయాడు బాబు...రెండు ఏళ్ళు
అవుతుంది యాక్సిడెంట్ జరిగి
ప్రాణాలు పోయాయి.చివరి చూపు
కూడా దక్కే అవకాశం లేకుండా
పోయింది.''అని ఏడుస్తూ అంది.

దినకర్ కు మాటలు రావడం
లేదు. ఒక్కసారిగా గుండెలో
వేగం పెరిగింది. చెమటలు
పడుతున్నాయి... అప్పుడే తన



బ్యాగులో ఏదో శబ్దం
వస్తుంది. తీసి చూసే సరికి
డిటెక్టర్ నుండి ఆ శబ్దం
వస్తుంది... డిటెక్టర్ లో ఒక లైట్
వెలుగుతూ శబ్దం వస్తుంది.
స్క్రీన్ మీద ఒక వేవ్ లాంటి
గ్రాఫ్ వుంది.....రి బ్యాక్ చేసి
చూసే సరికి రికార్డు అయిన
నాలుగు గ్రాఫ్ లు ఉన్నాయి.
సమయంతో సహా. ఎప్పటి
నుండో ఇది అరుస్తుంది కానీ
నాకు ఇప్పుడు వినిపించడం
ఏమిటి అని అనుకున్నాడు.
ఒక్కసారిగా ఏడుపు వచ్చింది
దినకర్ కు, మిత్రమా అందుకేనా
నీ స్వరంలో ఏదో తెలియని
బాధ. నీకు జరిగిందంతా
నాతో పరోక్షంగా చెప్పావా,
ఇన్నాళ్ళు మనకి తెలియని శక్తి
ఏదో వుంది అంటే నమ్మలేక
పోయాను అనుభవ పూర్వకంగా
తెలుసుకున్నాను. అనుకొని
సంఘటనగా ఎదురైన
అనుభవాలకు సాక్ష్యం ఏమి
ఉండదు కదా. నీ ప్రయోగం
విఫలం కాలేదు మిత్రమా,
ఇది సఫలం అయ్యింది. దీన్ని
ఉపయోగించి దయ్యాలు
,భూతాలు అని మాయమాటలు
చెప్పి జనం దగ్గర డబ్బు
గుంజుతున్న వాళ్ల పని పడతాను
అని మనసులో అనుకున్నాడు.
"అయ్యా సంతోషం...నువ్వేనా
ఈ అమ్మకోసం ఇంత దూరం
వచ్చావు..''అని ఆమె అంది.

"అయ్యో ,ఎలా మరిచి పోతాను
అమ్మ మిమ్మల్ని..

మిత్రుడు లేడు అని నాకు
ఇప్పుడే తెలిసింది. మీ బాధ్యత
నాది. ప్రతి నెలా మీకోసం వస్తాను
ఇక్కడికి..

మీరేమి దిగులు పడకండి...''అని
ప్రేమ తో అన్నాడు దినకర్.

"ఆ మాట చాలు అయ్య. ఈ
ముసలి ప్రాణానికి భరోసాగా
వుంటుంది..''అని సంతోషం తో
ఆమె అంది..

★★★





కథ

# డాడీస్ గిఫ్ట్

శింగిరాజుశ్రీనివాసరావు

”డాడీ..చూడండి మీరిచ్చిన బహుమతి వెనుక ఏమని వ్రాయించానో” అని తండ్రి కపర్దిని బలవంతంగా బయటకు తీసుకువచ్చి మోటరుసైకిల్ ముందువైపు చూపించాడు చింటూ.

“ఏమని వ్రాయించావురా..’కొత్తగా లైసెన్సు వచ్చిన చోదకుడిని. ఎదురు వచ్చే వాళ్ళు కాస్త తప్పుకోండి’ అని వ్రాయించావా” కొడుకు వెంట నడుస్తూ అడిగాడు కపర్ది.

“జోకులు వేయకుండా ముందు వచ్చి చూడండి డాడి”

“అబ్బ..వస్తున్నారా..కాస్త నిదానించు”

“ఇప్పుడు చూడండి” అంటూ కపర్ది భుజాన్ని తట్టాడు చింటు

ఏమిటా..అంటూ చూశాడు కపర్ది. “డాడీస్ గిఫ్ట్” అని వ్రాసి ఉంది మోటరుసైకిల్ ముందువైపు.

“ఇదేమిటిరా..డాడీస్ గిఫ్ట్ అని వ్రాయించావేమిటి” ఆశ్చర్యంగా అడిగాడు కపర్ది.





“అవును డాడీ..మీరు దీన్ని నా పుట్టినరోజుకు కానుకగా ఇచ్చారు. ఇక్కడే కాదు డాడి..వెనుక నెంబరు ప్లేటు మీద కూడ వ్రాయించాను. ఐ లవ్ యూ డాడీ” అని కపర్దిని ముద్దు పెట్టుకున్నాడు చింటూ.

“ఎందుకురా అలా..ఎంచక్కా ఏ దేవుడి పేరో వ్రాయించక”

“నాకు మీరే దేవుడు డాడి..మీ తరువాతే ఏ దైవమైనా” అన్న కొడుకు మాటలకు మనసులో పొంగిపోయాడు కపర్ది.

“అయినా నేను కొనిచ్చానని ఊరంతా తెలియాలా.. నీకు కొత్తగా డ్రైవింగు లైసెన్సు వచ్చింది. కాస్త డ్రైవింగు అలవాటుపడేదాక మెయిన్ రోడ్ లో వెళ్ళకుండా పక్కదారిలో నుంచి వెళ్ళు” అని కొడుకు భుజం తట్టాడు కపర్ది.

“ఓకె డాడి..అమ్మకు కూడ చెప్తా” అంటూ లోపలికి వెళ్ళాడు చింటూ.

కపర్ది, మధులికల ఏకైక సంతానం మహీధర ఉరఫ్ చింటూ. ఇంజనీరింగు చదువుతున్నాడు. ఎంట్రన్సు పరీక్షలలో మంచి ర్యాంకు సంపాదించి ఏ డొనేషను అవసరం లేకుండా మంచి కాలేజిలో సీటు సంపాదించడమేకాక, మంచి మార్కులతో చదువు కొనసాగిస్తున్నాడు. కొడుకు తన మీద భారాన్ని భారీగా తగ్గించిన సందర్భంగా మోటారుసైకిలు కొనిచ్చాడు కపర్ది. బండి కొనివ్వొద్దని, విలాసాలకు అలవాటు పడితే చదువు మీద శ్రద్ధ తగ్గుతుందని, మధులిక ఎంత మొత్తుకున్నా వినకుండా, కొడుకుకు సర్ప్రైజ్ గిఫ్టుగా మోటరుసైకిలు కొనిపెట్టాడు కపర్ది. తండ్రికి తనమీద ఉన్న ప్రేమకు పొంగిపోయి, తన వాహనం మీద “డాడీస్ గిఫ్ట్” అని వ్రాయించుకున్నాడు మహీధర.

“అబ్బబ్బ..ఏంట్రా గొడవ. పొయ్యిమీద పులుసు పెట్టానురా” అంటూ చింటూతోపాటు వచ్చింది మధులిక.

“చూడమ్మా..బండి మీద ఏం వ్రాయించానో” అని చూపించాడు.

“ఎంతయినా నాన్న కూచివి కదా నువ్వు..అందుకే అలా వ్రాయించావు. సంతోషించాంగాని కాస్త జాగ్రత్తగా బండి నడపరా. అసలే కొత్తగా లైసెన్సు వచ్చినవాడివి . కాలేజికి ఎప్పటికంటే ఒక అరగంట ముందే బయలుదేరి చిన్నగా వెళ్ళు. పక్కవాళ్ళతో పోటీపడకు. ఇరవై కిలోమీటర్ల వేగాన్ని మించి వెళ్ళకు” అంటూ బిడ్డకు జాగ్రత్తలు చెప్పింది మధులిక.

“ఇంకానయం. బండిని నడిపించుకుంటూ కాలేజి వరకు వెళ్ళమనలేదు. వాడు నా కొడుకే. నాలాగే గేరు మార్చకుండా బండిని నడపగలడు. అయినా వాడికేమైనా డ్రైవింగు కొత్తా. నాకు చెప్పకుండా ఎన్నిసార్లు నా బండిని తీసుకెళ్ళలేదు. వాడి ఫ్రెండ్స్ స్కూటీల నుంచి బుల్లెట్ల వరకు వీడు స్వారీ చేయని వాహనం లేదు. అన్నీ తెలిసే వీడికి మోటరుసైకిలు కొనిపెట్టాను” అని గర్వంగా చెప్పాడు కపర్ది.

“దటీజ్ మై డాడ్. టెన్షను పడకు మమ్మీ. నేనేమీ రేసింగులకు వెళ్ళనులే. కాలేజీ వరకే కదా వెళ్ళేది. జాగ్రత్తగా వెళ్తాలే” అని తల్లి భుజంతట్టి ధైర్యం చెప్పాడు చింటూ.

“చింటూ..అన్ని రోజులు మనవి కావు. మన జాగ్రత్తలో మనం ఉండాలి. మనం జాగ్రత్తగా వున్నా మన పక్కవాడు జాగ్రత్తగా ఉండాలని లేదుగా. చిన్నగా వెళ్ళినంతమాత్రాన వచ్చే నామోషి ఏమీ లేదు. నా మాట విని చిన్నగా వెళ్ళరా” బ్రతిమలాడినట్లు చెప్పింది మధులిక.

“ఒరేయ్ చింటూ..అమ్మ చెప్పింది నిజమే. ఎందుకైనా మంచిది చిన్నగానే వెళ్ళు. కొత్తబండి కదా.. మన జాగ్రత్తలో మనం ఉంటే మంచిది” అన్నాడు కపర్ది.

“ఓకే డాడ్..సరే మమ్మీ. నేనిప్పుడే వస్తాను” అని వెళ్ళాడు చింటూ.

“ఇదిగోండి వాళ్ళది యువరక్తం.. కాస్త అలుసిస్తే అదుపు లేకుండా వెళ్తారు. అందుకే వాణ్ణి మరీ పొగడకుండా బండిని జాగ్రత్తగా నడపమనండి. తరువాత అనుకోని ప్రయోజనం ఉండదు” అని భర్తతో చెప్పి వంటగదిలోకి పరిగెత్తింది మధులిక.

“తల్లిప్రేమ” అని నవ్వుకున్నాడు కపర్ది





## సాహితి సామ్రాట్ కథలు

★★★★★★

"మధు..మధు..చింటూ ఎక్కడే.. ఉదయం నుంచి కనపడడం లేదు" దంతధావనం చేసుకుని వంటగదిలోకి వచ్చి భార్యను అడిగాడు కపర్ది.

"ఇవాళ అడుగుతున్నారా మీరు.. వాడు ఎప్పటి నుంచో ఉదయం అయిదు గంటలకే లేచి బయటకు వెళుతున్నాడు. వాళ్ళ స్నేహితులతో కలిసి ఎవరో లెక్చరర్ దగ్గరికి ట్యూషను చెప్పించుకుంటున్నారట. మీరు బండి కొనిచ్చినదాక వాళ్ళ ఫ్రెండు వచ్చి తీసుకువెళ్ళేవాడు. ఇప్పుడు వాడి బండి మీద వాడే వెళుతున్నాడు"

"అవునా..మరి అయిదు గంటలకా.. మంచు బాగ పడుతున్నది కదే.. బండి మీద వెళ్ళడం కష్టం. రేపటినుంచి ఆటోలో వెళ్ళమని చెప్పు" అని భార్య ఇచ్చిన కాఫీ తీసుకుని హాలులోకి వెళ్ళాడు కపర్ది.

ఎనిమిది గంటలు అవుతుండగా వచ్చాడు చింటూ. అతడిని వెన్నంటి చింటూ ఈడు ఉన్న కుర్రాడు వచ్చారు.

"డాడీ..మా ఫ్రెండ్ ఈప్సిత్" అని తండ్రికి పరిచయం చేశాడు చింటూ.

"నమస్కారం బాబాయి గారు"

"నమస్తే బాబు. దీర్ఘాయుష్మాన్ భవ. అందరూ 'అంకుల్' అని ఆంగ్లపదాన్ని ఉపయోగించి పిలుస్తుంటే, నువ్వేమిటి సంప్రదాయబద్ధంగా 'బాబాయి' అని పిలుస్తున్నావు. నేటితరంలో కూడ నీలా పద్ధతిగా పిలిచేవారు నాకింత వరకు ఎవరూ కనిపించలేదు..నా కొడుకుతో సహా"

"మా ఇంట్లో ఎవరూ ఎవరినీ అంకుల్, ఆంటీ, బ్రో అని పిలవరు. మన పూర్వీకులు పిలిచిన పిలుపులే పిలుస్తాం. మా నాన్నకు అలా ఆంగ్ల పదాలతో పిలవడం ఇష్టం ఉండదు. ఆ పిలుపులు మనుషులను దూరం పెడతాయే తప్ప, దగ్గర చేయలేవు అంటారు"

"మంచి అలవాటు చేశారు మీ నాన్నగారు. చింటూ నువ్వు కూడ నేర్చుకో. ఇకనుంచి డాడీ, మమ్మీ అని కాకుండా నాన్న, అమ్మ అని ప్రేమగా పిలు. అలాగే నిలబడ్డావు. కూర్చో బాబు"

"పర్వాలేదు బాబాయి గారు..నేను ఇంటికి వెళ్ళి తయారయి కాలేజికి వెళ్ళాలి కదా. రేపు కలెక్టరేటు ఆవరణలోని ఆడిటోరియంలో చిన్న సమావేశం ఉన్నదట. మా నాన్నగారు కలెక్టరు గారి పర్సనల్ అసిస్టెంటుగా పనిచేస్తారు. ఈ సమావేశానికి మిమ్మల్ని ఆహ్వానించమని ప్రత్యేకంగా నన్ను పంపారు. నాన్నగారు కూడ రావాలనుకున్నారు. కానీ కలెక్టరు గారు క్యాంపుకు వెళ్ళాలి వెంటనే రమ్మనేసరికి నేను ఒక్కడినే వచ్చి మిమ్మల్ని ఆహ్వానించవలసి వచ్చింది. మీరు తప్పక రావాలి. అక్కడి కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు మా స్నేహితులమే చేస్తున్నాము. రేపు కాలేజికి మేమంతా సెలవు పెట్టేశాం. వస్తాను బాబాయి గారు"

"అవునా..తప్పకుండా వస్తాను. ఇంతకూ సమావేశం అజెండా తెలుసా?"

"ఎవరికో అభినందన సభ అట. మాకు కూడ పూర్తి వివరాలు తెలియవు. కానీ చాలా ముఖ్యమైన సమావేశమట. మీరాక తప్పనిసరి అని చెప్పమన్నారు మా నాన్నగారు"


"సరే..వస్తాను బాబు"

"ఉంటానండీ" అని నమస్కరించి వెళ్ళిపోయాడు ఈప్సిత్. కపర్దికి ఆ కుర్రాడు సంస్కారానికి బ్రాండ్ అంబాసిడర్ లా కనిపించాడు.

'ఇంతకూ ఎవరికి అభినందన సభ' అని కొడుకును అడగబోయి, 'తెలిసుంటే చెప్పేవారు కదా' అని అనుకున్నాడు కపర్ది.

★★★★★


కలెక్టరేటు బయట స్కూటరు పార్క్ చేసి ఆడిటోరియం వైపుకు దారితీశాడు కపర్ది. తండ్రి కనిపించగానే వెళ్ళి అతనిని తోడ్కొని వచ్చి ముందు వరుసలో కూర్చోబెట్టాడు చింటు. అక్కడే తిరుగుతున్న తన స్నేహితులు వర్ధన్, మైత్రేయలను కూడ తండ్రికి పరిచయం చేశాడు. ఇంతలో ఈప్సిత్ తండ్రి విష్ణుశర్మ వచ్చి తనను తాను పరిచయం చేసుకున్నాడు. సభ ప్రారంభమయింది. ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి మహేంద్రవర్మ గారు వచ్చారు. విష్ణుశర్మగారు వేదిక మీదకు కొందరు పుర ప్రముఖులను ఆహ్వానించారు. తరువాత కలెక్టరు సతీష్ ధావన్ గారి అధ్యక్షతన సభ





ప్రారంభమయింది.

“ఆహూతులకు, ఆహ్వానితులకు నా నమస్కారములు. ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం మన జిల్లా కేంద్రాన్ని స్వచ్ఛత, పరిశుభ్రతలో ప్రభుత్వం ప్రథమ బహుమతికి ఎంపిక చేసింది. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర బృందం మూడు సార్లు పరిశీలన కోసం ఇక్కడకు రావడం జరిగింది. మన కేంద్రంతో పాటు మిగిలిన అన్ని జిల్లా కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర బృందం, మన కేంద్రానికి ప్రథమ బహుమతిని ప్రకటించింది. ఈ బహుమతి మనకు రావడానికి కారణమైన నలుగురు యువకులను సన్మానించడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాము. నేను కలెక్టరుగా రిపోర్టు చేసిన తరువాత ఒకరోజు నా దగ్గరికి నలుగురు యువకులు వచ్చారు. వారు ఈ పట్టణంలో వీధుల వెంట పేరుకుపోయిన చెత్తను, మునిసిపాలిటీ వారి నిర్లక్ష్యాన్ని నాకు తెలియజేశారు. అంతేగాక ఊరి చివరి కాలనీలలో కాలువలు సరిగా త్రవ్వకపోవడం వలన అపరిశుభ్రత ఎక్కువయిందని, దానివలన అంటురోగాలు ప్రబలుతున్నాయని, వ్యాధిగ్రస్తులు ఎక్కువయితే ఆసుపత్రులు కూడ సరియైన వైద్యం చేయలేరని, కాస్త పరిశుభ్రత విషయంలో శ్రద్ధ చూపమని కోరారు. వారు నలుగురు ఇంజనీరింగు విద్యార్థులే. వారు నివసించే ఊరిపట్ల వారికున్న శ్రద్ధ, పరిశుభ్రత కోసం వారు పడే



తపన నాకు నచ్చింది. నేను వెంటనే వారి మాటలకు స్పందిస్తూ, ప్రభుత్వంతోపాటు మీరు కూడ చేతులు కలిపితే అదేమి పెద్దపని కాదని చెప్పాను. వారితోపాటు వివిధ కాలేజిలలోని విద్యార్థులను కూడ కొందరిని కలుపుకుని పది బృందాలుగా ఏర్పడి కాలనీలకు వెళ్ళి అక్కడి వారిని ఎడ్యుకేట్ చేయమని అడిగాను. వారికి కావలసిన అన్ని సదుపాయాలను ప్రభుత్వమే కల్పిస్తుందని చెప్పాను. దానికి వారు తమ అంగీకారాన్ని తెలిపారు. నేను ప్రజలకు పరిశుభ్రత గురించి వివరించమంటే, వీరు మరికొంత ముందుకు వెళ్ళి, ఉదయాన్నే అయిదు గంటలకు బయలుదేరి తమ బృందాలతో కాలనీలకు చేరి శ్రమదానం చేసి, ఆ కాలనీవాసులను అందులో భాగస్వాములను చేసి ఈ కేంద్రం ఈరోజు స్వచ్ఛతకు, పరిశుభ్రతకు ఒక నమూనా అయేలా రూపుదిద్దారు. ప్రభుత్వం నుంచి మేమిచ్చిన సహకారాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా కేంద్రానికి సరికొత్త సొగసులను ఇచ్చారు. ప్రతి ఇంటిముందు ఒక మొక్క నాటేలా అందరినీ ప్రోత్సహించారు. ‘యువతరం చెడు అలవాట్లకు బానిసయింది, మత్తుమందులు సేవిస్తున్నది, నాగరికత పేరుతో పబ్బుల వెంట తిరుగుతున్నది’ అనే వారికిది చెంపపెట్టు. వారికి సరియైన మార్గాన్ని నిర్దేశించి ప్రోత్సహిస్తే యువతరం దేశపు రూపురేఖలనే మారుస్తుంది అని చెప్పడానికి ఈ యువకులే ఉదాహరణ. వీరిలో ఇంతగా సమాజం మీద ప్రేమ కలగడానికి కారణం వారి తల్లిదండ్రుల పెంపకమే. ఈప్సిత్ తండ్రి విష్ణుశర్మ నా దగ్గరే పనిచేస్తున్నారు. సంప్రదాయానికి, మంచితనానికి పెట్టింది పేరు. ఇక మహీధర తండ్రి కపర్ది గారు ఇప్పటికి ఇరవై సార్లు రక్తదానం చేశారుట. ఇక వర్దన్ తండ్రి పేదల డాక్టరు కోదండరామయ్యగారు. ఈరోజులలో కేవలం పది రూపాయలు కన్సల్టెన్సీ ఫీజు తీసుకుంటున్న ఏకైక డాక్టరు ఆయన. ఇక మైత్రేయ తల్లి గారు అనాథాశ్రమాన్ని నడుపుతున్నారు. ఇలా వారంతా సమాజసేవలో నిమగ్నమైన వారు కనుకనే, వారి వారసత్వపు మంచితనం వీరిలోను ప్రతిధ్వనించింది. వీరేకాదు ఇందులో పాల్గొన్న ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు కూడ సమాజం పట్ల బాధ్యతగలవారేనని నా అభిప్రాయం. పిల్లలకు ఏ దేశనాయకులో, ప్రముఖులో మార్గదర్శకులు కారు. వారి తల్లిదండ్రులే మార్గదర్శకులు. వారి పెంపకం సరిగావుంటే ఏ చెడు అలవాటుకు పిల్లలు బానిసలు కారు. పిల్లలను కనడం కాదు, వారిని అనుక్షణం కనిపెట్టుకుని పెంచడం ముఖ్యం. అందుకే ఈరోజు ఈ నలుగురు యువనాయకుల బహుమానాలను వారితోపాటు వారి తండ్రులను కూడ వచ్చి అందుకోవలసినదిగా కోరుతున్నాను. పిల్లలకు జన్మనివ్వడం మీరు వారికిచ్చిన బహుమతి అయితే, మీకు మంచిపేరు తెచ్చిపెట్టడం పిల్లలు



మీకు ఇచ్చే బహుమతి. ఈ సందర్భంగా ప్రతి తల్లిదండ్రులకు నాది ఒక విన్నపం. మీ పిల్లల బాధ్యతను మీరు తీసుకుని వారిని దారి తప్పకుండా చూసుకుంటే, వారే ఈ సమాజాన్ని దారి తప్పకుండా గాడిలో పెడతారు. ఈ సందర్భంగా మన కేంద్రానికి ఇంతటి పేరు తెచ్చిన విద్యార్థులను అందరినీ అభినందిస్తూ మన జడ్జిగారి చేతుల మీదుగా బహుమతులు అందుకోవాలని కోరుకుంటున్నాను" అని తన ప్రసంగాన్ని ముగించారు సతీష్ ధావన్ గారు.


తరువాత నలుగురు యువకులతో పాటు వారి తండ్రులను కూడ వేదిక మీదకు పిలిచి వారిని సన్మానించి, బహుమతులు యిచ్చారు జడ్జిగారు. అందరి హర్షధ్వానాల మధ్య సభ ముగిసింది. కొడుకును మనసారా కౌగిలించుకుని తన ఆనందాన్ని తెలియజేశాడు కపర్ది.

"చింటూ..చాలా ఆనందంగా ఉందిరా. ఉదయాన్నే అయిదు గంటలకు వెళ్ళేది ఇందుకా. చెపితే వద్దంటామని అనుకున్నావు కదూ. ఇంత మంచిపనికి కాదంటామా. ఈరోజు నాకు పట్టలేని సంతోషాన్ని బహుమతిగా ఇచ్చావురా" కపర్ది కంటివెంట ఆనందబాష్పాలు.

"నాన్నా..నేలమీద నా ఉనికి, మీరు నాకు ఇచ్చిన బహుమతి. అందుకు ప్రతిగా నేను ఏ బహుమతి ఇచ్చినా దానిముందు అల్పమే. తల్లిదండ్రులకు బహుమతి ఇచ్చేటంత స్థితికి ఏ బిడ్డా చేరలేదు నాన్నా. మీకంట తడి రాకుండా చూడగలగడమొక్కటే మేము మీకు ఇవ్వగలిగిన అతి చిన్న బహుమతి" అంటున్న మహీధరను మరొక్కమారు గుండెకు హత్తుకున్నాడు కపర్ది.

అవును..ధరణి మీద ప్రతి బిడ్డ ఉనికి, తల్లితో కలిసి తండ్రి ఇచ్చే "డాడీస్ గిఫ్టే" మరి.

★★★★





కథ

# సక్సెస్ మంత్ర

నామని సుజనాదేవి

"మా ఆఫీసులో అందరూ చీరలు కొనుక్కుంటున్నారని నేనూ కొన్నాను. ఆ మాత్రం దానికి అలా విసుక్కుంటే ఎలా? ఒక వేయి రూపాయలు ఇవ్వడానికి అంత గింజుకుంటారెందుకు?"

"నేననే విషయం నువ్వెప్పుడూ అర్థం చేసుకోవు. నీకు ఎన్ని చీరలు బీరువాల్లో మురుగుతున్నాయి నువ్వే చెప్పు! అయినా మళ్ళీ ఈ నెలాఖరులో చీర తీసుకోవడం అవసరమా?"

"అవన్నీ పాత ఫాషిన్ అయిపోయాయి. కొత్త ఫాషన్ చీరలు, లేటెస్ట్ మాడల్స్ అన్నీ మా కొలీగ్స్ కొంటుంటే నేను మాత్రం ఊరుకోవాలా?"

"అదే అంటున్నా! అప్పుడు పాత మాడల్స్ అన్నప్పుడు, అన్ని చీరలు అప్పుడు ఎందుకు కొన్నావు? పైగా ఒక్క చీర కొనగానే అయిపోతుందా? దానికి జాకెట్ , ఫాల్, కొంగులు ఇవన్నీ కుట్టడానికి మరో ఐదు వందలు"

"అంటే అవి లేకుండానే కట్టుకోవాలా?""వేళాకోళంగా ఉందా? నేననేది నెలకో ఫాషన్ వస్తే, నెలకొకటి కొంటావా?"





"ఓయబ్బో! మీరు నెలకొకటి... నా కోసం కొంటారు? ఒక్క నెలలో వెయ్యి అడిగితేనే ఇంత రాద్ధాంతం! ఇక నెలకొకటి... ఓహ్... అయినా మీకు ప్రేమ ఉంటే కదా నామీద"

"అంత వెటకారం ఎందుకు? కొనలేదా? అయినా కొంటేనే ప్రేమ ఉన్నట్లా? అయినా ప్రస్తుతం చెల్లి పెళ్ళికి చేసిన అప్పే తీరలేదు కదా! అలాంటప్పుడు ఇలాంటి ఉల్టా ఖర్చు లెందుకు అన్నాను అంతే కదా!"

"మాట మార్చకండి. నేను చీరకు పెడితేనే నీకు ఉల్టా ఖర్చయ్యిందా? బయట చూడండి. ఒక్కొక్కరు భార్యలను ఎలా చూసుకుంటున్నారో?"

"అంటే నేను చూసుకోవడం లేదనా? అయినా అలా ఒకరితో ఎందుకు పోల్చుతావు? ఎవరి ఇష్టాలు, ఎవరి బడ్జెట్ లు వారివి. దుబారా ఎందుకన్నాను. ప్రస్తుతానికి అప్పు ఉంది కదా! అన్నాను. అంతే కదా! 'మనకు అనవసరమైనవి కొంటే, కొన్నాళ్ళకు మనకు అవసరమైనవి కొనకుండా అయిపోతామట'.. నువ్వు ఈ విషయం చదవలేదా?"

"ఆ! గొప్ప! మీకే చదువు వచ్చు. నాకేం వచ్చు? కేవలం దుబారా చేయడమే వచ్చు. అంతే కదా మీరనేది!"

"ఎందుకలా పెడార్థాలు తీస్తావు? చిన్న విషయానికి అంత రాద్ధాంతం చేస్తావెందుకు?"

"రాద్ధాంతం చేస్తున్నానా? అసలు రాద్ధాంతం ఎవరు చేస్తున్నారు? నేనా? మీరా?"

"ఎవరు చేస్తేనేం? ఉన్నవాళ్ళం ఇద్దరమే! ఇద్దరం సంపాదిస్తున్నాం. అయినా డబ్బు నెలాఖరుకి ఉండనే ఉండదు.సంసారం జానెడు, ఖర్చే బోలెడు"

"అవును, అనండి, నేనే రాద్ధాంతం చేస్తున్నాను. కేవలం ఒక చిన్న చీర కొన్నానని అంటే ఇంత రాద్ధాంతం చేసింది మీరు కాదూ?" ముక్కు చీదింది మీనాక్షి.

"ఈ మాత్రం దానికి ఏడుపు! ముక్కు చీదడం! అసలు నీ నోట్లో నోరు పెట్టాను చూడు దానికి నన్ను నేననుకోవాలి..."

"అయినా, బోడి చీర కొన్నందుకు ఇన్ని మాటలా? మీరేం డబ్బులు ఇవ్వక్కర లేదు. నేను సంపాదించడం లేదా? నా చీర నేను కొనుక్కోగలను"

"కొనుక్కోగలవు. నాకు తెలీదా ఏంటి? నేనన్నది నీదయినా నాదయినా ఒకటే కదా! బోలెడు చీరలుండగా మళ్ళీ ఎందుకు కొన్నావని?"

"అంటే, నా సంపాదన, నాకిష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టె అధికారం కూడా నాకు లేదా?"

"అయ్యో కర్మ, ఖర్మాని, నీతో పెట్టుకున్నా!"

"ఆ! అంత కర్మ అని తిడుతూ నాతో కాపురం చేయనక్కర లేదు. ఇన్ని మాటలు మీరన్నాక ఇక ఈ ఇంట్లో నేను ఒక్క క్షణం కూడా ఉండను. నాకేం తక్కువ? అందం లేదా? ఐశ్వర్యం లేదా? చదువు లేదా? ఉద్యోగం లేదా?"

## పాఠకులకు విజ్ఞప్తి

సుమతి సకుటుంబ వార పత్రికకు పాఠకులే మూల స్థంభాలు . మీరిచ్చే ప్రోత్సాహమే సుమతికి ఆయువు . మీరు కట్టే చందాలే సుమతికి ఆధరవు. అందుకనే పాఠకుల అభిప్రాయాలకు సుమతి ఎప్పుడు అత్యంత విలువనిస్తుంది. కావున సుమతి పాఠకులు తమ తమ అభిప్రాయాలను ఈ కింది మెయిల్ కు పంపండి . పాఠకుల కోసం ఇకనుండి ఒక పేజిని కేటాయించటం జరుగుతుంది. పాఠకుల అభిప్రాయాలతో పాటుగాpho-to కుడా ప్రచురించ బడును.

ఉత్తమ అభిప్రాయానికి రు 116 /- బహుమతిగా ఇవ్వ బడును . sumathi.salahaalu@gmail.com





"అన్నీ ఉన్నాయి. నాకు మాత్రమేం తక్కువ? నీకే అంత పొగరుంటే, మగవాన్ని నాకెంత ఉండాలి? వెళ్ళు!"

★★★★★★★★★★★★★★★

"మీనా! పండక్కి నువ్వు నీకు నచ్చిన చీర తీసుకో! చీరలాయన వచ్చాడు"

"నాకేం వద్దమ్మా! నాకు ఇంట్రస్ట్ లేదు"

"అదేంటే! చీరలు నీకిష్టం కదా! ఎందుకు తీసుకోవు?"

"....."

"సరే, నువ్వు వెళ్ళవయ్యా! నేను తర్వాత చెబుతాలే!" అనడంతో చీరలాయన వెళ్ళిపోయాడు.

"ఏంటే అమ్మాయి! వచ్చిన దగ్గర నుండి చూస్తున్నాను. ఉలకవు పలకవు. అల్లుడు రాలేదంటే, తర్వాత వస్తానన్నాడు అంటావు. చీరలాయన వచ్చాడు, చీరలు తీసుకోమంటే తీసుకోవు. పరధ్యానంగా ఉన్నావు... ఏంటి సంగతి?"

"అబ్బా! . అస్తమానూ నీ అరాలోకటి! సంగతేం లేదు గాని, పండగ దగర కొస్తున్నదని, నాన్న చీర తీసుకోమన్నా, తీసుకోకుండా ఇంటికి వచ్చిన చీరలాయనను, నువ్వు తీసుకోకుండా పంపించి వేసావెందుకమ్మా?"

"ఏం లేదు తల్లీ! పెట్టెలో బోలెడు చీరలున్నాయి. ప్రస్తుతానికి నాన్నకు బిజినెస్ సరిగ్గా లేదు. ఇది సీజన్ కూడా కాదు. ఆ విషయమే రోజూ చెప్పి బాధ పడుతున్నారు. నాకు తెల్సీ మళ్ళీ అనవసరపు ఖర్చు ఎందుకు పెట్టించాలి చెప్పు? పండక్కి ఏ చీర కట్టుకున్నా వెళ్ళిపోతుంది. కొత్త చీర కట్టుకోకపోతే ఎవరైనా కొడతారా?"

ఎప్పుడూ ఇంటికి వచ్చిన చీరలాయనను వట్టిగా పంపించని అమ్మ, ఈసారి కొత్తగా కనిపించింది మీనాక్షి కళ్ళకు.

★★★★★

"అదేంటమ్మా? అంతకు ముందు బంధువులందరితో పాటు, చుట్టూ ఉన్న వాళ్ళను కూడా పిల్చి మేకలు కోసి, లిక్కర్ పార్టీ పెట్టి చాలా గ్రాండ్ గా సెలబ్రేట్ చేసేవారు కదా, ఈ పోచమ్మ పండుగ. మరి ఇపుడు ఇంత సింపుల్ గా చేసారు?"

"అప్పుడు డబ్బులు బిజినెస్ లో బాగా వచ్చేవి. ఇప్పుడు ముగ్గురు బిడ్డల పెళ్ళిళ్ళు జరిపి అన్ని రకాల ఖర్చులలో పడి ఉన్నాం. ఇపుడు నాన్నకు కూడా ఇదివరకులా చేత కావడం లేదు. ఇలా దుబార ఖర్చు చేయకుండా, మాకు పెన్షన్ లా రావడానికి కొంత డబ్బు ఫిక్స్ చేసాం. ఇవ్వాల్టిది ఇప్పుడే నాలుకకు రాసుకుంటే ,రేపు ఎలా? అందుకే నెలకు ఇంత అని పొదుపు కూడా చేస్తున్నాం. మేమే చాలా ఆలస్యంగా మేలుకొన్నాం. మీరయినా ముందే మేలుకోండి"

అమ్మ మాటలు కొత్తగా అనిపించాయి మీనాక్షికి.

"అబ్బా! అమ్మా, కుళాయి నీళ్ళే కదా, గవర్నమెంట్ వాళ్ళే ఇస్తున్నారు కదా! ఎక్కువ తక్కువ పారబోస్తేనేం? ఎందుకు కోప్పడుతున్నావ్?"

"ఇప్పుడు మనం ఉన్నాయని ఎక్కువ దుబారా చేస్తే, భూగర్భ జాలం తగ్గి రేపు తర్వాతి తరాలు... అంటే నీ పిల్లల వరకొచ్చేసరికి అసలు నీరే లేకుండా పోతుంది. అది ఎంత నష్టం? ఏదయినా పొదుపు, మన జీవితానికి మదుపు..."


వెంటనే మీనాక్షికి భర్త శ్రీనివాస్ గుర్తొచ్చాడు.

★★★★★

'ఎందుకలా నీళ్ళు అనవసరంగా వృధా చేస్తావు?'

'ఇదేమయినా ఇంత డబ్బులకు ఇంత అని కొంటున్నామా? మున్సిపాలిటీ వాళ్ళే వదులుతున్నారు కదా! నేను ఎక్కువ పారబోస్తే మీకేం కష్టం?'

'నాకు కాదు. మన తర్వాత తరాలకు కష్టం. అవసరం లేకపోయినా ఎందుకు వృధా చేస్తావు?'







‘మీ మాటలు నాకేం  అర్థం కావు. కాని ఒక్కటి మాత్రం బాగా అర్థం అయ్యింది. నేనేం చేసినా మీకు నచ్చదని’

‘ఎందుకలా విపరీతార్థాలు తీస్తావు. ఎందుకు చెబుతున్నానో అర్థం చేసుకో వెందుకని?’

‘ఏం అర్థం చేసుకోవాలి? మొన్న గదుల్లో లైట్లు ఆఫ్ చేస్తూ కూడా అన్నింటిలో ఎందుకు వేసావని కోప్పడ్డారు. మీరింత పిసినారి అనుకోలేదు.’

‘మీనా! అది పిసినారి తనం కాదు. పొదుపు అంటారు.’

‘మీరు సమర్థించుకుంటూ దానికి అందంగా పేర్లు పెట్టుకోకండి’

‘అయ్యో! నీకెలా చెప్పేది? విద్యుత్తు ను అవసరం లేకుండా ఎవరూ లేకున్నా అలా గదుల్లో లైట్స్, ఫాన్స్ ఎందుకు అన్నాను, అంతే కదా’

‘కాదు.  నేను చేసే ప్రతీ పనిని మీరు టార్గెట్ చేస్తున్నారు’

‘అయ్యబాబోయ్! అంత పెద్ద పదాలు ఎందుకు గానీ, నీ ఇష్టం వచ్చినట్లు చేసుకోమ్మా’

భర్త శ్రీనివాస్ తో జరిగిన ఆ సంభాషణ గుర్తొచ్చింది మీనాక్షి కి.

“ఏంటమ్మా! నీరసంగా కనబడుతున్నావు? ఒంట్లో బాగోలేదా?”

“ఈ మధ్య ఎందుకో కొంచెం బీపీ, షుగర్ వచ్చినట్లున్నాయి. నాన్న వద్దన్నా వినకుండా తీసుకెళ్ళి పరీక్ష చేయించాడు. అప్పుడు బయట పడింది. అందుకే ఒక్కోసారి నీరసంగా అనిపిస్తుంది. ఇదివరకులా చేసుకోలేక పోతున్నా.”



“మరి వదినను ఇక్కడికి రమ్మనక పోయావా?”

“అన్నయ్య అక్కడ ఉంటె, ఇక్కడికి ఎలా వస్తుందే? మీ అత్తయ్యకు బాలేకపోతే  నువ్వు అలాగే వెళుతున్నావా?” ఆ మాటలు మనసులో ఎక్కడో గుచ్చుకున్నాయి. నిజమే! అమ్మలాగే అత్తయ్య కూడా వయసు మీద పడినదే! కానీ తాను ఏం చేసింది? కావాలని పది కిలోమీటర్లయినా ఆఫీస్ కి దూరం అంటూ వేరు కాపురం పెట్టించింది. అదేంటో, అత్తయ్య వారింట్లో ఉన్నప్పుడు ఎప్పుడు ఏకాంతం దొరుకుతుందా అంటూ దొంగ చూపులతో, ఎంతో ప్రేమగా ఉండే శ్రీనివాస్, ఇప్పుడు ఎప్పటికీ ఏకాంతమే అయినా ఆ ధ్యాసే లేనట్లు ఉంటాడు. ఏదయినా గుప్పిట మూసి ఉంటేనే అందం! గుప్పిట తెరిస్తే ఆ ఆనందం, కుతూహలం ఎందుకుంటాయి?

ఇప్పుడు ఇక్కడ తల్లిగారింటిలో అలాంటి ఎన్నో విషయాలు స్వయంగా చూస్తుంది. మరి తల్లి కూడా తప్పు చేయదు కదా! కానీ ఇదే విషయానికి అక్కడ తను ఎలా ప్రవర్తించింది? అంటే అదంతా నువ్వెంత అంటే నువ్వెంత అనే అహంకారమా? మనసు అవుననే చెబుతుంది. నిజానికి అమ్మ తనలాగా బాగా చదువుకోలేదు. కానీ ఏదో చిన్న చిన్న మాటలే తప్ప అమ్మా నాన్న ఎప్పుడూ గొడవ పడ్డది లేదు.

కానీ తాము ఇంత బాగా చదువుకుని, పెళ్ళయి ఏడాది కాక ముందే చీటికి మాటికి ఇలా గొడవలు ఎన్నిసార్లు అయ్యాయో, లెక్కే లేదు.

శ్రీనివాస్ వాళ్ళ అమ్మా వాళ్ళింటి దగ్గర ఉందామని ఎంత అన్నా కూడా వద్దు అంటూ ట్రాన్స్ఫర్ వారికి తెలియకుండా చేయించుకుని వేరుగా దూరం తీసుకుని వచ్చింది. కానీ ఇంట్లో ఇలా అమ్మలా పెద్దవారు ఉంటె వారి అనుభవం నుండి నేర్చుకునేది ఎంతో ఉంటుంది అని అర్థం అవుతుంది.

ఇది వరకు విడాకులు గానీ, పెళ్ళిళ్ళు విచ్చిన్నం అవడం కానీ ఇప్పటిలా లేవు అంటే నిజంగా అది అప్పటి ఉమ్మడి కుటుంబాల చలవే!

‘అమ్మా... చదువుకోకపోయినా నిజంగా నేను నీ దగ్గర ఎన్ని నేర్చుకున్నాను.... నేను  తప్పు చేశాను.. ఇపుడే మా ఇంటికి వెళ్ళిపోతా...’పైకి అన్నా ననుకుంది, కాని లోపలే అనుకుని, “అమ్మా! నేను ఈరోజే వెళ్ళిపోతున్నాను. ఆయన ఒక్కరే ఎన్ని తిప్పలు పడుతున్నారో ఏమో” అంటూ పెట్టె సర్దు కుంటున్న కూతుర్ని,

“అయ్యో! పండక్కి అబ్బాయి కూడా వస్తాడు కదా! నాన్న ఫోన్ చేసాడు. ఆగవే” అంది విశాలాక్షి.



ఆమెకు నాలుగు రోజుల ముందు ఫోన్ లో అల్లుడు మాట్లాడిన అన్ని విషయాలు గుర్తోచ్చాయి. అల్లుడు జరిగిన గొడవ గురించి చెబితే,' పూర్తిగా అమ్మాయిదే తప్పు కాదు.. మీరు కూడా కొంచెం అనునయంగా చెప్పాల్సింది... ఈకాలమ్ పిల్లల్లో ఇది లోపించింది.. ఎవరికీ వారే నాకేం తక్కువ అనుకుంటున్నారు.... పరిస్థితులు చేయి దాటక ముందే సరిదిద్దుకోవాల్సింది .. ప్రేమతో విషయాల్ని నెమ్మదిగా వివరిస్తే ఏ ఆడపిల్లైనా వింటుంది.. సరే జరిగింది జరిగిపోయింది కాని మీరు సంయమనం పాటించండి. నేను ఎలా తనకు అర్థమయ్యేలా చెప్పాలో చూస్తాను ' అంటూ తను అన్న మాటలు గుర్తొచ్చాయి. అందుకే కావాలని కూతురుకు తెలవడం కోసం కొన్ని పరిస్థితులు కల్పించి ఆమె మనసు మారేలా చేసిన విషయం కేవలం అల్లుడికి, ఆమెకే తెలిసిన రహస్యం.

'ఏమండీ ...నన్ను క్షమించండి ..అనవసరంగా చిన్న విషయానికి రాద్ధాంతం చేసాను...'

'అబ్బే..నువ్వే నన్ను క్షమించాలి .... నేనే రాద్ధాంతం చేసాను ..నువ్వు లేని ఇంట్లో నేను ఉండలేక పోతున్నా... ఇప్పుడే నిన్ను తీసుకురావడానికి బయల్దేరుతున్నా'

బయట కూతురు, అల్లుడి ఫోన్ సంభాషణ వింటున్న తల్లి ముసి ముసిగా నవ్వుకుంది. దూరంగా గుడిలోని జే గంటలు మృదుమధురంగా శుభం అన్నట్లు మోగాయి.★★★







# నమ్మకాలు- నిజాలు

## నమ్మకాలు అన్నీ అబద్ధాలు కావు

నమ్మకాలుగా ప్రచారం పొందినవన్నీ అబద్ధాలు కావు. అలా అని అన్ని నమ్మకాలు నిజమేననటమూ న్యాయం కాదు. నమ్మకమనేది విచిత్రమైనది. దేవుడున్నాడా? ఆత్మ ఉన్నదా? మరణానంతర జీవితం, స్వర్గ–నరకాలు నమ్మదగినవా? ఆత్మకు రూపం ఉందా? మృత్యువుకు అర్థమేమిటి? – ఇవి ఇలాంటి అనేక ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవడానికి మానవుడు అనాదిగా ప్రయత్నిస్తూనే ఉన్నాడు. అటో ఇటో తేల్చి చెప్పేవారు,ఎటూ తేల్చలేని వారు ఎప్పుడూ ఉంటూనే వస్తున్నారు.నాటికీ, నేటికీ ఇవి వివాదాస్పద విషయాలే! హేతువే సర్వస్వం అనినమ్మేవారు, తమకు ప్రాప్తమయి ఉన్న మేధకు తామే మత్తెక్కి,కళ్ళు పైకెక్కిన వీటిని తేలికగా కొట్టి పారేస్తారు. అలా వారు కొట్టిపారేయడానికి హేతువు (కారణం) లేకపోలేదు. చాలా మంది అబద్ధాలు చెప్పి, లేని గొప్పలను ఆపాదించుకుని మోసాలు చేశారు.





# మేలుకొలుపు

ఇలాంటి మోసగాళ్ళ వలన ఇదంతా బూటకమే కావచ్చునన్న అభిప్రాయం చదువుకున్న వారిలో చాలా మందికే ఉంటుంది.అయితే 'తెలియనివన్నీ తప్పులని దిట్టతనాన సభాంతరమున్న లుకగ రాదు' అంటూ తెనాలి రామకృష్ణ ఒక అహంకారిని మందలించాడన్న మాట మరువకూడదు. కట్టు కథలు అనేకం ప్రచారం కావడం వల్ల ఏది నిజమో, ఏది కాదో తెలుసుకోవడానికి వీలు లేని పరిస్థితి ఏర్పడిందన్నది నిజమే కావచ్చు. తమకు తెలిసిన మిడిమిడి జ్ఞానంతో తమకు తెలిసిందే విజ్ఞానమని భ్రమించే వ్యక్తులుంటారు. ఎంత తెలిసినా,తమకు ఇంకా తెలుసుకోవలసింది ఎంతో ఉందని, విజ్ఞానానికి అంచులు లేవని సవినయంగా అంగీకరించే పండితాగ్రేసరులూ ఉంటారు. ఏది ఏమైనా ఈ విచిత్ర ప్రపంచంలో మనిషికి తెలియని, అను భవంలో రాని విశేషాలు ఎన్నో ఉన్నాయన్నది నిర్వివాదాంశం. వాస్తవం (రియాలిటీ) కన్నా, దానిని గురించిన మన అవగాహన మనకు సులభంగా బుర్రకెక్కుతుంది. కనుక ఆ రెంటికి మధ్య ఉన్న తేడాను మరచిపోయి, మనం ఏర్పరచుకున్న అభిప్రాయాలు, ఊహలు, ఇవే వాస్తవాలు, నిజాలు అన్నగందరగోళంలో పడిపోతుంటాము.గబ్బిళం రాత్రిలో చూస్తుంది. పగటి పూట దానికి కన్పించదు.అంత మాత్రాన పగలు కాంతిహీనమైనదనీ, రాత్రి కాంతివంతమైన దని చెప్పలేము కదా! గబ్బిళం చూపు బలహీనమైనది. అది బలమైనవెలుగును చూడలేదు. కనుక వెలుగు చీకటి కలిసున్నప్పుడు మాత్రమే అది కానగలుగుతుంది. అలాగే ఒక వస్తువు చాలా దగ్గరగా, తేజోవంతంగా చూసినప్పుడు కూడా ఆ వస్తువ వాస్తవికత ఏమిటో అర్థం కాకపోవచ్చు. అదే విధంగా మన పంచేంద్రియాల పరిధిలో వచ్చేది, మన జ్ఞానేంద్రియాలకు అందినది మాత్రమే నిజం, తక్కినవన్నీ తృణీకరించదగినవనుకోవడం ఎంత మాత్రం వివేకం అన్పించుకోదు. రూపం లేని దానిని తెలుసుకోవడానికి, అనుభవ మవడానికి రూపం అవసరమే. కానీ రూపమే సర్వం అనుకోవడం ఎంత వరకు సబబు? మార్గమే గమ్యమనుకోవడం ఎంత అవి వేకమో ఇది కూడా అంతే. నూనె జిడ్డు పోవడానికి పోసుకున్న కుంకుడు రసం (షాంపో)ని అలానే ఉంచుకోలేము కదా! అలాగే మత మౌఢ్యం, మూఢ నమ్మకం అనే నూనె జిడ్డును కూడా వదిలించుకోవాలి. మనిషి అంటే ఏమిటి?అతడి పంచేంద్రియాలు, జ్ఞానేంద్రి యాలే అన్నింటికీ ప్రమాణాలా? ఏ యుగంలోనయినా ఆ యుగపు ప్రధానమైన ఆలోచనా స్రవంతిని అధిగమించడం అన్నది మానసి కంగా చాలా కష్టసాధ్యమైన పని అన్న మాట నిజమే కావచ్చు. అయినా మన ప్రయత్నం మనం చేయాలి.

చివరి మాట — మన చేతిలో ఉన్న పనిముట్టు కేవలం సుత్తి మాత్రమే, అయితే మనకు ఎదురయ్యే ప్రతి వస్తువును మేకులాగానే చూస్తాము. సైన్సు లేదా హేతువు అనే సుత్తిని చేతపట్టుకుని కనపడ్డ ప్రతి దాని నెత్తిన మొత్తడం అన్నది నేటి ఫ్యాషన్. సైన్సుకి మతం అవసరం లేదు అంటారు కొందరు. మతానికి సైన్సు అవసరం లేదు అని అంటారు మరికొందరు. కాని మనిషికి సైన్సు, మతమూ రెండూ అవసరమే అన్నది విజ్ఞుల మాట.

మతం పేరిటి పెంచుకున్న మౌఢ్యం అనే జిడ్డును కడగటానికి,అంధ విశ్వాసాల ఊబిలో కూరుకుపోయిన జనవాసాలను నిజం వెలుగులో తిసుకురావడాని, హేతవు పేరిటి గంతలు కట్టుకున్న వారి గంతలు విప్పడానికి, సుత్తి, గరిటె, కుంచె, ఉలి, కమానులాంటి సాధనాలకు లొంగని సత్యాలూ ఉన్నాయని సవినయంగా మనవి చేయడానికి నెలవంక కృషి చేస్తోంది. నాన్సెన్స్! సెన్స్ లేకుండా మాట్లాడతారేమిటి? అనే వారిని వారితర్కానికే అప్పగించి...కాంతి, శాంతి లోకంలోకి ప్రవేశిద్దాం!

★★★★





# ఫ్లైయింగ్ రివర్స్

## ఎగిరే నదులు



కొండేటి వీణ

దేశంలోని అనేక ప్రాంతాలను ఇటీవల భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయి.ప్రకృతి విపత్తుల కారణంగా వందలమంది ప్రాణాలు కోల్పోగా, వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.

మన దేశంలో, దక్షిణ ఆసియా ప్రాంతంలో వరదలు అసాధారణమేమీ కాదు. కానీ, వాతావరణ మార్పుల కారణంగా రుతుపవన వర్షపాతంలోనూ మార్పులొస్తుండడం తీవ్ర పరిణామాలను దారితీస్తోంది.

అతి తక్కువ వ్యవధిలోనే భారీ వర్షాలు కురవడం, సుదీర్ఘ కాలం వర్షాలు లేకపోవడం వంటి అసాధారణ పరిస్థితులు ఏర్పడుతున్నాయి.గ్లోబల్ వార్మింగ్ కారణంగా వాతావరణంలో తేమ గణనీయంగా పెరిగి 'అట్మాస్ఫియరిక్ రివర్స్' అనే భారీ నీటి ఆవిరి పాయలు ఏర్పడుతున్నాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

వీటినే ఆకాశ నదులు (ఫ్లయింగ్ రివర్స్) అంటున్నారు.



# కరెంట అఫైర్స్



మహా సముద్రాల్లోని నీరు వేడెక్కినప్పుడు భారీ మొత్తంలో నీరు ఆవిరిగా మారి, ఆకాశంలో కంటికి కనిపించని నీటి ఆవిరి పాయలుగా ఏర్పడతాయి.

వాతావరణంలోని దిగువ భాగంలో ఈ నీటి ఆవిరి భారీ పట్టీగా ఏర్పడి.. వేడి ప్రాంతం నుంచి చల్లని వాతావరణం వైపు కదులుతూ అక్కడ ఒక్కసారిగా వర్షంగా లేదా మంచుగా కురవడంతో, అది భారీ వరదలకు, మంచుచరియలు విరిగిపడి విధ్వంసానికి కారణమవుతుంది.

భూమి 'మధ్యస్థ అక్షాంశాల'(కర్కాటక రేఖ–ఆర్కిటిక్ వలయం, మకర రేఖ – అంటార్కిటికా వలయం మధ్య ఉన్న ప్రాంతం) మధ్య కదులుతున్న నీటిఆవిరిలో 90 శాతాన్ని ఈ ఫ్లయింగ్ రివర్స్ మోసుకెళ్తుంటాయి.

ఇది ప్రపంచంలోనే అతిపెద్ద నది అయిన అమెజాన్ సాధారణ ప్రవాహానికి దాదాపు రెండింతలు ఎక్కువ.

భూమి వేగంగా వేడెక్కుతుండడంతో ఈ ఫ్లయింగ్ రివర్స్ భారీ పరిమాణంలో (పొడవుగా, వెడల్పుగా), మరింత తీవ్రంగా మారుతున్నాయని, అవి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రమాదంలోకి నెడుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

భారత్‌లో హిందూ మహాసముద్రం వేడెక్కడం ఫ్లయింగ్ రివర్స్ ఏర్పడి జూన్ – సెప్టెంబర్ మధ్య వచ్చే రుతుపవనాల ప్రభావాన్ని పెంచుతున్నాయని వాతావరణ నిపుణులు అంటున్నారు.

2023లో నేచర్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, 1951– 2020 సంవత్సరాల మధ్య భారతదేశంలో వర్షాకాలంలో మొత్తం 574 ఆకాశ నదులు ఏర్పడ్డాయి.

"గత రెండు దశాబ్దాల్లో ఏర్పడిన అత్యంత భారీ ఫ్లయింగ్ రివర్స్ భారతదేశంలో 80 శాతం వరదలకు కారణమయ్యాయి" అని ఈ అధ్యయనం పేర్కొంది.

1985– 2020 మధ్య

# కరెంట అఫైర్స్



రుతుపవనాల సమయంలో భారత్‌లో వచ్చిన 10 అత్యంత భారీ వరదలకు ఇలాంటి 7 ఫ్లయింగ్ రివర్స్‌కి సంబంధం ఉన్నట్లు ఈ అధ్యయనకర్తలలో ఒకరైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తల బృందం గుర్తించింది.

ఇటీవలి దశాబ్దాల్లో హిందూ మహాసముద్రం నుంచి నీరు ఆవిరిగా మారడం గణనీయంగా పెరిగిందని, వాతావరణం వేడెక్కడం వల్ల ఫ్లయింగ్ రివర్స్ ఏర్పడి, వాటి వల్ల వచ్చే వరదలు పెరిగాయని అధ్యయనం తెలిపింది.

"రుతుపవనాల సమయంలో భారత ఉపఖండం వైపు పయనించే తేమలో హెచ్చుతగ్గులు పెరుగుతున్నాయి" అని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటరాలజీకి చెందిన వాతావరణ శాస్త్రవేత్త డాక్టర్ రాక్సీ మాథ్యూ కొల్ చెప్పారు.

"దీని ఫలితంగా, వెచ్చని సముద్రాల్లోని నీటి ఆవిరి అంతా కొన్నిగంటలు, కొన్ని రోజుల వ్యవధిలో ఫ్లయింగ్ రివర్స్‌గా మారి అతితక్కువ సమయంలో కుండపోతగా కురుస్తోంది. ఇది దేశవ్యాప్తంగా ఆకస్మిక వరదలకు, కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతోంది"

ఒక ఫ్లయింగ్ రివర్ పరిమాణం సగటున 2,000 కిలోమీటర్ల పొడవు, 500 కిలోమీటర్ల వెడల్పు, 3 కిలోమీటర్ల లోతు ఉంటుంది.

అయితే, అవి ఇప్పుడు మరింత భారీగా మారుతున్నాయి. కొన్ని ఫ్లయింగ్ రివర్స్ 5,000 కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవు ఉంటున్నాయి.అంతేకాకుండా, అవి మనుషుల కంటికి కనిపించవు.

"వాటిని ఇన్‌ఫ్రారెడ్, మైక్రోవేవ్ ఫ్రీక్వెన్సీలతో చూడొచ్చు" అని నాసా జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీలో వాతావరణ పరిశోధకుడు బ్రియాన్ కాన్ చెప్పారు."అందుకే ప్రపంచవ్యాప్తంగా నీటిఆవిరిని, ఫ్లయింగ్ రివర్స్‌ను అంచనా వేసేందుకు శాటిలైట్ ద్వారా పరిశీలించడం చాలా ఉపయోగకరం" అని కాన్ అన్నారు.

అలాగే, రుతుపవనాలు, తుపానులు, మధ్యప్రాచ్యంలో ఏర్పడి పశ్చిమం వైపు కదిలే తుపానులు వంటి వాతావరణ పరిస్థితులు కూడా వరదలకు కారణమవుతాయి.1960ల



# కరెంట అఫైర్స్

నుంచి పరిశీలిస్తే, వాతావరణంలో నీటిఆవిరి 20 శాతం వరకూ పెరిగిందని అధ్యయనాలు చెబుతున్నాయి.

దక్షిణ ఆసియా ప్రాంతంలో 56 శాతం విపరీత వాతావరణ పరిస్థితులకు (భారీ వర్షపాతం, హిమపాతం) ఫ్లయింగ్ రివర్స్‌కు సంబంధం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. అయితే, ఈ విషయంలో అధ్యయనాలు పరిమితంగానే జరిగాయి.

ఫ్లయింగ్ రివర్స్‌కీ, రుతుపవనాల వల్ల కురిసే భారీ వర్షాలకూ మధ్య సంబంధం గురించి ఆగ్నేయాసియా ప్రాంతంలో అధ్యయనాలు జరిగాయి.అమెరికన్ జియోఫిజికల్ యూనియన్ ప్రచురించిన అధ్యయనం ప్రకారం.. తూర్పు చైనా, కొరియా, పశ్చిమ జపాన్‌లలో రుతుపవనాల ప్రారంభ కాలంలో (మార్చి – ఏప్రిల్) 80 శాతం వరకూ భారీ వర్షపాతానికి ఫ్లయింగ్ రివర్స్‌తో సంబంధం ఉందని గుర్తించారు.

“తూర్పు ఆసియాలో 1940 నుంచి ఫ్లయింగ్ రివర్స్ ఏర్పడడం భారీగా పెరిగింది” అని జర్మనీలోని పాట్స్‌డామ్ ఇనిస్టిట్యూట్ ఫర్ క్లైమేట్ ఇంపాక్ట్ రీసెర్చ్‌కి చెందిన పరిశోధకులు సారా ఎం వాలెజో – బెర్నాల్ చెప్పారు.

“ఆ తర్వాతి కాలంలో అవి మడగాస్కర్, ఆస్ట్రేలియా, జపాన్‌లలో మరింత తీవ్రతరమైనట్లు గుర్తించాం” అన్నారు.

కొందరు వాతావరణ శాస్త్రవేత్తలు కూడా ఇటీవల సంభవించిన కొన్ని భారీ వరదలకు ఆకాశ నదులే కారణమని భావిస్తున్నారు.2023 ఏప్రిల్‌లో ఉరుములు, వడగళ్లతో కూడిన అసాధారణ వర్షపాతం, వరదలతో ఇరాక్, ఇరాన్, కువైట్, జోర్డాన్ తీవ్రంగా దెబ్బతిన్నాయి.ఆ తర్వాత రెండు నెలలకు, చిలీలో కేవలం మూడు రోజుల వ్యవధిలో 50 సెంటీమీటర్ల వర్షం కురిసి ఆ దేశం తీవ్రంగా నష్టపోయింది.

అక్కడ కురిసిన వర్షానికి ఆండీస్ పర్వతంలోని కొన్ని ప్రాంతాల్లో మంచుకరిగి రోడ్లు, వంతెనలు, నీటి సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ఏడాది కిందట ఆస్ట్రేలియాలోని కొన్ని ప్రాంతాలలో కుంభవృష్టి కురిసింది. దాన్ని వాతావరణ నిపుణులు ‘రెయిన్ బాంబ్’గా అభివర్ణించారు.

ఈ రెయిన్ బాంబ్ కారణంగా 20 మందికి పైగా మరణించగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.తుపానుల మాదిరిగానే ఫ్లయింగ్ రివర్స్‌నూ వాటి పరిమాణం, తీవ్రత, వాటి వల్ల సంభవించే వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదకర పరిస్థితుల ఆధారంగా ఐదు రకాలుగా వర్గీకరించారు.వీటిలో అన్ని ఫ్లయింగ్ రివర్స్ హానికరం కాదు, ప్రత్యేకించి తీవ్రత తక్కువగా ఉన్నవి.

ఈ ఫ్లయింగ్ రివర్స్ సుదీర్ఘకాలంగా కరవు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో కురిస్తే ప్రయోజనకరంగా ఉంటుంది.

అయితే, మధ్యప్రాచ్యం నుంచి పశ్చిమం వైపు కదిలే తుపానులు, హిందూ మహాసముద్రంలో ఏర్పడే తుపానుల కారణంగా సంభవించే వరదలు, కొండచరియల వంటి ప్రమాదాలపై జరిగిన అధ్యయనాలతో పోల్చితే ఫ్లయింగ్ రివర్స్‌పై దక్షిణాసియాలో జరిగిన అధ్యయనాలు తక్కువే.

★★★

# అనాధ శవాల ఆపద్భాంధవి

## వైరల్



యుక్త వయస్సులో ఉన్న ప్రతి వ్యక్తీ ఆర్థిక వెసులుబాటు కల్పించే దారి వెదుక్కోవడానికి ఎవరిస్థాయికి తగ్గ ప్రణాళికలు వారు వేస్తూ తలమునలయ్యే ఈ రోజుల్లో..."పూజా శర్మ" అనే ఈ ఢిల్లీ యువతి మాత్రం అనాథల శవ దహనం చేసే వెసులుబాటు నాకు చాలు అంటూ 2022 నుండి ఇప్పటికి సుమారు 4000 మంది అనాథల శవ దహనం చేసి మరల తిరిగి వాటి అస్థికలు సైతం ప్రతీ అమావాస్యకు నిమజ్జనం చేస్తూ ప్రపంచంలోనే ఎనలేని గొప్ప కీర్తిని సొంతం చేసుకుంది.

మన సొంత వారి దహన సంస్కారాలు చేయడానికి వెనకడుగు వేసే మనం...ఈ పిన్న వయస్కురాలిని చూసి మనమంతా కన్నీటి పర్యంతం కావలసిందే.బహుశా ఆ సర్వేశ్వరుడే ఈమెలో ప్రవేశించి ఇన్ని పనులు చేయిస్తున్నారు కాబోలు.

ఇంత పిన్న వయస్సులో ఎంతటి ఘనతను సాధించావు తల్లీ...నీ స్ఫూర్తి దశదిశలా వ్యాపించాలి.మన హిందూ ధర్మం యొక్క విశాలత,గొప్పదనం లోకమంతా తెలియాలి.భవబాంధవ్యాలను సైతం లెక్కచేయని మాయాంధకారంలో మునిగి తేలుతున్న సాంకేతికతతో కూడిన మన నవ్య సమాజానికి కనువిప్పు కలగాలని మనఃస్ఫూర్తిగా ఆశిస్తూ...





మూడో కన్ను

# ఫోటోగ్రఫీ రంగానికి కృత్రిమమేధతోపెనుముప్పు



తమ్మ శ్రీనివాస రెడ్డి

కొత్తగా కంప్యూటర్లు వస్తున్నాయి అని తెలిసినప్పుడు ఇంకేముంది! మనుషులందరి ఉద్యోగాలు ఊడిపోతాయి. బతుకులు బజారున పడతాయి అని బెదరగొట్టారు కొందరు నిరాశావాదులు. ఇప్పుడూ అలాగే AI అంటే Artificial Intelligence. కృత్రిమ మేధస్సు విజయగాథలను గురించి కూడా కొందరు ఆ పేరు వింటేనే భవిష్యత్తును ఊహించుకొని తాము భయపడుతూ ఇతరులను భయపెడుతున్నారు. ఇంకేముంది కృత్రిమ మేధస్సు వచ్చేస్తుంది. అది కొంపలు ముంచేస్తుంది, జాగ్రత్త. అని హెచ్చరిస్తున్నారు. కృత్రిమ మేధస్సు ఫొటోగ్రఫీ రంగానికి ఏ మేరకు లాభాలను అందించగలదో, ఏ రకంగా హాని చేయవచ్చునో చూద్దాం. ఏ.ఐ. ఫొటోగ్రఫీని ఎంత మాత్రం చంపలేదు, చంపదు. కాకపోతే అది చచ్చేటంత విసుగు పుట్టించవచ్చునేమో!




# ఫోటోగ్రఫీ పాఠాలు



ఫొటో్గ్రఫీలో కృత్రిమ మేధస్సు ప్రమేయం గురించి మీకు ఏమనిపిస్తుంది? భయాన్ని కలిగిస్తుందా, శక్తిని కలిగిస్తుందా, విసుగు పుట్టిస్తుందా, అసలు వాస్తవం గురించి మాట్లాడితే ఇప్పుడు ఫొటో – ఎడిటింగ్లో AI ఒక విడదీయలేని భాగమైంది. కనుక మనం దానికి అలవాటు పడటమే మంచిది. AI విషయాన్ని గుర్తించటం, గతంలో ఛాయాచిత్రాలను సొగసులు దిద్దటానికి ముసుగులు కప్పటానికి ఎంత శ్రమ పడ్డారో! శబ్దాలను, ధ్వనులను, తగ్గించటం, పెంచటానికి ఎన్ని పాట్లుపడ్డారో! ఇప్పుడు ఏ.ఐ. సాధిస్తున్న అద్భుత నాణ్యతలను ఎవరూ కాదనలేరు. AI తో శబ్దాలను తగ్గించటం, పెంచటం ఆసక్తికరంగా ఉంటున్నాయి.

ఇది ఒకప్పుడు మనిషి విశ్వప్రయత్నంతో చేసిన పనులను, దానంతట అది చేస్తుంది. లోతైన అధ్యయన సాంకేతికలను (డీప్ లెర్నింగ్ టెక్నిక్లను) ఉపయోగిస్తుంది. ఇంతకు ముందు సాధ్యం కాని చిత్రాలకు మెరుగులు దిద్దుతున్నది. కెమెరా వాటిని రికార్ చేయగలిగితే అక్కడ ఉండే వివరాలు, అల్లికలు, గజిబిజిలను అంచనా వేయడానికి AI ని ఉపయోగిస్తున్నారు. వాస్తవంగా లేని దేనినీ ఇంకా AI సృష్టించలేదు. అక్కడ ఉన్న వాటిని మాత్రమే పునరుత్పత్తి చేయడానికి ప్రయత్నిస్తుంది. ఇది ఇప్పటికీ చాలా ప్రమాదకరం, సరియైనదా అనే ప్రశ్న కలుగుతుంది.

AI విషయాన్ని గుర్తించటమే కాక, AIతో కూడిన అనేక కొత్త కెమెరాలలో Canon EOS R8 ఒకటి. AI కి వ్యాపారరంగంలో కనికరం లేనిది. ఇది కెమెరాలు, ఫొటో ఎడిటర్లు నుండి కేటలాగ్ సాఫ్ట్వేర్ వరకు ప్రతిచోటా ఉంది. వాస్తవికతను మెరుగుపరచడం దానిని మార్చడం, AI ద్వారా ఆకాశానికి ప్రత్యామ్నాయం గురించి మనకు ఎలా అనిపిస్తుంది. ఫొటోగ్రాఫర్లు గతంలో ఎన్నడూ ఇలా చేయలేదని కాదు. ప్రత్యేకించి స్వంత చీకటి గదుల సౌకర్యాలు అందుబాటులో



గల వారు వాస్తవికతను మార్చి మెరుగులు దిద్దటం కొత్త కాదు. దీనిని ఎవరైనా చాలా సులభంగా, చాలా ప్రభావవంతంగా ఉండి చేసే మార్పులు ఎవరినైనా మోసం చేస్తున్నాయి. ప్రస్తుతం ఫొటోగ్రఫీలో అతి సులువుగా వీటిని చేస్తున్నాం. పోర్ట్రెయిట్ మెరుగుదల గురించి ఏమిటి అనే ప్రశ్న మీ మదిలో తలెత్తినప్పుడు, ఫొటోలో ప్రతి ఒక్కరూ అందంగా కనిపించాలని కోరుకుంటారు. మనలో కొందరు ఇలాంటివి చేయటానికి కాస్త ఆలస్యం, మరి కాస్త శ్రమ పడాల్సి ఉంటుంది. AI పోర్ట్రెయిట్ మెరుగుదల సాధనాలు అలా చేయగలవు. వారు మరింత ముందుకు వెళ్ళవచ్చు. మీరు తప్ప ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ పరిపూర్ణులేనని వారు మిమ్మల్ని భావించేలా చేయగలరు.

AI ఖచ్చితంగా వాస్తవికతను మార్చి చిత్రాల రూపకల్పనలను (ఇమేజినరీ)ని సులభతరం చేసింది. తక్షణ ప్రభావం మాత్రమే తుడిచేసి, నిలిపివేసే సోషల్ మీడియా ల్యాండ్ స్కేప్, ఏ.ఐ.కి జనాదరణ అంతా ఇంతా కాదు, ఈ రకమైన తారుమారు అనివార్యంగా విస్తృతంగా ఉంటుంది. AI ఫొటో ఎడిటర్లు సాధారణ ప్రేక్షకులను ఆకట్టుకునే చిత్రాలను త్వరగా రూపొందించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటున్నారు. ఇందులో AI ద్వారా మాత్రమే రూపొందించబడిన చిత్రాలు ఉండవచ్చు. Adobe ప్రస్తుతం ఉత్పాదక AI ని సమర్థిస్తోంది, అయితే మేధోసంపత్తి హక్కులు, సాంస్కృతిక ప్రాతినిధ్యాల గురించి చాలా జాగ్రత్తగా ఆచితూచి అడుగులు వేస్తున్నారు. కాబట్టి చిత్రాలు కాస్త చప్పగా, కొన్ని సాధారణమైనవిగా ఉంటాయి. AI చిత్రాల చుట్టూ ఏర్పడే వాణిజ్య, చట్టపరమైన సమస్యలను Adobe ఊహించింది.

నేను ఇక్కడ కేవలం నా వ్యక్తిగత అనుభూతిని ంచుకోవాలనుకుంటున్నాను. ఒక దృశ్యానికి ఆకాశాన్ని, ఒక వస్తువును జోడించడానికి నేను AI ని ఉపయోగించిన ప్రతిసారీ, ఛాయాచిత్రం ఏదో ఒకవిధంగా తగ్గిపోయిందని నేను భావిస్తున్నాను. నేను దానిని సులభంగా వివరించలేను. ఇది అద్భుతమైన చిత్రం, కానీ ఇందులో ఆకాశం నిజం కాదు. ఇది చూసేందుకు చాలా బాగుంది. కానీ నేను దేనినో కోల్పోతున్నాను అనే బావన నన్ను వెనక్కిలాగుతోంది.

AI దెయ్యం కాదు. కళాకారులు, ఫొటోగ్రాఫర్లు దశాబ్దాలుగా 'రియాలిటీని' రూపొందించారు. కానీ అది ఇప్పుడు ఉన్నంత సులభం కాదు. బహుశా గతంలో కంటే ఇప్పుడు మనం ఏది నిజమైనది? ఏది కాదు! అనీ, ఫొటో ఫోరెన్సిక్ రికార్డ్ ఛాయాచిత్రం 'కళ' గా ఉన్న తేడా గురించీ స్పష్టంగా తెలుసుకోవాలి. ఇక్కడే AI ఉపయోగపడదు. చెడ్డ ఆటగాళ్ళు ఒక దృశ్యాన్ని లేదా సంఘటనను రూపొందించి, దానిని 'నిజమైనది' గా మార్చడం ఇప్పుడు చాలా సులభం. దీన్ని ఎదుర్కోవడానికి కొత్త వాస్తవ–తనిఖీ ధృవీకరణ చేసే పరిశ్రమ అభివృద్ధి చెందుతోంది, కాబట్టి భవిష్యత్తులో ఈ ప్రత్యేక ముప్పును పరిష్కరించవచ్చని ఆశిస్తున్నాము.

గతనెలలో బ్రిటిష్ రాయల్ ఫొటోగ్రాఫిక్ సొసైటీ AI పై అంతర్జాతీయంగా అంతర్జాలంలో ఏ సెమినార్ ఏర్పాటు చేయగా అందులో ప్రపంచవ్యాప్తంగా ఛాయాచిత్రకారులు, సాంకేతిక






# ఫోటోగ్రఫీ పాఠాలు

నైపుణ్యాలు పాల్గొని AI పై పలు అభిప్రాయాలు మీరు 'ఆర్టిస్ట్' ఫోటోగ్రాఫర్ అయితే, పరవాలేదు. మీరు ఇప్పటికే ప్రపంచ ఆదర్శవంతమైన, కల్పిత వీక్షణను సృష్టిస్తున్నారు, కాబట్టి మీరు దీన్ని సులభతరం చేసినందుకు AI ని నిందించలేరు. నిజానికి, మీరు దానిని, దాని ద్వారా లభించే కొత్త అవకాశాలను స్వీకరించాలి. ఇప్పటికే గొప్ప కళాకారులు దీన్ని చేస్తున్నారు డచ్ కళాకారిణి నాన్సీ పోరన్ తన పనిలో ఫోటోగ్రఫీ, AI లను అసాధారణంగా కూర్చుతుంది. సంశ్లేషణను ఉపయోగిస్తుంది. తేడా ఏమిటంటే, AI ఒక ప్రక్రియ కాదు, ప్రక్రియలో భాగం మాత్రమే. ఫిల్మ్ మేకింగ్ AI విలువ గురించి జోన్ డెవో చాలా మంచి విషయాలను కూడా చెప్పారు. సాంకేతికత మన మానవీయ విలువలను నొక్కిచెప్పడానికి సవాలు చేస్తుంది, అంటే ముందుగా అవి ఏమిటో మనం గుర్తించాలి. సాంకేతికత మానవీయ విలువలను నొక్కిచెప్పడానికి సవాలు చేస్తుంది, అంటే ముందుగా అవి ఏమిటో మనం గుర్తించాలి అని షెర్రీ టర్కిల్, సామాజిక శాస్త్రవేత్త అభిప్రాయంను నొక్కిచెప్పారు.

ఒకవంక అపరిమిత అందుబాటు, మరోవంక తగ్గుతున్న గిరాకి, ఇది ఆర్థికశాస్త్రం ప్రాథమిక చట్టం. ఒక వస్తువు ఎక్కువగా దొరుకుతుంటే, తక్కువ మందే దానిని కోరుకుంటారు, లేదా దాని విలువను చెల్లించడానికి సిద్ధంగా ఉంటారు. చాలా అరుదుగా అందే దానిని ఎక్కువగా కోరుకుంటారు. దాదాపు అన్ని చిత్రాలు (ఇమేజరీలు) AI రూపొందించబడవచ్చు. మానవుల నుండి ఇంతవరకూ చూడని వాటిని భవిష్యత్ ప్రపంచంలో, ఏ.ఐ. ద్వారా చూడవచ్చు. రాబోయే కాలంలో ఏ.ఐ. అతిముఖ్యమైనది కావచ్చు.

ఫోటోగ్రఫీ పరిశ్రమలో అవకాశాలు మాటకొస్తే నైపుణ్యం కలిగిన ఇమేజింగ్ నిపుణులకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. అయితే, ఫోటోగ్రాఫర్లు ప్రత్యామ్నాయ పద్ధతులను అన్వేషించాలి మరియు కొత్త సాంకేతికతలను స్వీకరించాలి. ఫోటోగ్రాఫర్లు తమ పనిని గుర్తించడానికి ఎక్కువ కృషి చేయాల్సి ఉంటుంది. ఈ రోజు ప్రతి ఒక్కరూ తమ ఫోన్లతో అద్భుతమైన చిత్రాలను తీయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న ప్రపంచంలో, ఫోటోగ్రాఫర్లకు కాలక్రమేణా డిమాండ్ తగ్గవచ్చు, ఫోటోగ్రఫీలో భవిష్యత్తులో నిపుణులకు మాత్రమే అవకాశాలు ఉంటాయి. క్రొత్త క్రొత్త ప్రయోగాలతో నూతనంగా సాంకేతికంగా అభివృద్ధిచెంది కొత్త ప్లాట్ఫామ్లు వస్తాయి. తాజా అవకాశాలను అందిస్తాయి. ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాలను స్వీకరించడం మరియు ఉపయోగించుకోవడం చాలా అవసరం. డిజిటల్ యుగంలో ఫోటోగ్రఫీ ఒక పరివర్తనను ఎదుర్కొంటోంది. స్మార్ట్ కెమెరాలు, లీనమయ్యే అనుభవాలు మరియు పొటోగ్రాఫ్ ను పంచుకోవడానికి మరియు విక్రయించడానికి ఆన్లైన్ ప్లాట్ఫారమ్లకు దారితీసే ఆవిష్కరణలు ఫోటోగ్రాఫర్లకు కొత్త అవకాశాలను తెరుస్తాయి. అధిక-నాణ్యత కెమెరాలతో కూడిన స్మార్ట్ఫోన్ల అభివృద్ధి ఫోటోగ్రఫీ మరియు నాణ్యమైన చిత్రాలను సంగ్రహించడం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుంది. పరిశ్రమ మరింత పోటీగా మారింది, పొటోగ్రాఫర్లు మారుతున్న ట్రెండ్లు మరియు సాంకేతికతలకు అనుగుణంగా మారాల్సిన అవసరం ఉంది. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, ఫోటోగ్రఫీ పరిశ్రమ అభివృద్ధి చెందుతూనే ఉంది, పెరుగుతున్న వైవిధ్యమైన దృశ్యమాన కంటెంట్కు డిమాండ్ ఉంది. సారాంశంలో, జరుగుతున్న మార్పులు కొత్త అవకాశాలను సృష్టిస్తాయి మరియు ఫోటోగ్రఫీ యొక్క భవిష్యత్తు బాగుంది. వివిధ శక్తుల ద్వారా ఫోటోగ్రఫీ రూపాంతరం చెందింది. సాంకేతికత, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, కనెక్టివిటీలో పురోగతి, అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు మరియు అవకాశాలు మరియు వినియోగదారుల అలవాట్లలో మార్పులతో పాటు ఫోటోగ్రఫీకి బంగారు భవిష్యత్తును అందిస్తుంది ఆశిద్దాం.

★★★





# యువత తెలుసుకో నిన్ను నువ్వు మలుచుకో



## మీరే దీపం అవ్వండి



వెలుగు కోసం వెతుకుతు చీకటిలో వుండి పోకండి. మీ సామర్ధ్యాన్ని మీరు గుర్తించండి. మీరే దీపమై నలుగురికి వెలుగు పంచండి. మీరు జాగ్రత్తగా, సంతోషంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తూపోతే, మీ చుట్టూ వున్న వందమంది మీతో ముందుకుసాగుతారు.

చాలామంది అదృష్టం, జాతకం, విధి అంటూ రకరకాల కారణాలు చెపుతూ తమలో వున్న సామర్ధ్యాన్ని మరచిపోయి, తమనితాము తక్కువ చేసుకుని సన్యాసుల చుట్టూ, సన్నాసుల చుట్టూ తిరుగుతుంటారు. వాళ్ళే దారిచూపిస్తారని పిచ్చినమ్మకం. వాళ్ళకే ఆశక్తి ఉంటే వాడెందుకు సన్యాసి అవుతాడు.

నువ్వొక సైనికుడిలా నీ కర్తవ్యం నిర్వర్తించినప్పుడు విజయం అదే వరిస్తుంది. యుద్ధం చెయ్యటం చేతకాని వాళ్ళే నీతి వాక్యాలు చెప్తూ కాలం గడుపుతారు. మీ పట్ల మీకు జరిగేవన్నీ మీరు తెచ్చుకునేవే. వాటికి నువ్వే దారిస్తున్నావు.

కొత్తగా ఎవరైతే ప్రయత్నిస్తాడో వాడు మార్గదర్శి అవుతాడు. అయితే కొత్త దారులు తొక్కాలంటే సాహసంతో కూడిన ఆలోచన కావాలి. కాని చాలామంది కొత్తగా ఎదన్నా ప్రయత్నిస్తే ఉన్నది కూడా పోతుందని భయం. కొత్త వాటిని దరిచేరనీయకుండా, ఎవరో చూపిన దారిలో నడవడానికే చాలామంది ప్రయత్నిస్తుంటారు. అనుభవాలు మళ్ళీమళ్ళీ అవే అయినప్పుడు జీవితం మందగిస్తుంది. సృజనాత్మకత లోపిస్తుంది. అంతేకాదు కొత్తగా ప్రయత్నించేవాణ్ణి వెనక్కు లాగటానికి చాలామంది ప్రయత్నిస్తుంటారు. వెక్కిరిస్తారు, అవహేళన చేస్తారు. వీటన్నిటినిదాటి ధైర్యంగా ముందుకెళ్ళాలి.

నాలుగు కోతుల్ని ఒక బోనులో పెట్టారు. ఒక కోతి బోనుకున్న గడిని తీయటానికి ప్రయత్నిస్తుంటే మిగతావాటిమీద నీళ్ళు చల్లారు. వెంటనే మిగిలిన కోతులు బోను గడి తెరవాలని ప్రయత్నిస్తుంటే



# వ్యక్తిత వికాసం

అలా జరుగుతుందని భయపడి, గడియతీయటానికి ప్రయత్నించే కోతిని లాగి రక్కి లోపలకు తోశాయి. కొన్నాళ్ళకు ఆ అయిదు కోతులు మార్చబడ్డా, అవి ఏ ఒక్కటి తలుపుకేసి వెళ్ళినా దాన్ని అడ్డుకోవడం మానలేదు.

మన సమాజం చుట్టూ వున్న వాళ్ళు కూడా కోతుల్లానే వ్యవహరిస్తారు. అయితే మనం వారికి నచ్చచెప్పే ఓపిక, పట్టుదల వుండాలి. వారిని నీ మార్గంలోకి మళ్ళించటానికి ఎంతో సహనం, క్షమ అవసరం.

మీరు చేయగలినదానిని మీ పూర్తి శక్తిని వెచ్చించి, పరిపూర్ణమైన నిష్టతో చేయండి. మిమ్మల్ని వెక్కిరించే వారి గురించి, వెనక్కిలాగే వారి గురించి ఆలోచించడం మానివేయండి. మనుషులుగా బతకడానికి తగని వాళ్ళ గురించి జాలిపడి వదిలేయండి. వీరి గురించి ఆలోచిస్తూ కూర్చోకుండా, మీరు అనుకున్నది చేస్తూ ఆనందంగా వుండడానికి ప్రయత్నించండి.

మీ చుట్టు వున్న వాళ్ళ జీవితాల్ని ఆనందంగా మలచగలిగితే, వాళ్ళు మిమ్మల్ని పరిపూర్ణంగా నమ్ముతారు. వాళ్ళకు మీరు మార్గదర్శకులౌతారు. మీ వల్ల మీ సాంగత్యంవల్ల హాయిగా జీవించగలం అని వాళ్ళు అనుకోవాలి. మీ భాగస్వామ్యం ఎనలేనిదని వాళ్ళు భావించాలి.

ఒక దీపం వేలాది దీపాలను వెలిగించే సామర్థ్యంవున్నా దాని వెలుగు మాత్రం తగ్గదు. అలాగే నలుగురి మేలు మీరు కోరుకుంటే మీ సామర్థ్యం పెరుగుతుందేకాని తరగదు. అయితే మీరు భవిష్యత్తును చూడగలగాలి. భవిష్యత్తులో జరిగే పరిణామాలు, సంఘటనలు మరియు పర్యవసానాలను ఊహించగలగాలి. నాయకునిగా మీరు ఎప్పుడూ వైఫల్యాలను ప్రస్తావిస్తూ వుంటే మీ నుంచి ప్రజలు దూరమౌతారు. మీరు కనుక అంతా మంచే జరుగుతుందని ఆశావాహ దృక్పధం కల్పించినట్లయితే మీ చుట్టూ ప్రజలు మూగుతారు. వారిని కనుక కలిసికట్టుగా నడపగలిగితే మీదే విజయం.


యుద్ధంలో ఒక సైన్యాధికారికి శత్రు సైనికులు తమ సైనికులకన్నా ఎన్నో రెట్లు ఎక్కువ వున్నారు, ఓటమి తప్పదని భావించాడు. ఆ విషయం సైనికులకు కూడా తెలిసి ధైర్యం కోల్పోయారు. విషయం తెలుసుకున్న మంత్రి సైనికులకు సరికొత్త ఆయుధాలను అందజేసి, అవి శివాజీకి కాళీమాత ఇచ్చిన ఖడ్గానికి నకళ్ళని ఎంతో మహిమాన్వితమైనవని నమ్మబలికాడు. అంతే, సైనికులంతా తమ చేతిలో శివాజీ వాడిన ఖడ్గం.

ఒక దీపం వేలాది దీపాలను వెలిగించే సామర్థ్యంవున్నా దాని వెలుగు మాత్రం తగ్గదు. అలాగే నలుగురి మేలు మీరు కోరుకుంటే మీ సామర్థ్యం పెరుగుతుందేకాని తరగదు. అయితే మీరు భవిష్యత్తును చూడగలగాలి. భవిష్యత్తులో జరిగే పరిణామాలు, సంఘటనలు మరియు పర్యవసానాలను ఊహించగలగాలి. నాయకునిగా మీరు ఎప్పుడూ వైఫల్యాలను ప్రస్తావిస్తూ వుంటే మీ నుంచి ప్రజలు దూరమౌతారు. మీరు కనుక అంతా మంచే జరుగుతుందని ఆశావాహ దృక్పధం కల్పించినట్లయితే మీ చుట్టూ ప్రజలు మూగుతారు. వారిని కనుక కలిసికట్టుగా నడపగలిగితే మీదే విజయం.

యుద్ధంలో ఒక సైన్యాధికారికి శత్రు సైనికులు తమ సైనికులకన్నా ఎన్నో రెట్లు ఎక్కువ వున్నారు, ఓటమి తప్పదని భావించాడు. ఆ విషయం సైనికులకు కూడా తెలిసి ధైర్యం కోల్పోయారు. విషయం తెలుసుకున్న మంత్రి సైనికులకు సరికొత్త ఆయుధాలను అందజేసి, అవి శివాజీకి కాళీమాత ఇచ్చిన ఖడ్గానికి నకళ్ళని ఎంతో మహిమాన్వితమైనవని నమ్మబలికాడు. అంతే, సైనికులంతా తమ చేతిలో శివాజీ వాడిన ఖడ్గం ఉందనే ఆత్మవిశ్వాసంతో శత్రు సంహారం చేశారు. నిజానికవి మామూలు ఆయుధాలే, కాని వారిలో ఆత్మవిశ్వాసం నింపడానికి మంత్రి చెప్పిన అబద్ధం ఫలించింది.

నాయకుడు తన అనుచరులలో నమ్మకాన్ని పాదుకొల్పాలి. సరైనదారి కోసం, ఒక లక్ష్యం కోసం ఎదుటివారు మీ వైపు చూస్తే అదే అన్నిటికన్నా గొప్ప శక్తి, ఆ శక్తి ఉంటే చాలు మీరు ప్రపంచాన్ని ఒకే తాటిమీదకు తీసుకు రాగలరు .

★★★



# ఊడలమర్రి ఉపన్యాసాలు



. అర్ధరాత్రి కావస్తోంది. నిద్ర పట్టక
అటు ఇటు తెగ దొర్లుతున్నాడు విక్రమార్కుడు మంచం మీద.

"ఇంతలో, ప్రభూ మన వేగులు మీ దర్శనం కోసం వేచి వున్నారు" అంటూ ఓ భటుడు వచ్చి విన్నవించాడు .

వేగులా? ఈ వేళప్పుడా?" అని మనసుల్లో అనుకుండూ "ప్రవేశపెట్టు.. "అంటూ మంచం మీద నుండి లేచి వచ్చి పక్కనేవున్న సోఫాలో కూలబడ్డాడు.

కంప తీసి శత్రురాజులు దండెత్తి వస్తున్నారా? ఏమై వుంటుంది అని అలోచిస్తుండగా

"ప్రభూ, మీకోసం ఓ అత్యవసర వార్త " అంటూ వేగులు విక్రమార్కుడి ముందు నిలబడ్డారు భయం, భయంగా

# భేతాళ భారతం



“ చెప్పండి ఏమిటా వార్త “అన్నాడు వాళ్ళ వంక చూస్తూ

“ మన దిబ్బ రాజ్యాన్ని వరదలు పెద్ద ఎత్తున ముంచ బోతున్నాయి’ అంటూ సెలవిచ్చారు వేగులు.

“ఓస్ అంతేనా? నేను ఇంకా ఏదో అనుకున్నాను” అని మనసులోనే అనుకుంటూ,

‘ సరే మేము చూసుకుంటాము, మీరింక వెళ్ళవచ్చు ” అన్నాడు . అన్నాడే కాని, అసలు వరదలు ఎట్నుంచి వస్తున్నాయి? ఆ వచ్చే వరదల్ని ఎలా ఆపాలి,వరదల నుంచి ప్రజల్ని ఎలా కాపాడుకోవాలి?’ అనేక ప్రశ్నలు విక్రమార్కుడు బుర్రలో గిర్రున తిరగటం మొదలుపెట్టాయి.

ఇంతలో’, ‘మహారాజా, మహారాజా “అంటూ..మంత్రి గారు పరిగెత్తుకుంటూ వచ్చాడు–

“ఏమిటి మహామంత్రి) ఆ కంగారు. “ప్రశ్నించాడు విక్రమార్కుడు

“కంగారు కాక ఏమిటి మహా ప్రభ, మన దిబ్బ రాజ్యాన్ని వరదలు ముంచెత్త పోతున్నాయి. “అంటూ. చెప్పుకొచ్చాడు.

వేగులు ఇప్పుడే కదా నాకు చెప్పింది, మరి మంత్రి కెలా తెలిసింది. వీళ్ళు కూడా అందరికీ చెప్పిన తరువాతే నాకు చెపుతున్నట్లు వున్నారు, అందుకనే అతి రహస్యం బట్ట బయలు అని ఊరికినే అన్నారా అని మనసులో అనుకుంటూ

పైకి మాత్రం గంభీరంగా, “తెలిసింది, ఇప్పుడు ‘ఏమిటి చెయ్యటం’ అన్నాడు దర్పం ప్రదర్శిస్తూ

“అదే నాకూ పాలు పోవటంలేదు మహారాజా, మన రాజ్యం పక్కగా బురదమేరు నది ప్రవహిస్తున్న సంగతి తెలిసిందే, కాని అది పొంగి ఎటు ప్రవహిస్తుందో అర్థం కావట్లేదు. ఒకవేళ మనవైపు ప్రవహిస్తే మనం అందరం మునిగిపోక తప్పదు. అదే కనుక అవతలి వైపు ప్రవహిస్తే జనం పెద్ద ఎత్తున గల్లంతవుతారు ‘’ అంటు చావు కబురు చల్లగా చెప్పాడు మంత్రి)

ఇప్పడేమిటి చెయ్యటం ముందు చూస్తే నుయ్యి,వెనుక చూస్తే గొయ్యిలా తయారయ్యింది పరిస్థితి. ఏదో ఒకటి చెయ్యక పోతే అందరం మునిగి పోయేలా ఉన్నాము అని అనుకుంటూ వుండగా భేతాళుడు గుర్తుకు వచ్చాడు.

వెంటనే భేతాళుడిని మనసులో స్మరించుకోగానే, భేతాళుడు విక్రమార్కుడి ముందు ప్రత్యక్ష మయ్యాడు.

విక్రమార్కుడిని చూస్తూ ‘రాజా ఏమిటి విషయం ఎందుకింత త్వరగా రమ్మని పిలిచావు.. “అంటు అడిగాడు.

వచ్చిన ఆపద గురించి విక్రమార్కుడు వివరించాడు.

“సరే వచ్చే వరదని నేను ఆపలేను కాని, నా కాలో చెయ్యో అడ్డం పెట్టి దానిని ఎటు మళ్ళించమంటే అటు మళ్ళీస్తాను “ అన్నాడు భేతాళుడు.

భేతాళుడు అడిగిందానికి ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక మంత్రివంక చూసాడు విక్ర మార్కుడు

ఇందులో ఆలోచించేదేముంది, అవతలి పక్క వున్నజనం మీదకు మళ్ళించటమే “నిష్కర్షగా అన్నాడు మంత్రి

మరి జనం కొట్టుకు పోతే …” సందేహం వెలిబుచ్చాడు విక్రమార్కుడు


“పోతే పోనీ రాజా, అదీ ఒకందుకు మంచిదే. వరదల్లో మునిగి పోయిన వాళ్ళను పరామర్శించి, వాళ్ళకు ఏదో ఒకటి సాయం చేస్తే సరిపోతుంది. పేరుకు పేరు ప్రచారానికి ప్రచారం …” అంటూ తన వెధవ తెలివితేటలను బయటు పెట్టాడు మహామంత్రి)

“” నువ్వు చెప్పింది బాగానే వుంది కాని, సాయం చెయ్య టానికి ఖజానాలో డబ్బులెక్కుడున్నాయి.. “

“మరీ మంచిది, అండగా వుంటాము … అనకుంటాం” అని అందరికి వెబుతాము, వాళ్ళతో నాలుగు ఫొటోలు దిగి మన అస్థాన పత్రికల్లో వేస్తే సరి

వాళ్ళ మాటలు విన్న భేతాళుడికి కోపం నషాలానికి అంటింది

“ఆదుకుంటా ము …అండగా వుంటాము..ఇలా . ఎన్నాళ్ళు చెబుతారు. అసలు ఇంత వరకూ





# భేతాళ భారతం

మీరు ఎవరినన్నా అదుకున్నారా? మొన్నటికి మొన్న పెద్ద ప్రమాదం సంభవిస్తే ' అక్కడ కూడా ఇదే మాట చెప్పారు. ఇంతవరకూ వీశమెత్తు సాయం చెయ్యలేదు' అన్నాడు గట్టిగా మహా మంత్రి

" అండగా వుంటాము... అదుకుంటాం అన్నంత మాత్రాన అందరినీ ఆదుకుంటూ పోతే ఎక్కడ మంచి డబ్బులు తేవాలి, ఆసలే ఖజానా ఖాళీ " సర్దిచెప్పబోయాడు "అవునవును. ఎంతమందిని అని ఆదు కుంటాము.అందుకే ఏదో ఒకటి చెపుతూ వుంటాము. మేమే కాదు అంతకు ముందున్న రాజులు ఇలాగే చెప్పే వాళ్ళు . ఇవి తర తరాలుగా వస్తున్న వాగ్దానాలు, ఇలా మాట్లాడమని మా తాతలు తండ్రులు నేర్పారు . అసలు నన్నడిగితే అప్పడప్పుడు ఇలాంటివి. జరుగుతూ వుంటేనే, ప్రజలకు మనం గుర్తుంటాము లేకపోతే మనల్ని వాళ్ళు మర్చిపోతారు" అంటూ వత్తాసు పలికడు విక్రమారుడు.

వాళ్ళ మాటలకు తీవ్రంగా నొచ్చుకున్న భేతాళుడు, "రాజా నువ్వు కూడా ఫక్తు రాజకీయ నాయకుడిలా. మాట్లాడటం ఏమి బాగా లేదు' అంటూ విక్రమార్కుడు తప్పు చేస్తున్నాడని చెప్పకనే చెప్పాడు

"పరిపాలన అంటేనే రాజకీయం ,రాజకీయం అంటేనే పరిపాలన – రాచరికమైనా, ప్రజాస్వామ్యమైనా ఇలాగే వుంటుంది. మీ దెయ్యాలకు ఇవేవి తెలియవులే" అన్నాడు విక్రమార్కుడు.

"అవునవును దెయ్యలకు ఇవన్నీ తెలియవు. మేము మాట ఇస్తే కట్టుబడి వుంటాము. అందుకనే మీరూ చెప్పిందల్ల చేస్తున్నాను .నాకు మీరు మనుషల్లాగా కుడా కనపడట్లేదు .మనుషి ముసుగు వేసుకున్న నారా రూప రాక్షసులు అంటూ అక్కడి నుంచి మాయం అయి పోయాడు .

" భేతాళ ,భేతాళ ... "అని ఎన్ని సార్లు పిలిచినా భేతాళుడు ప్రత్యక్షం కాలేదు. ఆకాశం నుండి మాత్రం " ఆదుకుంటా... అండగా వుంటా "అనే మాటలు మాత్రం వినడుడ్డాయి.


★★★




# మన కథానాయకులు

## మహా కవుల మానస పుత్రులు

## సారంగపాణి




పోరాటాల చరిత్రలో తెలంగాణా సాయుధ పోరాటానికి ఓ ప్రత్యేక స్థానం ఉంది. యావత్ ప్రపంచపు దృష్టినీ ఆకర్షించిన పోరాటాల్లో ఇదొకటి. మిగిలిన దేశం యావత్తూ పరాయిపాలకులని తరిమికొట్టడం కోసం పోరుని ఉద్ధృతం చేసిన సమయంలో, నిజాం పాలనని అంతమొందించడం కోసం ఆయుధం పట్టారు తెలంగాణా ప్రజ. అమాయకులైన ప్రజలని ఇంత పెద్ద పోరాటం చేసేలా ప్రేరేపించిన పరిస్థితులు ఏమిటి? నిజాం పాలనలో ప్రజల జీవితం ఎలా ఉండేది? లాంటి ఎన్నో ప్రశ్నలకి జవాబిచ్చే పుస్తకం నాలుగున్నర దశాబ్దాల క్రితం దాశరథి రంగాచార్య రాసిన 'చిల్లర దేవుళ్ళు.' చిల్లరదేవుళ్ళు డా.దాశరథి రంగాచార్య రచించిన నవల. పూర్వపు నైజాం ప్రాంతంలోని తెలంగాణ పల్లెలో తెలంగాణ సాయుధ పోరాటానికి ముందు కాలాన్ని నవలలో చిత్రీకరించారు. ఇది కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన నవల.




తెలుగు పాఠకులకి దాశరథి రంగాచార్యని పరిచయం చేయాల్సిన పనిలేదు. మూడుతరాల రచయితలు, పాఠకులకి వారధి ఈ బహుభాషా పండితుడు. నిజాం అకృత్యాలకి ప్రత్యక్ష సాక్షి. తెలంగాణా పోరాటం పూర్వాపరాలని అక్షరబద్ధం చేయాలనే ఆకాంక్షతో నవలా రచన ప్రారంభించిన రంగాచార్య ఇందుకోసం 1964 లో 'చిల్లర దేవుళ్ళు' తో శ్రీకారం చుట్టారు. కథాకాలం అంతకు రెండు దశాబ్దాలకి పూర్వం. కథాస్థలం తెలంగాణలోని ఓ కుగ్రామం. సంగీతోపాధ్యాయుడు సారంగపాణి బ్రతుకుతెరువు వెతుక్కుంటూ విజయవాడ నుంచి ఆ ఊరికి చేరుకోడం కథ ప్రారంభం. తెవట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి, గంగు వంటి నవలల ద్వారా నాటి జీవన చిత్రణ చేయాలనే ప్రయత్నం ప్రారంభించారు. ఆ నవలల ప్రణాళిక పూర్తి కాకుండానే ఆళ్వారు స్వామి మరణించారు. సాయుధపోరాట యోధులుగా, సాహిత్యవేత్తలుగా ఆళ్వారుస్వామికీ, రంగాచార్యులకూ సాన్నిహిత్యం ఉండేది. పోరాటానికి పూర్వం, పోరాట కాలం, పోరాటం అనంతరం అనే విభజనతో నవలలు రాసి పోరాటాన్ని నవలలుగా రాసి అక్షరీకరించాలనీ, అది పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న సాహిత్యవేత్తలపై ఉన్న సామాజిక బాధ్యత అనే అభిప్రాయాలను వారిద్దరూ పంచుకున్నవారే కావడంతో ఆళ్వారుస్వామి మరణానంతరం ఆ బాధ్యతను రంగాచార్యులు స్వీకరించారు. ఆ నవలా పరంపరలో తొలి నవలగా 1942వరకూ ఉన్న స్థితిగతులు "చిల్లర దేవుళ్లు"లో కనిపిస్తాయి.

నాణానికి మరోవైపు చూస్తే తెలంగాణ పోరాటం ముగిసిన దశాబ్దికి కొందరు నిజాం రాజును

# మన కథానాయకులు



మహనీయునిగా, ఆ నిజాం రాజ్యస్థితిగతులను ఆదర్శరాజ్యానికి నమూనాగా పలు రాజకీయ కారణాల నేపథ్యంలో కీర్తించారనీ, ఆరోగ్యాన్ని నాశనం చేసుకుని, ప్రాణాన్ని లెక్కచేయక నిజాంను ఎదిరించిన తమకు ఆనాటి దుర్భర స్థితిగతుల్ని ఇలా అభివర్ణిస్తూంటే ఆవేశం వచ్చేదని రంగాచార్య ఒక సందర్భంలో పేర్కొన్నారు. నిజాం రాజ్యంలో బానిసల్లా జీవించిన ప్రజల స్థితిగతులను, మానప్రాణాలను దొరలు కబళించిన తీరును ఆ నేపథ్యంలో ప్రపంచమే ఆశ్చర్యపోయేలా సాగిన తెలంగాణా సాయుధపోరాటం, పోరాటానంతర స్థితిగతులు వంటివి భావితరాలకై అక్షరరూపంగా భద్రపరచదలిచిన ఆళ్వారుస్వామి ప్రణాళికను స్వీకరించినట్టు రచయిత తెలిపారు అందుకనే చిల్లర దేవుళ్లు కథాకాలం 1936-42 ప్రాంతంలోనిది. కథాస్థలం తెలంగాణాలోని ఓ చిన్న పల్లెటూరు. నవల ప్రారంభంలో సారంగపాణి అనే సంగీత ఉపాధ్యాయుడు బతుకుతెరువు కోసం విజయవాడ నుంచి ఆ ఊరికి వస్తాడు. ఊరి నడుమ దేశ్‌ముఖ్ రామారెడ్డి గడీ ఉంటుంది. అది ఊరి మొత్తానికీ ఏకైక భవంతి కాగా కరణం వెంకట్రావుతో పాటుగా మరికొందరికి మాదిరి ఇళ్ళు ఉంటాయి. మిగతా ఊరందరివీ గుడిసెలు. నిజాం పాలనలో




లభించిన విపరీతమైన అధికారాలతో దొర, కరణం ఊరిని పరిపాలిస్తూ ఉంటారు. సంగీతం పట్ల ఆసక్తి ఉన్న దొర పాణికి తన గడీలో ఆశ్రయమిస్తాడు. రోజూ పాణి పాట వింటూ, అతనికి ఊళ్ళో కరణం కూతురు తాయారుతో పాటుగా రెండు మూడు సంగీత పాఠాలు ఏర్పాటుచేస్తాడు.


పాణికి పోనుపోనూ ఊళ్ళో దొరది ఎదురులేని శాసనమని తెలుస్తుంది. చిన్న చిన్న తప్పులు చేసినా, తన అధికారాన్ని ఏమాత్రం తక్కువచేసినా దొర ఎలాంటి కఠినశిక్షలు విధిస్తాడో తెలుస్తూంటుంది. దొరకీ కరణానికి వైరం ఉన్నా జనాన్ని అణచివేయాల్సి వస్తే మాత్రం ఏకమైపోవడం కూడా చూస్తాడు. గడీలో ఆడబాపగా పనిచేస్తున్న వనజది వేశ్య కన్నా దారుణమైన జీవితం. ఐతే ఆమె సారంగపాణిని ప్రేమిస్తుంది. దొర కూతురు మంజరి, మరోవైపు కరణం కూతురు తాయారు కూడా అతనిపై మనసుపడతారు. తాయారు మరో అడుగు ముందుకువేసి తనను పెళ్ళిచేసుకుంటే తండ్రి కరణీకం ఇప్పిస్తాననీ, లేదంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందనీ హెచ్చరిస్తుంది.

మరో వైపు భూతగాదాల్లో లంబాడీలను కరణం మోసం చేయగా ఆదుకోవాల్సిన పోలీసులు కరణానికి మద్దతుగా ప్రజలపైనే కాల్పులు జరుపుతారు. ఓ లంబాడీ స్త్రీపై అత్యాచారం చేయబోగా ఆత్మగౌరవంతో ఆ ప్రయత్నం నుంచి కాపాడుకునేందుకు పోలీసు అధికారిని చంపుతుంది. ఆ వెంటనే తానూ ఆత్మహత్య చేసుకుంటుంది. నిజాం మనుషులు కూలీలను బలవంతంగా ముస్లిం మతంలోకి మారిస్తే, ఆ తర్వాత అటు హిందువులూ కాలేక, ఇటు ముస్లిములుగానూ మనలేక పడే బాధలూ చిత్రీకరించింది. దొర బండి రోడ్డుపై వెళ్తూన్న సమయంలో బండికి ముందు మనిషి తప్పుకోమని అరుస్తూ పరుగులు పెట్టడం వంటివి చూపించారు. ఆ పనిచేసే మనిషి వెట్టిచాకిరీతో తిండి లేక ఎంత కునారిల్లిపోతాడో కూడా చిత్రించారు. నిజాం పాలనలో దెబ్బ తింటున్న తెలుగు భాషా సంస్కృతుల సముద్ధరణకు కంకణం కట్టిన మాడపాటి హనుమంతరావు కృషిని పాణి తెలుసుకోవడమూ నవలలో ఉంటుంది. ఈ నేపథ్యంలో కథ ఎలా మలుపులు తిరిగి చివరకు ఏమైందనేది మిగిలిన ఇతివృత్తం.★★★



## కార్టూన్ పేజి

# నవ్వండి ప్లీజ్





శ్రీనివాస్ కార్టూన్లు

**నవ్వటం ఒక యోగం ,**


**నవ్వలేక పోవటం ఒక రోగం ,**

**తరువాత మీ ఇష్టం**











# వార్తల్లో వ్యక్తి

## అలేఖ్య పుంజాల

### తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్



అలేఖ్య పుంజాల... శాస్త్రీయనాట్య పుంజం. ఆమెది యాభై ఏళ్ల నాట్యానుభవం... ముప్పై ఏళ్ల బోధనానుభవం. ఆమె మువ్వలు... కథక్... ఒడిస్సీ.. భరతనాట్యం... కూచిపూడి... అడుగులను రవళించాయి. రాష్ట్రపతి నుంచి పురస్కారం... ఆమెలో సాక్షాత్తూ అమ్మవారిని చూస్తూ ప్రేక్షకులు చేసిన అభివందనం... ఇప్పుడు సంగీతనాటక అకాడెమీకి వన్నెలద్దే బాధ్యతలు... ఆమె నాట్యముద్రలతో పోటీ పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్‌గా ప్రముఖ కూచిపూడి నర్తకి అలేఖ్య పుంజాల బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ అలేఖ్య పుంజాల (జ. ఏప్రిల్ 9, 1962) కూచిపూడి కళాకారిణి, నాట్య గురువు. తెలుగు విశ్వవిద్యాలయంలో నృత్య బోధకురాలిగా అనేకమందికి నృత్యశిక్షణ ఇచ్చిన అలేఖ్య, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ హోదాని అందుకున్న తొలి మహిళగా రికార్డు సృష్టించింది.



# వార్తల్లో వ్యక్తి



అలేఖ్య 1962, ఏప్రిల్ 9న మార్గం నరసింగరావు, సుగుణ దంపతులకు హైదరాబాదులో జన్మించింది. 'ప్రాచీన చరిత్ర, కళలు' అనే అంశంపై పోస్ట్‌గ్రాడ్యుయేషన్ తోపాటు ఎంఏ ఇంగ్లీషు లిటరేచర్, సైకాలజీ చదివిన అలేఖ్య తన గురువు ఉమా రామారావు సలహామేరకు 1989లో తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎంఏ కూచిపూడిలో చేరింది. అలేఖ్యకు మాజీ కేంద్రమంత్రి కీ.శే. పుంజల శివశంకర్ కుమారుడు వినయ్‌కుమార్ తో వివాహం జరిగింది. వీరిది ప్రేమ వివాహం. వినయ్‌కుమార్ గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యనిపుణులుగా పనిచేస్తూ, రాజకీయాలలో ఉన్నాడు.వీరికి ఇద్దరు కుమారులు. పెద్దబ్బాయి శాశ్వత్ రాంశంకర్, కోడలు సంజన న్యాయవాది వృత్తిలో ఉన్నారు. చిన్నబ్బాయి దేవాన్ష్ కృష్ణశంకర్ అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నాడు.

తన నాలుగవ ఏటనుండే గురువు దయాల్ సరన్ వద్ద ఒడిస్సీ, కథక్ అంశాలలో శిక్షణ పొందిన అలేఖ్య నాట్యాచార్యురాలు ఉమా రామారావు వద్ద కూచిపూడి నృత్యశిక్షణ తీసుకున్నది. వందలాది మందికి నృత్యంలో శిక్షణను ఇస్తుంది. తన నాట్యంతో, అభినయంతో రాజమండ్రి సాహిత్యపీఠం నుండి అభినయ తపస్విని అనే బిరుదును అందుకుంది. దేశ విదేశాల్లో జరిగిన సదస్సుల్లో పత్రాలు సమర్పించింది. అనేక పరిశోధనాత్మక ప్రాజెక్టులను పూర్తిచేసింది. కూచిపూడి నృత్యంపై శిక్షణా శిబిరాలు నిర్వహించింది. యునైటెడ్ కింగ్‌డమ్, సిరియా, అబుదాబీ, దుబాయ్, మస్కట్, కతర్, లెబనాన్, బహ్రెయిన్, సైప్రస్, పోలాండ్, టర్కీ, బల్గేరియా, మారిషస్ వంటి దేశాలలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించి జాతీయ స్థాయిలో పలు పురస్కారాలను అందుకొని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.

ప్రపంచ తెలుగు మహాసభ వేదికపై ఓరుగల్లు వీరవనిత రాణీ రుద్రమ నృత్యరూపక ప్రదర్శన,లకుమ, నాయకి, సత్యభామా విలాసం, అలిమేలు మంగావిలాసం, దుర్గాసుర సంహారం, ద్రౌపతి, చిత్రకూట మహత్యం, ఆండాల్ కళ్యాణం వంటి పలు పురాణ పాత్రల ఆధారంగా నృత్యప్రదర్శనలు, మండోదరి కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శన ఆమెకు ఎంతో పేరు తెచ్చి పెట్టాయి .

డాక్టర్ సి. నారాయణరెడ్డిగారితో కలిసి ప్రయాణిస్తున్న సందర్భంలో ఆయన రాసిన 'కర్పూర వసంతరాయలు' గేయకావ్యాన్ని వినటం జరిగింది . 14వ శతాబ్దంలో కొండవీటి రెడ్డిరాజుల ఆస్థానంలో నర్తకి లకుమాదేవి. కావ్యంలో లకుమాదేవి పాత్ర అద్భుతంగా ఉంది. ఆ పాత్రను ప్రదర్శించడానికి నారాయణరెడ్డి గారి అనుమతి తీసుకుని దాన్ని నృత్య రూపకంగా మార్చారు వేలు నాచియార్ తమిళనాడులో ప్రఖ్యాతి చెందిన మహిళా పాలకురాలు, బ్రిటిష్ పాలకులతో పోరాడిన యోధ. ఆ పాత్రను ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా 'వారియర్‌ఉమెన్ ఆఫ్ భారత్' నాట్యరూపకంలో ప్రదర్శించారు. నేను అమ్మవారి పాత్ర ప్రదర్శించినప్పుడు నాలో అమ్మవారిని చూసుకుని ఆశీర్వాదం కోసం సాష్టాంగ ప్రణామం చేసిన ప్రేక్షకుల అభిమానం ఎంతో గొప్పది. వారి అభిమానానికి సదా కృతజ్ఞతతో ఉంటాను అన్నారు .





క్రైం సీరియల్

# డెత్ మెసేజ్





ప్రభ లేచేసరికి బాగా తెల్లారిపోయింది. అప్రయత్నంగా ఆమెకు రవి గుర్తుకువచ్చాడు. దాంతో ఆమె నిద్రమత్తు వదిలిపోయింది. బట్టలు సరిచేసుకుని గదిలోంచి బయటకు వచ్చింది. రవి గదితలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి. లోపల ఉన్నాడో లేదో తెలియదు. తలుపులు మెల్లగా తీసి చూసింది.


ఆశ్చర్యం రవి గదిలోనే ఉన్నాడు. మంచంమీద ఆదమరిచి నిద్రపోతున్నాడు. మెల్లగా దగ్గరకు వెళ్ళి చూసింది. గాఢంగా నిద్రపోతున్నాడు అతను చాతీమీద ఫోటో కనిపించింది. దాని మీద అతని చేతులు ఉన్నాయి. మెల్లగా చేతులు తీసి ఫోటో తీసింది.

అది రవి తల్లితండ్రి ఫోటో.

అతని తల్లి తండ్రి పక్కపక్కన నిల్చుని ఉన్నారు.

ఇద్దరు చూడముచ్చటగా ఉన్నారు. ముఖ్యంగా రవి తండ్రి చాల గంభీరంగా ఉన్నాడు. మొహంలో

# క్రైం సీరియల్



## జరిగిన కథ

పోలీసు డిపార్ట్మెంటు లో పనిచేసిన సుయోధనరావు ను ఎవరో అనుసరిస్తూ ఉంటారు .అవినాష్, కుసమలు ఒకరిని ఒకరు ఇష్టపడతారు. సుయోధనరావును వెంటాడుతున్న వ్యక్తే అవినాష్ ని కుడా అనుసరిస్తూ ఉంటాడు. సుయోధన రావ్, ఒక కుటుంబాని అన్యాయం చెయ్యటంతో అ కుటుంబం లోని వాళ్లు ఆత్మహత్య చేసుకుంటారు . అ కుటుంబం లోని వారసుడు అతని మీద పగబడతాడు. కుసుమకు అతడు ఫోన్ చేసి బెదిరిస్తుంటాడు.సాగర్ భార్య ప్రమీల ఫోన్ చేస్తే సుయోధన రావు అక్కడికి వెళతాడు. అక్కడ సాగర్ చచ్చిపడి ఉంటాడు .ఫ్యామిలీ డాక్టర్ ప్రకాష్ కి ప్రమీలకి సంబంధం ఉండనే అనుమానం తో ప్రకాష్ తో గొడవ పడతాడు సాగర్. కోపం లో ప్రకాష్ సాగర్ని చంపేస్తాడు . ప్రకాష్ కోసం సుయోధన రావు వెళితే అతను కనిపించుడు. చివరకు అతను చచ్చి శవమై తేలతాడు .కాని చనిపోయింది ప్రకాష్ కాదు సాగర్ అని తెలుసుకుంటాడు సుయోధన రావు .సుయోధన రావుకు బెదిరింపు లేఖ వస్తుంది.రవితన తండ్రిని చంపినా సుయోధన రావును చంపాలని నిర్ణయించుకుంటాడు .సుయోధనరావు జాగింగ్ చేసే టప్పుడు రవి అతన్ని కాల్చి చంపుతాడు.పోలీసులు దర్యాప్తు మొదలు పెడతారు.హంతకుడు అవినాష్తల్లిని కుడా చంపుతానని మెసేజ్ పంపుతాడు .లీన రవిని బెదిరిస్తుంది .హంతకుడి బొమ్మలు గీయిస్తాడు ప్రతాప్ .

ఇక చదవండి

కళ ఉట్టిపడుతోంది. పక్కన రవి తల్లి కూడా ఆయనకు తగినట్టుగానే ఉంది. వాళ్ళను చూస్తుంటే ఎంతో గౌరవం భక్తి కలిగాయి.

ఒక్క నిమిషం పాటు ఫోటో చూసింది. అప్పుడే రవి మెల్లగా కదిలాడు. చప్పున ఫోటోను అతని చాతి మీద పెట్టి ఇవతలకు వచ్చేసింది.

గంట తరువాత లేచాడు రవి. ఇద్దరు డైనింగ్ హాలులో కాఫీ తాగారు. తన కథ గురించి అతను ఏమైన చెప్తాడా అని ఎదురుచూసింది ప్రభ. కాని అతను ఆ ప్రస్తావన తీసుకురాలేదు. ఏదో ఆలోచిస్తునట్టుగా కనిపించాడు. టిఫిన్ పూర్తిచేసిన తరువాత ఎవరి గదిలోకి వాళ్ళు వెళ్ళిపోయారు. ప్రభకు మాత్రం చాల అసహనంగా ఉంది. రవి కథ ఎప్పుడు పూర్తిచేస్తాడో తెలియదు. రోజుకు కొంచం మాత్రం చెప్పుతున్నాడు. ఇక్కడికి వచ్చి నాలుగు రోజులు గడిచాయి.

ఆఫీసుకు సెలవు పెట్టింది. మొదటిరోజు రవిని అడిగి అతని సెల్ తీసుకుంది. తనకు నాలుగురోజులు సెలవు కావాలని అడిగింది. ఆమె బాస్ ఏమిటి ఎందుకు అని అడగలేదు. సెలవు గ్రాంట్ చేశాడు. ఈ రోజతో సెలవు పూర్తవుతుంది. రేపు డ్యూటిలో జాయిన్ కావాలి. కాని ఆ పరిస్థితి ఇక్కడ కనిపించటం లేదు.

అతను కథ పూర్తిచెయ్యాలి. తరువాత ఇక్కడనుంచి వెళ్ళాలి. కథ పూర్తిగా వినకుండ ఇక్కడనుంచి కదలాలని ఆమెకు ఇష్టంలేదు. ముఖ్యంగా అలేఖ్య ఏమైందో తెలుసుకోవాలని ఉంది. సస్పెన్స్ తట్టుకోలేకపోతుంది. ఉద్వేకంతో నరాలు చిట్లిపోతున్నట్టుగా ఉంది.

ఈ రకంగా ఆలోచిస్తూ గదిలో కూర్చుంది ప్రభ. గంట తరువాత గదిలోకి వచ్చాడు రవి. ట్రిమ్ గా తయారయ్యాడు. ఎక్కడికో వెళుతున్నట్టుగా ఉన్నాడు. ఆమె అడగాలనుకుంది. కాని అంతకంటే ముందే అతను చెప్పాడు.

"నేను ఆఫీసుకు వెళుతున్నాను. సెలవు ఎక్స్టెంట్ చేస్తున్నాను. బాస్ తో మాట్లాడి వస్తాను"అన్నాడు.

"ఈ రోజుతో నా సెలవు కూడా ముగుస్తుంది. నేను కూడా నా బాస్ తో మాట్లాడాలి. సెలవు ఎక్స్టెంట్ చెయ్యాలి"అంది.

"అవసరం లేదు. రేపు





# క్రైం సీరియల్

నువ్వు డ్యూటిలో జాయిన్ కావచ్చు''అన్నాడు.

“అంటే”అంది ఆశ్చర్యంగా.

“ఏముంది ఈ రోజు నా కథ పూర్తిచేస్తాను. తరువాత నిన్ను ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను. ఇప్పటికి ఇంతే. రెండు గంటల తరువాత వస్తాను. తరువాత తీరికగా మాట్లాడుకుందాం బై”అని వెళ్ళిపోయాడు.

బైక్ వెళ్ళిపోయేంతవరకు అలాగే ఉండిపోయింది ప్రభ. తరువాత బయటకు వచ్చింది. అప్పుడే వాచ్ మెన్ గేటు వేస్తున్నాడు.

సెల్ కోసం వెతికింది. కాని అది ఎక్కడ కనిపించలేదు. అది రవి దగ్గర ఉందని ఆమెకు తెలుసు. కాని ఎక్కడ పెట్టాడో మాత్రం ఊహించలేకపోతుంది.

కేర్ టేకర్ తో ఇంకో కప్పు కాఫీ కావాలని చెప్పింది.

XXXX

“మళ్ళి సెలవు కావాలా? కోపంగా అన్నాడు రవి బాస్.

“అవునుసార్”అన్నాడు రవి. “అర్జంట్ పని మిగిలిపోయింది. అది పూర్తిచెయ్యాలి. లేకపోతే చాల నష్టం వస్తుంది.”

తలపట్టుకున్నాడు రవి బాస్. అతనికి రవి ప్రవర్తన కొంచం కూడా అర్ధంకావటం లేదు. తరుచు సెలవులు పెడుతున్నాడు. కారణం చెప్పడు. ఫోన్ చేసి సెలవు కావాలని అడుగుతాడు. ఇవ్వక తప్పటం లేదు. అదే వేరేవాళ్ళకు అయితే ఇచ్చేవాడు కాడు. కాని రవి విషయం వేరు. చాల తెలివైనవాడు అతను. పని బాగాచేస్తాడు. పెండింగ్ వర్క్ పెట్టడు. సమయానికి ప్రాజెక్ట్ పని పూర్తిచేస్తాడు.

అవసరమైతే రెండు గంటలు ఎక్కువ పనిచేస్తాడు. పైగా ఆఫీసకు టైంకు వస్తాడు. డిసిప్లిన్ పాటిస్తాడు. ఇన్ని మంచిలక్షణాలు ఉన్నాయి అతనికి. అందుకే రవి అంటే చాల ఇష్టం అతని బాస్ కు. అందుకే సెలవు అడిగినప్పుడల్లా ఇచ్చాడు. కాని మరి అది ఎక్కువైపోయింది. మిగత స్టాఫ్ అందరు అసహనం ఫీలవుతున్నారు. అతనికి అంత స్పెషల్ ట్రీట్ మెంట్ ఇవ్వటానికి కారణం ఏమిటో అని తర్జనభర్జన పడుతున్నారు. కాని డైరక్టుగా బాస్ ను అడగటానికి ఎవరికి ధైర్యం లేదు. అందుకే కుక్కిన పేనులా ఉండిపోతున్నారు.

“ఈఒక్కసారికి ఇవ్వండి. పని పూర్తిచేసుకుని వెంటనే జాయిన్ అవుతాను. పెండింగ్ పని పూర్తిచేస్తాను. తరువాత ఇంకెప్పుడు సెలవులు అడగను”అన్నాడు రవి.

అతని మాటలకు బాస్ కరిగిపోయాడు. వెంటనే సెలవు సాంక్షన్ చేశాడు.

“నాలుగు రోజులు మాత్రం ఇస్తున్నాను. తరువాత ఒక్క రోజు కూడా ఇవ్వను. చెప్పినట్టుగా డ్యూటికి వచ్చేయ్యాలి”అన్నాడు బాస్.

అలాగే అన్నాడు.

తరువాత రవి బయలుదేరాడు. ఆఫీసులోంచి తిన్నగా సుయోధనరావు ఇంటికి వెళ్ళాడు. బండిని దూరంగా పార్క్ చేశాడు. తరువాత మెల్లగా క్యాజువల్ గా నడుస్తూ ఇంటి దగ్గరకు వచ్చాడు. గేటు దగ్గర ఇద్దరు పోలీసులు ఉన్నారు. స్టూల్ మీద కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు. వాళ్ళ పై జేబులో రవి ఫోటో ఉంది. రోజుకు పది సార్లు అయిన ఆ ఫోటోను చూస్తారు. కాని దగ్గరకు వచ్చిన మనిషిని మాత్రం గమనించలేదు. మాట్లలలో పూర్తిగా మునిగిపోయారు.

కానిస్టెబుల్స్ ను చూసి నిరుత్సాహంగా నిటుర్చాడు రవి. ఇప్పటికే బాగా ఆలస్యమైంది. ఇంకా ఎన్నిరోజులు కాచుకోవాలో తెలియటం లేదు. లోపల ఇంకా ఎంత మంది ఉన్నారో తెలియదు. లోపల ఎంత మంది ఉన్నా ఫర్వాలేదు. వాళ్ళను ఎలోగో మేనేజ్ చెయ్యవచ్చు. కాని గేటు దగ్గర ఉన్న వాళ్ళను ఏమార్చటం అంత తేలికకాదు. ఒక్క అయిదు నిమిషాలు వాళ్ళు పక్కకు వెళితే అప్పుడు అతని పని పూర్తి అవుతుంది. కాని అది ఎలా జరగుతుంది.

ఆలోచిస్తూ రెండు క్షణాలు అలాగే





# క్రైం సీరియల్

నిలబడ్డాడు. తరువాత ఏదో నిర్ణయించుకున్నట్టు బైక్ స్టార్ట్ చేశాడు. తిన్నగా ఫారమ్ హౌజ్ కు వెళ్ళాడు.

బైక్ పార్క్ చేసి లోపలికి వెళ్ళాడు. హాలులో ప్రభ కనిపించలేదు. ఆమె ఎప్పుడు హాలులో కూర్చుని ఉంటుంది. టీవి చూస్తుంది. లేకపోతే ఏదో పుస్తకం చదువుతుంది. బెడ్ రూంలోకి వెళ్ళి చూశాడు. అక్కడ లేదు. రిఫ్రెష్ రూమ్ లో కూడా లేదు. చేసేది లేక మేడ పైకి వెళ్ళాడు. అక్కడ కనిపించింది.

పిట్ట గోడకు ఆనుకుని నిల్చుని ఉంది. దూరంగా కనిపిస్తున్న నగరం వైపు తదేకంగా చూస్తోంది.

"ఇక్కడ ఉన్నారా. ఎక్కడ కనిపించకపోయేసరికి కంగారుపడ్డాను."అన్నాడు రవి తేలికగా నిటురుస్తూ.

"పారిపోయానని భయపడ్డారా? నవ్వుతూ అడిగింది ప్రభ.

"మీరు ఆ పని చెయ్యరు. ఆవిషయం నాకు తెలుసు. పారిపోవాలనుకుంటే ఎప్పుడో పోరిపోయేవారు. ఇన్నిరోజులు ఆగేవారు కాదు"అన్నాడు.

ఇప్పుడు అతను బహువచనం ప్రయోగించటం గమనించింది ప్రభ.

"మీ పని పూర్తిఅయిందా"అడిగింది.

"ఇంకా లేదు."

"ఏం అయింది. పరిస్థితులు అనుకూలంగా లేవా?

"కార్యవాది పరిస్థితులను చూసి భయపడడు. తనకు అనుకూలంగా మార్చుకుంటాడు."

"మీరు అనుకున్నంత తేలికకాదు. అవినాష్ మీ లాగా బాగా చదువుకున్నాడు. తెలివైనవాడు. తన తల్లిని ఎలాగైన కాపుడుకుంటాడు. ఆ నమ్మకం నాకుంది"అంది ప్రభ.

"నా మీద నమ్మకం లేదా. నేను పట్టుబడతానని భయపడుతున్నారా."

"అవును. మీరు ఒక పోలీస్ ఆఫీసర్ ను హత్యచేశారు. అది గుర్తుపెట్టుకోండి. ఇప్పుడే న్యూస్ విన్నాను. ఇన్స్ పెక్టర్ ప్రతాప్ మీ కోసం గట్టిగా ప్రయత్నం చేస్తున్నాడు. ఈ మేరకు తన డిపార్ట్ మెంట్ సహకారం సహాయం తీసుకుంటున్నాడు. పైగా ప్రెస్ పబ్లిక్ కూడా అతన్ని సపోర్ట్ చేస్తున్నారు. మీ ఫోటో సిటీ అంతా పంచబడింది. ఎవరు మిమ్మల్ని చూసిన గుర్తుపడతాడు. వెంటనే పోలీసులకు కాల్ చేస్తాడు. అందుకే"అని ఆగిపోయింది.

"అందుకే"ఏం చెయ్యాలి.

"నా మాటలు మీకు రుచించకపోవచ్చు. కాని ఇది మాత్రం నిజం. ఇంకా ఎంత కాలం పోలీసులనుంచి తప్పించుకుంటారు. అందుకే నా మాట వినండి. దయచేసి పోలీసులకు లొంగిపోండి. మీరు చేసింది ఒక హత్య. దానికి చాల తక్కువ శిక్షపడుతుంది. మంచి లాయర్ ను నేను ఏర్పాటు చేస్తాను"అంది ప్రభ.

ఆమె గొంతులో భయం ఉద్వేకం కనిపించింది. పైగా మొహంలో కళ పూర్తిగా ఇంకిపోయింది. తన గురించి ఆమె ఎంతగా తల్లడిల్లిపోతుందో అతనికి అర్థమైంది. జాలిగా చూశాడు అతను. అది ఒక్క క్షణం మాత్రమే.

వెంటనే మాములుగా అయిపోయాడు. తీక్షణంగా చూశాడు.

"ఇంకా నువ్వు నా కథ పూర్తిగా వినలేదు. విన్నతరువాత నీ నిర్ణయం చెప్పు. కిందికి వెళదాం పద. కాఫీ తాగుతూ మాట్లాడుకుందాం"అన్నాడు.

ఇద్దరు బెడ్ రూంలో కూర్చున్నారు. అప్పుడే చీకటిపడుతోంది. కేర్ టేకర్ లైట్లు ఆన్ చేశాడు. తరువాత ఇద్దరికి కాఫీ సర్వ్ చేశాడు.

"రాత్రికి ఏం వండమంటారు"అడిగాడు కేర్ టేకర్.

"కూరగాయలు ఏం ఉంటే అది వండు. చాలు"అన్నాడు రవి.

"నిన్న ఎంత వరకు చెప్పాను"అడిగాడు నవ్వుతూ రవి.

వెంటనే ఆలోచించకుండ గుర్తుచేసింది ప్రభ.





# క్రైం సీరియల్

“క్లాసులో నన్ను పలకరించాలని ప్రయత్నించింది అలేఖ్య. నేను పట్టించుకోలేదు. కోపంతో నా ఒళ్ళు ఉడికిపోతుంది. చెయ్యని తప్పుకు జైలు శిక్ష అనుభవించాను. నన్ను చూడటానికి ఒక్కసారి కూడా లేదు. కనీసం కాల్ చెయ్యలేదు. అది కూడాక్షమించవచ్చు. కాని ఇంటికి వచ్చిన తరువాత కూడా కాల్ చెయ్యలేదు. నేను రహస్యంగా రెండు సార్లు చేశాను. కాని రెస్పాన్స్ ఇవ్వలేదు. దాంతో గొంతుదాక కోపం ఎగదన్నుకు వచ్చింది.  అందుకే నాకు నేనుగా పలకరించకూడదని నిర్ణయించుకున్నాను.

అందుకే అంటిఅంటనట్టు ఉన్నాను.

కాలేజి పూర్తయింది. పుస్తకాలు తీసుకుని ఇంటికేసి నడుస్తున్నాను. అప్పుడే అలేఖ్య నా దగ్గరకు వచ్చింది.


“ఏమైంది నీకు”అంది.

“ఏం కాలేదు”అన్నాను ముక్తసరిగ.

“అయితే ఎందుకు మాట్లాడటం లేదు.?

నేనేం మాట్లాడలేదు. జవాబు చెప్పటానికి కూడా నాకు మనస్కరించలేదు.”

“నీ కోపం నాకు తెలిసింది. కాని ఇందులో నా తప్పు ఏం లేదు. నాన్నగారు అమ్మగారు నా నోరు కట్టేశారు. నా సెల్ ఫోన్ తీసుకున్నారు. నన్ను ఇల్లు కదలనివ్వలేదు. గదిలో పెట్టి



తాళం వేశారు. తప్పించుకోవటానికి ఎంతో ప్రయత్నించాను. కాని వీలుకాలేదు. ఏడ్చీ మొత్తుకున్నాను. కాని నా గోడు ఎవరు వినిపించుకోలేదు. రాత్రంతా గదిలోనే ఉన్నాను. తెల్లవారుజామున తలుపులు తీశారు. కాఫీ టిఫిన్ ఇచ్చారు. తరువాత స్నానం చేసి నాన్నగారి దగ్గరకు వెళ్ళాను.

“నిన్ను కాలేజి మాన్పిద్దామని అనుకున్నాను. కాని మీ అమ్మ ఒప్పుకోలేదు. పోనివ్వండి చదువుకోనివ్వండి అంది. అందుకే కాలేజికి పోనిస్తున్నాను. కాని ఒక హెచ్చరిక మాత్రం చేస్తున్నాను. ఇంకేప్పుడు ఆ అబ్బాయితో మాట్లాడకూడదు. కలుసుకోకూడదు. అదే జరిగితే నేను ఊరుకోను. కాలేజి పూర్తిగా మాన్పించేస్తాను. ఎలాగు నీకు పెళ్ళి చెయ్యాలనుకుంటున్నాం. మంచి సంబంధం వచ్చింది. అబ్బాయి ఇంజీనీరింగ్ డిగ్రీ పూర్తిచేశాడు. న్యూయార్క్ లో మంచి ఉద్యోగం చేస్తున్నాడు. వచ్చే నెల పెళ్ళిచూపులు. అంతవరకు బుద్ధిగా కాలేజికి వెళ్ళి చదువుకో. పిచ్చివేషాలు వేస్తే ఊరుకోను. తరువాత నీ ఇష్టం”అన్నారు.

నాన్నగారు అంత కోపంగా ఉండటం నేను ఎప్పుడు చూడలేదు. అమ్మ కూడా నామీద కోపంగా ఉంది. మాట్లాడకుండ వచ్చేశాను. ఇది జరిగింది. అందుకే నిన్ను కాంటాక్ట్ చెయ్యలేకపోయాను”అని పూర్తిచేసింది.

నేనేం మాట్లాడలేదు. అలేఖ్య నాకు దక్కదు. అది నిజం. వాళ్ళ అంతస్థు వేరు మా అంతస్థు వేరు. ముఖ్యందా మేము వేరే సామాజిక వర్గానికి చెందినవారం. ఎట్టిపరిస్థితిలోను ఆమె తండ్రి మా పెళ్ళికి ఒప్పుకోడు. కోపంతో రగిలిపోతాడు. ఆ కోపంలో ఏం చేసిన చేస్తాడు. ఇటివల భైరవలంకలో రెండు అనూహ్యామైన హత్యలు జరిగాయి. ఒక ముస్లిం అమ్మాయి హిందువు అబ్బాయిని ఇష్టపడింది. ఇద్దరు ప్రేమించుకున్నారు. పెళ్ళిచేసుకోవాలని అనుకున్నారు. ఈ విషయాన్ని అమ్మాయి తన అన్నయ్యతో చెప్పింది. ముందు అతను సరే అన్నాడు. కాని తరువాత ఏమైందో తెలియదు. ఒక రోజు హిందువు అబ్బాయి ఒక షాపులో కూర్చుని కూల్ డ్రింక్ తాగుతున్నాడు. అదే సమయంలో పెద్ద కత్తిలో వచ్చాడు ముస్లిం అమ్మాయి అన్నయ్య. అందురు చూస్తు ఉండగానే ఆ హిందువు కుర్రవాడిని నరికి చంపేశాడు. ఆ తరువాత ఏం జరిగిందో తెలియదు.

అలాంటి హత్య ఇంకోకటి జరిగింది. రెండు వేరు వేరు సామాజికవర్గానికి చెందిన అమ్మాయి అబ్బాయి ప్రేమించుకున్నారు. ఈ విషయం విన్న అమ్మాయి తండ్రి కోపంతో రగిలిపోయాడు. అతను ఉన్నత సామాజిక వర్గానికి చెందినవాడు. బాగా డబ్బున్న వాడు. ఆ అబ్బాయి అంత స్థితిమంతుడు కాదు.

# క్రైం సీరియల్




ఒక సాధారణ కుటుంబానికి చెందినవాడు..

అందుకే అమ్మాయి తండ్రి రౌడిలతో ఆ అబ్బాయిని హత్యచేయించాడు. ఆ రెండు సంఘటనలు భైరవలంకను అతలాకుతలం చేశాయి. రేపు అలేఖ్య తండ్రి కూడా అలాగే ప్రవర్తించవచ్చు. అనవసరంగా నాకు ప్రాణాలు పోగోట్టుకోవటం ఇష్టంలేదు. ముఖ్యంగా నా కన్నవాళ్ళను వదిలివెళ్ళటం ఇష్టంలేదు. అందుకే ఆ క్షణం నుంచి అలేఖ్యతో మాట్లాడకూడదని నిర్ణయించుకున్నాను.

అదే మాట మీద నిలబడ్డాను. ఆ రాత్రి నుంచి వారంరోజులవరకు అలేఖ్య విడవకుండకాల్ చేస్తోంది. నేను మాత్రం కొంచం కూడా రెస్పాండ్ కాలేదు. నిజానికి అలేఖ్య అంటే నాకు ఇష్టం. నా ఇష్టాన్ని బలవంతంగా అణుచుకుని రాయిలా ఉండిపోయాను. వారంరోజులపాటు ప్రయత్నించింది అలేఖ్య. తరువాత కాల్ చెయ్యటం మానేసింది. ఆ తరువాత కాలేజిలో కూడా పలకరించటం మానేసింది. ఆమెకు కోపం వచ్చిందని నాకు అర్థమైంది. దానికి ఆమెను తప్పు పట్టలేదు. ఆమె స్థితిలో ఎవరున్నా అలాగే ప్రవర్తిస్తారు.

ఆ తరువాత అలేఖ్య చదువు మధ్యలో మానేసింది. కాలేజికి రావటం లేదు. నేను కూడా పట్టించుకోలేదు. నా దృష్టి పూర్తిగా చదువు మీద పెట్టాను. మంచి ర్యాంకు సంపాదించాలి. నాన్న అమ్మను సంతోషపెట్టాలి. అది నా లక్ష్యం. నేను అనుకున్నట్టుగానే జరిగింది.ఫస్ట్ ఇయర్ ఇంటర్మీడియట్ కోర్స్ లో మంచి ర్యాంకు వచ్చింది.



అప్పుడే అనూహ్యమైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. సుయోధనరావు కావాలని మా మీద పగబట్టినట్టున్నాడు. నిజానికి నన్ను అరెస్ట్ చేసి జైలులో పెట్టాలని ఉంది అతనికి. కాని దానికి తగిన అధారాలు లేవు. అందుకే ఇంకో రకంగా తన అక్కసు తీర్చుకోవటం మొదలుపెట్టాడు. ఒక రోజు నేను అమ్మ నాన్న మార్కెట్టుకు వెళ్ళాం. అక్కడికి అదే సమయంలో సుయోధనరావు తన భార్యతో వచ్చాడు. “

మర్యాదగా నాన్నగారు ఆయనకు నమస్కారం చేశారు. కాని ఆయన చెయ్యలేదు. పైగా ఎగతాళిగా చూశాడు.

“నీ కొడుకు మళ్ళీ పిచ్చివేషాలు వెయ్యటం లేదు కదా”అన్నాడు నవ్వుతూ. అతని భార్య కూడా నవ్వింది.

“లేదు సార్. నా కొడుకు బుద్ధిగా చదువుకుంటున్నాడు. ఆమెతో మాట్లాడటం లేదు. కనీసం కాల్ కూడా చెయ్యటం లేదు”అన్నాడు నాన్న.

నాన్న మరి అంత సబ్మిస్ కావటం నాకు నచ్చలేదు.

“మంచిది అలాగే ఉండమని చెప్పు. మీ స్థానం ఏమిటో చూసుకోండి. దానికి తగినట్టు మెలగండి.”అందిఅతని భార్య.

“మా స్థానానికి తక్కువైం అయింది”అంది అమ్మ.

“నోరుమూయ్యవే అలగాదానా. మాకే జవాబు చెప్తావా. లోపలపెట్టి తాట తీస్తాం జాగ్రర్త”అన్నాడు సుయోధనరావు.

అతని భార్య ఎగతాళిగా నవ్వింది.

చుట్టు ఉన్న జనం అంతా చూస్తున్నారు. మాకే సిగ్గువేసింది. గబగబ ఏదో కొనుక్కుని ఇంటికి చేరుకున్నాం. వెనుక నుంచి ఎవరో నవ్వటం వినిపించింది.

ఆ రాత్రి కోపంతో కుతకుతలాడిపోయాను. వెంటనే వెళ్ళి సుయోధనరావును గొంతు పిసికి చంపాలని తోచింది. కాని అది నా వల్ల సాధ్యం కాదు. నేను చిన్నపిల్లవాడిని. అతను పెద్ద పోలీస్ ఆఫీసర్. అతని దగ్గర అధికారం హోదా డబ్బు ఉంది. మా దగ్గర ఏం లేదు. పైగా వాళ్ళ దృష్టిలో మేము నీచమైన సామాజిక వర్గానికి చెందినవాళ్ళం. అలాంటివాళ్ళతో ముఖాముఖి తలపడటం మంచిది కాదు. పైగా మూర్ఖత్వం అనిపించుకుంటుంది.

ఆ రాత్రి మా ఎవరికి నిద్రపట్టలేదు. నాకు అయితే కాళరాత్రి అయింది. ప్రతిక్షణం సుయోధనరావు మొహం అతని భార్య మొహం కనిపిస్తోంది. తట్టుకోలేకపోయాను. అసహనంతో రగిలిపోయాను. నాకే ఇలా ఉంటే అమ్మ నాన్నఇంకా బాధపడుతుంటారు. ఏం చేస్తున్నారో చూద్దామని వాళ్ళ గది దగ్గరకు వెళ్ళాను. గదిలో ఇంకా

# క్రైం సీరియల్



లైట్లు వెలుగుతున్నాయి. అమ్మ నాన్న మంచం మీదకూర్చున్నారు. అమ్మ ఏడుస్తుంది. నాన్న ఓదారుస్తున్నాడు.

నిజానికి నాన్న కూడా ఏడుస్తున్నాడు. ఆయన కళ్ళు తడిగా ఉన్నాయి. కాకపోతే అమ్మ వెక్కి వెక్కి ఏడుస్తోంది.

"బాధపడకు. పద్దవాడు చెడ్డవాడు కాదు. వాడి పాపాన్న వాడే పోతాడు. మనం మాత్రం నోరు మూసుకుని ఉందాం. అది అబ్బాయి కోసం. వాడుబాగా చదువుకోవాలి. పెద్ద ఉద్యోగం చెయ్యాలి. అది జరగాలంటే మనం అణిగిమణిగి ఉండాలి. తప్పదు. బాబు కోసం మనం ఏదైన సహించాలి"అన్నాడు.

"వాళ్ళు ఎంత మాట అన్నారో మరిచిపోయారా."అంది అమ్మ.

"ఎలా మరిచిపోతాను. ఆ మాటలు నా గుండెల్ని తూట్లు పొడుస్తున్నాయి. వాళ్ళకు దీటుగా జవాబు చెప్పగలను. కాని బాబు భవిష్యత్తు తలుచుకుని ఊరికే ఉంటున్నాను. సుయోధనరావు చాల చెడ్డవాడు. వాడికి ఎవరు ఎదురు తిరగకూడదు. తిరిగితే వాళ్ళను అన్నిరకాలుగా ఇబ్బంది పెడతాడు. లేని పోని కేసులు బనాయించి జైలులో పెడతాడు. అందుకే నేను నోరుమూసుకున్నాను. వాడి కళ్ళు మన బాబు మీద ఉన్నాయి. ఏ చిన్న తప్పు చేస్తాడా అనిగద్దలాకాచుకుని ఉన్నాడు. అవకాశం దొరికితే బాబును జైలుపాలు చేస్తాడు. దాంతో వాడి భవిష్యత్తు నాశనం అవుతుంది. అందుకే నువ్వు కూడా ఈ విషయం మరిచిపో. నేను మరిచిపోతాను. బాబు ముందు మాములుగా ఉందాం. దాని వల్ల బాబు కూడా బాధపడడు" అన్నాడు.

కళ్ళు తుడుచుకుని సరే అని తలూపింది అమ్మ.

నాకు దుఖ్ఖం ఆగలేదు. ఏడుస్తూ నా గదిలోకి వచ్చాను.

ఆ రాత్రి నేను కొంచం కూడా నిద్రపోలేదు. కాని ఒకటి మాత్రం ఖచ్చితంగా నిర్ణయించుకున్నాను.

నా జీవితంలో నేను ఎవరిని చంపాలనుకోలేదు. కాని ఒకవేళ చంపాలనుకుంటే సుయోధనరావు అతని భార్యను చంపుతాను. ఇది నిజం. ఖచ్చితంగా జరిగితీరుతుంది. "

" రోజులు గడుస్తున్నాయి. మా జీవితాలలో మార్పులేదు. నేను రెండవ సంవత్సరంలోకి అడుగుపెట్టాను. సుయోధనరావు మాత్రం కొంచం కూడా మారలేదు. ప్రతిరోజు నాన్నగారిని ఏదో రకంగా అవమానిస్తున్నాడు. అనరాని మాటలు అంటున్నాడు. అందరిముందు అవమానంచేస్తున్నాడు. అమ్మని కూడా విడిచిపెట్టటం లేదు. ఒక రోజు అమ్మ నేను పచారి సామాన్లకు షాపుకు వెళ్ళాం. అక్కడికి సుయోధనరావు భార్య వచ్చింది. మా వైపు చీత్కారంగా చూసింది. "

"ఇక్కడ కూడా తయారయ్యారా. మీకు సిగ్గులేదు. ఎన్ని అవమానాలు చేసిన మీకు రోషం లేదు. ఏం జన్మరా దేవుడా"అని అంది.

మాతోపాటు షాపులో చాల మంది ఉన్నారు. కొంతమంది జాలిగా చూశారు. కొంతమంది నవ్వారు. ఇంకా కొంతమంది చీదరించుకున్నారు. నిజానికి మేము ఏ తప్పుచెయ్యలేదు. అయిన జనం ఆవిడ మాటలు నమ్ముతున్నారు. బహుశా ఆవిడ పోలీస్ ఆఫీసర్ భార్య అని భయపడిఉంటారు. ఏది ఏమైన ఆ రోజు మాకు ఎంతో అవమానం జరిగింది. అది ఒక్కసారి మాత్రం కాదు. అలా చాల సార్లు జరిగింది. ఈ విషయం నాన్నగారికి కూడా తెలిసింది. ఆయన కూడా చాల బాధపడ్డాడు. కాని ఎంతమాత్రం కోపగించుకోలేదు. అమ్మని నన్ను ఓదార్చారు. "

"కొన్నిరోజుల తరువాత అమ్మ విచారంతో మంచం పట్టింది. డాక్టర్లు వస్తున్నారు. చూస్తున్నారు. మందులు ఇస్తున్నారు. కాని ఆమె రోగం మాత్రం తగ్గలేదు. ఇది మానసీక రోగమని డాక్టర్లు చెప్పారు. నేను నాన్నఆవిడ దగ్గర కూర్చుని ఎంతో ధైర్యం చెప్పాం. "

"కాని అమ్మ సర్దుకోలేకపోయింది. రోజు రోజుకు ఆమె ఆరోగ్యం క్షీణించింది. ఒక రోజు అనుకోని ఉపద్రవం జరిగింది. ఆ రోజు నేను కాలేజి నుంచి తొందరగా ఇంటికి వచ్చాను. అమ్మను చూడటానికి గదిలోకి వెళ్ళాను. ఉలుకుపలుకులేకుండ అమ్మ



# క్రైం సీరియల్

కనిపించింది. ఎన్నోసార్లు పిలిచాను. పలకలేదు. గట్టిగా ఊపాను. శరీరం రాయిలా తగిలింది. పక్కన నిద్రమాత్రాల సీసా కనిపించింది.

అందులోసగం నిద్రమాత్రలు అయిపోయాయి. నిన్న సాయంత్రం నేను ఆ సీసా కొనుక్కుని తెచ్చాను. ఒక రోజుకు ఒక మాత్ర వేసుకోమని డాక్టర్స్ చెప్పారు. ఈ విషయం అమ్మకు తెలుసు. తనే రోజు వేసుకునేది. కాని రాత్రి మాత్రం చాల మాత్రాలు మింగింది. ఇది కావాలని చేసిన పని. ఆవిడకు బతకటం ఇష్టంలేదు. అవమానాలతో రోజులు గడపటం ఆమెకు కష్టతరమైంది. అందుకే ఆత్మహత్యచేసుకుంది.

జరిగింది తలుచుకుని నేను నాన్న షాక్ అయ్యాం. దాదాపు పది రోజుల వరకు తేరుకోలేకపోయాం. జరిగింది సుయోధనరావుకు కూడా తెలిసినట్టు ఉంది. ఒక రోజు ఇంటికి వచ్చాడు. నేను నాన్నగారు హాలులో మౌనంగా కూర్చునిఉన్నాం. ఇంకా మేము పూర్తిగా విచారంలోంచి తేరుకోలేకపోయాం. అప్పుడు వచ్చాడు సుయోధనరావు..

జరిగింది విని చాల బాధపడ్డాను. గొప్పఇల్లాలు.అందుకే అవమానం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. చాల సున్నితమైన మనస్సు ఆమెది. అందుకే కొడుకు చేసిన తప్పు తట్టుకోలేకపోయింది. కొంతమంది ఉంటారు. వాళ్ళకు ఎన్ని అవమానాలు జరిగిన ఏం ఉండదు. చర్మం చాల మందంగా ఉంటుంది వాళ్ళకు. ఎలాంటి స్పందన కలగదు. అలాంటి వాళ్ళు బతికి ఉన్నా చచ్చినవాళ్ళ కింద లెక్క" అన్నాడు.

ఆ మాటలు ఎవరిని ఉద్దేశించి అన్నాడో అర్థమైంది. నాన్నగారి మొహం పాలిపోయింది. నాకు మాత్రం విపరీతంగాకోపం వచ్చింది. పిడికిళ్ళు ఆవేశంగా బిగుసుకున్నాయి. రక్తం వెచ్చగా నా మొహంలోకి ప్రవేశించింది. కోపంతో ఏదో అనబోయాను.

నాన్నగారు చప్పున నా చేతిని గట్టిగా పట్టుకున్నారు. ఆయన ఉద్దేశం అర్థమైంది. దయచేసి నోరుతెరవకు అని పరోక్షంగా అంటున్నాడు ఆయన. చేసేది నా నోరు బలంవంతంగా కుట్టేసుకున్నాను. కాని లోపల మాత్రం కోపంతో కుతకుతలాడిపోయాను. తరువాత సుయోధనరావు వెళ్ళిపోయాడు.

ఆ రోజు నుంచి నాన్నగారు మరి డీలాపడిపోయాడు. ఆయన మొహంలో నవ్వు కనిపించంలేదు. ఎప్పుడు ఏదో పొగొట్టుకున్నట్టు కనిపించేవాడు. బలవంతంగా బతుకుతున్నట్టుగా కనిపించేవారు. నేను తట్టుకోలేకపోయాను. ఆయనను ఓదార్చాలని ప్రయత్నించాను. కాని ఆయన అందుకు అవకాశం ఇచ్చేవారు కాదు. ఒక వైపు అమ్మ పోయింది. ఇంకోవైపు సుయోధనరావు మాటలు ఆయననను కలిసికట్టుగా కుదిపేశాయి.

"బాధపడకు నాన్న. వాడిని దేవుడే శిక్షిస్తాడు"అన్నాను.

పేలవంగా నవ్వి ఊరుకున్నాడు నాన్న.

పదిహేను రోజులు గడిచాయి. ఆ రోజు ఆదివారం. నాన్నగారికి ఆఫీసు సెలవు. టిఫిన్ కాఫీ తాగి స్నేహితుడిని కలుసుకోవటానికి వెళ్ళాను. వారానికి ఒక రోజు మాత్రం బయటకు వెళతాను. మిగతరోజులు కాలేజినుంచి వచ్చిన తరువాత బుద్ధిగా చదువుకుంటాను. ఆ రోజు కూడా మాములుగానే వెళ్ళాను. దాదాపు నాలుగుగంటలు స్నేహితుడితో గడిపాను. మద్యాహ్నం ఒంటిగంటకు ఇంటికి చేరుకున్నాను."

"ఇంటి తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి. నేను బయటకు వెళుతున్నప్పుడు నాన్నగారు తలుపులకు గడియ వేశారు. కాని ఇప్పుడు తెరిచి ఉన్నాయి. బహుశా ఆయన నిద్రపోతున్నట్టుగా ఉంది. అందుకే తలుపులు తెరిచి పెట్టారని అనుకున్నాను. లోపలికి వెళ్ళిన తరువాత గడియవేసి బెడ్ రూంలోకి వెళ్ళాను. అంతే గుమ్మం దగ్గరే నా కాళ్ళు ఆగిపోయాయి. నా మైండ్ పూర్తిగా బ్లాంక్ అయిపోయింది. షాక్ తగిలినప్పుడు మనిషి కొయ్యబారిపోతాడు. నా పరిస్థితి కూడా అలాగే ఉంది. నిలువు గుడ్లు వేసుకుని చూస్తూ ఉండిపోయాను.





# క్రైం సీరియల్


నాన్నగారి శరీరం ఫ్యాన్ కు వేలాడుతోంది. స్టూల్ ఒక పక్కకు ఒరిగిపోయిఉంది. ఆయన మొహంలో కొంచం కూడా బాధ కనిపించలేదు. ప్రాణం పోతున్నప్పుడు మనిషి ఎంతో విలవిలలాడిపోతాడు. కాని ఆయన మొహంలో అలాంటి చాయలు లేవు. పైగా నవ్వుతున్నట్టుగా ఉంది. బతకటం కంటే చావటం ఆయనకు ఇష్టంలా తోచింది. ఆయన ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో నాకు అర్ధమైంది. కేవలం అవమానాలను తట్టుకోలేక ఆయన పోయారు. నా తల్లి కూడా అదే బాధతో పోయింది.

మంచం మీద ఉత్తరం కనిపించింది.

అందులో నాలుగు వాక్యాలు మాత్రం రాసున్నాయి.

“నా చావును తలుచుకుని విచారించకు. బాగా చదువుకో. నీ చదువు అయ్యే ఖర్చు అంతా నీ బ్యాంకులో వేశాను. బుద్ధిగా చదువుకుని వృద్ధిలోకి రా. ఆ సుయోధనరావు జోలికి మాత్రం వెళ్ళకు”అని మాత్రం ఉంది. అంతకుమించి ఇంకేం లేదు.

ఒక్కసారిగా కుప్పకూలిపోయాను. చాల రోజులనుంచి నా బాధను నాలోనే అణుచుకున్నాను. అది కన్నీళ్ళ రూపంలో ఆ రోజు బయటకు వచ్చింది. ఎంత సేపు ఏడిచానో తెలియదు. తేరుకుని చూసేసరికి చాల పొద్దుపోయింది. పక్కింటివాళ్ళకు చెప్పాను. వాళ్ళు డాక్టర్ కు కాల్ చేశారు. ఆయన వచ్చి చూశారు. నాన్నగారిది సహజమరణం



అని సర్టిఫికేట్ ఇచ్చారు. తెలిసినవాళ్ళకు బందువులకు కాల్ చేసిచెప్పాను. కొంతమంది వచ్చారు. చాల మంది రాలేదు.

చివరి కార్యం పూర్తిచేసి ఇంటికి వచ్చాను. ఇల్లు పూర్తిగా నిశబ్ధంగా ఉంది. చావు నిశబ్ధం నిండుకుంది. అమ్మపోయినప్పుడు కొంచం ఒంటరితనం ఫీలయ్యాను. ఇప్పుడు నాన్న కూడా పోయాడు. దాంతో ఈ లోకంలో ఏకాకిగా మిగిలిపోయాను.

ఇన్నిసంవత్సరాలు ఒంటరిగా ఎప్పుడు పడుకోలేదు. ఇప్పుడు పడుకుంటే ఎంతో భయం వేసింది. అమ్మ నాన్న గురించి ఆలోచిస్తూ చాల సేపు మేలుకునే ఉన్నాను. అప్పుడే తలుపు మీద చప్పుడు వినిపించింది. ఎవరో వచ్చినట్టున్నారు. ఇంత రాత్రివేళ ఎవరు వచ్చారా అనుకుని లేచి వెళ్ళి తలుపు తీశాను. గుమ్మం దగ్గర సుయోధనరావు కనిపించాడు. ఆయన డ్యూటిలో లేరు. ఎందుకంటే ఆయన ఒంటిమీద బెర్ మూడా షాట్స్ ఉన్నాయి. ఇంతరాత్రి వేళ ఈ బట్టలతో నా ఇంటికి వచ్చాడు. అసలు కారణం నాకు తెలియదు. కాని ఏదో చెయ్యటానికే వచ్చాడని భయపడ్డాను.

ఆయన లోపలికి వచ్చాడు. ఇల్లంతా ఒకసారి కలియతిరిగాడు. తరువాత నా వైపు చూసి అన్నాడు.

“నువ్వు చేసిన తప్పు వల్ల నీ తల్లితండ్రిపోయారు. ఇకనైన బుద్ధిగా ఉండు. పెద్దవాళ్ళతో పెట్టుకోకు. ప్రేమ పిచ్చి అని వెర్రీ వేషాలు వెయ్యకు. వస్తాను.”అని ఎగాతాళిగా నవ్వుతూ వెళ్ళిపోయాడు.

కోపంతో కుతకుతలాడిపోయాను. అప్పటికి అప్పుడు అతన్ని చంపాలనిపించింది. కాని నాన్న ఉత్తరం గుర్తుకువచ్చింది. అందుకే నా కోపాన్ని ద్వేషాన్ని బలవంతంగా చంపుకున్నాను. మా బాబాయ్ సహాయంతో నేను ఉంటున్న ఇల్లు అమ్మేశాను. ఆ డబ్బు తీసుకుని వేరే ఊరికి వెళ్ళిపోయాను. అక్కడే హాస్టల్ లో ఉంటు కంప్యూటర్ లో బీటెక్ చేశాను. సంవత్సరాలు గడిచాయి. నా పగ మాత్రం ఆరలేదు. నేను కోరుకున్నది కూడా అదే. నాలో చెలరెగుతున్న పగ ప్రతీకారం ఇంకా పచ్చిగానే ఉండాలి. అప్పుడే నేను అతని మీద పగతీర్చుకోగలను.

నాన్నకోరినట్టుగానే నాకు మంచి ఉద్యోగం వచ్చింది. ఆ క్షణం నుంచి సుయోధనరావు మీద పగ ఎలా తీర్చుకోవాలా అని ఆలోచించాను. ఒక రోజు అనుకోకుండ ఒక ఇంగ్లీష్ సినిమాకు వెళ్ళాను. ఇంటర్వేల్ లో అలేఖ్య కనిపించింది. పక్కన ఒక మగవాడు ఉన్నాడు. చేతిలో ఒక పసిపాప ఉంది. ఆమెకు పెళ్ళయిందని అర్ధమైంది. నేను ఆమెను చూశాను కాని తను నన్ను చూడలేదు. భర్తతో నవ్వుతూ మాట్లాడుతోంది. ఒక విషయం మాత్రం అర్ధమైంది. అలేఖ్య నన్ను



# క్రైం సీరియల్

నిజంగా ప్రేమించలేదు. ఊరికే టైం పాస్ కు పరిచయం పెంచుకుంది. బాగా డబ్బు ఉంది ఆమెకు. ఎలాంటి సమస్యలు లేవు. ఏదో చదవాలి కనుక చదువుతోంది అంతే కాని బాగాచదువుకోవాలని మంచి ఉద్యోగం చెయ్యాలని కోరిక కాని లక్ష్యం కాని ఆమెకు లేవు. నేను బాగా చదువుతాను. చూడటానికి బాగుంటాను. అందుకే నాతో పరిచయం పెంచుకుంది. నేను నిజంగానే ఆమె నన్ను ఇష్టపడుతుందని అనుకున్నాను. కాని అదంతా సరదాకి చేసిందని అప్పుడు నాకు తెలియదు. ఇప్పుడు ఆమెను చూసిన తరువాత అర్ధమైంది.

ఆమెను కూడా చంపాలనిపించింది. కాని బాగా ఆలోచించిన తరువాత నా నిర్ణయం మార్చుకున్నాను. నిజానికి ఇందులో ఆమె తప్పు ఏం లేదు. నేనే నా స్థితిగతులు మరిచిపోయాను. ఇన్ ఫాక్చ్యుయేషన్ తో ఆమె చెప్పినట్టు చేశాను. అనవసరంగా నా కన్నవాళ్ళను పోగొట్టుకున్నాను.

అని ఆగాడు రవి.

ఏకదాటిగా చెప్తుతున్న అతని కథను ఆసక్తిగా వింటోంది ప్రభ. ఉన్నట్టుండి అతను ఆపేసరికి విస్తుబోయి చూసింది. రవి కళ్ళు పూర్తిగా తడిఅయ్యాయి. బహుశా అతని కన్నవాళ్ళు గుర్తుకువచ్చినట్టున్నారు.

"సారీ"అంది ప్రభ అపాలజటిక్ గా.

"ఎందుకు? నవ్వాడు రవి.

"మీకు గతం గుర్తుకుతెచ్చినందుకు."

"మరిచిపోతే కదా"అని బలహీనంగా నవ్వాడు.

తరువాత ఏం మాట్లాడాలో ప్రభకు తోచలేదు. దిక్కులు చూస్తూ మౌనంగా ఉండిపోయింది.

"రండి టెర్రస్ మీద కూర్చుందాం"అన్నాడు.

ఇద్దరు టెర్రస్ మీద కూర్చున్నారు. అప్పుడే సూర్యుడు తన డ్యూటి ముగించుకున్నాడు. పశ్చిమాద్రిచాటుకు తప్పుకుంటున్నాడు. కొండలమీద నుంచి వస్తున్న గాలి చల్లగాతగులుతోంది.

"మిమ్మల్ని ఒక ప్రశ్న అడగవచ్చా"అడిగాడు.

"అడగండి. సందేహం ఎందుకు?

"నా గురించి మీ అభిప్రాయం ఏమిటి?

ప్రభ సందిగ్ధంగా చూసింది. వెంటనే ఏం చెప్పాలో ఆమెకు అర్ధంకాలేదు.

అతను రెట్టించలేదు. మెల్లగా నిలబడి ముందుకు చూశాడు. తన జవాబు కోసం అతను ఎదురుచూస్తున్నాడని ఆమెకు అర్ధమైంది.


అతను ఆ ప్రశ్న ఎందుకు అడుగుతున్నాడో ఆమెకు తెలుసు. నిజానికి ఆమెకు కూడా అతనంటే ఇష్టమే. కాని అతను ఒక హంతకుడు. ఒక పోలీస్ ఆఫీసర్ ను చంపిన హంతకుడు. పోలీసులు అందరు అతన్ని పట్టుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. ఏ క్షణంలో అయిన వాళ్ళకు పట్టుబడవచ్చు. ఈ పరిస్థితిలో తన మనస్సులో ఇష్టాన్ని అతనికి ఎలా చెప్తుతుంది. అంతవరకు బాగానే ఉంది. కాని తన పరిస్థితి ఏమిటి. అతను ఖచ్చితంగా ఆమెను ఇష్టపడతాడు. పెళ్ళిచేసుకుందామని అంటాడు. కాని ఆమె ఎలా ఒప్పుకుంటుంది. తెలిసి తెలిసి ఒక హంతకుడిని ఎలా పెళ్ళిచేసుకుంటుంది. అది చట్టవిరుద్ధం. పోలీసులు ఆమెను కూడా అరెస్ట్ చేస్తారు.

ఈ ఆలోచనలన్ని ఆమె బుర్రలో సుడిగాలిలో తిరిగాయి. నిజం చెప్పటం ఎంత మాత్రం మంచిది కాదని తోచింది. అందుకే అబద్ధం చెప్పాలని నిశ్చయించుకుంది.

ఆలోచనలకు బ్రేక్ వేసి చూసింది. అతను ఇంకా నిలబడే ఉన్నాడు. దూరంగా కనిపిస్తున్న సిటి అందాలను ఆస్వాదిస్తున్నాడు.

ఉన్నట్టుండి వెనక్కి తిరిగాడు. ఆమె మాట్లాడబోయింది. అతను మధ్యలోనే అడ్డుకున్నాడు.

"మీరేం చెప్తారో నాకు తెలుసు. ఇది నేను ఊహించినదే. కాని మూలగా ఏదో ఆశ. అందుకే అడిగాను. ఏం అనుకోకండి. సరే ఆ ప్రసక్తి విడిచిపెట్టండి. సగం చెప్పిన కథను ఇప్పుడు పూర్తిచేస్తాను"అని చెప్పటం మొదలుపెట్టాడు.



# క్రైం సీరియల్




అలేఖ్య పెళ్ళిచేసుకుందని తెలుసు. కాని ఆమె ఎలా ఉందో తెలుసుకోవాలనిపించింది. అందుకే ఆమె అడ్రస్సు కోసం ప్రయత్నించాను. ఒక స్నేహితురాలు ద్వార ఆమె చిరునామా తెలిసింది. ఒక రోజు సాయంత్రం ఇంటికి వెళ్ళాను. తన చిన్నబాబుతో ఆడుకుంటోంది.

నన్ను చూసి ముందు ఆశ్చర్యపోయింది. తరువాత నవ్వుతూ లోపలికి ఆహ్వానించింది.

నేను లోపలికి వెళ్ళలేదు. కోపంగా ఆమె వైపు చూశాను. ఇంతకాలం ఆమె నన్ను నిజాయితిగా ప్రేమించిందని అనుకున్నాను. కాని ఆమె ప్రేమించలేదు. నా జీవితంతో ఆడుకుంది. ఆమె వల్ల మా కుటుంబం ఎన్నో అవమానాలు ఎదురుకుంది.  నా తల్లి తండ్రులను దూరం అయ్యారు. నేను ఒక అనాధలా మిగిలిపోయాను. దీనికి కారణం ఈమే. అందుకే చీత్కారం చేసి బయటకు వచ్చేశాను. ఆ తరువాత ఆమె నాకు చాల సార్లు కాల్ చేసింది. కాని నేను రెస్పాన్స్ అవలేదు. అసలు పట్టించుకోలేదు. రెండుసార్లు మా ఇంటికి వచ్చింది. అయిన నేను పలకరించలేదు. కనీసం లోపలికి ఆహ్వానించలేదు.

ఆ తరువాత తను కాల్ చెయ్యటం మానేసింది.

ఇప్పుడు నా కోరిక సగం తీరింది. ఇంకా కొంచం మిగిలిఉంది. సుయోధనరావు భార్యను కూడా చంపాలి. అప్పుడే నా వాళ్ళకు ఆత్మశాంతి కలుగుతుంది. కాని అవకాశం రావటం లేదు. ఒక్కసారి కూడా బయటకు రావటం లేదు. ఇంటిచుట్టు పోలీసులు కాపలా ఉన్నారు. లోపలికి వెళ్ళటం సాధ్యం కాదు. ఒక సారి లోపలికి వెళ్ళగలిగితే నా పని పూర్తవుతుంది. కాని సాధ్యపడేలా కనిపించటం లేదు''అన్నాడు రవి.



అతని మొహం డీలాపడిపోయింది. నిరుత్సాహం అసహనం కలిసికట్టుగా అతన్ని కుదిపేశాయి. జాలిగా చూసింది ప్రభ. ఎంతో అభివృద్దిలోకి రావలసిన యువకుడు హంతకుడిగా మారటం ఆమె సహించలేకపోతుంది. వద్దని వారించాలనుకుంది. కాని మాట్లాడలేకపోయింది. చెప్పిన అతను వినడు. పగ ప్రతికారంతో అతను రగిలిపోతున్నాడు. ఈ పరిస్థితిలో ఏం చెప్పిన వినడు. కోపంతో రగిలిపోవచ్చు. లేకపోతే మీ పని చూసుకోండి. ఈ విషయంలో మీ ప్రమేయం అనవసరం అని ఖచ్చితంగా చెప్పవచ్చు. పైగా దాని వల్ల ప్రయోజనం కూడా లేదు. ఎలాగు అతన్ని పోలీసులు పట్టుకుంటారు. తన ప్రేమ విషయం చెప్పటం ఫలితం ఉండదు. నిజానికి అతన్ని ఆమె ఇష్టపడుతోంది. కాని హంతకుడని తెలిసినతరువాత తన ప్రేమను చంపుకుంది. మనస్సు రాయిచేసుకుంది. అందుకే ఏం చెప్పలేకపోయింది. మౌనంగా చూడటం తప్ప.

"పోని మీ నిర్ణయం మార్చుకోవచ్చు కదా''అంది మెల్లగా.

చురుకుగా ఆమె వైపు తలతిప్పాడు అతను. అతని మొహంలో ఎరుపుదనం అంతరించుకుంది. పిడికిళ్ళు గట్టిగా బిగుసుకుంది. అనవసరంగా ఎందుకు ఆ మాట అన్నానా అని అనుకుంది ప్రభ.

ఒక్క క్షణం మాత్రమే అతను అలా ఉన్నాడు. తరువాత మాములుగా మారిపోయాడు.

"ఈ ఒక్కరోజు ప్రయత్నిస్తాను. వీలుకాకపోతే మానేస్తాను. మీ విషయంలో కూడా ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకుంటాను. ఈ రోజుతో మీ చెరవిడిపోతుంది''అన్నాడు.

అతని గొంతు గంభీరంగా స్థిరంగా ఉంది. ఏం చెయ్యబోతున్నాడు అతను. ఖచ్చితంగా అవినాష్ తల్లిని చంపుతాడా. తనని ఏం చేస్తాడు. చంపేస్తాడా. ఆ ఆలోచన ఆమె భరించలేకపోయింది. భయంతో ఒళ్ళు జలధరించింది. బిక్కమొహంతో అతని వైపు చూసింది.

అతను ఆమె వైపు చూడటం లేదు. కిటికి దగ్గర నిలబడి బయటకు చూస్తున్నాడు. అతని బుర్ర ఏం ఆలోచిస్తుందో ఊహించలేకపోతుంది. కాని ఒక విషయం మాత్రం ఆమెకు అర్థమైంది. తను ఇప్పుడు చాల



ప్రమాధంలో ఉంది. అందులో
సందేహం లేదు. అయిన ఏం
చెయ్యలేకపోతుంది. తప్పించుకునే
అవకాశం లేదు. రవి ఉన్నంతవరకు
సెక్యురిటి ఎక్కడ కనిపించదు.
రవి బయటకు వెళ్ళగానే
ప్రత్యేక్షమవుతాడు. రాక్షసుడిలా
గేటు దగ్గర కాపలా ఉంటాడు.

ఇలా ఆలోచిస్తూ
సతమతమవుతోంది ప్రభ.

అయిదు నిమిషాలు భారంగా
గడిచాయి. రవి వెనక్కి తిరిగాడు
ఇప్పుడు అతని మొహం
ప్రశాంతంగా ఉంది. ముందు
ఉన్న ఉద్వేకం లేదు. చల్లగా
నవ్వాడు. కారణం తెలియదు
కాని ప్రభకు ఆ నవ్వులో ఏదో
అపశృతి కనిపించింది. తుపాను
రావటానికి ముందు వాతావరణం
ప్రశాంతంగా ఉంటుంది. ఇది కూడా
అలాంటిదేనా.

"నేను బయటకు వెళుతున్నాను.
భోజనానికి రాకపోవచ్చు.
మీరు భోజనం చెయ్యండి"అని
వెళ్ళిపోయాడు.


ప్రభ కదలకుండ నిల్చుంది.

(ఇంకా ఉంది )



## చదవాల్సిన పుస్తకం






# వేయి పడగలు


వేయిపడగలు కవిసామ్రాట్ విశ్వనాథ శర్మ గారి అద్భుత రచన, వేయి పేజీల నవల . అద్భుతమైన సాహిత్యం, విశ్లేషాత్మకమైన పాత్రల అభిప్రాయాలూ, కలిసి సృజనాత్మకమైన సన్నివేశాలతో కూడి మనిషి జీవితం లోని అన్ని ధార్మిక విషయాలని ప్రస్తావించి, లోతుగా విశ్లేషించి ఆలోచింపచేసే 20వ శతాబ్దం నాటి సాంఘిక నవల. ఈ నవలను విశ్వనాధ సత్యనారాయణ ఆశువుగా చెబుతుండగా అతని తమ్ముడు వేంకటేశ్వర్లు వ్రాశారు. 1934లో సరిగ్గా 29 రోజుల్లో 999 అరటావుల మీద వ్రాశాడు. ఆనాడు ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు ప్రకటించిన పోటీ కోసం వ్రాయబడి బహుమతినందుకుంది. 1937–38లలో ఆంధ్రపత్రిక సచిత్ర వార పత్రికలో ధారావాహికగా ప్రచురింపబడింది. స్వర్ణోత్సవ సందర్భంగా తిరిగి 1987–88లో ఆంధ్ర పత్రికలోనే ప్రచురించారు . ఈ నవల విశ్వనాథ స్వీయానుభవాల సారాంశం అని, అందులోని పాత్రలలో ఆయన కుటుంబం, దగ్గరి సమాజం ఛాయలు గోచరిస్తున్నాయని పలువురు పరిశీలకులు అభిప్రాయపడ్డారు. అదే విధమైన అభిప్రాయాలను విశ్వనాథ పావనిశాస్త్రి కూడా 1987లో ఆంధ్ర పత్రిక సీరియల్‌లో వెలిబుచ్చారు.



# చదవాల్సిన పుస్తకం

భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, ఆచారాల గొప్పతనం, దైవికమైన హిందూ ధర్మ విశిష్టత స్వతంత్ర పోరాట సమయం లో భారత దేశ పరిస్థితి, ఆంగ్లేయుల రాక,ఆధునిక నాగరికత, సంస్కృతి ఎలా విస్తరింపబడింది అనే విషయాలు, ప్రస్తావిస్తూనే ,విభిన్నమైన పాత్రల ద్వారా సామాన్యుల జీవితాలు, పశ్చాథపు పెను ప్రభావాలకు లోనైన సందర్భాలు, ఇతర ధార్మిక విషయాలు, వారి జీవితాలతో ముడిపడ్డ కాస్త నష్టాలూ ప్రస్తావిస్తూనే వివిధ పాత్రల ద్వారా భార్య భర్తల అన్యోన్యత, భక్తి యొక్క అసలు అర్థం ,దాని పవిత్రత, అందమైన స్నేహం, గురు శిష్యుల సంబంధం,రాజపాలన మొదలైనవి చాల స్పష్టమైన అభిప్రాయాల ద్వారా, సన్నివేశాల ద్వారా చెప్పబడిన మహా గ్రంథం.

కథా విశేషాలలోకెళితే ఒక గొల్లవాడి దగ్గరుండే ఒక ఆవు ఇచ్చే అపారమైన పాల వలన అతడు ఏ చీకూ చింతా లేక జీవిస్తుంటాడు. అయితే కొద్ది రోజులుగా ఆవు సాయంకాలం పాలివ్వడం మానేయ్యడంతో ఒక రోజు కాపరి దానిని అనుసరించి వెళతాడు. సాయంకాల సమయానికి గోవు మందకు దూరంగా పోతుంతే దానిని అనుసరించి వెళ్ళిన అతడు గోవు ఒక పుట్టవద్దకు నడచి దానిపై ఆగటం అందునుండి ఒక తెల్లని సర్పం వచ్చి గోవు పొదుగునుండి పాలు త్రాగటం చూస్తాడు. అయితే అతడు చూస్తున్నది నిజమో కాదో తెలియనట్లుగా ఆసర్పమునకు



అనేక శిరసులు కనిపిస్తాయి. ఆ రాత్రి అతడి కలలో కనబడిన ఆసర్పము తనకు అక్కడ దేవాలయం నిర్మించవలసినదిగా చెప్పి మాయమవుతుంది. తదనంతరం అక్కడ ఒక గ్రామం వెలసి విలసిల్లి తదనంతరం ఎలా శిథిలమయిందనే దానిని కథకు మూలంగా చెపుతూ కొన్ని ముఖ్యపాత్రల ద్వారా కథను కొంచెం మెల్లగా అప్పటి స్థితి గతులను తెలియ జేస్తూ సాగించారు.

ఆధునికుల మహాభారతం గా గౌరవింపబడే ఈ నవల ముఖ్యంగా ధర్మా రావు అనే వ్యక్తి జీవిత నైపథ్యం గ సాగుతుంది. అతను జీవితకాలం లో అనుభవించిన అనేక పరిస్థితుల్ని వివరిస్తూ ,ధార్మికంగా అతను ఎలా నడుచుకున్నాడో, అందరు ఎలా నడుచుకోవాలో అర్థమయ్యేలా వివరిస్తుంది. ధర్మా రావు,ఒక బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వ్యక్తి,రామేశ్వర శాస్త్రి అనే ఒక పెద్ద ధర్మాత్ముడి కుమారుడు, తండ్రి దాన ధర్మాల వాళ్ళ ఆస్థి అంత నష్టపోయినా, అయన నేర్పిన ధర్మ మార్గం లో జీవితాన్ని కొనసాగిస్తూ, తన జ్ఞాన సంపద అవసరమైన వద్ద పంచుతూ, జీవితాన్ని కొనసాగిస్తాడు. లౌకికమైన పోకడలు తెలుగు సంస్కృతి ఆచారాల్ని పక్క దారి పట్టిస్తుంటే సమర్ధించనందుకు ఉద్యోగం పోయినా, చలించని గొప్ప మనస్తత్వం కలవాడు.తన అపారమైన జ్ఞాన సంపద ద్వారా భగవంతుడికే అంకితమవ్వాలి అనుకున్న దేవదాసి ధ్యేయానికి సహకారం అందించి ఆమెకి మోక్షం కలిగించేలా చూస్తాడు. ఇది వివరంగా అర్థమవ్వాలి అంటే ఆ నవల సారం చదవాలి. తన స్నేహితులకి చేతనైన సహకారం అందించే విషయాలు చాల వివరంగా చెప్పబడ్డాయి. ఈ నవల



# చదవాల్సిన పుస్తకం

చదివిన తరవాత సంబంధాలు ఎంత సున్నితమైనవో , స్నేహం ఎంత మధురమైన సంబంధమో అన్న భావన కచ్చితంగా కలుగుతుంది. ఆధునిక జీవితం లో మనందరికీ అవసరమైమా ఎన్నో విషయాలు ఇందులో పలు సన్నివేశాల రూపం లో ప్రస్తావింపబడ్డాయి.

ఈ నవలలో ఈ కాలానికి ఉపయోగపడే కొన్ని ముఖ్య సందేశాలు కొన్ని పాత్రల ద్వారా పరోక్షంగా చెప్పబడినవి:

1 .ధర్మా రావు – మనము ధర్మాన్ని కాపాడితే ధర్మం మనలని రక్షిస్తుంది.

2 .అరుంధతి –ప్రేమ చాల పవిత్రమైనది.దాంపత్య ధర్మం చాల గౌరవింప బడేది.

3 .గిరిక –సంకల్పం ఎంత గొప్పగా ఉంటె విజయం అంత గొప్పగా వరిస్తుంది. విజయం సాధించడానికి సమయం పట్టవచ్చు కానీ ప్రయత్నం చేస్తూనే ఉండాలి

4 హరప్పా –గురువు మాట వేదవాక్కు వంటిది.తమ జీవిత ధర్మం ప్రతిఒక్కరు ఆచరించాలి.

5 మంగమ్మ– తెలిసి చేసినా,తెలియక చేసినా, తప్పు చేస్తే, అనుభవించక తప్పదు.

6 .రామేశ్వరం –మంచి చెడుల పోరు లో అంతిమ విజయం మంచిదే.

గణాచారి పాత్ర ద్వారా సనాతన ధర్మ విషయాలని సున్నితంగా వివరింపడింది. అంతేకాదు ఈ నవలలో విషయాలు ,పాత్రలు ఎంత గొప్పవి అంటే , ఎపుడో రాయబడిన ఈ నవల లో వివరించిన విషయాలే మన తెలుగు లో ఎన్నో హిట్ సినిమాలు వచ్చాయి అని నాకు అర్థమైంది. అంత గొప్ప సందేశాత్మక నవల ఈ వేయిపడగలు, ప్రతిఒక్కరు చదివితే ఎంతో విజ్ఞానం,వివేకం అంతకన్నా మంచి నుభవం తప్పకుండా కలుగుతుంది.

ముఖ్యంగా ఈ జెనెరేషన్ లో టెక్నాలజీ మనుషుల మధ్య దూరం పెంచుతుంది.ఇలాంటి నవలలు మనుషుల్ని మనసులు లోతుల్లో ఉన్న బంధాల గురించి ఆలోచింపచేస్తుంది. వేయిపడగలు అంటే మనిషి మనసులో స్పృశించే వెయ్యి భావాలూ, ఒక్కో భావానికి అనేక అంతరంగాలు, అవి మిగిలినుంచే వేయి అనుభవాలు

★★★★.



## చూడాల్సిన సినిమా

### ఆణిముత్యాలు






ఈదర శ్రీవిద్య

అక్కినేని నటించిన సినిమాలలో ఈ సినిమా ఒక దృశ్యకావ్యం , కళాఖండం . మహాకవి కాళిదాసు , భక్త తుకారాం , భక్త జయదేవ సినిమాల్లాగానే 1976 లో వచ్చిన ఈ మహాకవి క్షేత్రయ్య కూడా ఓ రసానుభూతి . 1974 చివర్లో అమెరికాలో గుండె ఆపరేషన్ తర్వాత 1975 లో ఆయన సినిమాలు ఏవీ విడుదల కాలేదు . 1976 లో వచ్చిన మూడు సినిమాలలో ఒకటి ఈ సినిమా . అంజలీదేవి స్వంత సినిమా . ఆదుర్తి సుబ్బారావు మొదలుపెట్టారు . మధ్యలో ఆయన మరణించటం వలన సి యస్ రావు పూర్తి చేయవలసి వచ్చింది . ఇద్దరు దర్శకులు . లవకుశ కూడా ఇలాగే . తండ్రి పుల్లయ్య గారి అనారోగ్య కారణంగా సి యస్ రావు ఆ సినిమాను పూర్తి చేయవలసి వచ్చింది .

# చూడాల్సిన సినిమా



క్షేత్రయ్య అసలు పేరు వరద / వరదయ్య . కృష్ణా జిల్లా దివిసీమలోని మొవ్వ/మువ్వ గ్రామంలో జన్మించారు . ఎలా అయితే కాళీ మాత కాళిదాసు నాలుక మీద బీజాక్షరాలను వ్రాసి మహాకవిని చేసిందో , అలాగే మువ్వ గోపాలుడు ఆకతాయిగా తిరిగే వరదను వాగ్గేయకారుడిగా చేసాడని చెపుతారు . కాళిదాసు లాగానే క్షేత్రయ్య కూడా ఏమీ చదువుకోలేదు . భగవంతుని కృప వలనే గొప్ప వాగ్గేయకారుడు అయ్యాడు .

ఆనాటి ఆచారాలు , దురాచారాల వలన మరదల్ని , దేవదాసి అయిన భామను ఎవరినీ వివాహం చేసుకోలేక దేశ దిమ్మరి అయి పుణ్య క్షేత్రాల వెంట తిరగటం వలన క్షేత్రయ్య అనే పేరు వచ్చిందని చెపుతారు . కంచి , శ్రీరంగం , తంజావూరు , చిదంబరం ఆయన తిరిగిన ప్రముఖ క్షేత్రాలు .

భక్త జయదేవుని అష్టపదుల్లాగానే , క్షేత్రయ్య పదాలు . ఇద్దరూ కృష్ణుడితో సరసమాడిన వారే . శృంగార రసంతో తమ భక్తిని చాటుకున్న మహానుభావులు . అంజలీదేవి భర్త ఆదినారాయణరావు గారు ఈ సినిమాకు సంగీత దర్శకత్వం , వెంపటి సత్యం నృత్య దర్శకత్వం వహించటం వలన ఈ సినిమా గొప్ప దృశ్య కావ్యం అయిందని నేను భావిస్తుంటాను . 17 వ శతాబ్దానికి సంబంధించిన వాగ్గేయకారుడిగా చెప్పబడే క్షేత్రయ్య గురించి వివిధ కథల ఆధారంగా ఆరుద్ర , నిర్మాత ఆదినారాయణరావులు ఈ సినిమా కథను తయారు చేసుకుని ఉంటారు .

సినిమా అంతా పదాలు , పాటలు , నృత్యాలు . బహుశా అందువలనే ఏమో సాధారణ , పామర ప్రేక్షకులకు ఎక్కలేదు .కమర్షియల్ గా సక్సెస్ కాలేదని గుర్తు . కానీ ఈరోజుకీ పండితులకు , కళాభిమానులకు , రస హృదయులకు గొప్ప విందే ఈ సినిమా . రామకృష్ణ , సుశీలమ్మలు పాడిన జాబిల్లి చూసేను నిన్ను నన్ను పాట సూపర్ డూపర్ హిట్ . ఈ సినిమా పేరు చెప్పగానే గుర్తొచ్చే పాట . ఆరుద్ర వ్రాసారు . సినిమాలో ANR-ప్రభల మీద చిత్రీకరించబడింది . ఆ తర్వాత అద్భుతమైన మరో పాట మేలుకో కవిరాజ అని ప్రారంభమయి అష్ట విధ నాయక లక్షణాలను ఆవిష్కరించే పాట , ఆ పాటలో రాధాకృష్ణుల నృత్యం చాలా గొప్పగా ఉంటుంది . నృత్యించిన వారి పేర్లు నాకు తెలియవు . అభినందనీయులు . సి నారాయణరెడ్డి వ్రాయగా బాల సుబ్రహ్మణ్యం , సుశీలమ్మలు పాడారు .




నజరానా అనే పాటకు జయసుధ నృత్యం బాగుంటుంది . ఇంక మంజుల . ఆమె పాత్ర , నటన , నృత్యాలు , చలాకీతనం ఈ సినిమాకు గొప్ప ఎస్సెట్స్ . దేవదాసిగా , వరదకు స్నేహితురాలిగా , కూచిపూడి కళాకారిణిగా అక్కినేనితో సమానంగా నటించింది . మరో గొప్ప పాత్ర అంజలీదేవి నటించిన రంగాజమ్మ పాత్ర . తంజావూరు ప్రభువు రఘునాధ నాయకుడి ఇష్టపత్నిగా , కవియిత్రిగా అద్భుతంగా నటించింది .

ఇతర పాత్రల్లో హేమాహేమీలు నటించారు . రాజబాబు , ధూళిపాళ , రావి కొండలరావు , రాధాకుమారి , కాంతారావు , గిరిబాబు , కృష్ణకుమారి , రావు గోపాలరావు , మేమ సుందర్ , ప్రభాకరరెడ్డి , సాక్షి రంగారావు




## చూడాల్సిన సినిమా

, ఝాన్సీ ప్రభృతులు నటించారు . అందరూ తమ తమ పాత్రలను చాలా గొప్పగా పోషించారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వితీయ ఉత్తమ చిత్రంగా ఎంపిక చేసి , సిల్వర్ మెడల్ని ప్రదానం చేసింది .

కృష్ణా నది తీరాన దివిసీమలో కూచిపూడి , మొవ్వ , పెద కళ్ళేపల్లి , మోపిదేవి , ఘంటసాల , శ్రీకాకుళం వంటి గొప్ప పుణ్య క్షేత్రాలు ఉన్నాయి . సాహిత్య , సంగీత , నృత్యాలకు నెలవైన కూచిపూడి , మొవ్వ అభివృద్ధి నోచుకోకపోవటం తెలుగు వారికి అత్యంత దురదృష్టం . రెండూ పక్కపక్కనే ఉంటాయి . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1953 లో మద్రాసు నుండి విడిపడి ఇప్పటికి 71 ఏళ్ళు అయినా ఈ ప్రదేశాలు అభివృద్ధి కాలేదంటే మన పాలకులు ఎంత అభివృద్ధి కాముకులో అర్థం అవుతుంది . ఆ ప్రాంతం నుండి ఉద్దండులు ప్రజాప్రతినిధులు అయి , దశాబ్దాలుగా వెలిగిపోతున్నారు . కానీ , ఈ బెల్టుని దేశ పర్యాటక పటంలో ఎక్కించలేకపోయారు . ఈ క్షేత్రాలను అన్నీ రెండు సార్లు సందర్శించే భాగ్యం నాకు కలిగింది . మళ్ళా సినిమాలోకి వద్దాం .

బహుశా ఈ తరంలోనే కాదు ; మాతరంలో కూడా ఈ సినిమాను చూడని వారు ఉన్నారేమో ! యూట్యూబులో ఉంది . అర్జెంటుగా చూసేయండి . ఇంత అందమైన నృత్యాలు , శ్రావ్యమైన పాటలు పదాలు ఎక్కడ దొరుకుతాయి ?! తెలుగు వారి సంగీత , సాహిత్య , నృత్య వారసత్వ సంపద . మనం ఆస్వాదించకపోతే ఎలా ? కూస్తంత కళాపోషణ కూడా ఉండాలిగా ! చూసేయండి .

★★★





## వినాల్సిన పాట

# ఆ పాత మధురాలు.

# “ఎన్నెన్నో జన్మల బంధం నీది నాది”



దీకొండ చంద్రకళ

ఎన్నెన్నో జన్మల బంధం నీది
నాది... ఎన్నటికి మాయని
మమతా నాది నీది

ఒక్క క్షణం నిను వీడి
నేనుండలేను.. ఒక్క క్షణం నీ
విరహం నేతాళలేను

ఎన్నెన్నో జన్మల బంధం నీది
నాది... ఎన్నటికి మాయని
మమతా నాది నీది

అంటూ సాగే ఈ గీతం తెలుగులో అలాగే కన్నడం లో కూడాప్రేక్షకులను ఉర్రూతలు ఉగించింది .

ఈపాట వింటుంటే మదిలో ఏదో తెలియని అనుభూతి తెలియని బాధ ఆనాటి మధురమైన రోజులు ఆనాటి  బాల్యము మరల ఒకవసంతమై తిరిగి వస్తే ఎంత బాగుంటుందో మరుజన్మంటూ ఉంటే తెలుగు వాడిగాపుటి ఇలాంటి అందమైన పాటలు వింటూ జీవితాన్ని హాయిగా గడపాలని కోరిక.

శరత్కాలపు పున్నమి వెన్నెలలో పల్లె టూళ్లలో ఆరుబయట రాత్రి వేళలో అలనాటి మధుర గీతాలు వింటూ వుంటే ఆ స్వర్గంలో వివరించినట్లు మన మనస్సు ఏ ఆనంద తీరాలలో తేలియాడినటుల ఉంటుంది.

ఎన్నెన్నో జన్మల బంధం నీది
నాది... ఎన్నటికి మాయని
మమతా నాది నీది

ఒక్క క్షణం నిను వీడి
నేనుండలేను.. ఒక్క క్షణం నీ
విరహం నేతాళలేను

ఎన్నెన్నో జన్మల బంధం నీది
నాది... ఎన్నటికి మాయని
మమతా నాది నీది

పున్నమి వెన్నెలలోన పొంగును
కడలి... నిన్నే చూసినవేళ
నిండును చెలిమి

నువ్వు కడలివైతే నే నదిగ మారి
చిందులు వేసి వేసి నిన్ను చేరనా
చెరనా..చెరనా...

ఎన్నెన్నో జన్మల బంధం నీది
నాది... ఎన్నటికి మాయని మమతా
నాది నీది

విరిసిన కుసుమము నీవై
మురిపించేవు.. తావి నేనై నిన్ను
పెనవేసేను

మేఘం నీవై  నెమలిని నేనై ఆశతో
నిన్ను చూసి చూసి ఆడనా.. ఆడనా..
ఆడనా..

ఎన్నెన్నో జన్మల బంధం నీది నాది...
ఎన్నటికి మాయని మమతా నాది
నీది


కోటి జన్మలకైన కోరేదొకటే.. నీలా
సగమై ఎపుడు నేనుండాలి

నీవున్నవేళ ఆ స్వర్గమేలా ఈ పొందు
ఎల్లవేళలందు ఉండనీ.. ఉండనీ..
ఉండనీ..

ఎన్నెన్నో ఎన్నెన్నో జన్మల బంధం నీది
నాది...

ఎన్నటికి ఎన్నటికి మాయని మమతా
నాది నీది





# వినాల్సిన పాట

ఒక్క క్షణం నిను వీడి నేనుండలేను

పూజ 1975లో విడుదలైన ఒక సంగీతప్రధమైన కుటుంబ కథా చిత్రం. రామకృష్ణ, వాణిశ్రీ, సావిత్రి, కన్నడ మంజుల, కాంతారావు, సూర్యకాంతం, మిక్కిలినేని మొదలైన వారు నటించారు. రేలంగి వెంకట్రామయ్య నటించిన చివరి చిత్రం ఇది. జి. రామకృష్ణ, మంజుల ప్రేమించుకుంటారు. వారి పెళ్ళి పెద్దలకి ఇష్టం లేక జరగదు. రామకృష్ణకు వాణిశ్రీకి వివాహమౌతుంది. ఆరతి పట్ల ప్రేమతో రామకృష్ణ, వాణిశ్రీతో సరిగా ఉండడు. కొంత కాలానికి రామకృష్ణ మంజులని కలుస్తాడు. అతనికి ఆశ్చర్యం కలిగేలా మంజుల ఏమీజరగనట్లు జీవిస్తుంటుంది. రామకృష్ణకు తను కోల్పోయిందేమిటో తెలిసి వాణిశ్రీని ఆదరిస్తాడు.

ఇంకా ఈ చిత్రం లో

మల్లెతీగ వాడిపోగా మరల పూలు పూయునా.. తీగతెగిన హృదయవీణ తిరిగి పాటపాడునా

పూజలు చేయ పూలు తెచ్చాను నీ గుడి ముందే నిలిచాను..తీయరా తలుపులను రామా ఈయరా దరిశెనము రామా

వంటి  అద్భుతమైన పాటలు ఉన్నాయి .ఇప్పటికి ఏఎ పాటలు అజరామరంగా ఉండటానికి కారణం ఆ నాటి సంగీతం .ఈ చిత్రానికి రాజన్ నాగేంద్ర సంగీతం అందించగా ,సాహిత్యం దాశరధి , కొసరాజు అందించారు .కన్నడ భాషలో కుడా ఈ చిత్రం , ఈ పాటలు విపరీతమైన ప్రేక్షక ఆదరణ  పొందాయి. కన్నడం లో ఎరడు కన్ను అనే పేరుతో రాజ్ కుమార్ మణుల నటించగా అక్కడ వందరోజులు ఆడింది .




కన్నడ పాట మీకోసం

Endendu ninnanu marethu

badhukiralaare

F: Innendu ninnanu agali

Naaniralaare

M: Ondu kshana nondaru nee

Naa thalalaare

F: Ondu kshana virahavanu

Naa sahisalaare

M: Endendu ninnanu ma-rethu

badhukiralaare

F: Innendu ninnanu agali

Naaniralaare

M: Sagara hunnime kandu ukkuva reethi

Ninnanu kanda dinavae..

Hommithu Preethi

F: Ohohoho Nee kada-laadhare

Naa nadhi yaaguve

Nilladhe odi odi Ninna

Seruvae seruvae seruvae

M: Endendu ninnanu ma-rethu

badhukiralaare..

F: Innendu ninnanu agali


Naaniralaare

F: Neehoo vaadhare naa-nu parimalavaagi

Seruvae ninnodalannu baluhithavaagi

M: OhohohoNee mugi-laadhare

Naa navilaaguve





# సరిపోదా శనివారం ?

## క్రాస్ రోడ్ కబుర్లు

**జి .అనుదీప్**

"ముకద్దర్ కా సికిందర్ " అని ఓ మల్టీస్టారర్ సినిమా 1975 లో విడుదలయ్యింది. అందులో బిగ్ బి అమితాబచ్చన్, వినోద్ ఖన్నా, రేఖా, రాఖీ, అంజద్ ఖాన్ వంటి హేమా హేమీలు నటించారు. వీరిలో కొంత మంది కాలం చేస్తే, మరి కొంత మందిని కాలం వెనక్కి నెట్టేసింది. ఒక్క అమితాబచ్చన్ మాత్రమే కాలానికి ఎదురీదుతూ ఇంకా చిత్ర) పరిశ్రమల్లో నిలబడే వున్నాడు. అందుకనే అతన్ని బిగ్ బి.అన్నారేమో?

ఈ చిత్రంలో ఒక పాటలో అమితాబచ్చన మోటారు సైకిల్ నడుపుతూ పాట పాడుతుంటాడు. అతని వెనకాల ఓ ప్రీమియమ్ పద్మిని కారు,బజాజ్ చేతక్ స్కూటరు కనిపిస్తాయి. ఇప్పుడు అమితాబచ్చన్ నడిపిన ఆ మొటర్ సైకిల్, బహశా రాజదూత్ అయ్యుంటుంది , ప్రీమియమ్ పద్మిని కారు, బజాజ్ చేతక్ స్కూటరు మార్కెట్లో లేవు. అమితా బచ్చన్ మాత్రం ఇంకా మార్కెట్లో నిలబడ్డాడు, ఎందుకంటే ఎప్పటికప్పుడు తనని సరిదిద్దుకుంటూ, కొత్త విషయాలు నేర్చుకుంటూ ఈ నాటితరం నటనటులతో పోటి పడుతున్నాడు.





# కబుర్లు... ఉత్తినే

ఇటీవల విడుదలయిన కల్కిసినిమాలో ప్రభాస్ కన్నా అమితాబచ్చన్ నటన కే ప్రేక్షకులు ఎక్కువ ఓట్లు వెయ్యటం ఇందుకు ఉదాహరణ.



ఇంతకీ ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకు చెపుతున్నాను అంటే , నేటి పోటీ ప్రపంచంలో మనం నిలబడాలి అంటే, ఎప్పటికప్పుడు మనల్ని మనం నవీకరణం చేసుకుంటూ పోవాలి, లేక పోతే వెనుకబడిపోతము.

ఒకప్పుడు సెల్ ఫోన్ అమ్మకాల్లో నోకియా సంస్థదే పైచేయి. కాని అండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టము పట్ల నోకియా చిన్న చూపు చూడడం వల్ల పెద్ద మూల్యం చెల్లించుకోవలసి వచ్చింది. అదే విధంగా ప్రముఖ ఫోటోగ్రాఫ్ కంపెనీ కొడాక్ సంస్థ డిజిటల్ కెమరాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించటంతో కనుమరుగు కాక తప్పలేదు. వ్యక్తులైన, సంస్థలైనా ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడే పోటి ప్రపంచంలో నిలబడగలుగుతారు. కడుపులో చల్ల కదలకుండా నాకెందుకులే అనే మనస్తత్వం కలవాళ్ళు ఏనాటికి ముందు వరుసలో నిలబడ లేరు. ఎప్పటికప్పుడు సవాళ్ళను ఎదుర్కొంటు ముందుకు సాగితేనే మన గలుగుతాము, లేక పోతే తుప్పు పట్టి పోతాము

మన శత్రువుల్ని మిత్రులుగా మార్చుకుని సరికొత్త దారుల్లో నడిచినపుడే మనకు విజయం సిద్ధిస్తుంది. ఆసియాలో ఉబర్ కంపెనిని స్వాధీనం చేసుకుని అగ్నేయ ఆసియ లో ముందంజలో వుంది గ్రాబ్ అనే సంస్థ. వాట్సప్, ఇన్ స్టాగ్రామ్లను చేజిక్కించుకున్న ఫేస్ బుక్ సంస్థ సామాజిక మాధ్యమాల్లో తన అధిపత్యాన్ని కొనసాగిస్తోంది.

ఓటమికి భయపడకండి.



# కబుర్లు ...ఉత్తినే



ప్రయత్నిస్తూనే వుండండి. కె.ఎఫ్ సి లో జక్కా కి ఉద్యోగం దొరికి వుంటే అలీబాలా ఆవిర్భవించేది కాదు. చిన్న ఉద్యోగాలు రాలేదని చింతించకండి. మీకోసం పెద్ద అవకాశం ఎదురు చూస్తోందని గ్రహించండి. దానిని



అందుకోటానికి కావలిసిందల్లా కష్టపడటం, ధైర్యంగా ముందుకు అడుగు వేయటం, ఎప్పటి కప్పుడు మనల్ని మనం నవీకరించుకోవటమే.

సరే ఈ సంగతి కాస్త పక్కన పెడితే, ఈ మధ్య " సరిపోదా శనివారం" -అవి ఓసినిమా వచ్చింది. ఈ సినిమా విడుదల కాక ముందు టైటిల్కి అర్థం ఏమిటా అని బుర్ర గోక్కున్న మాట వాస్తవం. "సరిపోదా ఆదివారం" అంటే ఒక అర్థం వుంది. వారంలో ఆరు రోజులుపని చేసి, ఆదివారం విశ్రాంతి తీసుకునే వాళ్ళకు ఆది సరిపోదు అనే అర్థం వస్తుంది. అందుకనే విదేశాల్లో శని, ఆది రెండు రోజులు శలవిస్తారు. మన దగ్గర కూడా ఇప్పుడిప్పుడే శని, ఆది రెండు రోజులు సెలవు ఇవ్వటం మొదలు పెట్టారు. ఇక సరిపోదా శనివారం' మాట కొస్తే, ఈ సినిమాలో హిరో తన కోపాన్ని వారంలో అరురోజులు అదుపులో పెట్టుకుని, అకోపం మొత్తాన్ని శనివారం వెళ్ళ గక్కు తాడు. ఒక రకంగా అతి కోపం వల్ల ఎన్ని అనర్థాలు వస్తాయో సినిమాలో చెప్పకనే చెప్పారు. ఈ మధ్యకాలంలో వచ్చే అర్థం పర్థం లేని సినిమాల కన్నా, ఈ సినిమా చాలా మెరుగు. "తన కోపమే తన శతృవు" అన్న చందంగా కోపం వల్ల హీరో ఎంత మందిని శతృవుల ను ఎదుర్కో వలసి వచ్చిందో చక్కగా చూపారు. కాకపోతే సినిమా అంతా కోపంతో కొట్టుకోవటంతో నే సరిపెట్టటం తో ప్రేక్షకులు కూడా కోపంతో బయటకు వచ్చారు.

ఏది ఏమైనా కోపాన్ని జయించ గలిగితే ప్రపంచాన్ని జయించవచ్చు అనే విషయాన్ని నేటి యువత గుర్తెరగాలి. ఈమధ్య కాలంలో కామన్ని ,కోపాన్ని అదుపులో పెట్టు కోలేక అనేక నేరాలకు పాల్పడుతూ జీవితాలను పాడు చేసు కుంటున్న యువతకు ఇది ఒక మంచి గుణపాఠం.

★★★



కథ

# పువ్వు పుట్టగానే పరిమళించును!

డా.ఎం .సుగునారావు

1990 వ సంవత్సరం బ్యాచ్, ఆమదాలవలస, ఆండాళమ్మ డిగ్రీ కళాశాల, బి.కామ్. చదివిన పూర్వ విద్యార్థుల సమావేశం. సరిగ్గా ముప్పై మూడేళ్ల తర్వాత విద్యార్థులంతా ఒక హోటల్‌లో కలుసుకొన్నారు. ఆ బ్యాచ్‌లో చదివినవారిలో చాలా మంది ఉన్నత ఉద్యోగాలలో ఉన్నారు. ఒకతను మినిస్టర్ కూడా అయ్యాడు. ఆ సమావేశం సూత్రధారి నాంచారయ్య మైక్ తీసుకొని చెప్పడం మొదలుపెట్టాడు `

‘‘మిత్రులారా! మనం ఇన్నేళ్ల తర్వాత కలిసాం. ఈరోజు ఆనందంగా గడుపుదాం. ఓపెన్ అయిపోదాం’’ అన్నాడు.

‘‘అంటే...?!’’ అన్నారు ఎవరో.

‘‘ఓపెన్‌గా మాట్లాడుకుందామని...’’ చెప్పాడు నాంచారయ్య.

‘‘అంటే... యోగి వేమన వేషంలోనా?’’ అంటూ ఎవరో జోక్ వేసారు.

అందరూ పెద్దపెట్టున నవ్వారు. నాంచారయ్య ఆ నవ్వులతో శృతి కలిపి `





"స్నేహితుల దగ్గర అరమరికలు ఉండకూడదు. అంచేత మనం ఏంటో, ఏం చేస్తున్నామో చెప్పేసుకుందాం. ఇక్కడ ఏం మొహమాటాలు లేవు. ఏం చెప్పినా ఎవరూ ఏమీ అనుకోరు" అన్నాడు.

వెంటనే ఇంకో మిత్రుడు లేచి ` "ఆ ఓపెన్ అయ్యేదేదో నువ్వే ముందు అవ్వు. నువ్వే మాకు మార్గదర్శకుడివి" అన్నాడు.

నాంచారయ్య చెప్పడం మొదలుపెట్టాడు ` "మనం ఈరోజు తీసుకొనే కాన్సెప్ట్ 'పువ్వు పుట్టగానే పరిమళించును' అంటే మనం చిన్నప్పుడు ఎలా ఉంటామో, పెద్దయ్యాక కూడా అలాగే తయారవుతాం అంటారు. అలా ఇక్కడ సమావేశమైన మిత్రులంతా చిన్నప్పుడు ఎలా ఉండేవారో, ఏం చేసేవారో ఆ అలవాట్లు పెద్దయిన తర్వాత అలాగే ఉన్నాయా, వాటి వల్ల ఏమైనా మార్పు వచ్చిందా? ఆ అలవాట్లుతో జీవితం మారిపోయిందా? ఇవీ చెప్పాలి.

"అంటే ఒక ఐడియా జీవితాన్ని మార్చేస్తుందన్నమాట!" అన్నాడొక మిత్రుడు.

"అదికాదు, చిన్నప్పటి మన జీవితం పెద్దయ్యాక మన ఐడియానే మార్చేస్తుంది" అంటూ సవరించాడు నాంచారయ్య.


"సూపర్... ఒక ఐడియా జీవితాన్ని మార్చడం కాదు, ఒక జీవితమే ఐడియాను మార్చేస్తుంది. ఇక నువ్వే మొదలుపెట్టు. నువ్వు చిన్నప్పుడు ఏ విధంగా పరిమళించావో, ఆ గుభాళింపు పెద్దయిన తర్వాత ఏ విధంగా నీ ఐడియాను మార్చిందో చెప్పు...!?" అన్నాడు.

నాంచారయ్య చెప్పడం మొదలుపెట్టాడు ` "చిన్నప్పుడు నేను రూపాయి బిళ్లలు మింగేసేవాడ్ని. మా అమ్మా నాన్న డాక్టర్ల దగ్గరికి పరిగెత్తేవారు. మొత్తానికి నేను మింగిన రూపాయి బిళ్లలు బైటికి తెప్పించేవారు. అప్పుడు ఆ విధంగా మింగడం చూసిన ఆ డాక్టరు గారు జోక్ చేసేవారు. 'వీడు చిన్నప్పుడే డబ్బులు మింగుతున్నాడంటే, పెద్దయిన తర్వాత ఎంత మింగుతాడో?' అనేవారు. నాంచారయ్య చెప్పడం పూర్తయిన వెంటనే అతని మిత్రులందరూ పెద్ద పెట్టున చప్పట్లు కొట్టి సూపర్ అంటూ నవ్వారు.

ఆ తర్వాత ఒక మిత్రుడు అన్నాడు ` "ఇంతకీ పెద్దయిన తర్వాత నువ్వేమైనా మింగేవా? అవే... డబ్బులు..." అంటూ నవ్వుతూ అడిగాడు.

ఆ మాటలకు నాంచారయ్య ` "అవును. మీ దగ్గర దాపరికం ఎందుకు? ఉద్యోగం చేస్తూనే, అలా నా కిడ్నీలో రాళ్లతో పాటు నాలుగు రాళ్లు వెనకేసాను. అంటే నాలుగు చోట్ల ఇండ్ల స్థలాలున్నాయి. అలాగే నా కడుపులో గ్యాస్‌తో పాటు ఒక గ్యాస్ కంపెనీ కూడా ఉంది. ఇక షుగర్ అంటారా... అది ఒంట్లోనే కాదు, బైట కూడా ఒక షుగర్ ఫ్యాక్టరీలో షేర్లు ఉన్నాయి. ఇలా నా జీతంతో పాటు వచ్చిన ప్రతిఫలంతో చిన్నప్పుడు నన్ను చూసిన ఆ డాక్టరు గారు చెప్పిన మాటలు నిజమయ్యాయి. అలా ఆస్తులు సంపాదించుకొన్నాను. నేను సంపాదించిన ఆస్తులలో కొంత భాగం దైవకార్యాలకు ఉపయోగిస్తున్నాను. గుళ్లూ, గోపురాలూ కట్టిస్తున్నాను. నాది దైవ సేవ" అంటూ చెప్పడం ఆపాడు.

ఇంకో మిత్రుడు లేచి నిలబడ్డాడు. అతని పేరు తికమకరావు. "మిత్రులారా నాకు ఈ పేరు ఎందుకు పెట్టారో తెలియదు గానీ నేను ఈ పేరును సార్థకత చేసుకొన్నాను. నాంచారయ్యలాగే నేను కూడా నా ఉద్యోగ జీవితంలో బాగానే సంపాదించాను. మనం జీతం మీదే బతకడం కష్టం. ఇంట్లోవాళ్ల గొంతెమ్మ కోరికలు తీర్చాలంటే వేరే సంపాదన మీద దృష్టి సారించాలి. అందుకని నేను ఏరికోరి బాగా డబ్బులు వచ్చే ఉద్యోగంలో చేరాను. నా ద్వారా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలి. నేను ఆఫీస్‌లో నోట్ తయారుచేసి నా పై అధికారి చేత Approved అని రాయించి, ఆయన సంతకం తీసుకొనేవాడిని. పార్టీలు వచ్చిన తర్వాత వాళ్లకు ఆ నోట్ చూపించి తృణమో పణమో అడిగేవాడిని. ఫైల్ అప్రూవ్ అయింది కదా అని కొంత మంది మొహం చాటేసేవారు. రెండు రోజుల తర్వాత ఫైల్‌లో ఏదో సమస్య ఉంది అంటూ Approved ని Not Approved గా మార్చేవాడిని. వాళ్లు





కాళ్లబేరానికి రాగానే Not Approved ని Note Approved గా మార్చేవాడిని. అలా నేను సార్థక నామధేయుడినయ్యాను. నా వల్ల పరోక్షంగా కాంట్రాక్టర్లు, రోడ్లు, రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేసేవారు. అలా నాది సమాజ సేవ'' అంటూ చెప్పి కూర్చున్నాడు.

ఇంతలో ఇంకో మిత్రుడు లేచి నిలబడ్డాడు. అతని పేరు దేవుడు. ''నాకు చిన్నప్పుడు దేవుడు అని పేరు పెట్టారు. దిక్కు లేనివాడికి దేవుడే దిక్కు అంటారు కదా! పెద్దయిన తర్వాత ఈ దేవుడికి అందరికీ ఉద్యోగాలిచ్చే ఉద్యోగం వచ్చింది. ఇంటర్వ్యూ బోర్డులో నాదే పై చేయి. అభ్యర్థులకు ఇంటర్వ్యూ సమయంలో 'ఉత్తరం ఎక్కడ?' అని అడిగేవాడిని. లేదంటే 'పోనీ దక్షిణం' అని అడిగేవాడిని. అదీ తెలియదనేవారు. అయితే తూర్పుకు తిరిగి దన్నం పెట్టు అంటూ నర్మగర్భంగా మాట్లాడేవాడిని. ఇంటర్వ్యూ బోర్డులో మిగతా సభ్యులు నేను దిక్కులు అడుగుతున్నాననుకునేవారు. కానీ ఉత్తరం అంటే రికమెండేషన్, దక్షిణం అంటే లంచం... అనేది నా ఒక్కడికే తెలుసు. ఆ ఆలోచన ఉన్న ఇంటర్వ్యూకు వచ్చిన అభ్యర్థులకూ తెలుసు. అది ఈ దేవుడి పేరు వెనక ఉన్న పరిమళం. అలా నేను నిరుద్యోగులకు సేవ చేసేవాడిని'' అంటూ చెప్పి కూర్చున్నాడు.

అంతలో తెల్ల పంచె, తెల్ల చొక్కా, భుజం మీద తెల్ల ఉత్తరీయం, కళ్లకు రేబాన్ కళ్లద్దాలు ఉన్న వారి మిత్రుడు లేచి నిలబడ్డాడు.

అతడు రాజకీయాల్లో ఆరితేరిపోయాడు. ప్రస్తుతం మినిస్టర్‌గా అయ్యాడు. అతను నవ్వుతూ మిత్రుల వంక చూసి, ''నా గురించి చెప్పేదేముంది? మీకంతా తెలుసు. చిన్నప్పుడు లాంగ్ జంప్, హై జంప్ చేసేవాడ్ని.''

ఆయన అలా అనగానే అందరూ పెద్దపెట్టున నవ్వారు.

అతడూ నవ్వుతూ ''అవును, మీకు అర్థమయ్యే ఉంటుంది. ఇప్పుడు నా పేరు జంపింగ్ జపాంగ్. ఒక పార్టీలో కాకుండా నాకు అవకాశం ఇచ్చిన పార్టీల్లోనికి జంప్ చేస్తూ పదవులు పొందుతూ ఉంటాను. పదవి ఉంటేనే ప్రజలకు సేవ చేయగలం. నాది ప్రజా సేవ'' అన్నాడు ఆ జంపింగ్ జపాంగ్ ఎలియాస్ కూర్మారావు.

అలా ఆ మిత్రులంతా మనసు విప్పి మాట్లాడుకున్నారు. అయితే కొంత మంది మాత్రం పూర్తిగా మనసు విప్పలేదు. ఉత్సాహంగా చెప్పిన మిత్రుల కబుర్లు వింటూ ఆనందపడ్డారు. సాయంత్రం వరకూ తమ చిన్నప్పటి కబుర్లతో, ముచ్చట్లతో గడిపి, మంచి భోజనాలు కానిచ్చి, అందరూ ఎవరి దారిన వారు నిష్క్రమించారు.

★ ★ ★


సరిగ్గా నెల తర్వాత న్యూస్‌పేపర్లో ఒక వార్త వచ్చింది.

'ప్రభుత్వ అధికారులైన నాంచారయ్య, తికమకరావు, దేవుడు ఇంకా మంత్రిగారైన కూర్మారావు ఇళ్లపై ఆదాయపు పన్ను శాఖాధికారుల దాడులు జరిగాయి. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయంటూ లెక్కలు తేల్చారు. వారి లెక్కల ప్రకారం వారి ఆదాయానికి మించిన ఆస్తులన్నిటి పైన ఖరీదు కట్టి, వారి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో వెలికి తీయించి, వారితో పన్ను కట్టించారు. ఆ టీమ్‌కు సారథ్యం వహించింది ఆదాయపు పన్ను అధికారి విక్రమరావు. దాడులు జరిగిన మిత్రుల క్లాస్‌మేట్ కావడం కొసమెరుపు. అంతకుముందే నెల క్రితం ఆ మిత్రులంతా గెట్ `టుగెదర్ జరుపుకున్న సమావేశంలో విక్రమరావు కూడా పాల్గొన్నాడు' ` అదీ వార్తలోని విశేషం.

తమపై దాడులు జరిగిన రెండు రోజుల తర్వాత ఆ మిత్రులంతా మంత్రి కూర్మారావు ఇంట్లో సమావేశమయ్యారు. ''చాలా పొరపాటు చేసాం. అనవసరంగా మనం ఓపెన్ అయి ఇరుక్కుపోయాం'' అన్నాడు కూర్మారావు.

''అవును. ఇదంతా నా వల్లే జరిగింది'' అన్నాడు, ఎప్పుడూ మింగడమే చేతనైనా నాంచారయ్య ప్రస్తుతం మింగలేక, కక్కలేక.

''ఆరోజు అందరూ ఓపెన్ అయినా మన విక్రమరావు ఓపెన్ అవలేదు. ఇంతకీ వాడి సంగతి ఏంటి? వాడేదో ప్రభుత్వ అధికారి అనుకున్నాం



గానీ ఆదాయపు పన్ను శాఖ అని తెలియదు'' అన్నాడు కూర్మారావు.

''దాంతో పాటు ఇంకో విషయం కూడా మనం మర్చిపోయాం'' అన్నాడు నాంచారయ్య.

''ఏంటి?'' అన్నారు మిగతా మిత్రులు, ఆసక్తిగా అతని వంకే చూసి.

''వాడు మనతో పాటు చదివినపుడు హాస్టల్‌లో ఉండేవాడు. అందరూ వాడేసిన టూత్‌పేస్ట్ ట్యూబ్‌లు, షేవింగ్ క్రీమ్ ట్యూబ్‌లను కలెక్ట్ చేసుకొని తీసుకెళ్లేవాడు'' అన్నాడు నాంచారయ్య.

''దేనికి?'' అన్నాడు దేవుడు ఆశ్చర్యంగా చూసి.

''అందరూ వాడేసిన ఆ ట్యూబ్‌లను తను నెల రోజులకు పైగా వాడుకునేవాడు'' అంటూ చెప్పడం ముగించాడు నాంచారయ్య.

ఆ మాటలకు అంత బాధలోనూ నవ్వు వచ్చింది మిగతా మిత్రులందరికీ. ''అవును. నిజంగానే విక్రమరావు పుట్టగానే పరిమళించిన పువ్వు. వాడేసిన ట్యూబ్‌లలోంచి తనకు కావలసిన పేస్టు లాగి, నెల రోజులు వాడినవాడికి, మన దగ్గర ఎక్కడెక్కడో ఉన్న ఆదాయం, ఆస్తులు లాగడం కష్టం కాదనుకుంటా'' అనుకుంటూ మిత్రులంతా ఏడ్వలేక నవ్వారు.

''అన్నట్టు, ఇంకో విషయం కూడా నాకు గుర్తుంది. వాడు హాస్టల్‌లో ఉన్నప్పుడు ఆ టీనేజ్‌లో ఉన్న మనమంతా షేవింగ్ చేసుకోవడం చేతకాక సెలూన్‌కు వెళ్తే వాడు స్వయంగా తన షేవింగ్ కటింగ్ చేసేవాడు మనలో చాలా మందికి అప్పట్లోనే షేవ్ చేసినట్టు గుర్తు'' అన్నాడు నాంచారయ్య.

''అవును. ఇప్పుడు కూడా మనకు షేవ్ చేసాడు'' అంటూ విక్రమరావును తలచుకొని ఆ మిత్రులంతా మళ్లీ గొల్లుమన్నారు.

★★★



కథ

# నీవు నాకు నచ్చావు

.

యశోద కైలాష్

ఆ ఊరిలో ప్రముఖ లీడింగ్ లాయర్ అయిన సుదర్శనరావు కూతురు 'ఆర్య' వివాహం ఇంకోక పదిరోజుల్లో ఉందనగా వారి కుమారుడు "సరోజ్" యూ..ఎస్.. నుండి వచ్చాడు. చెల్లాయ్ పెళ్లికి తనే దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని.

"పెళ్లి ఏర్పాట్లు అవీ ఎలా చేస్తున్నారని" తండ్రిని అడిగాడు..

"ఏముంది సరోజ్, ఈవెంట్ మేనేజ్మెంట్ కి కాంట్రాక్ట్ ఇచ్చేసాను.. వాళ్లే వెడ్డింగ్ కార్డ్స్ నుండి అన్నీ చూసుకుంటారు.. స్నేహితులు, బంధువులు, పరిచయస్తుల లిస్ట్ ఇచ్చేసాను.. ఎవరెవరికి పోస్ట్ లో శుభలేఖలు పంపాలో, అలాగే ఎవరెవరికి వాట్సాప్ లో పంపచ్చో చెప్పేసాను.. దాని ప్రకారం వారు చూసుకుంటారు.. ఇంక దగ్గర బంధువులకు, స్నేహితులకు నేను మీ అమ్మా వెళ్లి స్వయంగా పిలుస్తాం.. అయినా నీకు తెలియనిది ఏముంది రా సరోజ్, ఇప్పటి పద్ధతి ప్రకారం అందరూ వాట్సాప్ లోనే పెళ్లి శుభలేఖ పెట్టేసి పిలిచేస్తున్నారు కదా.. టైమ్ అండ్ ఎనర్జీ సేవింగ్.. మిగతా కార్యక్రమాలన్నీ ఈవెంట్ మేనేజ్మెంట్ చూసుకుంటుంది.



# సాహితి సామ్రాట్ కథలు

మనకేమీ శ్రమ ఉండదని చాలా సునాయసంగా చెప్పేసారు సుదర్శన రావుగారు".

"ఇదిగో మనం బుక్ చేసుకున్న ఈవెంట్ మేనేజ్మెంట్ వారి విజిటింగ్ కార్డ్.. వీళ్లైతే నీవు ఫాలో అప్ చేయంటూ" ఆయన కోర్టుకి వెళ్లిపోయారు .

కార్డ్ చూసాడు, మిస్ "అవంతిక , డైరక్టర్, ట్రెడిషన్స్ ఈవెంట్స్, బంజారాహిల్స్, హైద్రాబాద్ అని, ఆ ఆఫీస్ అడ్రస్, ఫోన్ నంబర్ వగైరా అన్నీ ఉన్నాయి.

ఫోన్ చేసాడు.. అవతలవైపు నుండి ఒక తీయని స్వరం, "అవంతికా హియర్ అంటూ".

" సరోజ్' తనని తాను ఫలానా అని పరిచయం చేసుకుంటూ, మా సిస్టర్ పెళ్లి ఎరేంజ్ మెంట్స్ స్టేటస్ ఏమిటో చెపుతారా అంటూ" అడిగాడు. అవంతిక అలా ఫోన్ లో చెప్పేకంటే మీరు ఒకసారి ఫంక్షన్ హాల్ కు రండి, మీకు వివరిస్తాను అన్నీ, కావాలంటే మీరు కూడా ఏవైనా మార్పులుంటే సూచించవచ్చని మృదువుగా జవాబిచ్చింది. ఫలానా సమయానికి వస్తే నేనే స్వయంగా వెన్యూ దగ్గర మీ కోసం ఎదురుచూస్తానంటూ చెప్పింది.


ఆ సాయంత్రం అనుకున్న టైమ్ కు సరోజ్ ఫంక్షన్ హాల్ కు వెళ్లాడు.. సరోజ్ వెళ్లేసరికి అవంతిక అతనికోసమే ఎదురుచూస్తోంది.. సరోజ్ కారు ఆ ప్రాంగణంలో ఆగగానే అతనికి ఎదురుగా వెళ్లి తనని తాను పరిచయం చేసుకుంది.. అవంతికను చూడగానే సరోజ్, అబ్బ ఎంత బాగుందీ అమ్మాయి అని అనుకోకుండా ఉండలేకపోయాడు.. ఇరవై అయిదూ, ఇరవైఆరు సంవత్సరాల వయస్సు ఉండచ్చు. పాటియాలా డ్రస్ లో చాలా అందంగా ఉంది. పొడవైన జుట్టుని నిర్లక్ష్యంగా పైకి చుట్టేసింది. చిరునవ్వుతో సరోజ్ ను విష్ చేసింది.. చక్కని ఇంగ్లీష్ లో మాట్లాడుతూ అతని తో ఫంక్షన్ హాల్ లోపలికి నడిచి వచ్చింది.. హాలు చాలా బాగుంది.. వెయ్యి మంది అతిధులకు పైగా సరిపడ విశాలమైన హాలు. హాలు బయట విస్తీర్ణంలో చక్కని గార్డన్స్, రంగు రంగు పూల చెట్లూ, లాన్స్ తో చూడమనోహరంగా ఉంది.. అవంతిక హైద్రాబాద్ లోని ఫంకషన్ హాల్స్ ఆల్బమ్ తెచ్చి చూపించింది. ఈ హాలే బాగుంటుందని నేను సజెస్ట్ చేసేసరికి మీ ఫాదర్ ఓకే చేసేరని చెప్పింది .

హాల్ సెలక్షన్ లో ఆమె అభిరుచిని మెచ్చుకోకుండా ఉండలేకపోయాడు సరోజ్. చక్కని ఆర్కిటెక్చర్ తో ఆ హాలు కళాత్మంగా కట్టారు.

హాలంతటినీ చూపిస్తూ, సీటింగ్ ఎరేంజ్ మెంట్, ఎన్ట్రన్స్ లో ఏవిధమైన డెకరేషన్ చేయించవచ్చో, అలాగే వివాహవేదిక అలంకరణా అన్నీ చక చకా చెప్పేస్తోంది.. చాలా చురుకుగా అటూ ఇటూ, ముందుకూ వెనక్కీ నడచి ఏ ఏంగిల్ లో ఏ డెకరేషన్ అతిధులను ఆకర్షిస్తుందో వివరిస్తూ చూపిస్తోంది.. అబ్బా, ఏమి వాగ్ధాటి ఈమెదీ, చక్కని సృజనాత్మకతే కాకుండా, విభిన్నమైన ఆ అమ్మాయి ఆలోచనలను , సమయస్ఫూర్తిని మెచ్చుకోకుండా ఉండలేకపోయాడు సరోజ్ !

నాలుగురోజులకు ఆ హాల్ బుక్ చేసుకున్నారు. మెహందీ ఫంక్షన్, పెళ్లి కూతురిని చేయడం, సంగీత్. ఆ తరువాత రిసెప్షన్, పెళ్లి. ఏ ఈవెంట్ కి తగ్గ డెకరేషన్ ఆ ఈవెంట్ కి తగ్గట్లుగా స్పెషల్ గా ఉండాలని ముందరే చెప్పారు సుదర్శనరావు గారు.

పెళ్లి ముందు రోజు రాత్రి జరిగే రిసెప్షన్ ఈవెంట్ కు హాల్ డెకరేషన్ ఎలా చేయాలనుకుంటున్నారో , ఆ లైటింగ్ అరేంజ్ మెంట్స్ అవీ ఎలా ఉంటే ఆకర్షణీయంగా ఉంటుందో, అలాగే అతిధుల సీటింగ్ అదీ కొత్త తరహాలో ఉంటే బాగుంటుందని డిజైన్ స్కెచ్ వేసి చూపించింది ! పెద్ద పెద్ద ప్రముఖుల ఇళ్లల్లో జరిగిన వివాహ వేడుకల క్లిప్పింగ్స్ ను చూపెడుతూ...... ఇది బాగుంది కదూ మిస్టర్ సరోజ్ అంటూ తలెత్తి సరోజ్ ముఖంలోకి చూసిన అవంతిక , సరోజ్ తన వైపే కళ్లు ఆర్పకుండా చూడడం చూసి చప్పున తలదించేసుకుని, ఆ వెంటనే తేరుకుంటూ, "నేనే ఎక్కువ





మాట్లాడేస్తున్నాను కదూ, మీకు ఛాన్స్ ఇవ్వకుండా" అనేసరికి సరోజ్ ......

"మొత్తానికి ప్రొఫెషనల్ అనిపించుకున్నారు అవంతికా "అనేసరికి ఒక్క క్షణం సిగ్గుపడింది.. అసలే పచ్చని ఛాయలో మెరిసిపోతున్న అవంతిక, ఆ చిన్న పొగడ్తకే ముఖం ముద్దమందారంలా అయింది.

"అనిపించుకోవాలి కదా, మిస్టర్ సరోజ్, లేకపోతే ఆర్డర్స్ ఎలావస్తాయి మాకు ?

"మీది సొంతమా ఈ కంపెనీ అని అడగగానే, అవునండీ, మూడు సంవత్సరాలు అయింది ఈ ప్రొఫెషన్ లోకి దిగి. ముందు ఇద్దరితో ప్రారంభించాను, కష్టపడ్డాను, మంచి ఎప్రిషియేషన్స్ వచ్చాయి.. ఆదాయం పెరిగింది అలాగే ఆర్డర్స్ కూడా బాగా వస్తున్నాయి.. మా ఆఫీస్ స్టాఫ్ ను పదిహేను మంది వరకు పెంచాను.. మా ఆఫీస్ బంజారాహిల్స్ లో ఉంది..

మీరు ఇలా సొంతంగా చేసేబదులు, మంచి కార్పొరేట్ జాబ్ చూసుకోవచ్చుకదా, అయినా మీరు ఎమ్ బి ఏ ఎక్కడ చదివారు ?

"నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఈవెంట్ మేనేజ్ మెంట్ " ముంబాయిలో చదివాను. ఈవెంట్ మేనేజ్ మెంట్ లో ఎమ్.బీ.ఏ చదవాలన్నది నా చిరకాల వాంఛ. కొత్త సబ్జక్ట్, అదీకాక మంచి గ్రోయింగ్ డిమాండ్ ఉంది కదా అని.

నేను ఫైనల్ ఇయర్ లో ఉండగానే కేంపస్ రిక్రూట్ మెంట్ లో " లాక్మే", "ఫిలింఫేర్ మీడియా హౌస్ " లో జూనియర్ ఈవెంట్ ఎగ్జిక్యూటివ్ గా సెలక్షన్ వచ్చింది.. కాని ఈ ఫీల్డ్ చాలా ఛాలంజింగ్ ! కష్టపడాలి, మనలని మనం ఎప్పుడూ అప్ డేట్ చేసుకుంటూ పోవాలి.. రిస్క్ మేనేజ్ మెంట్ స్కిల్స్ ఒక్కటే కాకుండా, మీడియా మేనేజ్ మెంట్ స్కిల్స్ కూడా ఉండాలి. కష్టపడగలను. కానీ మరో ఆలోచన వచ్చింది. ఇండిపెండెంట్ గా చేయాలన్న ఆశక్తి, ఎందుకు చేయలేనన్న పట్టుదల, ఆత్మవిశ్వాసం నన్ను ఈ విధంగా చేయడానికి పురిగొల్పింది.. నెలంతా కష్టపడి పనిచేస్తే వచ్చే జీతం కంటే వీటి మీద రెవెన్యూ బాగా వస్తోంది. మరో పదిహేను మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నానన్న తృప్తి కూడా ఉందంటూ చిరునవ్వు నవ్వింది.

"గుడ్ గుడ్...... మనం ఏ పనిని ఎన్నుకున్నా అందులో ఆత్మ సంతృప్తి ఉండాలి అవంతికా. లేకపోతే ఆ పని బోరింగ్ గా ఉంటుంది.. ఛాలంజెస్ ను ఫేస్ చేయాలనేదే నా అభిప్రాయం కూడా ! అదీగాక మనం ఎక్కడ పనిచేస్తున్నా మనలని మనం అప్ డేట్ చేసుకుంటూ పోవాలి, లేకపోతే డిక్లైన్ స్టేజ్ కు వెళ్లిపోతాం.

"మీరు...... యూ..ఎస్ లో ఏమి చేస్తున్నారు సరోజ్ ? మీకు అభ్యంతరం లేకపోతేనే చెప్పండి"!

"బాగుంది అవంతికా, మీ గురించి అన్ని వివరాలూ అడిగిన నేను చెప్పకుండా ఎలా ఉంటాను"?

"హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో ఎమ్ బి ఏ ఫైనాన్స్ చేసాను.. నా డ్రీమ్ అది చిన్నప్పటినుండీ "!

"ప్రస్తుతం అక్కడే జె..పి.. మోర్గాన్ బేంక్ లో ఫైనాన్షియల్ అడ్వైజర్ గా చేస్తున్నాను, రెండు సంవత్సరాలనుండి" !

"గ్లేడ్ మిస్టర్ సరోజ్ ........ అందరికీ ఆశయాలూ, అభిరుచులూ ఉంటాయి, కాని అవి కొంతమందికే నెరవేరుతాయి, అందులో మీరు ఒకరూ అంటూ" ప్రశంసించింది !

"ఏం, మీరు లేరా అందులో అంటూ చిలిపిగా అడిగిన ప్రశ్నకు, నవ్వుతూ......య్యా .... అంటూ జవాబిచ్చింది" !

"సరే ఇంక వెడదామా అవంతికా ? బడ్జట్ గురించి ఆలోచించకండి, క్వాలిటీ ప్రాడక్ట్స్ పెట్టండి.. ఆ...... ఇంకొకటి, డెకరేషన్ మరీ అతిగా వేళంవెర్రిగా అనిపించకూడదు.. క్లాసిక్ గా చూడగానే మరోసారి చూడాలన్న ఆసక్తి కలిగించేలా ఉండాలి.. డీసెన్సీ ముఖ్యం.. లైటింగ్, సౌండ్స్ అండ్ డిజే, ఫొటో, వీడియో గ్రఫీ, వీడియో క్రేన్, ఎల్ఇడి టీవీ, బ్యాండ్, సన్నాయి



మేళా ఇవన్నీ కన్నులవిందుగా, ఆహ్లాదకరంగా ఉండాలి.. బై..ది.... బై ఈ ఈవెంట్ మన హిందూ సంస్కృతిలో ఒక భాగం గా చూడడానికి కనువిందుచేయాలని మరచిపోకండి అవంతికా !

ఇంకా చెప్పాలంటే మీ కంపెనీ ప్రచారానికి కూడా ఉపయోగపడాలిగా మా చెల్లాయ్ పెళ్లి ఈవెంట్ ..... అనగానే అవంతిక ఫక్కున నవ్వింది..

అవునౌను, " నో అదర్ ఎడ్వర్ టైజ్మెంట్ ఈజ్ ఎజ్ గుడ్ ఏజ్ ఎ సేటిస్ ఫైడ్ కస్టమర్ " .......... నేను ఈ విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగానే ఉంటాను సర్...... బై......మీట్ యూ....అంటూ వీడ్కోల్ తీసుకుని వెళ్లిపోతున్న అవంతిక వైపు అలా చూస్తూ ఉండిపోయాడు.

ఈ అమ్మాయికి పనిపట్ల ఎంత కమిట్ మెంట్ . అవంతిక వెళ్లిపోయినా కూడా ఆ అమ్మాయి తాలూకా ఒక విధమైన పరిమళం, ఒక చైతన్యం అలా కొద్దిసేపటిపాటు తను అనుభవించినట్లు ఫీల్ కలిగింది.

అనుకున్నట్లుగా లాయర్ గారమ్మాయి ఆర్య పెళ్లి చాలా అట్టహాసంగా జరిగిపోయింది.. పెళ్లికి వచ్చిన అతిధులందరూ, పెళ్లి ఏర్పాట్లూ, ఆ ఫంక్షన్ హాల్ డెకరేషన్స్ కూ, ఎక్కడకక్కడ అందుబాటులో ఉన్న చక్కని సదుపాయాలకూ, చక్కని భోజనాలకూ అప్రభితులైన మాట వాస్తవం.. చాలా డీసెంట్ ఏర్పాట్లు జరిగాయని ప్రశంసించారు. ఈవెంట్ మేనేజ్ మెంట్ ఎవరిదని ప్రత్యేకంగా ఆరాతీసారు.. పెళ్లి చూడడానికి వచ్చిన అవంతిక చక్కని కంచి పట్టుచీరలో సాంప్రదాయంగా తయారయి వచ్చింది.. ఎప్పుడూ సింపిల్ డ్రస్ స్ ను ధరించే అవంతిక ఆ పట్టుచీరలో, నగలతో చూడముచ్చటగా ఉంది.. సరోజ్ అయితే కళ్లు తిప్పుకోలేకపోయాడు.. మాటి మాటికి అవంతిక వైపే అతని దృష్టి అంతా.. ఆకుపచ్చని పట్టుచీరకు పింక్ కలర్ పెద్ద జరీ బోర్డర్ తో ఉన్న చీర, పూర్తి మేచింగ్ లో ఉన్న అవంతికను చాలామంది అలా చూస్తూనే ఉన్నారు.. అదిగో ఆ ఆకుపచ్చ పట్టు చీరలో ఉన్న అమ్మాయిదే ఈ ఈవెంట్ మేనేజ్ మెంట్ అనగానే అందరూ ఒకటికి రెండుసార్లు అవంతిక వైపు చూడడం చేస్తున్నారు !

అవంతిక ప్రాజక్ట్ సక్సెస్ ఫుల్ ! వీడ్కోలు తీసుకుందామని సరోజ్ ను కలవాలని చూస్తోంది.. ఈలోగా అతను రావడం, అవంతిక ప్రాజక్ట్ ను ప్రశంసించడం, ఏర్పాట్లూ, అన్నీ ఎక్సలెంట్ గా ఉన్నాయని, అందరూ హేపీ అయ్యారని చెపుతూ......యూ డిడ్ ఎ స్ప్లెండిడ్ జాబ్ అవంతికా...... కాని ఈ ఈవెంట్ ఇంకా పూర్తి కాలేదు, కొనసాగుతుంది.. రేపు మీ ఆఫీస్ కు వచ్చి పేమెంట్ సెటిల్ చేసి మిగతా వివరాలు మాట్లాడతానని చెప్పి ఆమెకు వీడ్కోలు పలికాడు..

అవంతిక అక్కడనుండి బయలదేరుతూ అనుకుంది, ఏమిటీ ఈవెంట్ పూర్తికాలేందటున్నాడు సరోజ్, అతని పెళ్లి కూడా ఉందా బహుశా, దానికి మరో కాంట్రాక్ట్ తనకు ఇవ్వాలని అనుకుంటున్నాడా అని తలబోసింది ! ఈ ఈవెంట్ మూలాన తనకు ముందు ముందు చాలా ప్రాజక్ట్స్ రావచ్చు, ఎందుకంటే పెళ్లికి వచ్చిన చాలా గొప్ప గొప్ప వాళ్లు తన కంపెనీ వివరాలు అడిగి మరీ తీసుకున్నారు !

మరుసటిరోజు ఉదయం పదకొండుగంటలకు సరోజ్ అవంతిక ఆఫీస్ కు వచ్చాడు. సరోజ్ వచ్చేసరికి అవంతిక ఎవరో కస్టమర్స్ తో బిజీ గా ఉంది.. సరోజ్ ను చూడగానే అసిస్టెంట్ ను పంపించి రిసెప్షన్ లో సోఫాలో అతన్ని కూర్చోపెట్టమని, కాఫీ ఇవ్వమని చెప్పింది.. ఒక పావుగంట తరువాత సరోజ్ కు పిలుపు వచ్చింది, మేడమ్ రమ్మంటున్నారని !

అవంతిక కేబిన్ లోకి అడుగుపెట్టి విష్ చేసాడు సరోజ్ !

ఫైనల్ పేమెంట్ కు చెక్ వ్రాసి అవంతిక కు ఇస్తుంటే ఆ చెక్ తీసుకుని మేనేజర్ ను పిలిచి ఆ చెక్ మేనేజర్ కు ఇచ్చింది ! అవంతిక థాంక్స్ చెబుతూ...... ఊ.... చెప్పండి సరోజ్ ...... నిన్న నేను మీనుండి వచ్చేస్తుంటే, ఈ ఈవెంట్



ఇంకా పూర్తి అయిపోలేదని కొనసాగుతుందన్నారు.

మరొక ఫంక్షన్ ఏమైనా ఉందా మీ ఇంట్లో, ఎందుకంటే నేను ప్రోగ్రామ్ ప్లేన్ చేసుకోవాలి ముందుగా. మా స్టాఫ్ స్కెడ్యూల్స్ ఛాక్ ఔట్ చేసుకోవాలని అడిగాను, ఏమీ అనుకోరుగా అంటూ ప్రశ్నించింది.

పక్కా వ్యాపార ధోరణిలో మాట్లాడుతున్న అవంతిక వైపు చూస్తూ...... ముందుగానే చెబుతాను మేడమ్, మీరు నాకోసం రెండుమూడు గంటల సమయాన్ని కేటాయించగలరా అని సూటిగా అడిగాడు సరోజ్ !

"ఓ....య్యా... ష్యూర్.... చెప్పండి !

ఇక్కడకాదు, బయటకు లంచ్ కు వెడదాం.. అక్కడ మాట్లాడుకుందాం, అభ్యంతరంలేకపోతేనే" అంటూ అవంతిక వైపు చూస్తూ అన్నాడు !

ఓకే అంటూ అవంతిక సరోజ్ తో బాటు బైటకు వచ్చింది.. కారులో ఇద్దరూ బంజారాహిల్స్ తాజ్ క్రిష్ణాకు వచ్చారు !

లంచ్ కు ఆర్డర్ ఇచ్చిన తరువాత సరోజ్ అవంతిక వైపే చూస్తూ మెల్లిగా సంభాషణ కొనసాగించాడు !"మీ సమయాన్ని వృధాపరుస్తున్నానేమో కదూ అవంతికా" ?

"నో...... సరోజ్ గారూ...... నా ప్రొఫెషన్ లో ఒక భాగంగా అనుకుంటున్నాను, కేరీ ఆన్" ......

"ప్రొఫెషనే కాదు, జీవితంలో ముఖ్య భాగం అని నేననుకుంటున్నాను అవంతికా" !

"నాకు అర్ధం కావడం లేదు సరోజ్ "!

నన్ను మా కంపెనీ ఇకనుండి హైదరాబాద్ ఆఫీస్ నుండి నా వర్క్ ను కొనసాగించమని ఒక నాలుగురోజుల క్రితం వీడియో ఛాట్ చేసింది.. ఇక్కడనుండే మా ఆఫీస్ బిజినెస్ వ్యవహారలను డెవలప్ చేయమని ఆదేశించింది !

"ఓ.... కంగ్రాట్స్ సరోజ్ గారూ...... ఈ సంతోషకరమైన సందర్భంలో ఏదైనా ఈవెంట్ జరిపించాలని ప్లేన్ చేస్తున్నారా, ఔత్సికతతో ప్రశ్నించింది"?

"అదే అనుకుంటున్నాను, అవంతికా !మీరు అంగీకరిస్తే" ?

"అయ్యో అదేమిటి మిస్టర్ సరోజ్, మీలాంటి కస్టమర్ నా డిస్పాయింట్ చేయడం" ?

"తప్పకుండా టేకప్ చేస్తాను, వివరాలు చెపుతారా మిస్టర్ సరోజ్ "?

ష్యూర్ అంటూ...... "నేను మిమ్మలని ప్రేమిస్తున్నాను అవంతికా.. మిమ్మలని ప్రధమంగా చూసినప్పుడే నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తిగా అనిపించారు.. నేను పెళ్లిచేసుకోబోయే అమ్మాయి మీలాగే ఉండాలని కలలు కన్నాను.. ధైర్యంగా, చలాకీగా, ఆత్మవిశ్వాసంతో స్వతంత్ర భావాలు కలిగి ఉండాలని.. మీరు నాకు నచ్చేసారు.. మీరే అన్నారు ఒకసారి, అందరికీ ఆశయాలూ, అభిరుచులూ ఉంటాయి, కాని కొంతమందికే నెరవేరుతాయని".

"ఈ విషయంలో నా అదృష్టాన్ని పరిక్షించుకోవాలనుకుంటున్నాను అవంతికా, మీరేమంటారు" ?

సరోజ్ మాటలకు అంతక ముందు ఎంతో ధైర్యంగా ఉత్సాహానికి ప్రతీకగా ఎప్పుడూ గల గల మంటూ మాట్లాడే అవంతిక మౌనంగా తలదించుకుంది !


"మీరు మీ ప్రొఫెషన్ ను మాననవసరంలేదు అవంతికా, ఇప్పటిలాగే కొనసాగించవచ్చు, మీకు ఇష్టమున్నంతకాలం" !

'మీరు ఏ సమాధానం చెప్పినా నేను పాజిటివ్ గానే తీసుకుంటాను.. మీ లెక్క ప్రకారం నాకు మీపట్ల గల ఇష్టాన్ని మరింత అందంగా చెప్పి ఉండాలేమో కదూ, ఎందుకంటే చక్కని సృజనాత్మకతో, పరిసరాలను అందంగా తీర్చి దిద్ది మనుషులను ఆనందపరచడం మీ ప్రొఫెషన్ కదా......

మరి......నేను ? మీ సహవాసంలోనైనా అందంగా మాట్లాడడం నేర్చుకుంటానేమోనన్న ఆశ అవంతిక గారూ" !

ఆ మాటకు ఫక్కున నవ్వింది అవంతిక ! మల్లెలు రాలినట్లుగా !

"అందంగా మాట్లాడడం రాదంటూనే ఎంత అందంగా చెప్పారు సరోజ్, మీ మనసులోని





భావాన్ని" !

నేను ప్రొఫెషన్ లో ఎంత ధైర్యస్తురాలినైనా, నేనూ ఒక ఆడపిల్లనే, సహజసిద్ధమైన స్త్రీ తత్వ భావాలు నాలోనూ ఉన్నాయి, అందుకనే మీరు ప్రొపోజ్ చేయగానే మాటలురాని మూగదాన్నైనాను ఒక్క క్షణం.

"కానీ...కానీ..సరోజ్ ...."

"ఊ చెప్పండి అవంతికా, ఆత్రంగా ప్రశ్నించాడు".

"మీ ప్రపోజలకి నేను అనర్హురాలిని మిస్టర్ సరోజ్"

"ఏ విధంగా అవంతికా"! మీ మనసులో మరెవరైనా ఉన్నారా"?

"ఎవరూ లేరు సరోజ్. కానీ నేను వివాహానికి అనర్హురాలిని".

"ఏం ఎందుకని, సరోజ్ గొంతుకలో ఆత్రుత కనపడుతోంది".

"నాకు అదివరలో వివాహమైంది సరోజ్".

లోగొంతుకతో ఏదో బాధను దిగమింగుకుంటూ మాట్లాడలేకపోతున్న అవంతికవైపు నమ్మలేనట్లు చూసాడు.ఎప్పుడూ గల గలా మాట్లాడుతూ తన ప్రాజక్ట్స్, ఫ్యూచర్ ప్లేన్స్ గురించి మాట్లాడే అవంతిక అలా మౌనంగా ఉండేసరికి తట్టుకోలేక పోతున్నాడు.

"మీకు అభ్యంతరం లేకపోతే అసలు ఏమైందో చెపుతారా"?

"చెపుతాను సరోజ్!"

నా ఎమ్.బి.ఏ పూర్తి అవగానే యూ.ఎస్ లో ఉండే మా బావతో వివాహమైంది. మా వివాహం మా పెద్దల నిర్ణయం. అలా అని మా బావను చేసుకోవడం లో నాకు అభ్యంతరం ఏమీ కనిపించలేదు. కానీ మా బావ అప్పటికి రెండు సంవత్సరాల ముందునుండే ఒక అమెరికన్ అమ్మాయితో లివింగ్ రిలేషన్ లో ఉన్నాడుట. ఈ విషయం చెప్పలేకపోయాడు ఎవరితోనూ. పెళ్లి చేసేసుకున్న తరువాత నాతో అన్ని వివరంగా చెప్పి నన్ను కన్విన్స్ చేసి డివోర్స్ తీసేసుకుంటే సరిపోతుందనుకున్నాడుట. అంటీ ముట్టనట్లు దూర దూరంగా ఉండే బావ, ఎప్పుడూ ఏదో ఆలోచిస్తున్నట్లుగా కనపడే బావ ప్రవర్తన నాకు అర్థం అయ్యేదికాదు. ఇంకో వారంలో మేము అమెరికా వెళ్లాలి. నేను తనతో అమెరికా వస్తున్నానన్న ఆనందం అతని ముఖంలో నాకు కనపడలేదు. ఎందుకో అతని అంటీ ముట్టని ప్రవర్తన, మౌనం నాకు నచ్చక ఒకసారి అడిగేసాను. "ఏంటి బావా డల్ గా ఉన్నావెందుకని"?

"ఇప్పుడు నీవు నాతో యూ.ఎస్ రావడం నా కిష్టంలేదు అవంతికా, మన పేరెంట్స్ ఫోర్స్ మూలాన తీసుకెళ్లాలసి వస్తోందని అనేసరికి" నేను స్టన్ అయ్యాను. "నేను నీతో రావడం ఎందుకిష్టంలేదని అడిగాను".

అప్పుడు చెప్పేయడమే అన్ని విధాలా మంచిదనుకున్నాడో ఏమో, తన గురించి మొత్తం చెప్పేసాడు. తను ఈ పెళ్లికి సుముఖంగా లేనని, పెద్దవాళ్లతో చెప్పడానికి సంశయించానని, సంజాయిషీ చెపుతూ నాకు క్షమార్పణలు చెప్పాడు. పైగా తనే అన్నాడు, నాకు అన్యాయం చేసానని, నష్టపరిహారంగా యూ.ఎస్. లో ఉన్నత చదువులకు బాగా స్థిరపడడానికి సాయపడ్తానని, డివోర్స్ ఇచ్చేస్తానని.

నా కిష్టం లేదు రానన్నాను. విషయం ఇంట్లో అందరికీ తెలిసి ఏడ్చి గోలచేసారు. మా మామయ్య అయితే శాపనార్థాలే. కొడుకుతో సంబంధం తెంచేసుకున్నాడు. తరువాత ఒక సంవత్సరానికి మా ఇరువురికీ మ్యూచువల్ అంగీకారంతో డివోర్స్ అయిపోయాయి. ఆ తరువాత నేను పెళ్లి గురించి ఆలోచించలేదు సరోజ్. అంతకంటే ముఖ్యం నేను జీవితంలో బాగా స్థిరపడాలన్న పట్టుదల. నా కిష్టమైన వృత్తిని ఎంచుకుని నా ఆలచనలన్నీ నా బిజినెస్ వైపే మళ్లించాను. నాకు ఇలాగ చాలా బాగుంది. నా గతం గుర్తుకురాన్నంత వేగంగా కాలం గడచిపోతోంది. ఇది చాలదా ఏ మనిషికైనా ఇంతకంటే తృప్తి ఏముంటుంది సరోజ్?

"ఊహూ, మీరు తృప్తిగా ఆనందంగా జీవించేస్తున్నానని మీకు మీరు ఆత్మవంచన చేసుకుంటున్నారు అవంతికా". ఎన్నో వివాహాలకు అందమైన పెళ్లి పందిర్లు వేస్తూ యువజంటల మనస్సులను ఆనందడోలికల్లో





ముంచేస్తున్న మీరు ఆ జంటలను చూసినప్పుడైనా మీ మనస్సు చలించడం లేదా అవంతికా? నేను కూడా పెళ్లి పీటలమీద కూర్చోవాలన్న అనుభూతి మీకు కలగడం లేదా? "లేదని చెప్పి నన్ను నమ్మించకండి".

"సరోజ్ మాటలకు అవంతి కళ్లల్లో చిన్నపాటి తడి. మాటలాడలేక తలవంచుకుంది."ఇలా నా వైపు చూడండి అవంతికా. మీకు అదివరలో జరిగింది అసలు పెళ్లేకాదు. మనిద్దరికీ భగవంతుడు ఎప్పుడో రాసిపెట్టేసాడు. అందుకనే ఆ పెళ్లి పెటాకులైంది".

"ఎలా ఉంది నా ఎనాలసిస్ అవంతికా"?

నాకు మీరు నచ్చారు మన తొలిపరిచయం లోనే. నాకు కాబోయే భార్య గురించి కొన్ని ఆశలున్నాయి. మిమ్మలని చూడగానే నేను వెతుకుతున్న అమ్మాయి మీరేనని అనిపించింది. ఇంక మాఇంట్లో అయితే ఇటువంటి విషయాలను పట్టించుకోరు. "నీ పెళ్లి నీ ఇష్టంరా సరోజ్, ఇదుగో ఫలానా అమ్మాయి నచ్చింది, చేసుకుంటానని చెప్పు వెంటనే పెళ్లి చేసేస్తాం" అన్నారు.

"కానీ నీవు మరీ ఇంత తొందరగా దొరికేస్తావని నాకు తెలియదు సుమా"! అంతని మాటల్లోని చిలిపితనానికి అవంతిక హృదయం లో ఒకలాంటి తెలియని అలజడి.

"ఊ చెప్పు అవంతికా, ఇంత చెప్పినా నీ మౌనాన్ని ఎలా అర్థం చేసుకోమంటావ్"?

"ఇంక అవంతిక ఆగలేకపోయింది. ఇంతగా నేను మీకు నచ్చి, నన్ను మీ హృదయంలో దాచుకుంటాననంటే ఎలా కాదనగలను సరోజ్? మిమ్మలని కాదనడానికి నాకు కారణమేమీ లేదు.. మీలోని హుందాతనానికి చక్కని మీ అభిప్రాయాలకు నేను ఎప్పుడో బందీని అయిపోయాను సరోజ్ ! నా అభిప్రాయాలను ఆశయాలనూ ప్రోత్సహించే మీరంటే నాకూ ఇష్టమే".

" నేను అదృష్టవంతురాలిని సరోజ్"?

"నీవేకాదు అవంతికా, నేను కూడా". నేను కోరుకున్న అమ్మాయి నా జీవిత భాగస్వామి అవుతున్నందుకు !"మా చెల్లాయి పెళ్లి అయిపోయింది, అత్తారింటికి వెళ్లిపోతుంది, ఇల్లు అంతా చిన్నబోతుంది, నన్ను కూడా త్వరలో పెళ్లిచేసుకొమ్మని, ఎవరినైనా ఇష్టపడి ఉంటే చెప్పమని నిన్ననే అమ్మా నాన్నగారు అడిగారు.. నీ అభిప్రాయం తెలుసుకోకుండా ఏమి చెపుతాను"?

"మా అమ్మా నాన్నగారిని తీసుకుని ఎల్లుండి సాయంత్రం మీ ఇంటికి వస్తాను అవంతికా" !

"ఓ...... ఎందుకు మహాశయా చిలిపిగా అడిగింది కావాలనే అవంతిక" !

"ఈ అమ్మాయిగారిని చూసుకోడానికి, పెళ్లిచూపులకు" !

"అయితే ఇంటర్వ్యూకి ప్రిపేర్ అవ్వాలన్నమాట, సరోజ్ ను ఆటపట్టించింది అవంతిక" !

"అవునౌను, పేపర్ లీక్ చేయనమ్మాయ్, నిన్ను చూసి మెచ్చాకా, పెళ్లి సంగతులు మాట్లాడడా నికి "!


"ఆ అన్నట్లు అవంతికా, మన పెళ్లికి ఈవెంట్ మేనేజ్ మెంట్ ఎవరికిద్దామబ్బా......అవంతికను ఉడికించాడు" !

"ఇంకెవరికి నాకే...... మరొకరికి ఇస్తానంటే నేను ఊరుకుంటానా, మన పెళ్లికి ఈ అవంతే ఈవెంట్ మేనేజర్" !

ఓ...... నాకు ఇప్పుడు ట్యూబ్ లై ట్ వెలిగింది సరోజ్ ! ఆరోజు అందుకనేనా, 'ఆర్య' పెళ్లి అయిపోయాక మీకు నేను బై చెపుతున్నప్పుడు, ఈ ఈవెంట్ ఇంకా పూర్తికాలేదు, ఇంకా ఉందన్నారు ?

అవును, ఈ అవంతిక ఏమైనా నా మాటల్లోని గూఢార్థం గ్రహిస్తుందేమోనని అనుకున్నాను....

ప్చ్........ అరటిపండు ఒలిచి నోటికి అందించి తినమ్మా అని చెప్పినా అర్థం చేసుకోలేని అమాయకురాలు, ఎలాగో ఈ పిల్లతో జీవితమంతా......అంటూ నాటక ఫక్కీలో మాట్లాడుతున్న సరోజ్ ను చూస్తూ......సిగ్గుల పూబంతే అయింది అవంతిక !!





# శిలకాదు శిరసు వంచు

ఎన్ .లహరి

అవును

అంత సులువు కాదు !

మాటతో మనసుకు

ముల్లు గుచ్చడం

ఒక్కసారి

వెనక్కి తిరిగి చూసుకో !

మనసును గాయపరచడం

నీలాంటి వాళ్ళకే చేతనవును

నా...

కళ్లలో నానబెట్టిన ఈ కన్నీళ్లు

నా గుండెకు గుచ్చుకున్న

ఈతముళ్ళు !

నిశీధిలో

నీవు నడిచేటప్పుడు

నేల మీద కంచెలో

ఆ ముళ్ళు

నీ మనసులోనూ ది

గబడి గుచ్చుకుపోతాయి

వెనుక గోతులు తవ్వినంత

తేలిక్కాదు సుమా!

ఎదుటి వ్యక్తి ఎదుగుదలకు

నీరు పోయడం

వెన్నుపోటు రూపంలో

వచ్చే నీ గుండెపోటుకి

మృత్యురూపం ఉండదు

శ్రమ దోపిడీ

చేసినంత సులువుకాదు

చెమటోడ్చి పనిచేయడం

మాంసపు ముద్దతో తయారైన

ఈ రక్తనరాల స్త్రీ హృదయాన్ని గెలవడం

అంత సులువేమీ కాదు

నేను పడిన

ఈ మౌన మానసిక వేదన

జీవితాంతం నీకు గుర్తుండే

రోజొకటి వస్తుంది

సమాజంలోని చెడును

ప్రశ్నించే నన్నే

సూదుల్లాంటి నీ మాటలతో

విచ్ఛిన్నం చేశావు

స్నేహానికున్న విలువను

ఛిద్రం చేశావు

ఆ క్షణం కోసం

నేనే కాదు

గాయపడ్డ కాలం కూడా

రాలిన నా అశ్రుభాష్పాల్ని
తుడిచెయ్యడానికి

ఎదురు చూస్తోంది

స్త్రీ అంటే శిల కాదు

నీ గోళ్ల తో చెక్కడానికి

శిరస్సు వొంచి దండం పెడితే

కనీసం మరు జన్మలోనైనా

ఓ అమ్మకు

మంచి బిడ్డగా పుడతావేమో!

★★★





కథ

# జీవితమొక ప్రయోగం

బెంగుళూరు గూగులు ఆఫీసులో మైక్రో కిచెన్ సమీపంలో మాధవి ఆమె సహోద్యోగులు టీ త్రాగుతూ కబుర్లాడుకుంటున్నారు. వారిలో మాధవికి నాయకత్వ లక్షణాలు యెక్కువ. ఆమె జీవితం గురించి స్నేహితులకిలా  చిన్న వుపన్యాసమిచ్చింది.

"మన జీవితాలు బాగుండాలంటే మనం మూడు విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఒకటి, మన భవిష్యత్తు. నా తండ్రి నాకోసం ఒక జీవిత భీమా  పాలసీ, ఒక పిపిఎఫ్  అకౌంట్, ఒక మూచ్యువల్ ఫండ్,  యేర్పాటు చేసారు. నేను గూగులులో చేరాక, మరిన్ని పెట్టుబడులు పెట్టాను.  నా భవిష్యత్తు  సేఫ్.

రెండవది, మనతో వుండే మనుష్యులు. వారితో సత్సంబంధాలు. అది కుటుంబ సభ్యులైనా, కంపెనీ  వుద్యోగులైనా, బంధుమిత్రులైనా, మనకి వారికి మధ్య సత్సంబంధాలుండాలి. అందుకోసం మనం ప్రధానంగా భావోద్వేగ మేధస్సు (emotional intelligence) కలిగివుండాలి. అంటే అవతలి వారి భావోద్వేగాలను అర్థం చేసుకుని, మన భావోద్వేగాలని నియంత్రించుకునే పరిజ్ఞానము, నేర్పు కలిగి వుండాలి.



## సాహితి సామ్రాట్ కథలు


ఇంకా సహనం, సంభాషణా చాతుర్యం, వినే ఓర్పు, వుండాలి. నాకు అవి వున్నాయి.

పైగా అందరినీ మెచ్చుకుంటూ మాట్లాడుతాను. అందుకే చాలామంది నాతో బాగుంటారు.

మూడవది, నేను, నా సుఖ సంతోషాలు. మనకంటూ ఒక ప్రపంచం వుండాలి. ఎంత మందితో తిరిగినా, మనకంటూ ఒక చోటు,ఒక సమయం వుండేలా చూసుకోవాలి. అక్కడ మనకి విశ్రాంతి తో పాటు మనల్ని మనం పునరుజ్జీవింపచేసుకునే శక్తి లభిస్తుంది. అందుకే నా గదిని చక్కగా అలంకరించి, శుభ్రంగా వుంచుకుంటాను."

ఆమె సహోద్యోగులు చప్పట్లు కొట్టి "భేష్" అని మెచ్చుకున్నారు. కానీ మాధవితో యెక్కువ చనువున్న బిందు, ఆమె మాటలను పాక్షికంగా ఖండిస్తూ యిలా అంది.

" ఉపన్యాసం చెప్పడం తేలికే. కానీ ఆచరించడం కష్టం. నువ్వు చెప్పిన వాటిలో రెండవది అంత తేలిక కాదు. ఉదాహరణకు, మన సీనియర్ హర్ష తెలుసుగా! అతనికి నువ్వంటే చాలా యిష్టం. కానీ ఆ విషయం చెప్పడట. ఎందుకో తెలుసా? పెళ్ళి చేసుకుంటే నువ్వు కష్ట పడతావని. అతని తల్లిదండ్రులు పేచీ మనుష్యులు. జీవితంలో బహుశా పెళ్ళే చేసుకోను అంటున్నాడు. నువ్వు అతడిని పెళ్ళి చేసుకుని సత్సంబంధాలు కాపాడుకోగలవా? అది మనం అనుకునేటంత తేలికా?



" బిందూ! వద్దు అలా చాలెంజ్ చెయ్యకు. మధు యేదో సరదాగా, తనకు తెలిసిన విషయాలు మనతో పంచుకుంది" అంది ఆమె స్నేహితురాలు.

" సారీ! నా వుద్దేశ్యం అది కాదు. ఎంత సహనమున్నమాధవికైనా అది కష్టం అనే అంటున్నాను. మనం ఇతరులతో కలిసి మెలిసి వుండడం అంత తేలిక కాదు అన్నదే నా అభిప్రాయం"

" నాకర్థమైందిలే బిందూ! అతడి ప్రేమ సంగతి యేమిటి?" కుతూహలంతో అడిగింది మాధవి.

" అతడిది నిజమైన ప్రేమ. అందుకే నిన్నుఆ అగ్నిగుండంలోకి తీసుకుని వెళ్ళాలనుకోవడం లేదు. మనం అతని తల్లిదండ్రులు త్వరగా చనిపోవాలని కోరుకోలేము కదా" అని సమాధామిచ్చింది బిందు. బిందు మాటలకు మాధవి ఆలోచనలో పడింది. "నాకు నిజంగా సహనమెక్కువేనా? హర్ష ప్రేమ నిజమైనదైతే, అతనికి తోడుగా వుండలేనా? రేపు హర్షతో మాట్లాడాలి" అని తీర్మానించుకుంది.

@@@

మరునాడు మాధవి సంకోచంలేకుండా, హర్షని కలిసి అతని ప్రేమ గురించి అడిగింది. ఆమె చొరవకి, హర్ష మొదట ఒకింత ఆశ్చర్యపోయినా, ఈ సమసమాజంలో, ఇదేమంత వింత కాదని అనుకున్నాడు. చిరు దరహాసంతో, అతడిలా జవాబిచ్చాడు.

" మీ సత్యశోధనకు స్వాగతం. నా ప్రేమ నిజమైనది కాబట్టే, నేనుచెప్పకముందే మీకు తెలిసింది. నాది మీతో జీవితాంతం కలిసి జీవించాలనుకునే గాఢమైన ప్రేమ. అదే సమయంలో, వద్దు అనుకునేటంత స్వచ్ఛమైన ప్రేమ. నా తల్లిదండ్రులతో మీరు పడలేరు. పనిమనిషి, వంట మనిషి, మా యిల్లు మానెయ్యకుండా పనిచేయడానికి, రహస్యంగా రెట్టింపు జీతం యిస్తున్నాను".

"అలాగే మీరు రెట్టింపు ప్రేమ యిస్తే, మీ భార్య మీతో వుంటుంది గదా!"

"ఈ పోలిక తప్పు. పనివారిలా డబ్బు పై ఆపేక్షతోనో, నాపై జాలితోనో, నా భార్య నాతో కాపురం చేయాలని ఆశించడం, ఒక నేరం."

"అలాగని మీ తల్లిదండ్రులు వున్నంత కాలం, పెళ్ళి లేకుండా వుండడం, మీకు మీరు అన్యాయం చేసుకోవడం కాదా!"

" త్యాగమూర్తులైన కొడుకులు, భీష్ముడు, రాముడు, శ్రావణుడు, తర్వాత హర్ష"

"నన్నుచేసుకోండి. చదువు, వుద్యోగం వున్న మనం, జీవితాన్ని ఒక ప్రయోగంగా తీసుకుని సహజీవన ఆనందాన్ని శోధిద్దాం."



" మాధవీ! మీ ఆడపిల్లలకు ప్రయోగాలంటే యిష్టమనుకుంటా. త్రాగుబోతునో, తిరుగుబోతునో, దొంగనో, పెళ్ళి చేసుకుని, వాడిని సజ్జనుడిగా మార్చలేక, బలయిపోయిన వారి దీనగాథ లెన్నో. వారిలా బలిపీఠం యెక్కవలసిన అవసరం మీకు లేదు."

" మీరు పొరబడుతున్నారు. గతిలేనప్పుడది బలిపీఠం. ఇష్టపడినప్పుడది ప్రయోగ వేదిక."

" ఎందుకు ఈ అభాగ్యుడి మీద ప్రేమ చూపిస్తారు? పబ్బులో డాన్సులు, విదేశీ విహారాలు, విందు భోజనాలు, విలాసాలతో జీవితం గడపకుండా, తిట్లు, శాపనార్థాలు వింటూ, అర్థం లేని చాకిరీ చేస్తూ, రోగాలు రొచ్చులతో దిగులు పుట్టించే ఇంట్లో, నా కోసం... వద్దు. మీ ప్రేమికుడిగా చెప్తున్నా! వేరే వ్యక్తిని వివాహం చేసుకోండి."

మాధవి అతని మాట వినలేదు. వారిద్దరూ వైభవోపేతంగా, బంధుమిత్రుల సమక్షంలో దంపతులయ్యారు.

@@@

క్రొత్త కాపురం మొదలైంది. తొలిరాత్రి కౌగిలి సమావేశంలో,మాధవి కొన్ని నియమాలు ప్రతిపాదించింది.

నాది గుమాస్తా స్థాయి అని చెప్పండి. నేను వుదయం ఎనిమిదికి వెళ్ళి, రాత్రి ఎనిమిదికి వస్తాను.ఇది పలాయన వ్యూహం. మనం వూరు వెళ్ళాలనుకుంటే ఆఫీసు కాంప్ అని చెప్పండి. ఇది సందర్భోచిత అసత్య వ్యూహం. అప్పుడప్పుడు,నా మీద కోపం నటించండి. అలా చేస్తే, మీ అమ్మగారు, కొడుకు స్వతంత్రంగా వున్నాడని నమ్ముతారు. ఇది.."

మాధవి మాటను ఖండిస్తూ, హర్ష "ఏ వ్యూహమైనా ఈ కోపం నటించను. నా మధు, నాకు ముద్దు. నేను నీ బానిసనని అనుకున్నా పరవాలేదు" అని చెప్పాడు. మాధవి సమావేశం ముగిసింది అంటూ అతనికి ముద్దు పెట్టింది. అది గమనించిన రతీమన్మధులు వారిని ఆశీర్వదిస్తూ పూల బాణాలు వేశారు.

@@@

కొడుకు పెళ్ళిచేసుకున్నాడన్న ఆనందం హర్ష తల్లిదండ్రులలో యెక్కువ కాలం కనబడలేదు. ఫోను సంభాషణలలో, ఇరుగుపొరుగు వారికి చెప్పే కబుర్లలో, వాళ్ళ అక్కసు బయట పెట్టసాగారు.

"కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుంది. కోడలు ఒక్క పనీ చేయదు, తెగ సుఖపడిపోతోంది. కొడుకు మాట వినడం మానేశాడు. పూర్వం అబ్బాయి మందులిచ్చి కబుర్లు చెప్పేవాడు. ఇప్పుడు పట్టించుకోవడం లేదు. భార్య సేవలో తరిస్తున్నాడు. అడ్డాల నాడు బిడ్డలు కాని, గడ్డాల నాడా? ఇద్దరూ పక్షుల్లా ఎగిరిపోతున్నారు. ఇంట్లో ఒక గంట కూడా వుండడం లేదు. ఇద్దరూ బయటే తింటూ,పబ్బులకి పోయి డాన్సులు చేస్తున్నారు."

ఒక్కొక్క మాటని తూటాలా పేలుస్తూంటే, హర్ష బాధ పడుతూ,

"చూసావా!
నేను చెప్పినట్లే జరుగుతోంది. వాళ్ళమాటల్లో నిజముందా? ఇంత ఘోరంగా ఎలా చెప్తారు? వినే ఇరుగుపొరుగుకి, బంధువులకి బుద్ధి వుండనక్కరలా?" అని మాధవి దగ్గర వాపోయాడు. మాధవి అతనిని ఓదారుస్తూ," నన్ను రాక్షసిగా చిత్రీకరించి, వాళ్ళను బాధితులుగా చెప్పుకోవడమొక ఆనందం. దీనిని 'బాధితునిగా నటించే ఆట" . అంటారు. వారికదే ఆరోగ్యాన్నిచ్చే టానిక్. మీరు ఆ ఆటను ఆపే ప్రయత్నం చెయ్యకండి. " అంది.

ఇంట్లో వున్న సమయంలో, మాధవి అత్తమామలతో సమయం గడిపేందుకు ప్రయత్నించేది. కానీ మాధవి అత్త వర్ధని, కోడలు చేసే పనులకు వంకలు పెడుతూ, " నీకేం చదువుకున్నావు. పెద్ద కంపెనీలో వుద్యోగం, ఈ పనులు నీకెక్కడ వస్తాయి? నువ్వు చేసినా, చూసే వాళ్ళు నిన్ను నేను రాచి రంపాన పెడుతున్నానని అనుకోవాలనా? " అని విరసపు మాటల బాణాలు సంధించేది.

కోడలు తెచ్చిన బట్టలు, చూసి, " వూరికే డబ్బు తగలేసి ఇంతంత ఖరీదైనవి తేవడమెందుకు? ఇంట్లో పడుండే వాళ్ళకు సోకులెందుకు? తగుదునమ్మా, అని ఈ ముసలావిడ కోడలితో సమానంగా సింగారించుకుందని నలుగురు నవ్వాలనా? రేపు కలిగే పిల్లా జల్లా కోసం నాలుగు రాళ్ళు వెనకేసుకోవద్దా?అసలు అమ్మకావాలని వుందో, లేదో?" అని పుల్ల విరుపు దీవెనలు

వర్షించేది.

మాధవికి అత్తగారు మాటలనడం, దానికి మామగారు వంతపాడడం, నచ్చింది. హర్ష తో," మీరు వాళ్ళ మధ్య అన్యోన్యత గమనించారా? ఈ విషయంలో వారిని ఆదర్శంగా తీసుకోవచ్చు" అంది.

" నవ్వులు పువ్వులు పూయని ఎడారిలాంటి యిల్లు. భగ భగ మండే సూర్యుడిలాంటి అత్త. సరసర కాలే యిసుకలాంటి మామ. నిలబడడమే కష్టమైన చోట పొగడ్తల చిరుజల్లులు. నువ్వు విచిత్రమైన మనిషివి" అన్నాడు హర్ష.

" ఎడారిలో ఒంటెలు హాయిగా వుంటాయన్న విషయం మీరు మర్చిపోతున్నారు. అయినా, మీరున్న చోట నేనుండలేనా?సీత రాముడితో, దమయంతి నలుడితో, అరణ్యాలకు పోలేదా? నేనూ అంతే. ఒక చక్కని మాట చెప్తా వినండి. అరణ్యాలలో రాజభోగాలు, మనసు చెదిరిన వారినుండి మంగళ వాక్యాలు, . పొందలేము, వినలేము."

" వాహ్వా! విలువైన మాట! ఏం కావాలో చెప్పు?"

" నవ్వుతూ వుండండి. అదే చాలు. ఇంతకీ మీ అమ్మా,నాన్నా, ఎందుకిలా వుంటున్నారు? వాళ్ళ జీవితంలోవారు ఎదుర్కొన్నకష్టాలు,అవమానాలు యేమిటి? మీకు తెలుసా?"

"కష్టపడి పైకి వచ్చారని తెలుసు. నా ముందు ఒక ఆడపిల్ల పుట్టి చనిపోయిందని చెప్పారు. నేను వారి నలభయ్యో పడిలో పుట్టాను. అందుకే నన్ను అపురూపంగా పెంచారు."

"మానసిక శాస్త్రం ప్రకారం, చిన్ననాటి నుండి మనం విన్నకొన్నిమాటలు మన జీవిత పుస్తకం (life script) లో ముద్రింపబడతాయి. ఆ పుస్తకంలోని మాటలను సందర్భానుసారంగా మనం మాట్లాడడానికి ప్రయత్నిస్తాం. నా వుద్దేశ్యం, అత్తామామలు, వాళ్ళగుండెల్లో పేరుకుపోయిన బాధను, వారి జీవిత పుస్తకం లోని మాటలతో. పోగొట్టుకుంటున్నారు".

" నువ్వు చెప్పేది సత్యమేననిపిస్తోంది. వారి మాటలకు మూలం వారి జీవితమా, సినిమాలా, సీరియళ్ళా, తెలియడం లేదు. కానీ వినదగినవిగా లేవు"

"గమనించారా, మా అమ్మా, నాన్నలకు వారెంతో మర్యాద చేస్తారు. వాళ్ళు మీకు పిల్లనిచ్చారని ఆ మర్యాద. నా మీద అనిష్టం. ఎందుకు? నేను వాళ్ళ పిల్లాడిని లాక్కుపోతున్న మాయలాడిని. అర్ధమవుతోందా శ్రీవారూ? అందుకే, నాకు అత్తా మామల మీద కోపం రాదు "

విజ్ఞత గల భార్యదొరికితే , జీవితమెంత అర్ధవంతంగా వుంటుందో తెలిసివచ్చిన హర్ష, ఆ దేవునికి ధన్య వాదాలు తెలిపాడు.

@@@@

ఇలా పది నెలల కాలం గడిచిపోయింది. హర్ష తండ్రి, ఒక రోజు గుండెపోటుతో మరణించాడు. శోకతప్త హృదయంతో హర్ష, పద్ధతిగా కర్మకాండలు పూర్తిచేశాడు. ఒంటరిదైన వర్ధని, మరింత పైశాచికంగా ప్రవర్తించడం మొదలుపెట్టింది. హర్ష కర్మ కాండ సరిగా చేయలేదని, దానాలు కొన్ని, యివ్వకుండా ఒక పిసినారిలా ప్రవర్తించాడని, దీనికంతకూ కోడలే కారణమని చెప్పి కన్నీళ్ళు పెట్టుకోవడం మొదలు పెట్టింది. భారంగా మరో రెండు నెలలు గడిచాయి. వర్ధనిలో కోడలి పట్ల అకారణంగా అసహనం, ద్వేషం పెరగసాగాయి. ఆమె చూపుల్లో తీవ్రద్వేషభావం వ్యక్తమవుతుండడం గమనించిన మాధవి చిగురుటాకులా వణికిపోయింది. ఏదో ఒక హాని తనకో, తన కాపురానికో తప్పదని, ఆమెకు తోచింది. ఏ కష్టమొచ్చినా, హర్షకు అండగా నిలబడాలని నిశ్చయించుకుంది.

ఎదురు చూసిన చెడు దినం రానే వచ్చింది. మాధవి మామగారి తమ్ముడు, వదినగారిని చూడడానికి వచ్చాడు. అప్పుడు యింట్లోనే వున్న మాధవి ఆయనకు మంచినీళ్ళు యిచ్చి మర్యాదలు చేసింది. కాఫీ, టిఫిన్ తెస్తానని వంట యింట్లోకి వెళ్ళింది. అప్పుడు వర్ధని, మరిదికి ఫిర్యాదు చేస్తూ, కోడలిని అనరాని మాట అంది.



“ఎక్కడెక్కడకు పోతుందో, ఎవరితో తిరుగుతోందో తెలియదు. వాడు దాని మాయలో పడి, దాని తెరచాటు భాగవతం గమనించడం లేదు” .

ఆ మాటలు,తను వినాలనే ఆమె గట్టిగా అన్నదని మాధవికి అర్ధమైంది. ఆమె మౌనంగా ఆయనకు కాఫీ, టిఫిన్ యిచ్చితన గదిలోకి వెళ్ళిపోయింది. కసితీరలేదు కాబోలు, వర్దని,” చూసావా మరిదీ! ఒక్క మాట మాట్లాడకుండా వెళ్ళిపోయింది. అంటే నామాట నిజమే గదా! కాపురానికొచ్చిన నాటినుండి చూస్తున్నా, దేనికీ జవాబు చెప్పదు. అలా సాగుతోంది దానికి.” అని బిగ్గరగా అంది.

మాధవి మౌనవ్రతం పాటించింది. వర్దని తెగేదాకా లాగింది. ఆమె కోరిక కోడలిని వెళ్ళగొట్టడమని ఆమెకు అర్ధమైంది.

@@@

కంపెనీలో పనిచేసి, ట్రాఫిక్ లో గంటల తరబడి వేచి వుండి, యిల్లు చేరిన హర్షతో, మాధవి యేమీ జరగనట్లే ప్రవర్తించింది. ఇంటికన్న గుడిపదిలం అన్నట్లు, తమ చర్చలకు ఆఫీసే మేలని నిశ్చయించుకుంది. భోజనం చేసిన కొద్దిసేపటికే, హర్ష నిద్రపోయాడు. మాధవికి నిద్ర రావడం లేదు.

లేచి కిటికీ నుండి బయటకు చూసింది. చుట్టూరా అలముకొన్న చీకటికి భయపడకుండా అక్కడక్కడా వెలుగుతున్నదీపాలు. అర్ధరాత్రి నిశ్శబ్దాన్ని భగ్నపరుస్తూ, ఆగి ఆగి మొరుగుతున్నవీధి కుక్కలు. ఇంతలో ఒక కుక్క అతి దీనంగా మొరగసాగింది. ఆ మొరుగుడు హృదయవిదారకంగా వుంది. మాధవి చెవులు మూసుకుంది. ఎప్పుడు కార్పొరేషన్ వారు ఈ కుక్కలను పట్టుకు పోతారో? అని అనుకుంది.

నిదురపోతున్న హర్షను చూసింది. అమాయకమైన ముఖం. ఏ ఒక్కరిని పల్లెత్తు మాట అనని సహృదయుడు, నా ప్రియమైన భర్త అని మురిసిపోయింది. “మనం కొంచెం దూరంగా వుండే సమయం వచ్చింది. రేపు ఈ మాట చెప్తే నువ్వెంత తల్లడిల్లిపోతావో అని భయంగా వుంది. కానీ తప్పదు” అని అతని చెవి దగ్గర గుసగుసలాడింది. ఆమె హృదయభారం మెల్లగా తగ్గింది. దైవ ప్రార్ధన చేస్తూ ఆమె నిదురపోయింది.


@@@@

గూగులు ఆఫీసు ఆరో అంతస్తులో, ఒకప్రక్కగా వున్న సోఫా మీద కూర్చున్నారు మాధవి, హర్ష. ఆ కంపెనీలో వుద్యోగుల పైన ఆంక్షలు బహు తక్కువ. అందుకే మాధవి తన నిర్ణయాన్ని హర్షతో చర్చించడానికి ఆఫీసునే యెంచుకుంది. మాధవి వదనం ప్రసన్నంగా వున్నా, ఆమె యేం చెప్తుందోనని హర్ష గుండెల్లో గుబులు ప్రారంభమైంది. మాధవి హర్ష చేతిని తన చేతిలోనికి తీసుకుని, మంద్ర స్వరంతో యిలా చెప్పింది.

“ ఇప్పుడు మనం తాత్కాలిక యెడబాటు వ్యూహం అమలు పర్చాలి. ఎందుకంటే, అత్తయ్య మానసిక స్థితి కాస్త ఆందోళనగా వుంది. భర్త పోయిన బాధ ఆమె భరించలేకున్నారు. వారిది నాలుగు దశాబ్దాల అనుబంధం. పరస్పర సాన్నిహిత్యం వారికి అలవాటుగా మారింది. ఈ రోజు ఆయన తనకన్నా ముందే పోయి, మోసం చేసాడన్న కోపంతో, పసుపూ కుంకుమలు దూరమయ్యాయన్న ఆక్రోశంతో, ఆవిడ కుమిలి పోతున్నారు. సుమంగళిగా వున్న వారిని చూసినప్పుడు ఆమె బాధమరింత యెక్కువవుతోంది. ఈ పరిస్థితిలో నువ్వు మాత్రమే ఆవిడ బాధ తగ్గించగలవు. నేను నీకు దూరమైతే, ఆవిడకు నువ్వు దగ్గరవుతావన్న ఆనందంతో ఆవిడ ఆయుర్దాయం పెరగవచ్చు. అందుకని నేను బిందూ దగ్గర వుంటాను. నీవు వచ్చిపోవడానికి యెటువంటి అభ్యంతరం వుండదు.”

“ నా తోనే వుంటానని చెప్పి, యిప్పుడెందుకిలా పారిపోతున్నావు?”

“ హర్షా! నేను పారిపోవడం లేదు. అత్తయ్య క్షేమం కోరి బయటకు వస్తున్నా. ఈ రోజు సాయంత్రం ఆవిడకు, నీ కోడలు పూనేకి బదిలీ మీద వెడుతోంది అని చెప్పు. ఆవిడ ముఖంలో కోటి వెలుగులు చూస్తావు. అలా ఆనందంగా వుంచాలి ఆవిడను. అలా వుంచినా, ఆవిడ ఎంతోకాలం బ్రతకదు.





ఆవిడ  తిండి తగ్గించేసారు, బరువు తగ్గుతున్నారు. ఇవి చెడ్డ సంకేతాలు. నా మాట విను. కొడుకుగా నీ ఋణం తీర్చుకో.” ఆమె మాటలు విన్న హర్షకి ఆమె ఒక దేవతలా కనబడింది.” నీ ఆజ్ఞ పాటిస్తాను” అన్నాడు.

@@@

సాయంత్రం ఆఫీసునుంచి వస్తూనే తల్లి దగ్గరకు వెళ్ళాడు. మాధవి చెప్పినట్లే ఆమె బలహీనంగా వుంది. ఆమె ప్రక్కన కూర్చుని, “ అమ్మా! మాధవిని పూనేకి బదిలీ చేసారు. ఈ రోజు సాయంత్ర వెళ్ళిపోతుంది” అని చెప్పాడు.

“ అదేమిటి? మరి నువ్వు?” అని ఆమె అనుమానంగా అడిగింది.

“ నే నిక్కడే నీ దగ్గరే వుంటా”

తల్లి ముఖంలో కనబడుతున్న ఆనందం అతనికి కన్నీరు తెప్పించింది. మాధవి మాటల్లో సత్యం బోధపడింది. ఇంతలో మాధవి వచ్చి, అత్తగారి కాళ్ళకు నమస్కరించి, “ వెళ్లడం తప్పనిసరి. క్షమించండత్తయ్యా” అంది.

“ పర్వాలేదు. హర్ష వున్నాడుగా! నీ గురించే నా బెంగ. నోట్లో వేలు పెడితే కొరకలేని అమాయకురాలివి. ఒక్కదానివి ఎలా బ్రతుకుతావో” అంటూ వర్ధని తన వణుకుతున్న చేతులతో మాధవి బుగ్గలు నిమిరింది. మాధవి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

“ మీ ఆశీర్వాదం నాకు రక్షగా వుంటుంది. వేళకు మందులు వేసుకోండి.ఈ మధ్య ఆహారం తగ్గిస్తున్నారు. అలా చేస్తే మీ అబ్బాయి బెంగ పెట్టుకుంటాడు.  సరేనా! వెళ్లి వస్తాను” అంటూ మాధవి బయటకి నడిచింది.

“ హర్షా! అమ్మాయిని దించి రా” అని కొడుకుతొ చెప్పి ఆమె నీరసంగా పడుకుంది.

మరునాడు, మాధవి సలహాపై హర్ష ఇంటి వద్ద నుండి పని చేసేందుకు అనుమతి తీసుకున్నాడు. రోజూ తల్లి దగ్గరే ఎక్కువ సేపు వుంటూ, ఆమెకు కబుర్లు చెప్తూ,ఆమెకు ఆనందాన్ని కలిగిస్తున్నాడు. అయినా ఆమె ఆరోగ్యం క్షీణించ సాగింది.


ఒక రోజు డాక్టరు చెప్పేసాడు,”ఆమెది మనోవ్యాధి. ఎప్పుడు చనిపోతారో చెప్పలేను. బంధుమిత్రులని రమ్మని చెప్పండి.” దగ్గర చుట్టాలు, స్నేహితులు వచ్చి ఆవిడను పలకరించే ప్రయత్నం చేసారు. ఆవిడకు వారితో మాట్లాడే ఓపిక లేక పోయింది. ఎలాగో శక్తి తెచ్చుకుని,” ఆయన పిలుస్తున్నాడు. ఇక వెడతాను” అని అందరికి చెప్పసాగింది. ఒక రోజు సాయంత్రం హర్షని పిల్చి”మాధవిని పిలు” అంది. హర్ష ఆ మాట చెప్పగానే, మాధవి వెంటనే వచ్చి అత్తగారి ప్రక్కన కూర్చుంది.

వర్ధనికి మాట్లాడే శక్తి లేక, “మాధవి చేతిలో హర్ష చేతినుంచి, నీదే బాధ్యత అన్నట్లు చేతితో సైగ చేసింది. మాధవి అమె నుదుటిపై ముద్దు పెట్టింది. “ మీరు మాతోనే వుండాలి” అంది. వర్ధని చిరునవ్వుతూ, పైకి వెళ్ళాలి అని చేతి సైగలతో చెప్పింది. ఆ తరువాత నీరసం ఆవహించడంతో కనులు మూసి నిద్రలోకి జారుకుంది. ఆమె ఇక లేవలేదు. జీవించి వున్నప్పుడు చికాకుగా వుండే ఆమె వదనం మరణం తర్వాత ప్రశాంతంగా వుంది. భోరున విలపిస్తున్న హర్షను ఓదారుస్తూ,

“ జీవిత పోరాటం ముగించి, ప్రశాంతంగా మీ అమ్మ నిదురిస్తున్నారంటే,  అది నీ సేవా ఫలితమే”  అని నచ్చచెప్పింది మాధవి.  బంధుమిత్రుల సహకారంతో హర్ష తల్లి అంత్యక్రియలు ఘనంగా జరిగిపోయాయి. హర్ష, మాధవిల జీవితంలో ఒక అంకం ముగిసింది.

@@@

అందమైన వెన్నెల రాత్రి. ప్రశాంత వాతావరణం. బాల్కనీలో నిలబడి, నిండు చందమామను చూస్తున్న హర్ష చెంతకు చేరింది మాధవి. “ ఒక ప్రయోగం ముగిసింది. కోడలిగా విజయం సాధించావు. ఇంకా నీ ప్రయోగాలేమైనా వున్నాయా?” అని అనుమానంగా అడిగాడు హర్ష.





“జీవిత నాటక రంగంలో,
ప్రయోగమంటే ఎప్పుడూ
చేయని పాత్రను ఒప్పుకోవడం.
కొడుకు ,కోడలు పాత్రలు వదిలి,
ప్రేమికుల పాత్రలు ధరిద్దాం. మన
తర్వాత ప్రయోగం హనీమూన్.
వాతావరణం అనుకూలించక
వాయిదా పడ్డ ప్రయాణాలు,
విహారాలు ఈ సంవత్సరం
చేసేద్దాం. దాని ఫలితం అద్భుతమైన
తీపి జ్ఞాపకాలు. కొసమెరుపుగా
సంతానం. పునర్జన్మ సిద్ధాంతం
నిజమైతే, మీ అమ్మో, నాన్నో మనకు
పుట్టవచ్చు. వారికా అవకాశమిచ్చి
చూద్దాం.” అంది మాధవి.
మాధవి మాటలతో, ఒక సుందర
భవిష్యత్తును దర్శించిన హర్ష,
ఆమెను ప్రేమగా గుండెలకు
హత్తుకున్నాడు.

@@@@





కథ

# అమ్మో ఆదివారమే!!

వాడపల్లి పూర్ణ కామేశ్వరి.

"అమ్మో ఆదివారమే!" నిద్దట్లోంచే ఉలిక్కిపడి లేచాడు భజగోవిందం.

"ఆదివారం వస్తే చాలు వంటా-వార్పూ మానేసి ఆ ఇళ్ళ విజ్ఞప్తుల వార్తాపత్రికలు పరుచుక్కూర్చుంటుంది మంగ" గట్టిగా అనే ధైర్యంలేక మనసులోనే గొణుక్కున్నాడు బాజీ. స్టైలుగా లేదని భాగవతుల భజగోవిందాన్ని భాజీ గా మార్చేసింది మ్యాగీ. మ్యాగీ అంటే మరెవరో కాదు, అతడి సతీమణి మంగతాయారు.

"అబ్బో మొన్నటికి మొన్న మంగా అని మురిపెంగా పిలిచినందుకు ఒకరోజంతా పస్తు వుంచింది" నాలిక్కరుచుకున్నాడు.

మంగతాయారు నుంచి మంగళ. ఇప్పుడు మ్యాగీ గా కుదించుకుపోయిన పేరును అలా పిలుకలేక పదోక్లాసు బోర్డు పరీక్షల్లో లెక్కలు పరీక్షకు తడపడుతున్న పిల్లాడిలా సతమతమవుతుంటాడు.




అప్పుడే గడియారం తొమ్మిది కొట్టింది. ఆత్మారాముణ్ణి శాంత పరిచే ప్రయత్నాలేంవీ మచ్చుక్కైనా కనపడ్డంలేదు. అలాగని, ఏ టిఫిన్–సెంటరుకో వెళ్లి వేడి–వేడి పెసరట్టూ–ఉప్మానో, కరకరలాడే వడా–ఇడ్లియో తెద్దామనుకుంటే, "మీకు దుబారా ఎక్కువ, ఇలా ఐతే మనం ఇరవైయ్యో అంతస్తుకి ఎదిగేది ఎలా" అంటుంది. తన స్నేహితురాలు సోఫీ వాళ్ళలా నవ్యనూతనమైన ఇల్లు కొనే వరకూ తగ్గేదిలేదని కంకణం కట్టుక్కూర్చుంది.

"ఆదివారపు టిఫినుకీ, పాతికో–అంతస్తులో పిచ్చుక–గూటికీ లంకె పెట్టేస్తుంటే మా చెడ్డ ఛావొచ్చి పడుపోతోంది. వారమంతా ఆఫీసుకు పరుగులు. ఆదివారం ఇంట్లో హాయిగా తిని రిలాక్సవుదామనుకుంటే ఈ కొత్త ఆకాశహర్మ్యాల వేళం–వెర్రి ఏవిఁటో" మనసులో సణుక్కున్నాడు.

"మంగా, నా బాధేమైనా బోధపడుతోందా? గోముగా అన్నాడు. కడుపులో ఎలకలు, కాదు కాదు తోడళ్ళే పరుగెడుతున్నాయి. ఎంగిలిపడే యోగం ఇవాళ్టికి ఉందా?"

అద్దెకిచ్చిన పక్క వాటా లోంచి వస్తున్న గారెల ఘుమఘుమల భాజీ మనసుని మరింత పిండేసాయి.

"అబ్బా, అలా పిలవద్దన్నానా? సర్లెండి కానీ ఇవాళో వెరైటీ టిఫిను చేస్తాను. ఎప్పుడూ ఆ



పాత చింతకాయ వంటలేనా. ఎంచక్కా రిచ్ బ్రేక్–ఫాస్ట్ బ్రెడ్–టోస్టుకి అన్నీ రెడీ చేసాను. స్నానంచేసి వచ్చేసరికల్లా రెడీ. దాని తరవాత ఎంచక్కా రియల్ మేజిక్ ఫ్రూట్ జ్యూస్ తాగేసి, సరిగమలకెళదాం" రిచ్ వాళ్ళంతా ఇలాగే తింటారుట.

"నురగలు కక్కేవేడి కాఫీ కూడా గోవిందా, గోవింద..." ఏడవలేక నవ్వు నటిస్తూ, ఈవారం ఈ కచేరీ ఏవిఁటి చెప్మా అనుకున్నాడు.

★★★

"ఈ ఆదివారం వారం మనం చూడబోయే స్కై–స్క్రేపర్ (ఆకాశహర్మ్యం) పేరే స్వరాల పేరడైజ్. సరిగమల్లో చివరిదైన 'ద' బ్లాకులో ప్రీమియం అమ్మకాలు గొప్ప ఆఫర్ తో ప్రారంభిస్తున్నారు. ఇవాళ వెళ్లి బుక్ చేసుకోవాల్సిందే. 'ప'లో అవకాశం తృటిలో చేయి జారి పోయింది. ఇది మాత్రం అలా అవ్వడానికి వీల్లేదు" ఆముదం తాగిన పసివానిలా మొహం పెట్టుకుని బ్రెడ్–టోస్టును (పీక్కు) తింటున్న భర్తతో ఉత్సాహంగా అంది.

సరిగమల సరాగాల సొంపుకూడాను, నీట్టూర్చాడు భాజీ.

"జాతీయ రహదారిలోని టోలు–గేటులా ఓ పేద్ద గేటు. పరుగున వచ్చి తనిఖీలు చేసారు, గన్–మాన్లలా వున్న యూనీఫామ్ గార్డ్లు. ఒంటి వేడి చూసి, తలో చుక్కా సానిటైజరు వేసి మమ్మల్ని శుద్ధి చేసారు. తతిమా వివరాలన్నీ అడిగేసరికి మూడు తరాల ప్రవరను వల్లించినంత పనైయ్యింది. పెద్ద గేట్ లోపలికి వెళ్ళగానే అదో కొత్త, కాదు కాదు వింత ప్రపంచం. విశాలమైన నున్నటి రహదార్లు, అన్నీ ఖాళీయే. వేలల్లో ఇళ్ళు, సందడి మాత్రం నిల్లు. ముప్పై అంతస్తుల స్తంభాల్లాంటి ఆకాశాన్నటిన మేడలు. పైకెత్తి చూడగా ఇరుకట్టేసిన మా మెడలు. ఆకాశంలో ఎగురుతున్నపుడు విమానం పిచ్చుకలా కనిపించినట్టు ఆ బాల్కనీలోని మనుషులు బుల్లిగా కనిపించారు. గలివర్ కథలో లిలీపుట్ రాజ్యానికి వచ్చినట్టనిపించింది" అబ్బుర పడ్డాడు భాజీ. ఒక్క సదుపాయం మాత్రం ఉంది. అటునుంచటే పైలోకాలకు చేరడానికి ఇది కాస్త దగ్గర దారే, నవ్వుకున్నాడు.

ప్రహరీ గోడనానుకున్న ప్రాంగణమంతా రకరకాల పూల మొక్కలు, ఒక్కటీ ముట్టరాదని పెద్దపెద్ద అక్షరాలతో హెచ్చరిక బోర్డులు. ఈశాన్యం వైపు ఆఫీస్ భవంతి. తిన్నగా ఆఫీస్ లోకి వెళ్లారు భాజీ–మ్యాగీ దంపతులు. విశాలమైన హాల్లో దూరదూరంగా వేసివున్న గుండ్రటి టేబుళ్ళు. అమర్చిన మంచినీళ్ళ సీసాలు. అందంగా ముస్తాబై పెళ్ళివారిని పిలుస్తున్నట్టు ఆహ్వానిస్తున్న వనితలు. ఒక్కో టేబుల్ మీదా ఒక బ్రోచర్.

"వెల్కమ్ సర్. ప్లీజ్ టేక్ యువర్ సీట్. ఈ పేరడైజ్ కి వచ్చారంటేనే స్వర్గానికి ఒకే ఒక మెట్టు దూరంలో వున్నట్టే.



# వినాయకచవితి హాస్యకథలు

అబ్బో, నాకూ అదే అనిపించింది అంటున్న భాజీని సన్నగా గిల్లింది మంగ.

హావ్ కూల్ డ్రింక్స్" చిరునవ్వు తొణకకుండా అందించి వెళ్ళిపోయాడు ఓ వ్యక్తి.

శ్రేయస్ అనే నేమ్ బాడ్జితో, "సర్, ఈ వారం ఆఫరులో సంవత్సరం పాటు మైంటెనెన్సు కంపెనీయే కడుతుంది. సరిగమల పేరడైజ్ కాంప్లెక్సు గురించి వివరించడానికి మీకోసం ప్రత్యేకంగా నన్ను నియమించారు. ఐదు కిలోమీటర్ల వరకూ అంతా పచ్చతనమే. లోపల విషయాలన్నీ మీరు ప్రత్యక్షంగా చూసారు. మరేదైనా ఉంటే నిర్మొహమాటంగా అన్నీ అడిగి తెలుకోవచ్చును" అన్నాడు.

"చూసారా, చూసారా, గేటెడ్ కాంప్లెక్సుల్లో మర్యాదలూ!! ఎదురు సన్నాహంలో మగపెళ్ళివారిలా లేదూ? మనింటి దగ్గరైతే మంచి నీళ్ళడిగే నాధుడైనా ఉండడు. ఏవైఁనా సరే ఇక మీద మనం ఇక్కడే వుండి తీరాలి. ఇదిగో, నెమ్మదిగా ఒక్కో గుటకా తాగండి, ఒక్కసారిగా కాదు. లేకిగా వుంటుంది" భర్తతో గుసగుసగా అంది మంగ.

ఇకపోతే 'ద' బ్లాకు వివరాలు. ద అంటే అచ్చంగా దేవలోకమే. ఈ కాంప్లెక్సు లోని బొనాన్జా సూపర్ మార్కెట్ లోనే అన్ని సరుకులూ లభిస్తాయి. దగ్గర్లో రైతు బజార్లు లేనందున ఈ సదుపాయం.

"అవును మరి, రెట్టింపు ధరలతో అమ్మకాలకి ఇలాంటి సదుపాయాలు ఉంటాయి మరి" వ్యంగ్యాన్ని మనసుకే పరిమితం చేసాడు, మంగా విధేయుడై.

"మీ ఆరోగ్యాన్ని సంరంక్షించుకోవడానికి జిం, జక్కుసి, స్విమ్మింగ్ పూల్, వాకింగ్ పాత్" గుక్క తిప్పుకోకుండా అంటున్న శ్రేయస్ ని అమాంతం మింగేసేలా చూసాడు భాజీ.

"పైప్లైన్ గ్యాస్, వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ అని వింటూనే, అంతేలే నాయనా మా బుర్ర మీద వెంట్రుకలు లేకుండా చేయడానికి ఎన్నెనా ఉంటాయి" బుర్ర గోక్కుంటూ అనుకున్నాడు.

"మీరు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండడం కోసం మీ ఆహ్లాదా-వినోదాల కోసం మాల్, మల్టీప్లెక్స్ థియేటర్ల సదుపాయాలన్నీ ఇక్కడే" చిరు గర్వంతో అన్నాడు శ్రేయస్.

"ఈ జైలు గూళ్ళల్లోంచి ఇక బయటకు వెళ్లక్కర్లేకుండా చేసేస్తారన్నమాట. మా శ్రేయస్సు కాదు నాన్నా, ఇక్కడి డబ్బు ఎక్కడికీ వెళ్ళకుండా మా జేబులు ఇక్కడే ఖాళీ చేయడానికి" చల్లటి స్వచ్ఛమైన గాలీ, వెలుతురుకు వెల కట్టకుండా వదిలావు.

"టోటల్ బేస్ కాస్ట్ కేవలం తొంభై తొమ్మిది లక్షలు మాత్రమే. పదిహేను నుంచీ ఒక్కో అంతస్తు పైకి వెళ్లే కొలదీ రెండు లక్షలు అదనంగా కట్టవలసి ఉంటుంది. ఇప్పుడు ఖాళీగా వున్న ఇరవై నుంచి ఇరమై ఏడో అంతస్తుల్లో, మీకు కావలసినది బుక్ చేసుకోవచ్చు. ఆలసించిన ఆశాభంగం. రెడీ ఫర్ ఆకుపేషన్. అందమైన ఇల్లు మీసొంతం చేసుకుని ఆనందంతో పాటు ఆరోగ్యంగా వుండండి" మా శ్రేయస్సుకే ఎసరు పెడుతూ ఈ కుర్రాడు ఎంత తీయగా చెపుతున్నాడో, నోరు వెళ్ళబెట్టాడు భాజీ.

"రెండో సంవత్సరం నుంచి ఐదు వేల తొమ్మిదొందలు మైంటెనెన్సు చార్జీలు. అదనంగా, స్విమ్మింగ్ పూల్ వాడుకోవాలంటే జస్ట్ మెంబర్షిప్ తీసుకోవాలి. జిం, జక్క్యూసి కి వెయ్యి రూపాయలు కడితే చాలు. మీ ఇంటికి చుట్టాలు వస్తే గెస్ట్-హౌస్ లో రూమ్ బుక్ చేసుకోవచ్చును, దగ్గరలో వున్న ఫైవ్-స్టార్ హోటలుకు సగం ధరకే అందిస్తుంది దేవ్-లోక్, అదే మన పేరడైజ్. వాకింగ్ పాత్ మాత్రం లైఫ్ టైం ఫ్రీ" సర్ యీ ఆఫర్ ప్రత్యేకంగా మీకే చకాచకా చెప్పేసాడు శ్రేయస్.

"నాకే ఎందుకో?? నేనేమైనా మీ మేనత్త కొడుకునా? ఐనా అప్పటికే అంతా జుర్రేసాకా ఇంక మైంటెనెన్సుకి మాదగ్గరేముంటుందో" అందామనుకున్నాడే గానీ , ఫ్రీ అన్న మాట చెవులకు ఎంతో ఇంపుగా అనిపించి ప్రాణం



లేచొచ్చినట్టయ్యింది. ఇంత వరకూ చెప్పిన వాటిల్లో ఊపిరి పీల్చుకోవడానికి మాత్రమే ఈ దేవలోకంలో రేటు లేదు.

ఈ సారి లెక్కలన్నీ చూడగా పట్టపగలే చుక్కల్ని లెక్కపెట్టడం మ్యాగీ వంతు అయ్యింది. నడవడానికి బాట ఫ్రీ అట, హబ్బో ఎంత ఉదారమో అనుకుంది మంగ.

★★★★

"నగరం నడిబొడ్డులో నాదీ అనిపించుకునే స్థలంలో నేను కట్టుకున్న పొదరింట్లో హాయిగా వుంటున్నాను. కొత్త మోజుతో కోటిన్నర పెట్టి ఊరు చివర ఆకాశాన్నంటి మబ్బుల్లో తేలిపోతూ, ఇటు భూలోకాన్ని దాటి త్రిశంకు స్వర్గంలో వేటాడుతున్నట్టు ఈ అగ్గిపెట్టి ఏంటో. పాతికో అంతస్తులో ఉంటూ, నెలసరి అద్దెలా ఆరు వేలు కట్టుకుంటూ..

అన్ని అంతస్తులూ ఎక్కకుండానే కళ్ళు గిర్రున తిరిగాయి. గేటు దాటాలంటే అమెరికాకు ప్రయాణమైనంత పని. క్యాబ్లకనీ, టాక్సీలకని వందలూ-వేలూ. వాడని సౌకర్యాలన్నింటికీ నిలువు దోపిడీ. మెరిసేదంతా బంగారం కాదంటే ఇదేనేమో" నిట్టూర్చాడు.

"సరే మంగా, యీ ఇల్లు మనదే ననిపించుకుందాం. అదేం పెద్ద సమ్మస్య కాదు. పెళ్ళిలో మీ వాళ్ళు పెట్టిన ఆ చంద్రహారానికి రెక్కలొస్తాయి. పోతూ మొన్న మీ బామ్మ నీకిచ్చిన వడ్డాణానికీను. ఏదో మనదీ అనుకున్న ఆ బుల్లి ఇంటిని అమ్మేసి, పాతికేళ్ళకు సరిపడ కొత్త అప్పుతో ఈ హంగులకు నెల ఖర్చులు పెంచుకుందాం. గొప్పగా ఉండే ఈ ఇంట్లో గోడ మనది కాదు, ఎక్కే మెట్లు మనవికాదు, చివరికి చూరు కూడా మనది కాదు" చురక పెట్టాడు.

కూడబెట్టిన డబ్బుతో పాతికేళ్ల నాడు నలభై కి అరవై చదరపు గజాల స్థలం కొని, హౌస్ బిల్డింగ్ లోను తీసుకుని కట్టుకున్న ఇల్లు. 'మంగా-గోవింద నిలయం' అని పేరు పెట్టుకున్నాం. వేణ్ణీళ్ళకి చన్నీళ్ళు తోడు అన్నట్టు అద్దె వస్తే లోన్ కట్టడానికి భారంగా ఉండదని ఒక చిన్నవాటా అద్దెకు ఇచ్చేలా కట్టుకున్నారు. రెండు పడక గదుల ఇంట్లో తాముంటూ, ఒక పడక గది, వంటిల్లూ, హాలు అద్దెకు ఇచ్చారు. మేడ మీదకి వెళ్ళడానికి మధ్యగా మెట్లు. తాముండగా నాలుగు రూపాయలూ, మాటా మంతికీ మనుషులూ. గతంలో విహరించాడు గోవిందం.

"మేడమ్, మరో ముఖ్య విషయం మరిచేపోయాను. పక్కనే వున్న బ్యూటీ పార్లర్లో లైఫ్-టైమ్ ప్లక్కింగ్ ఫ్రీ ఆఫరు గురించి చెప్పడం మరిచేపోయాను" గర్వంగా చెప్పాడు శ్రేయస్.

"మా బుర్ర మీదున్న పెరకలన్నీ పీకేస్తున్నారుగా నాయనా. తాడుంది కదా అని గేదెని కొన్నట్టుంది సంగతి" ఫేషియల్లేకుండానే తెల్లబోయింది గోవిందం ముఖం. తల పైకెత్తి చూస్తున్న మంగకు కళ్ళు గిర్రున తిరిగినంత పనయ్యింది. ఎత్తైన భవంతిని చూసి కాదు, దాన్ని మించిన ధరల్ని చూసి.

★★★★★★★

"ఏవండీ, మీకిష్టమైన గారెలు చేసాను. త్వరగా తినేస్తే ఈరోజు ఇంకో ఇల్లు చూడ్డానికి వెళదాం" వేడివేడి గారెల ప్లేటు అందిస్తూ అంది మంగ.

"అమ్మో, ఆదివారమా??" అనిపించింది. కాకపోతే నోరూరిస్తున్న గారెలపై దృష్టి పెడదామని ఆ పని మీద ఉన్నాడు గోవిందం.





కథ

# ఆడపిల్ల

పారుపల్లి అజయ్ కుమార్

ఇన్ పేషంట్లను చిరునవ్వుతో పలకరిస్తూ, వారి సాధక బాధకాలు వింటూ, వెంట వున్న సిస్టర్ శ్యామల తో బీపీ చెక్ చేయిస్తూ, అవసరమైన వారికి మందులు రాస్తూ, జనరల్ వార్డులో రౌండ్స్ వేస్తున్న డాక్టర్ ఆశ్రిత దగ్గరకు సిస్టర్ సరోజ పరుగెత్తుకుంటూ వచ్చి

"డాక్టర్ ఒక ఆక్సిడెంట్ కేసు వచ్చింది. మీరు త్వరగా రావాలి." అని చెప్పింది.

శ్యామల తో "సిస్టర్, మిగిలిన ఇద్దరి బీపీ చెక్ చేసి వారి రిపోర్ట్స్ నా టేబుల్ పై వుంచండి. నేను తరవాత చూస్తాను." అంటూ సిస్టర్ సరోజ వెంట వార్డు నుండి బయటకు నడిచింది ఆశ్రిత.

తలపగిలి ముఖమంతా రక్తపు చారికలతో నిండి వున్న మనిషిని వార్డు బాయ్స్ స్ట్రెచ్చర్ మీద మోసుకొచ్చారు. ఆ మనిషి అప్పటికే స్పృహ కోల్పోయి వున్నాడు.

ఆ మనిషి ముఖాన్ని ఎప్పుడో, ఎక్కడో చూసినట్లుగా అనిపించింది ఆశ్రితకు.





"టూ వీలర్ ను అతివేగంగా డ్రైవింగ్ చేసుకుంటూ వెళుతున్నాడట. అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఆగివున్న DCM వ్యాన్ ను ఢీ కొట్టాడు. ఇతను అమాంతం బండి మీద నుండి ఎగిరి డివైడర్ మీద పడ్డాడట. అక్కడ ప్రత్యక్షంగా చూసిన వారు చెప్పారు.

డివైడర్ కు తల బలంగా తగిలి వుంటుంది." అన్నాడు అతన్ని ఆసుపత్రికి తీసుకు వచ్చిన కానిస్టేబుల్.

ఆశ్రిత తలపంకిస్తూ స్ట్రెచ్చర్ వెంట

ఆపరేషన్ థియేటర్ లోకి అడుగుపెట్టింది.

రెండుగంటల తరువాత తన రూంకు వచ్చి నిస్త్రాణగా కళ్ళు మూసుకుని కుర్చీలో కూర్చుండిపోయింది ఆశ్రిత. మూసుకున్న కనురెప్పల మాటున మనసు పొరల్లో దాగిన జ్ఞాపకాల నీడలు కదలాడసాగాయి.

★★★

ఆశ్రితకు అప్పుడు ఎనిమిదేళ్ళ వయసు.

ఆరోజు స్కూల్ నుండి వచ్చేసరికి ఇంటి ముందు చాలామంది జనం గుమికూడి వున్నారు. ఆశ్రిత తండ్రి నాగరాజు, ఆశ్రిత తల్లి సుమతిని అందరిముందు తిడుతూ, కొడుతూ కనిపించాడు.

"పట్టపగలే ఇంత దారుణమా?" అనుకుంటూ చుట్టూ చేరిన జనం గుసగుసలు పోతున్నారు.

ఆశ్రితకు ఏం అర్థంకాక బిక్కముఖం వేసుకుని, ఏడుస్తున్న తల్లిని చూడసాగింది.

అప్పుడే బజారునుండి వచ్చిన నాగరాజు తల్లి నాగరత్నమ్మ "ఏం జరిగిందిరా?" అంటూ కొడుకుని అడిగింది.

"అమ్మా, తలనొప్పిగా వుందని ఆఫీసు నుండి ఈరోజు తొందరగా ఇంటికి వచ్చాను. నేను వచ్చేసరికి ఇదీ, పక్కింటి మోహనరావు గాడు తలుపులు వేసుకుని రూంలో చేరి కులుకుతున్నారు.

ఎన్ని రోజులుగా సాగుతున్నదో ఈ భాగోతం? ఈరోజు నా కంటపడింది. ఇలాంటి దాన్ని నిలువునా నరికినా పాపంలేదు." అంటూ సుమతి రెండు చెంపలు వాయించాడు.

నాగరత్నమ్మ వచ్చి కొడుకుని దూరంగా నెట్టి "ఎవరి పాపాన వాళ్ళే పోతారు. నీ చేతుల కెందుకు మట్టి అంటుకోవడం.

ఇది కులుకు, వగలు చూపిస్తూ ఏదో ఒక రోజున చుట్టుపక్కల మగవారిని లొంగదీసుకుంటుంది అని నేను అనుకుంటూనే వున్నాను.

ఇద్దరు ఆడ దెయ్యాలను కనింది ఈ మహా తల్లి. అపుత్రస్య గతిర్నాస్తి అని నేను మొత్తుకుంటూనే వున్నాను. మగపిల్లాడిని కనలేని ఈ దరిద్రాన్ని వదిలెయ్యమని నేనెప్పుడో చెప్పాను. నువ్వే వినలేదు. ఇప్పటికయినా మించిపోయింది ఏంలేదు. దీని భాగోతం గురించి దాని అమ్మకో, అబ్బకో ఫోన్ చేయి. వచ్చి కూతురుని, పిల్లలనూ తీసుకెళ్ళమని. నీకు పట్టిన దరిద్రం వదిలిపోతుంది. నీకేం మగ మహారాజువి. నెల రోజుల్లోపున అంగరంగ వైభవంగా నీకు మరో పెళ్ళి చేస్తాను." సుమతి వైపు అసహ్యంగా చూస్తూ అంది.


"మాయదారి సంత, మాయదారి సంతాని... మా పాలిట శనిలా దాపురించింది." అంటూ కోడలి నెత్తిన నాలుగు మొట్టికాయలు వేసింది.

"అత్తయ్యా, నాకే పాపం తెలియదు. మోహన్రావు గారు ఎండలో నడచివచ్చి మంచినీళ్ళు కావాలని అడిగితే లోపలికి రమ్మని గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చిచ్చాను. అంతే... కావాలంటే వారిని అడగండి." అంది అత్త కాళ్ళు పట్టుకుని.

నాగరత్నమ్మ "ఛీ... ఛీ...నన్ను ముట్టుకోకు." అంటూ కోడలిని ఎడమ కాలితో తన్ని ఇవతలికి జరిగింది.

అప్పటిదాకా జరుగుతున్నదంతా చేష్టలుడిగి చూస్తున్న మోహన్ రావులో చలనం వచ్చి "నాగరాజు గారూ మీరు మమ్మల్ని అపార్థం చేసుకుంటున్నారు.

రెండు రోజులనుండి వూర్లో లేను. ఈ రోజు నేను వచ్చేసరికి కుళాయిలో నీళ్ళు రావటం ఆగిపోయాయి. ఎండలో వచ్చేసరికిబాగా దాహంగా వుండి సుమతి గారిని మంచినీళ్ళు ఇవ్వమని అడిగాను. ఇదే నిజం.





నమ్మండి." అన్నాడు నాగరాజు చేతులు పట్టుకుని.నాగరాజు, మోహన్ రావు చేతులను దులపరించుకుని "పిల్లికి ఎలుక సాక్ష్యం... అంటే ఇదే...రంకు నేర్చినమ్మ బొంకు నేర్వదా! అన్నట్లు ఇంకా ఎందుకు బుకాయిస్తారు. మీరేం చెప్పినా నేను వినను, నమ్మను. మర్యాదగా వెళ్ళండి ఇక్కడినుండి." అన్నాడు కోపంతో పళ్ళు పటపట కొరుకుతూ.

మోహనరావు తలదించుకుని అవమానభారంతో అక్కడినుండి వెళ్ళిపోయాడు.

సుమతి బోరున విలపిస్తూ "నేను చెప్పేది నిజమండీ. మన బిడ్డల మీద ఒట్టేసి చెబుతున్నా! నా మాట నమ్మండి. నేనే పాపం చేయలేదు. నన్ను నమ్మండి." అంటూ నాగరాజు చేతులు పట్టుకుని ప్రాధేయపడింది.

నాగరాజు "ఛీ... ఛీ..." అంటూ సుమతిని దులపరించుకుని ఇంట్లోకి వెళ్ళాడు.

నాగరత్నమ్మ ఇంట్లోకి వెళ్ళి నెలల పసికందును తెచ్చి సుమతి చేతికిచ్చి

"నీ అయ్యా, అమ్మా వచ్చేదాకా బయటే పడుండు. లోపలికి వస్తే కాళ్ళు విరగ్గొడతా!" అంటూ ఇంట్లోకి వెళ్ళి తలుపులు దడాలున వేసింది.

అప్పటిదాకా తండ్రి మీద భయంతో దూరంగా నిలబడిన ఆశ్రిత తండ్రి ఇంట్లోకి వెళ్ళగానే ఏడుస్తున్న తల్లిని కావిలించుకొని తనూ ఏడుస్తూ వుండిపోయింది.

తెల్లవారేసరికి విషయం తెలుసుకుని సుమతి తల్లీ, తండ్రి ఆగమేఘాల మీద వచ్చి అల్లుడునీ, వియ్యపురాలిని గడ్డాలు పట్టుకుని బ్రతిమిలాడారు.

ఇద్దరూ ససేమిరా వినకుండా వాళ్ళను బయటకు నెట్టి తలుపులు మూసుకున్నారు.

ఇక చేసేదేంలేక, అపనిందల పాలై, అవమానభారంతో అల్లాడుతున్న కూతురిని, మనవరాళ్ళనూ తీసుకుని సుమతి తల్లీ, తండ్రీ తమ వూరికి బయలు దేరారు.

★★

పుట్టింటికి చేరిన నెలరోజులకే సుమతి తనమీద పడిన నిందను మోయలేక, మనోవ్యాధితో మంచంపట్టి తనువు చాలించింది. కూతురు చనిపోయిన బెంగతో, సుమతి చనిపోయిన ఆరు నెలలకే సుమతి తండ్రి కూడా ఈ లోకం విడిచి పోయాడు.

సుమతి తల్లి రాజ్యలక్ష్మి పుట్టెడు దుఃఖాన్ని దిగమింగుకుని మనవరాళ్ళను పెంచి పెద్ద చేసింది.


ఆశ్రిత ఇంటర్ కు వచ్చాక ఒకరోజు తనను కూర్చోబెట్టి "మీ అమ్మ అందాల రాశి!. సుగుణాల భరిణె!!. నాగరాజు అందగాడు, మంచి ఉద్యోగంలో వున్నాడు అని అతను కోరినంత కట్నం ఇచ్చి పెళ్ళి చేశాము.

మొదటి కాన్పులో నువ్వు పుట్టినప్పుడే 'ఆడపిల్ల పుట్టింది' అని మీ నాన్నా, నానమ్మ నానా యాగీ చేసారు. కొంతమంది పెద్దలు సర్ది చెప్పటంతో అప్పటికి వూరుకున్నారు. చాలా కాలం తరువాత మీ అమ్మ మళ్ళీ గర్భవతి అయింది. ఈసారి ఖచ్చితంగా మగపిల్లవాడు పుడితేనే కాపురానికి రావాలని హుకుం జారీచేసి కానుపు కోసం మన ఇంటికి పంపించారు. అప్పటికే మీ అమ్మ కృంగి కృశించి పోయింది. తొమ్మిది నెలలు నిండగానే నీ చెల్లెలు శ్రుతిని కన్నది.

కానుపు కష్టమై మీ అమ్మ ఢీలా పడిపోయింది. మళ్ళీ గర్భం వస్తే మీ అమ్మ బతకదని డాక్టర్ మమ్మలను హెచ్చరించి, మీ అమ్మకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేసింది.

ఇద్దరూ ఆడపిల్లలే అని, మగ పిల్లవాడు పుట్టే ఛాన్సు లేదని, అప్పటి నుండి మీ అమ్మను వదిలించుకోవాలని కుట్రలు పన్ని, కావాలనే మీ అమ్మ మీద కులట అని నిందలు వేసి తరిమేశారు. ఆడపిల్లల పుట్టుకకు మగాడే కారణం అని సైన్సు పాఠాల్లో నీవు చదివే వుంటావు.

తనకూ ఆ విషయం తెలిసినా దాన్ని నమ్మని మూర్ఖుడు ఆ నాగరాజు. మీ అమ్మ చనిపోయాక మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడని విన్నాను. తరువాత అతని సంగతులు ఏమీ తెలియవు. భరణం కోసం కోర్టులో కేసు పెట్టమని కొంతమంది సలహాలు





ఇచ్చారు. కానీ నాకు మీకోసం వాడి దగ్గర డబ్బు తీసుకోవడం ఇష్టంలేక నేను కోర్టులో కేసు పెట్టలేదు. మీమీద వాడి నీడ కూడా పడకుండా పెంచాను.”

అంటూ ఆశ్రిత తల్లి గురించి, తండ్రి గురించి తనకు తెలియని అనేక విషయాలను తెలియచేసింది రాజ్యలక్ష్మి.

దాదాపు ఇరవై సంవత్సరాల తరువాత

ఆ నాగరాజును ఈరోజు ఇలా ఆపరేషన్ టేబుల్ పై చూడాల్సి వచ్చింది.

★★★

“డాక్టర్...డాక్టర్...” అన్న సిస్టర్ పిలుపుతో ఈ లోకంలోకి వచ్చి తలెత్తి చూసింది ఆశ్రిత.

“మేడమ్, ఆర్ యూ ఆల్ రైట్? అలసటగా వుంటే ఇంటికెళ్ళి రెస్ట్ తీసుకోండి.” అంది సిస్టర్ సరోజ.

“అదేం లేదు. ఏమిటి సంగతి?” అని అడిగింది.

“ఆ పేషంట్ కూతురు అట. మిమ్మలను కలవాలని అంటున్నది.”

“లోపలికి రమ్మను” అనగానే సిస్టర్ బయట వున్న ఒక అమ్మాయిని తీసుకుని వచ్చింది.

సిస్టర్ తో “వార్డ్ బోయ్ తో రెండు కాఫీ తీసుకు రమ్మని చెప్పు.” అంది.

సిస్టర్ బయటకు వెళ్ళింది.

“కూర్చోమ్మా” అని తన ముందున్న కుర్చీ చూపెట్టింది.

కాఫీ తాగుతూ ఆ అమ్మాయి నుండి వివరాలు రాబట్టింది.

నాగరాజు రెండో పెళ్ళి చేసుకున్నాక మొదటి కాన్పులో కొడుకుని, చాలా కాలం తరువాత కూతురుని కని చనిపోయింది రెండో పెళ్ళాం.

కొడుకును నెత్తిమీద పెట్టుకొని, డొనేషన్లు కట్టి కొడుకు కోరిన చదువులు చదివించాడు నాగరాజు. కొడుకు ఫారిన్ పోతానంటే కావలసిన డబ్బులు ఇచ్చి మరీ పంపించాడు. విదేశాలకు పోయిన కొడుకు ఇక తండ్రి ముఖం మళ్ళీ చూడలేదు. అక్కడే ఎవరినో ప్రేమించి పెళ్ళి చేసుకోవటం కూడా జరిగింది. తండ్రి ఫోన్ కాల్స్ కు, మేసేజ్ లకు సమాధానం ఇవ్వాల్సి వస్తున్నదని ఫోన్ నెంబర్, ఈ మెయిల్ అన్నీ మార్చేశాడు. కొడుకు మీద దిగులుతో చిక్కిశల్యమై అన్యమనస్కంగా వుంటున్నాడట కొద్దిరోజుల నుండి. ఈ రోజు అలానే డ్రైవ్ చేస్తూ ఆక్సిడెంట్ కు గురయ్యాడు.

అన్నీ విన్న తరువాత “నీ పేరేమిటి? నువ్వేం చదువుతున్నావమ్మా?”అని అడిగింది ఆశ్రిత.

“నాపేరు రాధిక. మొన్ననే ఎం సెట్ రాశాను. మంచి ర్యాంకు వస్తుంది. కానీ నాన్న ఈ పరిస్థితుల్లో నన్ను ఇంజనీరింగ్ చదివించ లేకపోవచ్చు.” అంది దిగులుగా తల వంచుకుని.

“నీ రిజల్ట్స్ వచ్చాక నన్ను ఒకసారికలువు.” అంది ఆశ్రిత ఆ అమ్మాయిని తదేకంగా చూస్తూ.

★★

సాయత్రం నాగరాజుకు స్పృహ రాగానే “మీకు రక్తం అవసరమయితే డాక్టర్ ఆశ్రిత గారే రక్తం ఇచ్చి మీ ప్రాణం నిలబెట్టారు.” అని సిస్టర్ చెప్పింది.

నాగరాజు ఆశ్రితను చూడగానే గుర్తుపట్టి వాత్సల్యంతో ఏదో అనబోయాడు.

“చూడండి నాగరాజు గారు మీరు పేషంట్.

నేను డాక్టర్ ను. అంతకు మించి మనమధ్య ఏ విధమైన బంధం గానీ, అనుబంధం గానీ ఏమీలేవు. తెగిపోయిన బంధాలు మళ్ళీ అతుక్కోవు.

నేను రక్తం ఇచ్చి మీ ప్రాణాలను కాపాడానని మీరేవేవో ఊహించుకోవద్దు. ప్రాణాపాయ స్థితిలో నా దగ్గర కొచ్చిన ఎవరికైనా ప్రాణం పోయడం డాక్టర్ గా నా కర్తవ్యం. నా విధి.

మీ స్థితిలో రోడ్డుప్రక్కన అడుక్కునే భిక్షగాడు వచ్చినా నేనీ విధంగానే అతని ప్రాణాలు కాపాడేదాన్ని అని గుర్తుంచుకోండి.”

అని అంటూ అతని బీపీ చెక్ చేయమని సిస్టర్ కు చెప్పి ICU





నుండి హుందాగా బయటకు నడిచింది డాక్టర్ ఆశ్రిత.

డోర్ దగ్గర నిలబడి ఆతృతగా చూస్తున్న రాధిక నీళ్ళు నిండిన కళ్ళతో చూస్తూ చేతులు జోడించి నమస్కారం చేసింది. రాధిక భుజం మీద చెయ్యి వేసి"కంగారు పడవలసిన అవసరం లేదు. అంతా బాగానే వుంది. రేపటికల్లా రూంకు షిఫ్ట్ చేస్తారు. వారం రోజుల్లో ఇంటికి తీసుకెళ్లవచ్చు. భయపడాల్సిన అవసరం ఏమీ లేదు." అంటూ ధైర్యం చెప్పింది.

రెండు అడుగులు ముందుకు వేసి వెనక్కు తిరిగి రాధిక ముఖంలోకి చూస్తూ "నీ ఎంసెట్ రిజల్ట్స్ వచ్చాక నన్ను కలవటం మరచిపోవద్దు." అని తన రూంకు వెళ్ళింది డాక్టర్ ఆశ్రిత.

★★★









"సుమతి సాహితి సుమాలు " అనే నూతన ప్రక్రియను ప్రారంభిస్తున్నాము
ఇందులో 4నుండి 6 వరసలు ఉంటాయి
మొత్తం 12 నుండి 24 పదాలు ఉండాలి
,కవితతో ఒక కథ చెప్పాలి అంటే నిగూఢార్థం కలిగి ఉండాలి. ప్రతి కవిత గుండెల్ని కదిలించాలి

ఆమె తిరిగి వస్తానంది
చెట్టూ,నేనూ ఎదురు చూపులు
నేను చెట్టున్న మట్టి లోకి పోయాను
చెట్టు ఇంకా చూస్తోంది !
మూలా వీరేశ్వర రావు

కొడుకు ఏడుస్తున్నా వినకుండా
చదువులకోసం ఖరీదయిన హాస్టల్లో వుంచి
చదివించాడు తండ్రి ...
కొడుకు ప్రయోజకుడై విమానమెక్కి విదేశాల కెళ్ళాడు.
ఒంటరి తండ్రిని ఖరీదైన ఆశ్రమంలో వుంచి
తీర్చుకున్నాడగా పితృ ఋణం ఆ సుపుత్రుడు...
పారుపల్లి అజయ్ కుమార్

గాలి పరుగు తీస్తుంది
జాలి మరుగు పెడ్తుంది
ప్రాణం రూపం శ్వాస
ధ్యానం శాపం ఘోష
బి వి డి ప్రసాదరావు





# రామాయణ కథ



**ఆచార్య ఇరపని మాధవి**

ఆదికావ్యమైన రామాయణాన్ని వాల్మీక రచించగా దాని గొప్పతనం కారణంగా అనేకమంది కవులు నాటి నుంచి నేటి వరకు రామాయణాన్ని తమదైన శైలిలో రచిస్తూనే ఉన్నారు. అందుకే తెలుగు సాహిత్యంలో ఇతర రామాయణాలు వందల సంఖ్యలో వచ్చాయి. ఈ రామాయణ కథని భారతంలో కూడా ప్రస్తావించడం రామాయణం యొక్క విశిష్టతను తెలియజేస్తుంది. సైంధవుడి వలన ద్రౌపది పరాభవించబడినప్పుడు ధర్మరాజు మార్కండేయ మహర్షిని "మాలాగా ఇంత క్రితం ఎవరైనా అవమానించబడ్డారా, మాలాగా శోకసముద్రంలో మునిగినటువంటివారు ఏ కాలంలో అయినా ఉన్నారా" అని అడిగినప్పుడు మార్కండేయ మహర్షి సీతారాముల కథను ధర్మరాజుకు వివరిస్తాడు.

# మన పురాణాలు



ఇక్ష్వాకు వంశంలో ప్రసిద్ధుడైన అజమహారాజు కొడుకు దశరథుడు. అతడికి ముగ్గురు భార్యలు. కౌసల్యకు రాముడు, కైకేయికి భరతుడు,సుమిత్రకు లక్ష్మణ శత్రుఘ్నులు జన్మించారు. రాముడు విదేహ రాజైన జనకుడి కూతురు సీతను వివాహమాడాడు.

బ్రహ్మ మానస పుత్రుడైన పులస్త్యుడికి వైశ్రవణుడు పుత్రుడు. అతడు బ్రహ్మను గూర్చి తపస్సు చేసి నలకూబరుడు అనే కొడుకుని, లోకపాలకత్వం,ధనేశ్వరత్వం, లంకా నగరం, శంకరుడితో స్నేహం అనే వరాలను పొందాడు. అతడి మహిమను చూసి తండ్రి అయిన పులస్త్యుడు

అసూయపడి, తన శరీరం నుండి విశ్రవసుడిని సృష్టించి వైశ్రవణుడికి కీడు చేయమని ఆజ్ఞాపించాడు. ఆ సంగతి తెలిసి వైశ్రవణుడు విశ్రవసుడి దగ్గరకువెళ్ళి, అతడిని ప్రసన్నుడిని చేసికొని నృత్త గీత విద్యా విశారదలయిన ముగ్గురు రాక్షస స్త్రీలను అతడికి పరిచారికలుగా ఇచ్చాడు. వారు పుష్పోత్కట, మాలిని,పాక(బుక్) అనేవారు. వారు చేసే సేవలకు ప్రీతి చెంది విశ్రవసుడు వారికి పుత్రదానం చేశాడు. పుష్పోత్కటకు రావణ, కుంభకర్ణులు, మాలినికి విభీషణుడు, పాకకు ఖరుడు, శూర్పణఖ అనే కవల పిల్లలు జన్మించారు. వారు క్రమంగా పెరిగి పెద్దవారయ్యారు. రావణుడు లోకభయంకరుడయ్యాడు. కుంభకర్ణుడు క్రూరుడుగా మారాడు. విభీషణుడు ఉత్తమ చిత్తుడయ్యాడు. ఖరుడు బ్రాహ్మణులను చంపి వారి మాంసం



తినేవాడయ్యాడు. శూర్పణఖ పాప కర్మురాలయింది.

వారందరూ వేద వేదాంగాలు నేర్చుకొని గంధమాదన పర్వతం మీద ఉంటూ వైశ్రవణుడి సంపద తపఃసిద్ధమని తెలిసి మత్సరబుద్ధితో వారు కూడా తపస్సులు చేయ సంకల్పించారు. రావణుడు వాయుభక్షకుడై ఘోర తపస్సు చేశాడు. నియతాహారుడై కుంభకర్ణుడు, ఆకులే భుజిస్తూ విభీషణుడు తపస్సులు చేశారు. ఖరశూర్పణఖలు వారికి సపర్యలు చేశారు. వేయి సంవత్సరాలు గడిచాయి. రావణుడు తన పదితలలలో ఒకదాన్ని ఖండించి అగ్నిలో వేల్చాడు. అట్లాగే వేయి సంవత్సరాలకు ఒక తల చొప్పున ఆహుతి చేస్తూ వచ్చాడు. పదవ తలను త్రెంచుకొనే సమయంలో బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు. సమస్త దేవతలు, పితృగణాలు, రాక్షసులు, సర్పాలు, గంధర్వులు, రక్షోగణాలు, విద్యాధర యక్ష జాతులు తననేమీ చేయలేనట్లు, కామరూపంతో స్వేచ్ఛగా విహరించగలిగేటట్లు వరాలు కోరాడు. మనుష్యుల వల్ల తప్ప ఇతరుల వలన నీకు ప్రాణభయం ఉండదని బ్రహ్మ వరం ఇచ్చాడు. కుంభకర్ణుడు గాఢమైన నిద్రను కోరాడు. దాన్ని బ్రహ్మ ప్రసాదించాడు. విభీషణుడు ఆపదల సమయంలో కూడా తన మనస్సు పాపచింతలకు లోనుకాకుండా ధర్మబద్ధమై



ఉండాలనీ, బ్రహ్మాస్త్రాన్ని ప్రసాదించాలని కోరాడు. రాక్షసుడైనా విభీషణుడు ధర్మ బుద్ధి కలవాడని తెలిసి అతడు అడిగిన వరాలిచ్చి అమరత్వాన్ని ప్రసాదించాడు.

రావణుడు వరగర్వంతో వైశ్రవణుడిపై దండెత్తాడు. వైశ్రవణుడు భయపడి యక్షకింపురుషులతో కలిసి లంకానగరం విడిచి గంధమాదన పర్వతం వైపు పోతూ ఉండగా అతడిని అవమానించి పుష్పకవిమానాన్ని అపహరించాడు. కుబేరుడు కోపించి ఆ విమానం రావణుడి శత్రువుల పాలవుతుందని శపించాడు. రావణుడు రాక్షస రాజ్యానికి రాజుగా పట్టాభిషిక్తుడయ్యాడు. అతడు దేవేంద్రాదులను జయించి, వారి పదవులను ఆక్రమించి జగద్రావణం చేసి, రావణుడని లోకంలో ప్రఖ్యాతి పొందాడు.

దేవతలు రావణుడి ఆగడాలను బ్రహ్మకు నివేదించుకున్నారు. బ్రహ్మ ఆ సమస్యను అంతకు పూర్వమే విష్ణువుతో నివేదించాడు. ఆ దేవదేవుడు మానవాకారంతో అవతరించి ఆ రాక్షసుడిని సమూలంగా నశింపజేస్తానని మాట ఇచ్చాడు. ఇంద్రాది దేవతలు భల్లూక వానర జాతులలో మహావీరులై పుడతారని, భయపడవద్దని బ్రహ్మ దేవతలకు, ఋషులకు నివేదించాడు. వారి ఎదుటనే దుందుభి అనే గంధర్వ యువతిని పిలిచి మంథర అనే పేర కుబ్జ రూపంగా భూలోకంలో పుట్టి తగిన విధంగా దేవకార్యాన్ని నిర్వహించడానికి నియోగించాడు.



# మన పురాణాలు

ఆ తర్వాత దేవతలందరూ తమ తమ అంశలతో మహాకపివీరులను భూమిపై పుట్టించారు.


దశరథ మహారాజు తన కొడుకుల్లో పెద్దవాడైన శ్రీరాముడు అన్ని విధాలా యౌవరాజ్య పట్టాభిషేక యోగ్యుడని నిరూపించి అభిషేకానికి ముహూర్తం నిర్ణయించాడు. ఆ శుభదినం రోజు మంథర ప్రబోధానికి లోనై కైకేయి దశరథ మహారాజును రెండు వరాలు అడిగింది. వాటిలో మొదటి వరంగా యౌవరాజ్య పదవిలో భరతుడికి పట్టాభిషేకం చేయాలని, రెండవ వరంగా రాముడు పద్నాలుగు సంవత్సరాలు అడవిలో గడపాలని కోరింది. ఆ మాటలు విన్న దశరథుడు పిడుగు పడ్డ చెట్టులాగా మూర్ఛితుడై భూమిపై పడ్డాడు. ఆ సంగతి రాముడు తెలుసుకొని తన తండ్రి సత్య ప్రతిజ్ఞుడగు గాక అని తలచి సీతా సమేతంగా అడవికి బయలుదేరాడు. లక్ష్మణుడు వారిని అనుసరించాడు. రాముడు వనానికి వెళ్ళాడు అని తెలిసి దశరథుడు పుత్ర వియోగ దుఃఖంతో రాముడినే స్మరిస్తూ ప్రాణాలు వదిలాడు.

దశరథుడి మరణానంతరం కైకేయి భరతుడిని పిలిపించింది. తండ్రి మరణవార్త వినిపించింది. రాముడు వనానికి వెళ్ళాడని చెప్పింది. అర్హుడైన అతడిని రాజ్యభారాన్ని స్వీకరించమని కోరింది. భరతుడా మాటలు విని కోపశోకాలతో కలత చెందాడు. తల్లి చేసిన ఈ దురంతానికి బాధపడ్డాడు. తల్లిని నిందించాడు. తండ్రికి అపరక్రియలు నిర్వర్తించాడు. వెంటనే మంత్రి సామంత బంధు పౌర వర్గాలతో చిత్రకూట పర్వతానికి వెళ్ళి రాముడిని దర్శించాడు. పితృ మరణ వార్త అన్నలకు తెలియజేశాడు. శ్రీరాముడిని తిరిగి వచ్చి రాజ్యభారాన్ని చేపట్టమని అనేక విధాల ప్రార్థించాడు. రాముడు తమ తండ్రి సత్యవాక్పరిపాలకుడిగా చిరకీర్తి పొందాలంటే తాను అరణ్యవాసం చేయడమే ధర్మమని ప్రబోధించి, భరతుడి కోరికపై తన పాదుకలు అతడికి ఇచ్చి పంపాడు. భరతుడు పాదుకలను నంది గ్రామంలో ఉంచి సేవిస్తూ, రాముడి రాకకై ఎదురుచూశాడు.

రాముడు చిత్రకూటం నుండి శరభంగ మహర్షి వద్దకు వెళ్ళాడు. ఆయన ఆదేశంతో దండకారణ్యంలో ప్రవేశించి గోదావరి తీరంలో పంచవటిలో ఆశ్రమం నిర్మించుకొని ఉన్నాడు. అప్పుడు శూర్పణఖ వారికి అపకారం తలపెట్టరాగా రామలక్ష్మణులు కోపించి దాని ముక్కుచెవులు కోసి అవమానించారు. ఆమె రోదించింది. ఖరదూషణులు పదహారు వేల రాక్షసులతో రామలక్ష్మణులపై దాడి చేశారు. వారిని క్షణకాలంలో చంపి రాముడు దండకారణ్యాన్ని రాక్షసభయం నుండి దూరం చేశాడు.

శూర్పణఖ జరిగినదంతా లంకలోని రావణుడికి నివేదించింది. అతడు వెంటనే గోకర్ణ క్షేత్రానికి వెళ్ళి అక్కడ తపస్సు చేసుకుంటున్న మారీచుడిని చూసి రాముడిని అవమానించడానికి అతడి సహాయాన్ని అర్థించాడు. మారీచుడు రాముడి పరాక్రమాన్ని రావణుడికి నివేదించాడు. అతడితో వైరం కులక్షయ కారకం అని ఎంతగానో చెప్పాడు. ఆ మాటలకు రావణుడు కోపించి మారీచుడిని చంపబోయాడు. అతడి చేతిలో చచ్చేదానికంటే రాముడి చేతిలో మరణించటం ముక్తిదాయకమని భావించి మారీచుడు రావణుడికి సహాయం చేయడానికి అంగీకరించాడు. బంగారు లేడి రూపం దాల్చి మారీచుడు సీతను ప్రలోభ పెట్టాలని, రాముడా లేడిని వెన్నంటి దూర దూరాలకు పోవాలని, అప్పుడు రావణుడు సీతను చెరపట్టాలని వ్యూహం సిద్ధం చేశాడు.

(ఇంకా ఉంది )



# సప్తపదులు










గణపతి
శుభపతి
ప్రధమ పూజ్యుడు దేవతలకు సైతం విఘ్నాధిపతి
రాయవరపు సరస్వతి
చోడవరం, అనకాపల్లి జిల్లా

ఉండ్రాళ్ళు
పందిళ్ళు
వినాయకచవితి అంటేనే మొదలవుతాయి ఊరంతా సందళ్ళు
ఎస్.గిరిజశివకుమారి,గుంటూరు

స్వమతం
పరమతం
గుండె గది దాటనంత వరకూ సర్వసమ్మతం.
వి యస్ శాస్త్రి ఆకెళ్ల ,విజయనగరం.

ఖండనలు
దండనలు
అతిగా విధించకూడదు బాధించే అనవసరమైన నిబంధనలు
పురిమళ్ల సునంద, అర్కెన్సాస్ ,అమెరికా


బోధలు
గాధలు
మనిషి జీవితంలో కనబడని యెన్నో బాధలు
రావెల పురుషోత్తమరావు,అమెరికా

దిగులు
రగులు
గాజాలో చనిపోయిన చిన్నారులకై గుండెలు పగులు
ఫణీంద్ర విన్నకోట, హైదరాబాద్

కొండ!
అండ!!
ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ అందరికీ అండదండ!!!
మన్నవ నాగ లలిత శ్రీదేవి,విజయవాడ

గురువు
పరువు
భవిష్యత్తు ప్రణాలికల మార్గదర్శనానికి ఆయనో కల్పతరువు
ఎస్.గిరిజశివకుమారి,గుంటూరు





# సప్తపదులు

## జీవితసత్యాల ఆవిష్కరణం -సామాజిక బ్రతుకు ఘటనల వ్యాఖ్యానం: సప్తపదులు

ఆత్రాలు

పాత్రాలు

సుందరమైన దృశ్యాలను చూడటానికి కావాలి నేత్రాలు......!!

ఎల్.హృషికేష్(6.వ.తరగతి)శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్, హైద్రాబాద్.

ఉత్తరాయణం

దక్షిణాయణం

ఆరు ఋతువులలోనూ యువత మెచ్చేది ప్రేమాయణం

ఉదండ్రావు రమణబాబు ,నరసన్నపేట

ప్రాయం

అభిప్రాయం –

వయసు మీరిన వారి బ్రతుకు తృణప్రాయం

K సత్యనారాయణ ,విశాఖపట్నం

వాలకము

జాలకము

మోసగాళ్ళకు మనుష్యులలో అమాయకత్వం, అనుభవరాహిత్యాలే కీలకము

అభిషేక్,హైదరాబాద్

తంత్రాలు

మంత్రాలు

చరవాణి మాయాజాలంలో బాలబాలికలు అవుతున్నారు మరయంత్రాలు!

డాక్టర్ శైలజ మామిడాల ,హనుమకొండ.

బాలిక

తూలిక

అవకాశమే ఇస్తే, కాగలదు లోకానికే ఏలిక!

ఎస్.ఆర్.తపస్వి ,చెన్నై

మాయం

కాయం

భౌతికంగా లేకున్నా అవయవదానంతో శాశ్వతం ఖాయం

అచ్యుతుని రాజ్యశ్రీ ,హైదరాబాద్

విందుకో!

పొందుకో!!

జీవితం క్షణభంగురమని తెలిసినా తెలియని ఆరాటమెందుకో!!?

నేమాన సుభాష్ చంద్ర బోస్ విశాఖపట్నం



కవి/కవయిత్రి మిత్రులారా!
మీరూ సప్తపదులు రాయవచ్చు
అందుకోసం
సప్తపదులు వాట్సప్ గ్రూప్ లో
చేరేందుకు గ్రూప్ అడ్మిన్
శ్రీ జి.వి.నరసింహమూర్తి(శాంతమూర్తి)
97048 67867
నెంబర్ ను సంప్రదించండి





## కొత్త సీరియల్



సీరియల్

# నయన



**శ్రీ విజయ దుర్గ**

సుభాన్ ఒక మధ్య తరగతి యువకుడు. కష్టం తెలిసిన వ్యక్తి కష్టపడి చదువుతూనే తండ్రి పళ్ళ దుకాణంలో సాయం చేసేవాడు. రోజూ సాయంత్రం తన కాలేజ్ అయిపోయిన వెంటనే తండ్రి అబ్దుల్లా దుకాణానికి వెళ్లి రాత్రి వరకూ తనే వ్యాపారం చూసుకునేవాడు. అలా తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ తల్లి లేని తన చెల్లి జిజియాని తల్లిలా చూసుకుంటూ ఉన్నాడు.

సుభాన్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఆరడుగుల ఎత్తు మనిషి. ఎత్తుకు తగ్గ బరువు వయసులో వచ్చిన అందం. ముస్లిం యువకుడు అయిన కారణంగా తన కళ్ళకు నల్లని కాటుక ఆ ముఖానికి మరింత అందాన్ని తీసుకొచ్చింది.

తండ్రి దుకాణంలో బరువులని ఎత్తడం మోయడం మూలాన సహజంగానే ఒంపు తిరిగిన కండలతో చూడగానే ఎవరినైనా ఆకర్షించే విధంగా ఉంటాడు. రోజూ సాయంత్రం కాలేజ్ అయ్యాక దుకాణంలో కూర్చుని వ్యాపారం చూస్తూ తండ్రికి విశ్రాంతి ఇచ్చి ఇంట్లో ఒంటరిగా ఉన్న తన చెల్లికి తోడుగా పంపేవాడు.



# కొత్త సీరియల్

ఆ పక్క వీధిలోనే ఉండే ఆచారి రోజూ సుభాన్ దుకాణం లోనే పళ్ళని కొనుక్కుని వెళ్తూ ఉండే వారు.

అలా ఆచారి గారికి సుభాన్ కి మంచి పరిచయం ఏర్పడింది.

చదువుకునే వయసులోనే అబ్బాయి కష్టపడే తత్వం చూసి సుభాన్ అంటే మంచి అభిప్రాయం ఏర్పడింది. రామాచారి గారికి.

రామాచారి సత్ బ్రాహ్మణుడు. ఆచార వ్యవహారాలకు విలువని ఇస్తారు. ఎంతో నిష్ఠగా బ్రాహ్మణ క్రియలు పాటిస్తూ పైకి ఆధునికంగా వ్యవహిస్తుంటారు.

రామాచారి భార్య జయంతి. కూతురు నయనతో కలిసి ఎంతో సంతోషంగా గడుపుతున్నారు.

నయన డిగ్రీ ఫైనల్ ఇయర్ ఉమెన్స్ కాలేజీలో చదువుతుంది.

సత్ బ్రాహ్మణ కుటుంబం వలన ఆచారి సాంప్రదాయాలను పాటిస్తూ కూతురు కూడా అవే పాటించాలి అని కఠినమైన నియమాలను ఆమెకి విధించారు.

నయన తండ్రి మాటకు గౌరవించి ఈ కాలంలో ఎవరూ అలా ఉండకపోయినా తను వాటిని పాటిస్తూ తలవంచుకుని కాలేజీకి వెళ్లి తిరిగి కాలేజ్ నుంచి ఇంటికి వచ్చేది.

కన్నెత్తి ఎవరిని చూసేది కాదు.

కూతురికి చిన్నతనంలో కొద్దిగా స్వేచ్ఛను ఇచ్చినా...



కూతురు వయసుకు వచ్చాక కూతురి అందానికి ఎవరైనా ఆకర్షితులై తనని ప్రేమలోకి దించి తన సంఘంలో తనని తలెత్తు కోకుండా చేస్తారేమోననే

భయంతో అమ్మాయి వయసు కి వచ్చినప్పటి నుంచీ తాను బయటకు వెళ్లేటప్పుడు తన మొహాన్ని పూర్తిగా కప్పుకుని వెళ్లే లాగా ఒక ప్రత్యేకమైన ముసుగుని తయారు చేశారు.

జయంతికి కూతురు విషయంలో భర్త చేస్తున్నది ఎంతో బాధ అనిపించినా భర్తని ఎదిరించే ధైర్యం లేక పొరపాటున అతను అనుకున్నదే నిజమయ్యి, ఎవరైనా పరాయి వ్యక్తి ప్రేమలో కూతురు పడిపోతే తమ సంఘంలో తలెత్తుకోలేము. అని భర్త మాటకి ఎదురు చెప్పలేదు.

నయన తండ్రి మాటలకి కాదనలేక తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలాగా తండ్రి ప్రవర్తించినా తప్పక తండ్రి చెప్పిన విధంగా మసులుకుంది.

నయన స్నేహితులు నయన పరిస్థితికి జాలిపడి నయన తండ్రిని చాలా మూర్ఖుడు అని తిట్టుకునేవారు.

ఇంత బాధను అవమానాన్ని భరించే బదులు నువ్వు చదువు మానేసి ఇంట్లోనే ఉండొచ్చు కదా అని సలహాను కూడా ఇచ్చారు.

నయన వారికి చిన్న నవ్వుతూ...

"ఈ చదువు కూడా మా నాన్న కోసమే నేను చదువుతుంట. ఎందుకంటే వారి సంఘంలో ఆయన ఒక్కగానొక్క కూతురిని కూడా చదివించుకోలేదు. అని చిన్నతనం రాకూడదు అని చదివిస్తున్నారు. అయినా ఈ డిగ్రీ అయిపోయింది. అంటే మా కులంలోనే ఎవరో ఒక వ్యక్తిని చూసి నన్ను వాళ్ళ చేతిలో పెట్టేస్తారు. అంత వరకూ నాకు ఈ అజ్ఞాత బ్రతుకు తప్పదు" అని కించిత్ బాధ గొంతులో ధ్వనించేలాగా చెప్పింది.

నయన మాటలకి తన స్నేహితులంతా నయన వైపు జాలిగా చూశారు.

నయనకు అది అంతా అలవాటే అవడంతో పెద్దగా పట్టించుకోలేదు.

రోజూ తన స్నేహితులతో కలిసి బస్ దిగి బస్టాప్ నుంచి తన ఇంటికి నడుచుకుని వెళ్లే క్రమంలో సుభాన్ పళ్ళ దుకాణం వైపు చూస్తూ వెళ్ళేది నయన.

★★★

ఎంత కట్టుబాట్లలో పెరిగినా వయసుకు వచ్చిన ఆడ పిల్ల మనసు ఎన్నో కోరుకుంటుంది. మనిషికి కట్టుబాట్లు విధించగలం కానీ మనసుకు విధించలేం.

మనిషి అస్తిత్వాన్ని అణిచే కొద్దీ పైపైకి రావాలని చూస్తుంది.

అలా నయన తనకు తెలియకుండానే, రోజూ దుకాణంలో ఉండే సుభాన్ ని చూస్తూ అందమైన సుభాన్ కనులకు ఆకర్షితురాలు అయ్యింది.

తెలియకుండానే ప్రతి రోజూ

# కొత్త సీరియల్



తనని చూడడం అలవాటుగా మారిపోయింది. అలా రోజులు గడిచాయి.

రోజూ సుభాన్ తో పాటు పళ్ళ దుకాణంలోనే ఉండే కుర్రాడు రాఘవ కాలేజ్ అమ్మాయిలు వెళుతున్న సమయంలో ప్రతి రోజూ ఒక అమ్మాయి షాపు వైపు చూడడం గమనించాడు.

మొదటిలో ఆ అమ్మాయి తననే చూస్తుంది. అని తెగ మురిసిపోయి ఆ అమ్మాయి వచ్చే సమయానికి నీట్ గా తల దువ్వుకోవడం తన బట్టల్ని సరిచేసుకోవడం చేస్తూ ఆ అమ్మాయిని చూసేవాడు.


అలా చూడగా చూడగా ఆ అమ్మాయి చూపు ఎక్కడ ఉంటుందా అని చూసే సరికి క్యాష్ కౌంటర్లో కూర్చున్న సుభాన్ వైపే ఆ అమ్మాయి చూస్తుంది. అని తెలుసుకుని మనసులోనే రగిలిపోయాడు.

సుభాన్ ఇవేమీ గమనించకుండా తన పని తాను చేసుకుంటూ షాపులోనే వీలు చిక్కిన సమయంలో తన చదువు చదువుకుంటూ ఉండేవాడు.

అలా ఒక రోజు ఆచారి గారికి ఆరోగ్యం బాగుండకపోవడంతో,

నయనతో తండ్రికి కావలసిన పండ్లను కొనుక్కు రమ్మని నయన తల్లి జయంతి కొట్టు ఎక్కడో చెప్పి మరీ పంపించింది.

ఎందుకంటే ఆచారి గారికి ఆ దుకాణంలోనే గురి. వాళ్లు అయితేనే తక్కువ ధరకి మంచి



నాణ్యమైన పళ్ళను ఇస్తారు. అని అతని నమ్మకం. ఆ బజారులో వారి నమ్మకం.

అలా మొదటి సారి సుభాన్ కి నయన ఎదురుపడింది.

కాలేజీకి ఇంటికి తప్ప వేరే ఎక్కడికీ ఎప్పుడూ వెళ్ళింది లేదు.

ఇప్పుడు కొత్తగా తల్లి పళ్ళ దుకాణానికి వెళ్ళమనడంతో తనకి ఏది ఎలా కొనాలి అనేది కూడా తెలియదు. ఎలా? అనుకుంది.

కాకపోతే అలవాటు అయిన షాపు మూలాన ఆచారి పేరు చెబితే ఆయనకి రోజూ ఇచ్చే పళ్ళ బుట్టను చేతికి ఇస్తారని చెప్పడంతో. నయన ఎప్పటిలాగే తన ముసుగుని వేసుకుని సుభాన్ షాప్ కి బయలుదేరింది.

సుభాన్ అప్పటికి కస్టమర్లు ఎవరూ లేకపోవడంతో తన బుక్ ఓపెన్ చేసుకుని చదువుకుంటున్నాడు.

తల్లి చెప్పిన గుర్తులతో తను వెళ్లాల్సిన షాపుకి చేరుకోవడంతో అది సుభాన్ షాప్ అవ్వడంతో నయన గుండె వేగంగా కొట్టుకోవడం మొదలైంది.

తను రోజూ ఎవరినైతే ఆరాధిస్తూ చూస్తుందో ఆ వ్యక్తికి మొదటి సారిగా తను ఎదురు కాబోతుంది. మాట్లాడబోతుంది. అని తలుచుకుని మనసు ఎంతో భావోద్వేగానికి గురి అయ్యింది.

భయంగా తన చేతులను నలుపుకుంటూ షాపులోకి వచ్చి, గొంతుసవరించుకుని బలవంతంగా గొంతు పెగుల్చుకుని,

"రామాచారి పళ్ళు ఇవ్వండి" అని అడిగింది.

బుక్ లో తల దూర్చి ఎంతో ఇంట్రెస్ట్ గా చదువుకుంటున్న సుభాన్ కి తీయని గొంతు తన చెవికి చేరే సరికి కళ్ళు ఎత్తి తన ఎదురుగుండా ముసుగులో ఉన్న నయనను మొదటిసారి చూశాడు.

ఇద్దరి చూపూ కలుసుకోవడంతో నయన గుండె జారినట్టు అయ్యింది.

సుభాన్ కి కూడా ముఖం అంతా కవర్ చేసుకుని కళ్ళు మాత్రమే కనిపిస్తున్న నయన కన్నులు తనని ఎంతగానో ఆకర్షించాయి.

రామాచారి పేరు చెప్పగానే ఆ షాప్ లో ఉన్న అబ్బాయి రాఘవ. అక్కడ ఉన్న బుట్టని తీసుకు వచ్చి నయన చేతికి ఇచ్చాడు.

నయన అదేమీ పట్టించుకోకుండా సుభాన్ కళ్ళల్లోకి రెప్ప వేయకుండా చూస్తూ ఉండడంతో,

రాఘవకి నయన పైన సుభాన్ పైన విపరీతమైన కోపం పెరిగింది. అది ఎందుకు అనేది కూడా తనకి తెలియలేదు.

ఎంతకీ పళ్ళ బుట్టను నయన అందుకోక పోయేసరికి సుభాన్ కి నయనకి మధ్యలో ఉన్న టేబుల్ పైన ఆ బుట్టను శబ్దం చేస్తూ పెట్టాడు.



# కొత్త సీరియల్

ఇద్దరి చూపుల సంగమానికి అంతరాయం కలిగించడం మూలాన ఒక్క క్షణం ఇద్దరూ తడబడి చూపు తిప్పుకున్నారు.

నయన ఆ పళ్ల బుట్టను తీసుకుని డబ్బులు అక్కడ టేబుల్ పై పెట్టి వెళ్లిపోయింది.

సుభాన్ వెళుతున్న నయననే చూస్తూ రాఘవతో,

“ఒరేయ్! రాఘవ! ఎవరు రా ఈ అమ్మాయి? ఎప్పుడూ చూడలేదు. మా వాళ్లు లాగే ఉన్నారు? అన్నాడు.

రాఘవ్ తనకి ఛాన్స్ దొరికినట్టుగా...

“అవును. భయ్యా! మీ వాళ్లే” అన్నాడు.

“ఆ అమ్మాయి కళ్ళు భలే అందంగా ఉన్నాయి. ఆ కళ్ళు నా కళ్ళల్లో అలా నిలిచిపోయాయి అనుకో, ఆ అమ్మాయి ఎవరో తెలుసుకోవాలి రా” అన్నాడు.

రాఘవ్ లోలోపలే తన పని సులువైనందుకు ఆనందిస్తూ...

“అలాగే తప్పకుండా భయ్యా! నేనున్నానుగా నీకోసం నేను తెలుసుకుంటాను. అయినా ఏంటి భయ్యా! ఎప్పుడూ చదువు తప్ప వేరే ఏది పట్టించుకోవు. నువ్వు కొత్తగా అమ్మాయి గురించి అడుగుతున్నావు?” అన్నాడు.

సుభాన్ చిన్నగా నవ్వుతూ...



“ఇప్పుడు కూడా చదివే ముఖ్యం రా! కానీ ఒక్కో సమయంలో మనకి ఒక్కోటి కావాలి అనిపిస్తుంది. అలానే ఈ అమ్మాయిని చూడగానే నా మనసుకి బాగా నచ్చింది. ఆ కళ్ళతోనే నన్ను కట్టిపడేసింది. ఆ అమ్మాయి ఎలా ఉన్నా కూడా ఆ కళ్ళను చూస్తూ బతికేయొచ్చు తెలుసా!” అంటూ నయన కళ్ళను తలుచుకుంటూ ఎంతో మెస్మరైజింగ్ గా రాఘవతో అన్నాడు.

సుభాన్ నయన అందాన్ని పొగుడుతూ ఉండే సరికి చాలా కోపం అనిపించింది. కానీ, మనసులో

‘ఎంత పొగడుకున్నా ఈ జన్మకి నయన నీకు దక్కదు. వాళ్ళ నాన్న చాలా మూర్ఖుడు. కన్న కూతురి కంటే తనకి తన ఆచార సాంప్రదాయాలే ముఖ్యం. అందుకోసం ఏమైనా చేస్తాడు.’ అని చిన్నగా నవ్వుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

నయన వెళ్లిపోయిన తర్వాత సుభాన్ కి చదువు మీద ధ్యాస పోలేదు. కళ్ళు మూసినా తెరిచినా తన కళ్ళ ముందు నయన నయనాలే కనిపిస్తూ ఉన్నాయి.

తను మరలా తన షాప్ కి ఎప్పుడు వస్తుందా తనని ఫాలో అయ్యి తను ఎవరో తెలుసుకోవాలని అనుకున్నాడు.

రెండు రోజులకే ఆచారి ఆరోగ్యం కుదురుపడడంతో ఆయన పనులు ఆయన చేసుకుంటూ ఆ తర్వాత నుంచి పళ్ళ దుకాణానికి ఆయనే వచ్చేవారు.

సుభాన్ ఆచారి గారితో ఉన్న పరిచయంతో ఆ రోజు ఆయన పంపించిన ఆ ముస్లిం అమ్మాయి ఎవరో అని అడగాలని చాలా సార్లు అనుకున్నాడు.

కానీ, ఒక వయసులో ఉన్న అబ్బాయి వయసులో ఉన్న అమ్మాయి గురించి అడిగితే తప్పుగా అనుకుంటారేమోనని నోటి వరకూ వచ్చిన మాటను పూర్తి చేయకుండా మామూలుగా పలకరించి పంపించేవాడు.

రాఘవ ఒక కంట సుభాన్ ని కనిపెడుతూనే ఉన్నాడు.

రోజూ సాయంత్రం కాలేజ్ నుంచి ఇంటికి వెళ్లే సమయంలో నయన సుభాన్ ని చూడనివ్వకుండా సరిగ్గా ఆ సమయానికి ఏదో ఒక పని ఉన్నట్టుగా తనని షాపు లోపలికి పిలిపించి. అది ఇది అని అంటూ సమయాన్ని వృధా చేసేవాడు.

రోజూ చూసే సుభాన్ తనకి కనిపించక పోయే సరికి నయనకు చిన్న దిగులుగా అనిపించింది. తను కొట్టుకి రావడం మానేశాడు అనుకుంది.

రోజూ చూడడంతో సుభాన్ గురించి ఎక్కువగా ఆలోచన చేసేది కాదు. కానీ ఇప్పుడు తనని చూడకపోవడంతో ఇంటికి వచ్చిన తర్వాత కూడా మనసంతా సుభాన్ గురించే ఆలోచించేది.

తనని చూడాలి అని మనసు పరితపించేది. తన ప్రమేయం లేకుండానే సుభాన్ పై ఇష్టాన్ని ప్రేమను పెంచుకుంది.

# కొత్త సీరియల్



రోజూ సంధ్యా వందనం అయిన తర్వాత తన పనిలో సహాయం చేసే కూతురు తన దగ్గరకు రాకుండా తన గదిలోనే ఉండిపోవడంతో, రామాచారి కోపంగా...

"నయన!" అని గట్టిగా అరిచారు.

సుభాన్ ఆలోచనలతో లోకాన్ని మరిచి ఉన్న నయన తండ్రి పిలుపుతో ఉలిక్కిపడి,

"వస్తున్నా నాన్న గారు!" అంటూ పరుగున హాల్ లోకి వచ్చింది.

కూతురిని ఒకసారి ఎగాదిగా చూసి, తన ముఖంలోని తడబాటును చల్లని సాయంత్రంలో తన ముఖానికి పట్టిన చమటను చూసి,

"గదిలో ఒక్క దానివే ఈ సమయంలో ఏం చేస్తున్నావు నేను ఒంటరిగా గదిలో ఉండకూడదు" అని చెప్పాను కదా అని గంభీరంగా అన్నారు.

తండ్రి మాటలోని గంభీరతకు అసలే భయస్తురాలు అయిన నయన వణికిపోతూ...

"తప్పైపోయింది నాన్నక్షమించండి పుస్తకం చదువుకుంటూ ఉండిపోయాను" అని చెప్పింది.

"ఇదేమి కొత్త అలవాటు. నీ గదిలో ఉండి పుస్తకం చదవడం? పూజ గది ముందు కూర్చునే కదా నిన్ను ఎప్పుడూ చదువుకోమని చెబుతాను. అనవసరంగా కొత్త కొత్త అలవాట్లను అలవాటు చేసుకోకు" అని హెచ్చరించి తన పద్దు పుస్తకాలను నయన చేతికిచ్చి గుడి లెక్కలు సరిగా చూడమని చెప్పారు.

జయంతి వంట గదిలో నుంచే కూతురిని చూస్తూ...

'భర్తలో మార్పు రాదా!' అని అనుకుంటూ తన పని తాను చేసుకుంది.

రామాచారి తన పని చేసుకుంటూనే, కూతురు శ్రద్ధగా పనిచేయగలుగుతుందా లేదా అని గమనిస్తూ ఉన్నారు.

ఆయన ఉద్దేశంలో చేసే పనిలో ఏమాత్రం ఏకాగ్రత తగ్గినా మనసు వేరే ఆలోచనల వైపు మళ్ళింది అని అర్థం.

తండ్రి గురించి తెలిసినదై సుభాన్ గురించిన ఆలోచనలను కట్టి పెట్టి శ్రద్ధగా లెక్కలన్నీ సరి చేసి తండ్రికి ఇచ్చింది.

తండ్రి మెచ్చుకోలుగా కూతురు వైపు చూసి,

"వెళ్లి వంట గదిలో మీ అమ్మకు సహాయం చెయ్యి" అని పంపించారు.

నయనకు తండ్రి ప్రవర్తన ఎంతో బాధగా అనిపించింది. తను చిన్న పిల్లగా ఉన్నప్పుడు తనని ఎంతో ప్రేమగా చూసుకునేవారు. కానీ, తను వయసుకి ఎప్పుడైతే వచ్చిందో అప్పటి నుంచీ తనకి కట్టుబాట్లు పెరిగాయి. తన ఇంట్లో కూడా తను జైల్లో ఉన్నట్టుగా అనిపించేది.

తల్లిని ఎన్నో సార్లు తండ్రి ఎందుకు అలా ప్రవర్తిస్తున్నాడని అడగాలనుకునేది. కానీ తల్లితో మాట్లాడడానికి కూడా భయమనిపించి మాట్లాడకుండా ఉండిపోయేది.

మనసులోనే కృంగిపోతూ అలానే గడుపుతూ వచ్చింది.

ఆ అభద్రతా భావంతోనే తనకి తెలియకుండానే సుభాన్ కి ఆకర్షితురాలై తన మనసంతా నింపేసుకుంది.

తల్లికి వంట గదిలో సాయం చేసి తన పుస్తకాలను తీసుకుని దేవుడి మందిరం ముందు కూర్చుని చదువుకుంది.

కూతురు తన చెప్పినట్టుగానే అన్నీ పాటిస్తూ ఉండే సరికి, రామాచారి తృప్తిగా తన పడక కుర్చీలో కూర్చుని చిన్నగా తనలో తనే వేదాలను వల్లే వేస్తూ ఉండిపోయారు.


★★★

అలా రోజులు గడుస్తున్నాయి.

సుభాన్ కి నయన మళ్ళీ ఎదురు పడలేదు. తను ఎవరో తెలుసుకుందాము. అంటే తన రూపు రేఖలు కూడా తెలియదు.

రాఘవ సుభాన్ ని గమనిస్తూనే ఆ అమ్మాయి ఎవరు అనేది. తనకి తెలియనివ్వలేదు.

సుభాన్ వాళ్ళ కాలేజీలో కల్చరల్ మీట్ అరేంజ్ చేశారు.





# కొత్త సీరియల్

ఆ కల్చర్ మీట్ కి ఆ సిటీలో మిగిలిన కాలేజ్ వాళ్ళందరూ కూడా అటెండ్ అయ్యారు.

సుభాన్ ఆ కల్చరర్ ఫెస్ట్ నిర్వహించే బాధ్యత అంతా తీసుకున్నాడు.

తన స్నేహితులలో చురుకుగా ఉండే వాళ్లను సెలెక్ట్ చేసి, వేరే కాలేజ్ నుంచి వచ్చే వాళ్ళకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారికి అన్ని సౌకర్యాలు ఉండేలానా చూసుకోమని కాలేజీకి ఎటువంటి చెడ్డ పేరు రాకుండా ఉండాలి అని చెప్పాడు.

కాలేజ్ ఫెస్ట్ లో పాల్గొనే వాళ్ళందరూ సుభాన్ చదివే ఇంజనీరింగ్ కాలేజీకి చేరుకున్నారు.

ఆ రోజు ఉదయం నుంచే ఫెస్ట్ కార్యక్రమాలు మొదలయ్యాయి. ప్రతి కాలేజీ నుంచి ఒక్కొక్కరుగా ఒక్కొక్క అంశంగా వారి టాలెంట్ ని చూపిస్తూ అందరినీ ఉత్సాహపరిచారు.

ఫెస్ట్ లో భాగంగా నయన చదివే కాలేజ్ నుంచి నయనను కూడా వాళ్ళ లెక్చరర్ బలవంతం చేయడంతో తప్పక కల్చరల్ ఫెస్ట్ కి వచ్చింది.

తనకి సంగీతం మీద పట్టు ఉండడంతో వాళ్ల కాలేజీ తరపున పాటల పోటీలో పాల్గొంది.

చక్కని అనార్కలి మోడల్ పంజాబీ డ్రెస్ వేసుకుని ఆ రంగుకు తగ్గట్టే ముఖానికి ముసుగు తెర ధరించి స్టేజి మీదకి వచ్చింది.



ఆడియన్స్ గా కూర్చున్న స్టూడెంట్స్ అందరూ గోల చేస్తూ మాస్క్ తీయాలి మాస్క్ తీయాలని అని చాలా ఇబ్బంది పెట్టారు.

కానీ నయన మాస్క్ తీయకుండా అలానే మైక్ పట్టుకుని స్టేజ్ కి ఒక పక్కన నిలబడి ఉండిపోయింది.

ఫెస్ట్ కార్యక్రమాలు బయట ఉండి చూసుకుంటున్న సుభాన్ కి ఆడిటోరియంలో నుంచి గోల వినిపించే సరికి అక్కడికి చేరుకుని స్టేజ్ పైకి వచ్చి అందరినీ సమాధానపరిచి, స్టేజ్ పైన నిలబడి ఉన్న నయనను గమనించకుండా వేరే వైపుగా వెళ్లిపోయాడు.

సుభాన్ వెళ్ళిపోగానే నయన స్టేజ్ మధ్యకి వచ్చి నిలబడి ఒకసారి కళ్ళు మూసుకుని తెరిచి,

నా మనసు దోచిన శ్యామ సుందరా!

నా కనులు వేచెను నీకోసం నా

మనసు కోరుకున్నది నిన్నే

కలలోనైనా నిను కలువలేను

ఇలలో చూస్తూ బ్రతకలేను ఈ

జన్మకి ఈ రాధ నిను చేరలేదు

మరు జన్మలో కలిసే వరమీయరా!

అంటూ ఎంతో హృద్యంగా పాటను పాడింది.

బయట వైపు అరేంజ్ చేసిన స్పీకర్ నుండి ఎంతో శ్రావ్యంగా వినపడిన తీయనైన గొంతు,

'తాను అంతకు ముందు ఎక్కడ విన్నాను? అది ఎవరు?" అని తెలుసుకోవాలని పరుగున ఆడిటోరియం దగ్గరికి పరుగున వచ్చాడు సుభాన్.

సరిగ్గా అదే సమయంలో ప్రిన్సిపల్ సుభాన్ కి ఎదురు వచ్చి తన చేతుల్లో ఉన్న ప్రోగ్రామ్స్ లిస్ట్ ని వెరి ఫై చేస్తూ...

"శభాష్! సుభాన్! ఇంత వరకూ ఎటువంటి ప్రాబ్లం లేకుండా ప్రోగ్రామ్ ని నడిపించావు. ఈవినింగ్ వరకూ కూడా ఇదే విధంగా మెయింటైన్ చెయ్యి" అని మెచ్చుకుని వెళ్లిపోయాడు.

ప్రిన్సిపల్ సుభాన్ ని వదిలే సమయానికి నయన స్టేజ్ పై పాట పాడి పక్కకి వెళ్లిపోయింది.

సుభాన్ ఆడిటోరియం అంతా పిచ్చివాడిలా ఆ పాట పాడిన అమ్మాయి కోసం చూశాడు.

ఎవరిని అడిగినా కూడా...

"ఆ అమ్మాయి ముఖం కనిపించకుండా పరదా వేసుకుంది. అలా అని ముస్లిం అమ్మాయిలు వేసుకునే బురఖా కాదు" అని చెప్పారు.

సుభాన్ తను ఆ రోజు చూసిన అమ్మాయి కూడా బురఖా కాకుండా కేవలం ముఖానికి మాత్రమే కప్పి ఉండేలాంటి పరదాని వేసుకుని ఉండడంతో తనే ఆ అమ్మాయి



# కొత్త సీరియల్

అని అనుకుని కాలేజ్ అంతా ప్రతి అమ్మాయిని చూస్తూ వెతికాడు.

నయిన తన పర్ఫామెన్స్ అయిపోవడంతో ఎక్కువ సమయం కాలేజీలో ఉంటే మరల తండ్రి కోప్పడతాడు. అని తన ఫ్రెండ్స్ కి చెప్పి కాలేజ్ నుంచి బయటికి వచ్చి ఇంటికి బయలుదేరి వెళ్లిపోయింది.

ఆటో దిగిన నయన రోజులాగానే సుభాన్ పళ్ళ దుకాణం వైపు చూసింది. కానీ, సుభాన్ అక్కడ లేకపోయే సరికి దిగులు మొహంతో ముందుకు వెళ్లిపోయింది.

షాప్ లోనే ఉండి నయన ఒక్కతే రావడం గమనించిన రాఘవ. షాపులో కూడా ఎవరూ ఉండకపోయే సరికి, పక్క షాప్ అతనికి,

"భయ్యా! ఐదు నిమిషాల్లో వస్తాను. చూస్తూ ఉండు" అని పరుగున షాపు నుంచి బయటకు వచ్చి నయన వెనకాల వెళ్లి వీధి మలుపు తిరుగుతుండగా... అక్కడ ఎవరూ ఉండరని గమనించి నయనకు అడ్డుగా నిలబడ్డాడు.

హఠాత్తుగా! తన దారికి అడ్డు నిలిచిన వ్యక్తిని చూసి అతనిని తప్పించుకుని పక్కకు వెళ్లాలని చూసింది.

కానీ, రాఘవ నయన ఎటు వెళితే అటు తనకి అడ్డం వస్తూ నయన వైపు చూసి పెదవి కొరుక్కుంటూ...

"ఎప్పుడూ అతన్నే చూస్తే నీకు బోర్ గా అనిపించడం లేదా! నేను కూడా అక్కడే ఉన్నానుగా కాస్త నన్ను కూడా చూస్తూ ఉండు" అన్నాడు.

రాఘవ అన్న మాటతో నయనకి భయంతో గుండెజారినట్టు అయ్యింది.

'అంటే, తను రోజూ ఆ షాప్ అబ్బాయిని చూసే విషయం ఇతనికి తెలుసా!' అని భయపడి పోయింది.

రాఘవ షాక్ లో బొమ్మలా నిలబడిపోయిన నయనకు దగ్గరగా వచ్చి నిలబడి,

"ఏంటి షాక్ అయ్యావా? నాకు ఎలా తెలిసిందని, ఎలా అంటే రోజూ నేను కూడా నిన్నే చూస్తున్నాను. కాబట్టి! ఈ విషయం మీ నాన్నకు తెలిసిందే అనుకో నీ పరిస్థితి ఏంటో ఒకసారి ఊహించుకో" అన్నాడు.

నయన భయంతో వణికిపోతూ...

"ప్లీజ్! ప్లీజ్! ఈ విషయం ఎవరికీ చెప్పకు నేను ఏదో క్యాజువల్ గా మాత్రమే అటు చూస్తున్నాను. కావాలని కాదు. నేను అలా చూశానని తెలిసినా కూడా మా నాన్న నన్ను నరికి పోగులు పెడతారు. దయ ఉంచి ఈ విషయం ఎవరికీ తెలియనివ్వకు" అని రాఘవని ప్రాధేయపడింది.

రాఘవకి నయనను భయపెట్టడం చాలా సులువు అని అర్థమయిపోయి కన్నింగా నవ్వుతూ...

"సరే ఈ విషయం మీ నాన్నకి నేను చెప్పను. అలా చెప్పకుండా ఉండాలి. అంటే, నువ్వు నేను చెప్పిన చోటికి రావాలి" అన్నాడు.

నయన కోపంగా కళ్ళు ఎర్ర చేస్తూ...

"అసాధ్యం నేను ఎక్కడికి రాను. ముందు అడ్డు తప్పుకో! ఎవరైనా చూస్తే అది నీకే ప్రమాదం" అని రాఘవని అడ్డు తప్పించుకుని వెళ్లిపోయింది.

రాఘవ వెళ్తున్న నయన వైపే చూస్తూ...

'నా చేతికి బాగా చిక్కావు. ఇక నుంచి నిన్ను నా దారిలోకి ఎలా తెచ్చుకోవాలో నాకు తెలుసు' అని నవ్వుకుంటూ షాప్ కి వెళ్ళిపోయాడు.

నయన రాఘవకి ధైర్యంగా సమాధానమైతే ఇవ్వగలిగింది గాని, మనసులో భయం తనని నిలువెల్లా వణికి పోయేలా చేసింది.

పొరపాటున తండ్రికి విషయం తెలిస్తే ఏం చేస్తాడో అనే ఆలోచన తనని నిలువనివ్వకుండా చేసింది.

ఇంటికి వచ్చిన కూతురు ముఖంలో ఏదో దిగులు కనపడడంతో జయంతి నయన పక్కకు వచ్చి,

"ఏంటి తల్లి! ఎందుకు అలా ఉన్నావు?" అని అడిగింది.

అప్పటికే భయంతో బిక్క చచ్చిపోయిన నయన తల్లిని పట్టుకుని ఏడుస్తూ...

"అమ్మా! ఎందుకు అమ్మా ఎందుకు నన్ను కన్నావు? నాకెందుకు ఈ శిక్ష? స్వేచ్ఛగా నవ్వడానికి



కూడా లేదు. ఎవరి వైపన్నా కన్నెత్తి చూసినా... నేను ఏదో తప్పు చేశాను. అనే ఇది తో చూసే తండ్రిని నేను ఏమనుకోవాలి? ఈ బాధ నేను భరించలేనమ్మ" అంటూ ఏడ్చింది.

ఎప్పుడూ మామూలుగా ఉండే కూతురు హఠాత్తుగా తండ్రి విషయంలో అలా మాట్లాడే సరికి జయంతికి ఏమీ అర్థం కాలేదు. నయనను ఊరుకోబెట్టి,

"అలా ఏమీ కాదు తల్లి! మీ నాన్న గారికి నువ్వంటే చాలా ప్రేమ. ఆ అతి ప్రేమే నీ పట్ల అలా ప్రవర్తించేలా చేస్తుంది. మరి ఇంకేమీ కాదు. మీ నాన్న అలా ప్రవర్తించడానికి కూడా ఒక ముఖ్య కారణం ఉంది" అంటూ...

పాతికేళ్ల క్రితం రామాచారి చెల్లెలు 'రజిని' చదువు పేరు చెప్పి ఒక వ్యక్తిని ప్రేమించి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా... తనకి పెళ్లి నిశ్చయించిన తర్వాత పెళ్లి సమయానికి వెళ్లిపోవడంతో, రామాచారి తల్లి తండ్రి ఆ అవమానం భరించలేక ఉరి వేసుకుని చనిపోయారు.

అప్పటి నుంచి రామాచారి అమ్మాయిలకు స్వేచ్ఛ ఇవ్వకుండా కట్టడిగా పెంచాలి అని నిర్ణయించుకున్నారు. అబ్బాయి పుడతాడు అని చూసిన తనకి కూతురిగా నయన పుట్టింది.

తండ్రిగా తన తల్లి తిరిగి తనకే కూతురిగా పుట్టింది. అని ఒక పక్కన సంతోష పడిపోతూ ఉన్నా కూడా... నయనకు వయసు వచ్చే సరికి తనలోని కొడుకు మరుగునపడి ఆడపిల్ల తండ్రి బయటికి వచ్చాడు.

అందునా వాళ్ల వాళ్లలో అలాంటి సంఘటనలు రెండు మూడు జరగడం అంతా...

"రామాచారి మీకు అమ్మాయేగా! తర్వాత మీ ఇంట్లోనూ ఇదే కథ" అని హేళన చేసారు.

రామాచారి ఆ మాటలకు అవమానంగా బావించి, పౌరుషంగా

"నాకు కూతురిని ఎలా పెంచాలో తెలుసు" అన్నారు.

వాళ్లంతా నవ్వుతూ...

"ఇప్పుడు అలానే అనిపిస్తుంది. మన పెంపకం మీద నమ్మకంతో, కానీ అప్పుడే మన జీవితాల్లోకి వస్తారు శని గ్రహాలు. మీరు చాలా అందంగా ఉన్నారు. మీ నవ్వు బాగుంది. అంటూ అమ్మాయిలను పొగిడి పొగిడీ వాళ్లను ఆకర్షించి ప్రేమలోకి దించుతారు.మన అమ్మాయిలకు అదంతా కొత్తగా ఉండడంతో, వాళ్లే లోకం అయిపోతారు. అందుకే చిన్నప్పటి నుండి ఎంతో అపురూపంగా ప్రేమగా చూసినా.. వాళ్లకి ఆ కొత్త ప్రేమలే నచ్చుతాయి" అన్నారు.

ఆ మాటల ప్రభావం రామాచారి పై చాలానే పడింది.

అందుకే నయనకు ఎక్కడా లేని కట్టుబాట్లతో అంత కఠినమైన నియమాలను ఉంచారు.

అలా తండ్రి తన పట్ల ఎందుకు అలా ప్రవర్తిస్తున్నారో తెలుసుకున్న, నయనకు తండ్రి భయం అర్థం అయ్యి, తండ్రి బాధ కూడా తనకి సబబుగానే అనిపించి మరింకేమీ మాట్లాడకుండా తన గదిలోకి వెళ్లిపోయింది.

(ఇంకా ఉంది )





వాస్తవ కధలు

కథ

# "అఖిల "

ఈదర శ్రీనివాస రెడ్డి

"నీ జీతం డబ్బు అంతా ఏం చేశావమ్మ "పెళ్ళైన నెల రోజుల్లోనే మామగారి నుంచి ఎదురైంది ఈ ప్రశ్న అఖిలకి

అఖిలకి ఒక్క నిమిషం ఏం జవాబు చెప్పాలో అర్ధం కాలేదు కని పెంచిన కన్నతండ్రి అఖిలను ఏనాడు. ఆ ప్రశ్న అడగలేదు. ఒక్క రూపాయి కుడా అయన ఏనాడు అడిగింది కాని ఆశించింది కాని లేదు అది ఆయన సంస్కారం

ఎవరో పరాయి ఆడపిల్ల ఇంట్లో అడుగు పెట్టి నంత మాత్రాన అన్ని హక్కులు తనకే ఉన్నట్టు అడిగిన మామగారి బుద్ధి ఎటువంటిదో అర్ధమయ్యింది అఖిలకు

'గుళ్ళో హుండిలో వేసానండి , ఉద్యోగం వస్తే వేస్తానని మొక్కుకున్నాను ' నిబ్బరంగా జవాబు చెప్పింది అఖిల

ఆ జవాబు విన్న అఖిల అత్తమామలిద్దరికి నోట మాట రాలేదు .అక్కడి తో ఆ సంభాషణ మూగిసినా రాత్రి ) మళ్ళీ పడుకునేటప్పుడు భర్త సందీప్ అదే విషయాన్ని లేవనెత్తాడు .





# వాస్తవ కథలు

'ఏంటి నాన్న ఎదో అడిగితే పెడసరంగా జవాబు చెప్పవట ' అసహనంగా అడిగాడు సందీప్

"ఏం చెప్పాను. జరిగింది చెప్పాను ... "ప్రసాంతంగా'జవాబిచ్చింది అఖిల

"నిజంగా రెండేళ్లు సంపాదించినాదంతా గుడిలో హుండి లో వేసావా?' నమ్మకం కుదరక మళ్ళి అడిగాడు సందీప్

"అవునంటున్నాగా , సరే నావిషయం పక్కన పెట్టు , నీ జీతం మొత్తం ఏమి చేసావు పెళ్ళికాక ముందు ".అడగ కూడదు అనుకుంటూనే అడిగింది అఖిల .

బహుసా అహం దేబ్బతిన్నదో ఏమో కొద్ది గా స్వరం పెంచి, "ఏం చేస్తాం. కర్ర్చు పెట్టుకుంటాము , మిగిలితే దాచమని తల్లి దండ్రులకు ఇస్తాము

మగవాళ్ళతో వచ్చిన చిక్కే ఇది. భర్త భార్యను ఎన్ని ప్రశ్నలైనా అడగచ్చు. భార్య భర్తను ఒక్క ప్రస్నఽఅ అఽదిగిథె మాత్రం ఓర్చుకోలేరు .

"మరి నేను కుడా చేసింది అదేకదా , తెలిసి అడగటం దేనికి. అయినా నన్ను అడగటానికి ఆయనకు ఏమి హక్కు ఉంది . కావాలంటే నువ్వు అడుగు .నీకు ఆ హక్కు ఉంది నా మీద " తను కాస్త గొంతు పెంచి అడిగింది అడవీటాకి సాయం వంది కావాలంటే ముఖ్వ వడగు నీరు సాహాకు

"" సరే నేనే అడుగుతున్నాను చెప్పు ...కోపంగా అడిగాడు సందీప్

'నువ్వు పెళ్ళి చూపుల్లో నాకిచ్చిన మాట మర్చి పోయావా? గతాన్ని గుర్తు చేసింది అఖిల

'ఏమి మాట ఇచ్చాను. 'తెలియనట్లు అడిగాడు

'నీ జీతం నీ ఇష్టం వచ్చినట్టు ఖర్చు పెట్టుకో పెట్టుకో, నాకేమి లెక్కలు చెప్పనక్కరలేదు , నీకు పూర్తి స్వేచ్ఛ నిస్తున్నాను అన్నావు కదా ?''

అఖిల అడిగిన ప్రశ్న కు సందీప్ దగ్గర జవాబు లేదు, అందుకే మౌనంగా మిగిలి పోయాడు .దుప్పటి ముసుగుతన్ని అటు తిరిగి పడుకున్నాడు .

అఖిల కుడా మౌనంగా లైట్ ఆర్పేసి కళ్ళు మూసుకుంది .

★★★★★

"ఇప్పుడు మనకి అంత ఖరీదైన విల్లా అవపదమా?" భర్తను ప్రశ్నించింది అఖిల

"ఇద్దరం సంపాదిస్తున్నాము. ఒకరి జీతం ఖర్చుపెట్టుకున్నా, మరొకరి జీతం దాచుకోవచ్చుగా అని అమ్మ నాన్న అంటున్నారు. రేపు పిల్లలు పుడితే ఎటూ కుదరదు ఈ లోపే ఏదన్నా ప్రాపర్టి కొనేస్తే రేపు వాళ్ళకుంటుంది కదా అని "జవాబిచ్చాడు. సందీప్

"ఓ'ఇది కూడా మీ అమ్మ నాన్నల ఆలోచనే నన్నమాట .ఎలాగైనా నా జీతాన్ని లాక్కోవాలని చూస్తున్నారు " అని మనసులో అనుకుంటూ

"సరే సందీప్. ఒక పని చేయి నీ జీతంతో విల్లా కోనేసెయ్, ఇంటి ఖర్చులకు నా జీతం వాడదాము, ఏమంటావు" తన ఆలోచన భర్త ముందు వుంచింది.

"అంటే ఏంటి నీ ఉద్దేశ్యం, నా జీతం మొత్తం విల్లాకి ఇ ఎం ఐ ఉ కట్టేసి, పదికి పరకకి నీదగ్గర చేతులు చాచాలా? అసలు నీకు జీతం ఎంత వస్తుందో చెప్పవు , ఏం చేస్తున్నావో చెప్పవు. మరీ మెతగ్గా వుంటున్నా కదా అని వేషాలు వేయకు"""

నువ్వు చెప్పే వన్నీ నాకు వర్తిస్తయి కదా? నేను కూడా ప్రతి దానికి నీదగ్గర చెయ్యి చాచాల ?? "

"ఏం, భర్త దగ్గర చెయ్యి చాస్తే నీకేమన్నా నామోషినా? ★

"ఏం, నీకు భార్య దగ్గర చెయ్యి చాచటానికి సిగ్గా?"

మాటకు మాటా నేర్చావు, అసలు నీకేమి ఖర్చులుంటాయి. రేపటి నుండి నీ జీతం మొత్తం నాకే ఇవ్వాలి.". అహంకారం తారాస్థాయికి వెళ్ళటంతో హు ంకరించాడు

గొడవ పెద్దదయేటట్టు వుందని. అఖిల మౌనంగా వుండి పోయింది.

పక్క రోజు జరిగిన దంతా తల్లికి ఫోన్ చేసి చెప్పింది

"పోనిలే తల్లి, గొడవలు ఎందుకు





. అయినా  పెళ్ళైన తరువాత నీ డబ్బు , అతని డబ్బు ఏమిటి . ఆడది అత్యంత విలువైనా మానన్నే మొగుడు అనే మగాడికి సమర్పిస్తుంది .ఇంకా డబ్బు దేముంది తల్లి .అయినా అతనేమి దుబారా చేస్తాను అనటంలేదు కదా ? పిల్లలకు పనికొస్థఃఉన్దని ఆస్తి కొంటాను అంటున్నాడు, ఇందులో తప్పేముంది . ఒక మెట్టు నువ్వే తగ్గితే పోయేదేముంది " సర్దుకు పోమ్మన్నట్టు నచ్చ చెప్పింది


అఖిల కూడా తల్లి మాటలతో కాస్త సమాధాన పడింది. ఎవరిడబ్బైతే ఏమిలే, ఎవరి దగ్గరుంటే ఏమౌతుందిలే అని సరిపెట్టుకుంది . అదే అఖిల చేసిన పెద్ద పొరపాటు.

అఖిల ఒక్కతే  కాదు. అందరు ఆడవాళ్ళు అంతే . దారాన్ని భర్త చేతిలో పెట్టి ఆకాశంలోకి గాలిపటంలా స్వేచ్ఛగా ఎగరాలని చూస్తారు. అతను ఆడించనంత వరకె ఆ స్వేచ్ఛ అని తెలుసుకోరు. తెగేదాకా లాగితే దారం తెగి పోతుందని రాజీపడి పోతారు. ఇప్పుడు అఖిల కూడా అంతే రాజీపడి పోయింది.

ఎగిరే గాలిపటాన్ని మెల్లగా కిందకి దించుతున్నా డని అర్ధం చేసుకోలేక పోయింది

విల్లా  కొన్న తరువాత తెలిసింది, వీళ్ళని  సందీప్ తన పేర రిజిస్ట్రేషన్ చెయించుకున్నాడని. అదే మాట దిగితే

'ఏం. నామీద నమ్మకం లేదా?



నిన్ను వదిలేస్తానని అనుమానమా?" అంటూ వెకిలిగా నవ్వాడు

ఆ నవ్వు అఖిల గుండెల్లో ఎక్కడో నిప్పు రాజేసింది.. అది పెరిగి పెద్దయి జ్వాలగా మారటానికి ఎక్కువ సమయం పట్టలేదు:

★★★

ఆఫీసులో బాగా పని వత్తిడిలో వున్న సమయంలో సెల్ ఫోను అదేపనిగా మోగుతోంది.

ఇంకొకళ్ళు ఇంకొకళ్ళు ఫోన్ కాల్ అయితే తీసేది కాదు. కాని  కాల్ చేస్తోందీ అఖిల తల్లి కావటంలో ఫోన్ ఎత్తింది. అప్పటికీ మనసులో ఏదో  కీడు శంకిస్తూ వుంది, భయం భయంగా "హలో "అంది అటు వైపు నుంచి అఖిల తల్లి పెద్దగా ఏడుస్తూ " అమ్మా, నాన్న గారికి హార్ట్ ఎటాక్ వచ్చింది " అంటూ పిడుగులాంటి వార్త చెప్పింది.

ఆ మాటలు వినగానే అఖిల కాళ్ళ కింద భూమి బద్దలై నట్లు అనిపించింది. తనకు ఊహ తెలిసిన దగ్గర నుండి తన వెనుక వుండి ధైర్యం చెబుతూ వేన్ను తట్టి నడిపించిన నాన్నకు హార్ట్ ఎటాకా. తలుచు.కుంటునే కళ్ళ లో నుండి జలజలా కన్నీళ్ళు రాలుతున్నాయి.

ఫోన్లో  తల్లికి ధైర్యం చెప్పి, వెంటనే సందీప్కి ఫోనా చేసింది, తనతో పాటు హాస్పిటల్కి  వస్తాడేమోనని ఆశపడుతూ ,కాని తన ఆశ నిరాశే అయ్యింది.

ఆఫీసుల్ పనుంది రాలేనని మొఖం మీదే చెప్పేసాడు . ఇంకోసారి ఇంకోసారైతే సందీప్ తో  గొడవ పెట్టుకునేది, కాని ఇప్పుడు సమయం కాదు కాబట్టి వెంటనే తమ ఊరు బయలు దేరుదామ ను కుని, ఏదో గుర్తుకొచ్చిన దానిలో ఆటోలో ఇంటికి బయలు దేరింది.

ఇంటికి చేరుకోగానే ,ఆటో అతన్ని బయటే వుండమని చెప్పి ఇంట్లోకి పరిగెత్తింది. దబదబా, బీరువా తెరిచి నాలుగు చీరలు, జాకెట్లు, తన నగలు బ్యాగులో సర్దుకుని, మళ్ళీ అంతే వేగంగా ఇంట్లో నుండి బయట పడింది.

అఖిల ఇంట్లోకి వచ్చిన దగ్గర నుండి గమనిస్తున్న అఖిల అత్తగారికి ఏమి అర్ధంకాక, అఖిల బయట వెళ్ళుతూ వుండగా, 'ఎక్కడికి వెళుతున్నావు అఖిల?  "అంటూ వెంట పడింది

కాని అప్పటికే అఖిల ఆటో ఎక్కటం, ఆటో బయలుదేరటం జరిగిపోయాయి. ఆటో మోతలో అఖిలకు అత్తగారి మాటలు వినపడ లేదు.

తను అడిగిన ప్రశ్నతు జావాబు దొరకక పోవడంతో అఖిల అత్తగారికి ఏదోఅనుమానం వచ్చి అఖిలగదిలోకి వెళ్ళి చూసింది.

అఖిల బయటకు వెళ్ళే తొందరలో బీరువా తలుపులు వేయటం మరిచిపోవటం వల్ల బట్టలన్నీ జారి కింద పడి చూసే వాళ్లకు అక్కడేదో దొంగతనం జరిగి నట్టు కనపడుతోంది .

దాంతో  గాభరాపడిన అఖిల అత్త



గారు కొడుక్కి ఫోను చెయ్యటానికి అక్కడి నుంచి కదిలింది.

★★★★

అఖిల ఊరు చేరేలోపే సందీప్ చాలా సార్లు ఫోన్ చేశాడు. సందీప్ ఎందుకు చేస్తున్నాడో ఆ మాత్రం ఊహించ లేనిది కాదు అఖిల. అప్పటికే మనసు బాగా అలసిపోయింది, మళ్ళీ సందీప్ ఫాక్స్ కాల్స్ ని ఎత్తి ఇంకా మనసు పాడు చేసుకో దలుచుకోలేదు. అందుకనే అతని ఫోన్ కాల్స్ ఎత్తటం మానుకుంది.


ఉళ్ళో దిగగానే సరాసరి తండ్రిని చేర్చిన హాస్పటలకి వెళ్ళింది. అఖిల ముందే ఉహించినట్టు, తండ్రి ఆపరేషనుకు ఆరులక్షల దాకా ఖర్చయ్యింది. తన నగలు మొత్తం అమ్మేసి ఆ డబ్బుతో అసుపత్రి .. ఖర్చులన్నీ తనే భరించి తండ్రిని ఇంటికి తీసుకొచ్చింది.

తండ్రిని ఇంటికి తీసుకొచ్చిన మర్నాడే సందీప్ అఖిల వాళ్ళ ఇంటికి వచ్చాడు.

తండ్రిని చూడటానికి వచ్చాడనుకుని అఖిల ఎంతో సంతోషించింది.

కాని అతనెందుకు వచ్చింది తెలుసుకున్న తరువాత నోట మాట రాక స్థాణువులా నిలబడి పోయింది.

“ఏం మాట్లాడవు. ఇంట్లో వున్న డబ్బు, నగలు ఎందుకు దొంగతనంగా తీసుకొచ్చావు. నెపం మోపాడు సందీప్.



ఆ మాటలు వింటు వుంటే నే నరాలు చిట్లి పోతున్నాయి అఖిలకి

నేనా దొంగతనమా ?నా డబ్బు ,నా నగలు నేను తెచ్చుకుంటే అది దొంగతనం ఎలా అవుతుంది?” అరిచినంత పనిచేసింది

“నాకు చెప్పకుండా తీసుకోస్తే దొంగతనమే అవుతుంది. నేను ఇంటి యజమానిని “ గొంతు పెంచి అంతే పెద్దగా అరిచాడు సందీప్

సందీప్ మాటలకు ఏం జవాబు చెప్పాలో అర్ధం కాలేదు.

ఇంకోసారి ఇంకసారైతే గట్టిగానే సమాధానం, చెప్పేది. కాని తమ గొడవ వింటే , తండ్రి కోలు కోలేదని ఒక్క క్షణం గుర్తుకొచ్చి, చేతులు రెండూ జోడించి ”దయ చేసి వెళ్ళిపోండి ‘అంటూ నమస్కరించింది.

జరుగుతున్నదంతా ఎవరైతే వినకూడదనుకుందో , వాళ్ళే విన్నారు.

తమ ఇద్దరి మధ్య జరుగుతున్న సంభాషణంతా విని అఖిలా తండ్రి కుప్పకూలి పోయాడు.

వెంటనే హాస్పిటల్కు తీసుకెళ్లినా ఫలితం దక్క లేదు, అక్కడే తుది శ్వాస విడిచాడు.

అంత బాధలో వున్న అఖిలకు అండగా నిలవాల్సిన సందీప్ తనకేమి పట్టనట్టు తనదారిన తాను వెళ్ళి పోయాడు.

ఏఆడదానికైనా తండ్రి కొండంత అండ, తండ్రి తరువాత భర్త ఆ స్థానాన్ని భర్తీ చేయాలి. కాని ఇద్దరూ ఇప్పుడు అఖిలను వదిలేసి వెళ్లి పోయారు

★★★

“ నన్నెందుకు పెద్ద పెద్ద చదువులు చదివించావు నాన్నా” ఆ రోజు మనసులో ఎన్ని సార్లు అనుకుందో, ఆమె కళ్ళ నుండి జాలు వారుతున్న కన్నీటి బొట్లను లెక్క కడితే తెలుస్తుంది.

పెళ్ళైన దగ్గర నుండి ఈ ప్రశ్న తండ్రిని అడగాలని అనుకోని రోజు లేదు. కాని అడిగితే తండ్రి బాధపడతాడు అని ఆయన ఫొటోను ఎదురుగా పెట్టుకుని అడిగేది అఖిల. ఒక వేళ నిజంగా అడుగు దామనుకున్నా , ఈ రోజు ఆ తండ్రి బతికి లేదు సమాధానం చెప్పటానికి

బతిన్న రోజుల్లో , ఆడపిల్లలు ఎంత ఎక్కువ చదువుకుంటే అంత మంచి ఉద్యోగం వస్తుంది, భవిషత్తు లో పెళ్లైనా ఏ ఇబ్బందులు తలెత్త కుండా జీవితం సుఖంగా సాగిపోతుంది” అనేవాడు అఖిల తండ్రి

తన తండ్రి అమకున్నట్టు మంచి ఉద్యోగం అయితే వచ్చింది అఖిలకు .కాని ఆ ఉద్యోగం వాలే జీవితంలో సుఖం లేకుండా పోయింది అఖిలకు . కాళ్ళకి చేతులకి సంకెళ్ళు వేసి స్వేచ్ఛగా ఎగర మంటోంది . బంగారపు పంజరం లో చిలకలా అయ్యింది తన బతుకిప్పుడు . అస్సలు ఏ చదువు చదవక పోయినా బాగుండేది, ఏ ఉద్యోగం, సద్యోగం





లేంకుడా, తన ఇంట్లోనే జీతం బెత్తం లేని కట్టు బానిసగా మిగిలిపోయేది. తన ఖర్మ ఇంతేలే అని సరిపెట్టు కునేది.

కాని ఇప్పుడు అలా సరిపెట్టుకోటానికి మనసు ససేమీరా అంటోంది, తిరగబడ మంటోంది. అది అహంకారమో, ఆత్మ గౌరవమో అర్ధం కావట్లేదు. అంతరాత్మ, ఆత్మగౌరవం అని పదే పదే గుర్తుచేస్తుంది, అహంకారం అని అయిన వాళ్ళు గుచ్చి గుచ్చి దెప్పిపొడుస్తున్నారు.

అలా ఎంతసేపు ఆలోచిస్తూ కూర్చుందో తనకే తెలియదు. చికటి పట తుండటంతో

"అమ్మగారు వెళ్దామా .... " అని వాచ్ మెన్ వచ్చి అడగటం తో

చిన్నగా లేచి ఆఫీసులో నుండి బయట పడి అడుగులో అడుగు వేసుకుంటూ బస్టాపు వైపు నడిచింది, ఇంటికి వెళ్ళటానికి అలవాటు పడ్డ కాళ్ళు కాబట్టి అప్రయత్నంగా అడుగులు పడుతున్నాయి, మనసు మాత్రం ఇంటికెళ్లటానికి ఇష్టపడటం లేదు. బస్టాపులో ఎవ్వరూలేరు. ఒక రిద్దరు " ఆటో మేడమ్ " అని అడిగినా, నేనేమి సమాధానం చెప్పక పోయే సరికి, ఏమనుకున్నారో ఏమో నావంక అదోలా చూసి ముందుకు వెళ్ళి పోయారు.

ఇది "అఖిలకు మాములే .అఖిల ఆఫీసులో అందరికి చిన్నదో . పెద్దదో వాహనాలున్నాయి .ఒక్క అఖిలకే ఏది లేదు .



అఖిల ఆఫీసరు హోదాకు , తనకొచ్చే జీతానికి ఓ కారు కొనటం పెద్ద విషయం కాదు. కాని కారుకే కాదు ,కనీసం స్కూటీ కొనుక్కునే స్వేచ్ఛ కూడా లేదని పెళ్ళైన తరువాతే తెలిసింది .అంతదాకా ఎందుకు, ఆటో ఎక్కటానికిడబ్బుల్లేక బస్సు స్టాపులో గంటల తరబడి నిలబడిన రోజులు ఎన్నో ఉన్నాయి . అలవాటు పడిన ప్రాణం కాబట్టి ఆ నిరీక్షణ పెద్దగా అఖిలను ఏనాడు బాధించ లేదు

ఇంత జరిగిన తరువాత ఇంటికెల్లటానికి అఖిలకి మనస్కరించ లేదు. బస్టాపు నుండి నేరుగా తమ ఉరు వెళ్ళటానికి బస్టాండుకు బయల్దేరింది. అక్కడ వంటరిగా వున్న తన తల్లిని తీసుకొచ్చుకుని విడిగా కొత్త జీవితం ప్రారంభించాలని నిశ్చయించుకున్నది.

ఒక ఆడపిల్ల తనని కనిపెంచి, పెద్ద చదువులు చెప్పించి, మంచి ఉద్యోగం వచ్చేంత వరకూ అండగా నిలబడ్డ తండ్రి ) ఆసుపతి ) ఖర్చులకు ఖర్చు పెడితే దొంగ అని అంటున్నారు. అటు వంటి సంస్కారం లేని మనుషుల మధ్య బతకటంలో ఎటువంటి అర్ధం లేదు. తన జీతం మీద ,జీవితం మీద సర్వ హక్కులు తనకే ఉండాలని నిశ్చయించుకుంది.గాలిపటం దారం కుడా తన చేతులోనే ఉండాలని గట్టిగ మనసులో అనుకుని , ఆ నిమిషాన సందీప్ కి విడాకులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

(సమాప్తం)



# ధర్మ సందేహాలు

సహస్ర వ్యాస కవి






## అంత్యక్రియలు అప్పుడు కుండలో నీరు పోసి రంధ్రాలు పెట్టి పగలగొడతారు ఎందుకో తెలుసా?

అంత్యక్రియలు అప్పుడు కుండలో నీరు పోసి రంధ్రాలు పెట్టి పగలగొడతారు ఎందుకో తెలుసా? వాస్తవానికి శరీరం ఆత్మ రెండు వేరు వేరు. కలియుగ ధర్మం ప్రకారం.. మనిషి జీవితకాలం 120 సంవత్సరాలు. కానీ... ఈ మందుల తిండికి ఆయుష్షు 100 సంవత్సరాల లోపు పడిపోయింది. ఇంకా కొందరైతే ఈ కొత్త కొత్త రోగాలకు 60 కే అంతిమయాత్ర అవుతుంది. ఆత్మ చెప్పినట్టు శరీరం వినాలంటే... శరీరం ఆరోగ్యంగా ఉండాలి. శరీరంలో ప్రాణం ఉన్నంత సేపు అందులో ఆత్మ ఉంటుంది. శరీరం చనిపోయిందంటే ఆత్మ అందులో ఉండలేదు. ఎందుకంటే ఆత్మ చెప్పినట్టు శరీరం వినే స్థితిలో లేదు. బతికి ఉన్నంత కాలం భార్యాపిల్లలు, బంధువులు, స్నేహితులు, తాగుడు, తినుడు, పైసా సంపాదన లో లీనమై పోతుంది. ఎప్పుడైతే మనిషి చనిపోతాడో... శరీరం నుండి ఆత్మ వేరైపోతుంది. శరీరాన్ని దహనం చేసే దాకా... ఆత్మ, మళ్లీ తన శరీరం లోకి చొచ్చి తిరిగి శరీరాన్ని లేపి, మళ్ళీ... తన వాళ్లతో కలిసి ఉండాలని ప్రయత్నిస్తూనే ఉంటుంది. పాడె కట్టి శరీరాన్ని ఎత్తుకు పోయేటప్పుడు స్మశానానికి కొద్ది దూరంలో దాన్ని దింపి, చిన్న ముల్లెలో కట్టిన బియ్యాన్ని (డెలివరీ అయి బిడ్డ బతికి చనిపోయిన ఆడవాళ్ళకి ఆవాలను కడతారు) విప్పి కింద పోస్తారు. ఎందుకంటే.. శరీరాన్ని కాల్చిన తర్వాత కూడా ఇంటి మీద.. తన వాళ్ళ మీద.. ఇష్టంతో ఆత్మ ఇంటికి రావాలంటే శరీరం మీద చల్లిన ప్యాలాలను, ఈ బియ్యాన్ని, పూర్తిగా ఒక్కో గింజను లెక్కించిన తర్వాతనే... ఆత్మకి తన వాళ్లను చూడడానికి అనుమతి దొరుకుతుంది. అది కూడా సూర్యోదయం లోపు మాత్రమే.. అంతలోపు లెక్కించకపోతే, మళ్ళీ... తిరిగి మొదటి నుండి లెక్కించాలి. శరీరాన్ని చితి మీద పెట్టి కుండలో నీరు పోసి దానికి రంధ్రాలు చేసి చుట్టూ తిరుగుతారు. ఎందుకంటే... కుండా నీ శరీరం లాంటిది, అందులో ఉన్న నీరు, నీ ఆత్మ లాంటిది. కుండకు పెట్టిన రంధ్రం నుండి నీరు ఎలాగైతే వెళ్లి పోయిందో... నీ శరీరం నుండి నీ ఆత్మ బయటికి పోయింది. కుండను కింద పడేసి పగలగొడతాం అంటే.. ఇప్పుడు నీ శరీరాన్ని కాల్చేస్తాము. ఇంకా నీకు ఈ శరీరం ఉండదు, నువ్వు వెళ్లిపో.. అని ఆత్మకు మనమిచ్చే సంకేతం. హిందూ సాంప్రదాయం లో చేసే ప్రతి పనికి ఓ అర్థం దాగి ఉంటుంది. కానీ తెలిసిన వారు, తెలియని వాళ్లకు చెప్పరు. అదే మన ఖర్మ... ఇలా ఎందుకు చేస్తున్నారు, అంటే... ఏమో నాకు తెలియదు మా తాత ఇలాగే చేసాడు నేను ఇలాగే చేస్తున్నాను కానీ.. ఎందుకు చేస్తున్నానో తెలియదు. దయచేసి భారత ఆచార, సాంప్రదాయాల గురించి తక్కువ అంచనా వేయకండి. అందులో నిగూఢ అర్థం దాగి ఉంటుంది. పైన రాసినది... భగవద్గీత ఆధారంగా రాయబడింది.

# బొమ్మలు చేద్దాం రండి







**దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి**



**బొమ్మకు రంగులు వెయ్యండి**




## తేడాలు కనిపెట్టండి



రాశి ఫలాలు



# ఈ నెల మీ అదృష్టం....



కొలుకుల చంద్ర శేఖర్




అన్ని విషయాల్లో అనుకూల వాతావరణం ఉంటుంది. పెద్దల సహ కారం లభిస్తుంది. నలుగురికి సాయపడే పనులు చేస్తారు. నిర్మాణ కార్యక్రమాలు, భూముల కొనుగోలుపై మనసు నిలుపుతారు.




పనుల్లో ఆటంకాలు ఏర్పడినా సకాలంలో పూర్తవుతాయి. విద్యార్థు లకు అనుకూలం. విదేశాలకు వెళ్లే అవకాశం ఉంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. నిరుద్యోగులకు ఉద్యోగ యోగం.




ఈ నెల అన్ని విషయాల్లో జాగ్రత్త పాటించడం అవసరం. అశ్రద్ధ మూలంగా నష్టాలు ఎదురుకావచ్చు. మనశ్శాంతి కరువవుతుంది. ఓపికతో ముందుకు వెళ్లడం అవసరం. బంధువులు, స్నేహితులతో పనులు నెరవేరినప్పటికీ, మనస్పర్ధలు తలెత్తవచ్చు.




ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఉద్యోగులకు పనిభారం మూలంగా మనశ్శాంతి లోపించవచ్చు. వ్యాపారులు సమయానుకూల పెట్టుబడులతో లాభాలు గడి స్తారు. కోర్టు వ్యవహారాలు అనుకూలిస్తాయి. బంధు మిత్రులతో మనస్పర్ధలు తలెత్తవచ్చు. వివాదాలకు దూరంగా ఉండండి.




ఈ నెలలో ప్రధాన గ్రహాలు అనుకూల ఫలితాలు ఇస్తాయి. ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. సంయమనంతో వ్యవహరించడం అవసరం. కుటుంబంలో పెద్దల సలహాలు తీసుకుంటారు. పిల్లల చదువు విషయంలో కలిసి వస్తుంది.






ఈ నెలలో గ్రహస్థితి అనుకూలంగా ఉంది. వృత్తి, వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. వ్యాపారంలో లాభాలు గడిస్తారు. ఉద్యోగులకు పై అధికారులతో అభిప్రాయ భేదాలు తలెత్తవచ్చు.

# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....








ఇంట్లో అనుకూల వాతావరణం ఉంటుంది. కష్టానికి తగిన ప్రతి ఫలం పొందుతారు. బంధువుల తోడ్పాటు లభిస్తుంది. విద్యార్థులు ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.




మొదలుపెట్టిన పనులు వేగవంతంగా పూర్తవుతాయి. విద్యార్థులు విజయం సాధిస్తారు. సమాజంలో గుర్తింపు పొందిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. ఉద్యోగులు అధికారులతో స్నేహంగా ఉంటారు.




ఉద్యోగులు అధికారులతో స్నేహాన్ని పెంపొందించుకుంటారు. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. ఇంట్లోకి కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. రోజువారీ వ్యాపారం లాభదాయకంగా కొనసాగుతుంది. ఉత్సాహంతో పనులుచే స్తారు.




వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. పిల్లల చదువు కోసం మంచి నిర్ణయాలను తీసుకుంటారు. విదేశీ ప్రయాణాల విషయంలో ఆర్థిక ఇబ్బందులు రావచ్చు. ప్రణాళికతో ముందుకు వెళ్తే అధిగమిస్తారు. కుటుంబంతో సంతోషంగా ఉంటారు.




వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో పనులు నెరవేరుతాయి. అయితే కొత్త పరిచయస్థులతో జాగ్రత్త అవసరం. అనవసర మైన చర్చలకు దూరంగా ఉండండి. వ్యాపారం లాభదాయకంగా




ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. సంతోషంతో పనులు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేయడంపై మనసు నిలుపుతారు. ప్రయాణాల కార ణంగా అలసట పెరగవచ్చు. వివాదాలకు దూరంగా ఉంటారు. బరువు, బాధ్య తలు పెరుగుతాయి.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .

www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.

**రూ. 25 /-** రూపాయలు


సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**


ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును




చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును

# సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

## సుమతి 'సాహితీ సామ్రాట్ ' పోటీలు
## సెప్టెంబర్ - 2024 ఫలితాలు

### ఈ నెల ఉత్తమ కథలు :

**మొదటి బహుమతి రూ1000 /-**

1.ఆశా మొహాలు — వి .పూర్ణ కామేశ్వరి

2.ఆకాశానికి నిచ్చెన — బిందు మాధవి

(బహుమతి ఇద్దరికీ సమానంగా పంచబడును

**రెండవ బహుమతి రూ500/-**

1.కాశికి వెళ్ళాను రామాహరి — పి .వసంత

2 .డిటెక్టర్ — ఎం .కారుణ్య కుమార్

. (బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

**కన్సొలేషన్ బహుమతి పొందిన కథలు :**

1 .డాడీస్ గిఫ్ట్ — ఎస్ .శ్రీనివాసరావు

2.సక్సెస్ మంత్రం — నామాని సుజనాదేవి

3. పువ్వు పుట్టగానే పరిమళించింది — ఎం .సుగుణా రావు

(బహుమతి లేకపోయినా పోటీకి పరిగణించబడును )

**సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథలు :**

1.దేశమును ప్రేమించు మన్న — ఎం .శైలజ

2. నువ్వు నాకు నచ్చావు — యశోద కైలాష్

\3. జీవితం ఒక ప్రయోగం — కృష్ణమాచార్యులు

### ఈ నెల ఉత్తమ కవితలు:

**మొదటి బహుమతి రూ500 /-**

1.రణ భేరి — ఎస్ .శ్రీనివాసరావు

2.రుదిరపు చారికలు — కె .భానుప్రియ

(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

**రెండవ బహుమతి రూ250/-**

1.ఆన ముసురు — టి .హరీష్

2.శిల కాదు శిరసు వంచు — ఎన్ లహరి

(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును)

**కన్సొలేషన్ బహుమతి**

1.అధిపతి — మూలా వీరేశ్వర రావు

2.మృత్యుహేల — బోడ మాధవి

(బహుమతి లేకపోయినా పోటీకి పరిగణించబడును)

**సాధారణ ప్రచురణకు ఎన్నికైనవి :**

1.నీ చీరకట్టులోని అందం — కె భారతి

2. అస్తమించని సూరీడు — కె విజయకుమార్

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

సుమతి" సాహితి సామ్రాట్ " పోటీలు

# సుమతి సాహితి సామ్రాట్ పోటీలు

జనవరి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు
ప్రతి నెల కథలు కవితల పోటి నిర్వహించబడుతుంది .
ఉత్తమ కథకు మొదటి బహుమతి రూ1000/-,
రెండవ బహుమతి రూ500 /-
ఉత్తమ కవితకు మొదటి బహుమతి రూ250/- ,
రెండవ బహుమతి రూ116 /-

ఇవ్వబడుతుంది
ఎక్కువ బహుమతులు పొందిన కథా/కవితా రచయతలకు

## "సుమతి సాహితి సామ్రాట్ "

బిరుదుతో సత్కరించబడతారు
ప్రతి నెల 25 వ తారీఖు లోపల వచ్చిన వాటిని అ నెలలో పోటికి తీసుకోవటం జరుగుతుంది
మీ రచనలను పంపవలసిన చిరునామా
sumathi.potilu@gmail.com

